అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

శుక్రవారం 23-2-2024 సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 10 సంచిక : 53 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు | వెల : 6.50

మరో రెండు గ్యారంటీలకు ముహూర్తం ఖరారు!

గృహజ్యోతి, గ్యాస్ సిలిండర్ పథకాలకు ఏర్పాట్లు



- ఈ నెల 27 లేదా 29న ప్రారంభం
- విధి విధానాలపై సర్కార్ కసరత్తు
- అమలుపై క్యాబినెట్ సబ్ కమిటీతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష



నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో మరో రెండు గ్యారంటీలు పట్టాలెక్కనున్నాయి. పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందే వీటిని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ఈ మేరకు పథకాల అమలు, విధివిధానాలపై గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలిసి క్యాబినెట్ సబ్ కమిటీతో సమీక్ష నిర్వహించారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి పాల్గొన్న ఈ సమావేశంలో గృహజ్యోతి, గ్యాస్ సిలిండర్ పథకాల అమలుపై పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ నెల 27 లేదా 29న ఈ రెండు పథకాలను ప్రారంభించాలని సూచనప్రాయంగా నిర్ణయించారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులందరికీ లబ్ధి జరిగేలా చూడాలని ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వమిచ్చే సబ్సిడీని నేరుగా లబ్ధిదారుల ఖాతాకు బదిలీ చేయాలా? ఏజెన్సీలకు చెల్లించాలా? అందుకు ఉన్న అడ్డంకులు, సాధ్యాసాధ్యాలపై సివిల్ సప్లయిస్, ఆర్థిక శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులు రూ.500 చెల్లిస్తే సిలిండర్ ఇచ్చేటట్లు చూడాలనీ, ప్రజలకు అనువైన విధానాన్ని అనుసరించాలని సీఎం చెప్పారు. ఇందుకు గాను గ్యాస్ సిలిండర్ పంపిణీ చేసే ఏజెన్సీలతో చర్చలు జరపాలని సూచించారు. ప్రభుత్వం తరపున చెల్లించాల్సిన సబ్సిడీ నిధులను వెంట వెంటనే వారికి చెల్లించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. అపోహలకు తావు లేకుండా గృహజ్యోతి పథకాన్ని పారదర్శకంగా అమలు చేయాలని విద్యుత్తు శాఖ అధికారులను ఆదేశించారు. తెల్ల రేషన్ కార్డు ఉండి, 200 యూనిట్ల లోపు గృహ విద్యుత్తు వినియోగించే వారందరికీ ఈ పథకం వర్తింపజేయాలని చెప్పారు. మార్చి మొదటి వారం నుంచి విద్యుత్తు బిల్లు జారీ చేసేటప్పుడు అర్హులైన వారందరికీ ఈ పథకం కింద జీరో బిల్లులు జారీ చేయాలని సూచించారు. ప్రజా పాలనలో ఇచ్చిన దరఖాస్తుల్లో కార్డు నెంబర్లు, కనెక్షన్ నెంబర్ల తప్పుల కారణంగా జీరో బిల్లుకు అర్హత కోల్పోయిన ...13లో

తాగునీటికే తొలి ప్రాధాన్యం

- వేసవిలో ఎద్దడి తలెత్తకుండా చూడాలి
- సాగర్ నుంచి ఏపీ సాగునీటిని తరలించొద్దు
- అవసరం మేరకు నీటి విడుదలకు కేఆర్ఎంబీకి లేఖ
- ఎంఏయూడీ, పీఆర్, నీటిపారుదల శాఖలు సమన్వయంతో పనిచేయాలి : సీఎం రేవంత్ 13లో..

కరెంట్ కట్ చేస్తే సస్పెండే..: సీఎం 3లో..

దేశానికి కమ్యూనిస్టులే అవసరం

బీజేపీతో సమైక్యతకు ప్రమాదం



పార్లమెంటు ఎన్నికల్లో మోడీ ప్రభుత్వాన్ని ఓడించాలి

- అప్పుడే ఫెడరలిజం పరిఢవిల్లుతుంది • కాశ్మీర్‌లో ప్రజాస్వామ్యాన్ని, లౌకికత్వాన్ని ఖూనీ చేయడమే విజయ చిహ్నాలా?
- కేంద్రం నిర్ణయాలతో ఈసీ స్వయంప్రతిపత్తి నాశనం • నియంతృత్వ, అధ్యక్ష పాలన కోసమే ఒకే దేశం ఒకే ఎన్నికలు
- పహిల్వాన్లుగా వ్యవహరిస్తున్న గవర్నర్లు • కులవ్యవస్థను కాపాడేదే సనాతన ధర్మం
- వైరుధ్యాలున్నా విపక్షాలు సహకరించుకుని బీజేపీని గద్దెదించాలి • కేంద్రం అన్యాయంపై రేవంత్ సర్కారు శ్వేతపత్రం ప్రకటించాలి
- ఎన్నికల బాండ్లను తీసుకోని జాతీయ పార్టీ సీపీఐ(ఎం) మాత్రమే : రాష్ట్ర విస్తృత సమావేశంలో బివి రాఘవులు

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

బీజేపీ అధికారంలో ఉంటే దేశ సమైక్యతకే ప్రమాదకరమని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు అన్నారు. ఫెడరలిజం లేకుండా దేశం ఐక్యంగా ఉండబోదన్నారు. దేశాన్ని సమైక్యంగా ఉంచాలంటే రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీని గద్దెదించాలని ఆయన పిలుపునిచ్చారు. దేశానికి కమ్యూనిస్టులు ఎంతో అవసరమని చెప్పారు. రెండురోజులపాటు జరగనున్న సీపీఐ(ఎం) రాష్ట్ర విస్తృత సమావేశం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో గురువారం ప్రారంభమైంది. ఆ పార్టీ సీనియర్ నాయకులు సారంపల్లి మల్లారెడ్డి పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, జి నాగయ్య, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పి సుదర్శన్, టి జ్యోతి, ఎండీ అబ్బాస్ అధ్యక్షవర్గంగా వ్యవహరించారు. జ్యోతి సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. అనంతరం సభలో రాఘవులు మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీని ఓడించడమే ప్రధాన కర్తవ్యమని చెప్పారు. మూడోసారి అధికారంలోకి వస్తామంటూ ఉవ్విళ్లూరుతున్న బీజేపీని నిరోధించాలని అన్నారు. సొంతంగా 370 ఎంపీలు స్థానాలు మిత్రపక్షాలతో కలిసి 400 స్థానాలు గెలుస్తామంటున్నదని వివరించారు. జమ్మూకాశ్మీర్‌ను విచ్ఛిన్నం చేస్తూ 370 అధికరణాన్ని కేంద్రం రద్దు చేసిందన్నారు. అందుకే వచ్చే ఎన్నికల్లో 370 సీట్లు లక్ష్యంగా నిర్దేశించుకుందని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని, లౌకికత్వాన్ని ఖూనీ చేసి, ఫెడరల్ వ్యవస్థను నాశనం చేసి, సామాజిక న్యాయానికి తూట్లు పొడిచి విదేశీ వ్యవహారాలను తాకట్టు పెట్టడమే విజయ చిహ్నాలా?అని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన ప్రశ్నించారు. బీజేపీ ప్రభుత్వం ...6లో



పోరాటాలకు పునరంకితమవుదాం

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య
- రాజకీయ తీర్మానానికి సమావేశం ఏకగ్రీవ ఆమోదం 6లో..

ఎన్నికలూ పోరాట సాధనాలే : తమ్మినేని



రాష్ట్రంలో రెండు ఎంపీ స్థానాల్లో పోటీ చేయాలని భావిస్తున్నామని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. అయితే పొత్తు ఉంటుందా? లేదా? అన్నది కాంగ్రెస్ తేల్చాలని చెప్పారు. ఆ పార్టీతో కలిసి వెళ్లేందుకు అవకాశాలున్నాయని వివరించారు. ఎన్నికల్లో పోటీ చేయడం ద్వారానే రాజకీయ విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి అవకాశముంటుందన్నారు. బీఆర్ఎస్‌ను అహంకారం, అప్రజాస్వామిక విధానాలను చూసి ప్రజలు ఓడించారని వివరించారు. కాంగ్రెస్ విజయాన్ని స్వాగతించామని చెప్పారు. నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్రను పోషిస్తామని అన్నారు. ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్య పరిమితిని రూ.పది లక్షలకు పెంచడాన్ని హర్షించామని వివరించారు. బీఆర్ఎస్ ...6లో

3లో బీజేపీలో చేరితే కడిగిన ముత్యాలే...!

13లో భూమిలేని పేదలుండరాదు :కేరళ ప్రభుత్వం

5లో మార్చి 14న ఢిల్లీలో కిసాన్ మజ్దూర్ మహా పంచాయత్

వనం వీడి జనంలోకి

అశేష జనవాహిని నడుమ కొలువుతీరిన సమ్మక్క



నేడు గవర్నర్, సీఎం రేవంత్‌రెడ్డి రాక

మేడారం సమ్మక్క, సారలమ్మలను దర్శించడానికి రాష్ట్ర గవర్నర్ తమిళిసై, సీఎం రేవంత్‌రెడ్డి గురువారం రానున్నారు. గవర్నర్ ఉదయం 10.00 గంటలకు, సీఎం మధ్యాహ్నం 12.00 గంటలకు మేడారానికి చేరుకోనున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి వెంట ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తదితర మంత్రులు రానున్నారు. కేంద్ర గిరిజన శాఖ మంత్రి అర్జున్ ముండా మేడారానికి రానున్నట్టు మంత్రి సీతక్క తెలిపారు.

నవతెలంగాణ–వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి/ములుగు

సమ్మక్క, సారలమ్మ గద్దెలపైకి కొలువుదీరడంతో మేడారం మహా జనసంద్రంగా మారింది. గురువారం సాయంత్రం చిలుకలగుట్ట నుంచి వడ్డె కొక్కెర క్రిష్ణయ్య ప్రత్యేక పూజలు నిర్వహించి ఇతర వడ్డెలతో కలిసి భారీ భద్రత నడుమ సమ్మక్కను తీసుకొని బయలు దేరారు. సమ్మక్కకు ఆహ్వానం పలుకుతూ ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ గాలిలోకి కాల్పులు జరిపారు. ఆదివాసీ యువకులు, రోప్ పార్టీ భద్రతా వలయంలో మంత్రి సీతక్క, కలెక్టర్ ఇలా త్రిపాఠి, గతంలో జాతర ప్రత్యేకాధికారులు ఆర్వీ కర్ణన్, కృష్ణ ఆదిత్య, అడిషనల్ కలెక్టర్లు వేణుగోపాల్, శ్రీజ, రాధికా గుప్తా, అడిషనల్ ఎస్పీ సంకీర్త్, అడిషనల్ ఎస్పీ సదానందం ఆధ్వర్యంలో భారీ ...13లో

ఢిల్లీ సీట్ల పంపకం కొలిక్కి..!

ఆప్ నాలుగు..కాంగ్రెస్ మూడు లోక్‌సభ స్థానాల్లో పోటీ

- త్వరలో ప్రకటన



న్యూఢిల్లీ : ఇండియా కూటమిలో మిత్రపక్షాలైన కాంగ్రెస్, ఆప్ మధ్య ఢిల్లీలోని లోక్‌సభ సీట్ల పంపిణీ తుది దశకు చేరినట్టు తెలుస్తున్నది. ఏడు లోక్‌సభ స్థానాలకు సీట్ల భాగస్వామ్య ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్టు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. నాలుగు చోట్ల ఆప్, మూడు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పోటీ చేసేందుకు అంగీకారం కుదిరినట్టు సమాచారం. త్వరలో తమ పొత్తును ప్రకటించే అవకాశం ఉన్నది. చర్చలు చివరి దశకు చేరుకున్న తర్వాత దేశ రాజధానిలో కాంగ్రెస్ మూడు స్థానాల్లో, ఆప్ నాలుగు స్థానాల్లో పోటీ చేస్తాయని ఇరు పార్టీల వర్గాలు తెలిపాయి. ఒక్కో పార్టీ పోటీ చేసే నిర్దిష్ట స్థానాలపై కూడా ఇరువర్గాలు అంగీకారం తెలిపినట్టు సమాచారం.ఆప్ దక్షిణ ఢిల్లీ, పశ్చిమ ఢిల్లీ, నార్త్ వెస్ట్ ఢిల్లీ, న్యూఢిల్లీ స్థానాల నుంచి అభ్యర్థులను నిలబెడుతుందని, కాంగ్రెస్ చాందినీ చౌక్, తూర్పు ఢిల్లీ, ఈశాన్య ఢిల్లీ నియోజకవర్గాల నుంచి పోటీ చేస్తుందని ఆప్ వర్గాలు తెలిపాయి. యూపీ, మధ్యప్రదేశ్‌లలో లోక్‌సభ స్థానాలకు కాంగ్రెస్, సహచర ఇండియా కూటమి మిత్రపక్షమైన సమాజ్‌వాదీ పార్టీ(ఎస్పీ) సీట్ల భాగస్వామ్య ఒప్పందాన్ని ప్రకటించిన ఒక రోజు తర్వాత ఇది చోటు చేసుకోవటం గమనార్హం. పొత్తుపై చర్చలు ఆలస్యమయ్యాయని కేజ్రీవాల్ ఇప్పటికే వ్యాఖ్యానించారు. పంజాబ్‌లో పొత్తు పెట్టుకోవటాన్ని తమ రాష్ట్ర నాయకులు వ్యతిరేకిస్తున్నందున తాము ఒంటరిగా పోటీ చేస్తామని ఆప్, కాంగ్రెస్‌లు ఇప్పటికే ప్రకటించాయి. పంజాబ్‌లో ఆప్ అధికారంలో ...13లో



అరెస్టులు, అక్రమ కేసులు ఉద్యమాలను ఆపలేవు

పేదలకు ఇండ్ల స్థలాలు ఇచ్చేంత వరకు పోరాడుతాం

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ఎంవీ రమణ
- కరీంనగర్ జైలునుంచి విడుదలైన భూపోరాట నాయకులకు ఘన స్వాగతం

నవతెలంగాణ – కరీంనగర్

అక్రమ కేసులు, బెదిరింపులు, అరెస్టులు.. ఉద్యమాలను ఆపలేవని, పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు దక్కేంత వరకూ అన్ని ప్రజా సంఘాలను కలుపుకొని ఐక్యంగా ఉద్యమిస్తామని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ఎంవీ రమణ స్పష్టంచేశారు. జగిత్యాల జిల్లాలో పేదల ఇండ్ల స్థలాల కోసం పోరాటం చేసిన లెల్లల బాలకృష్ణ, తిరుపతి నాయక్, రజియా సుల్తానా 38 రోజులుగా కరీంనగర్ జైల్లో ఉండి, గురువారం విడుదలయిన సందర్భంగా వారికి సీపీఐ(ఎం) రాష్ట్ర, కరీంనగర్ జిల్లా నాయకత్వం పూలమాలలు వేసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎంవీ రమణ, కరీంనగర్ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి మాట్లాడుతూ.. పేద ప్రజలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని పోరాటం ...13లో

రైతుబంధు వేయరెందుకు?



- రాహుల్ వాయనాడ్ ఎందుకెళ్లారు? : సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రైతుబంధు ఎందుకు వేయడం లేదని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. ఎండిన పంటలు, సాగిన సాగు వెనక్కు వస్తాయా ? కాంగ్రెస్ నిర్వాకంతో యాసంగిలో పావు వంతు కూడా సాగు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతేడాది, ఈ ఏడాది సాగు లెక్కలను అధికారికంగా ప్రకటించే దమ్ము రాష్ట్ర ప్రభుత్వానికి ఉందా ? అని ప్రశ్నించారు. కేసీఆర్ ఎక్కడి నుంచి వచ్చారని చవకబారుగా మాట్లాడుతున్న రేవంత్ కొడంగల్ ఎందుకు వెళ్లాడు ? మల్కాజ్ గిరికి ఎందుకు వెళ్లాడు ? రాహుల్ వాయనాడ్, సోనియాగాంధీ రాజస్థాన్ ఎందుకు వెళ్లారు ? అని నిలదీశారు.కేసీఆర్ కేంద్రమంత్రి,రాష్ట్రానికి ముఖ్య మంత్రిగా అన్ని చోట్లా ప్రజాస్వామ్యబద్దంగా ఎన్నికై సేవలు అందించారని గుర్తుచేశారు. కేసీఆర్ ను దూషించడం మానేసి పాలనపై దృష్టి పెట్టాలని సూచించారు. మీడియా సమావేశంలో మాజీ కార్పోరేషన్ ఛైర్మెన్ అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి, బీఆర్ఎస్ నేత క్యామ మల్లేష్ పాల్గొన్నారు.

న్యూడెమోక్రసీ నాయకులపై రాజద్రోహం కేసులా?

- మంత్రి పొంగులేటికి వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నలభై ఏండ్లుగా ప్రజా ఉద్యమాల్లో ఉంటూ బహిరంగంగా ప్రజల్లో తిరిగే న్యూడెమోక్రసీ నాయకులపై రాజద్రోహం కేసును మోపడాన్ని ఆ పార్టీ తీవ్రంగా ఖండించింది. సాదినేని వెంకటేశ్వరరావు, కె గోవర్ధన్, గౌని ఐలయ్య వంటి నాయకులపై రాజద్రోహం కేసును ఎలా నమోదు చేస్తారనీ, ఇది అన్యాయమని విమర్శించింది. ఇదే విషయాన్ని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని గురువారం హైదరాబాద్‌లో న్యూడెమోక్రసీ ప్రతినిధి బృందం కలిసి విజ్ఞప్తి చేసింది. ఈనెల 14న ఇల్లందు పొలిమేరలో పోలీసులు సాగించిన అరెస్టులు, ఆ తర్వాత పరిస్థితిపై మంత్రికి వినతిపత్రం సమర్పించారు. పూసపల్లి కుట్ర కేసును ఎత్తేయాలని డిమాండ్ చేశారు. తమ పార్టీ రాష్ట్ర కార్యదర్శి అశోక్ అరెస్టు తర్వాత గ్రామాల్లో పెద్దఎత్తున కూంబింగ్ ఆపరేషన్ జరిగిందని తెలిపారు. పోలీసు కస్టడీలో ఉన్న వారందరినీ బేషరతుగా విడుదల చేయాలని కోరారు. ఈ ప్రతినిధి బృందంలో న్యూడెమోక్రసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి సాదినేని వెంకటేశ్వరరావు, కె గోవర్ధన్, గౌని ఐలయ్య, జి అనురాధ తదితరులున్నారు.

ఎస్ఎల్‌బీసీని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయండి

- డిండి, పెండ్లి పాకాల పనుల్లో వేగం పెంచండి : అధికారులకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ఎస్ఎల్‌బీసీ, డిండి ప్రాజెక్టులపై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఈ రెండు ప్రాజెక్టుల నిర్మాణంలో తీవ్ర జాప్యం జరిగిందని చెప్పారు. మరోసారి అలా కాకుండా పనులు వేగంగా పూర్తి చేయాలని సూచించారు. 44 కిలోమీటర్ల సొరంగ మార్గంలో 35 కిలోమీటర్లు పూర్తయ్యాయనీ, మరో 9 కిలోమీటర్ల పనులు మాత్రమే పూర్తి చేయాల్సి ఉందని తెలిపారు. రెండేండ్లలో పనులు పూర్తి చేస్తామని ఏజెన్సీలు చెపుతున్నాయనీ, ఆ మేరకు లక్ష్యం నిర్దేశించుకుని ముందుకెళ్లాలని సూచించారు. పనులకు సంబంధించి సాంకేతిక, ఇతర సమస్యలను అధిగమించేందుకు అధికారుల బందంతో కమిటీ వేయాలని నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జను ఆదేశించారు. డిండి, పెండ్లి పాకాల రిజర్వాయర్ల పనులు 95 శాతం పూర్తయ్యాయనీ, మిగిలిన పనుల్లో వేగం పెంచి పూర్తి చేయాలని ఆదేశించారు. వారానికోసారి సమీక్షలు నిర్వహించి ఏజెన్సీలు, అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. సమీక్షా సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యేలు కె.రాజగోపాల్‌రెడ్డి, బాలునాయక్, జయవీర్ రెడ్డి, బత్తుల.లక్ష్మారెడ్డి, వేముల వీరేశం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సచివాలయంలో పొంగులేటి ఆకస్మిక తనిఖీ

- ఉద్యోగులు సమయపాలన పాటించకపోడంపై ఆగ్రహం
- హాజరు పట్టికలు పరిశీలించిన మంత్రి
- సమాచారం లేకుండా దుమ్మా కొట్టిన వారిపై చర్యలకు ఆదేశం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి గురువారం సచివాలయంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఉదయం 11.40 వరకు కూడా రెవెన్యూ విభాగంలో ఉద్యోగులు పూర్తిస్థాయిలో విధులకు హాజరు కాకపోవడంపై ఆగ్రహం వ్యక్తంచేశారు.కొంతమంది ఉద్యోగులు ముందస్తు సమాచారం లేకుండా ఆఫీసుకు రాకపోవడం, మరి కొంతమంది సమయపాలన పాటించక పోవడం భాద్యతారాహిత్యమన్నారు.ఈ సందర్భంగా ఆయన హాజరు పట్టికలను పరిశీలించారు. రెవెన్యూ శాఖలోని ఐదు సెక్షన్లలో ఏ సెక్షన్‌లో కూడా పూర్తిస్థాయిలో ఉద్యోగులు సమయానికి హాజరు కాకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.ప్రజలకు జవాబు దారీగా ఉండాల్సిన అధికారులు విధుల్లో అలక్ష్యం వహిస్తే తగు చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

ప్రజా పాలనలో రెవెన్యూశాఖ కీలకపాత్ర వహిస్తున్న తరుణంలో ఇతర విభాగాలకు ఆదర్శంగా ఉండాల్సిన సచివాలయ అధికారు లు, సిబ్బంది తమ విధుల్లో నిర్లక్ష్యంగా ఉండటం సరికాదని హెచ్చ రించారు. అధికారులు సిబ్బంది సమయ పాలన పాటించి నిజాయితీ నిబద్ధతతో పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా వారికి సూచించారు.

రైల్వే వ్యాసరచన పోటీలకు భారీ స్పందన

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

"విక్షిత్ భారత్, విక్షిత్ రైల్వే" అనే అంశంపై రైల్వేశాఖ నిర్వహించిన వ్యాసరచన పోటీలకు భారీ స్పందన లభించింది. దక్షిణ మధ్యరైల్వే పరిధిలోని హైదరాబాద్ డివిజన్‌లోని 60 పాఠశాలల్లో వ్యాసరచన, ఉపన్యాసం, పెయింటింగ్ పోటీలను నిర్వహించగా 7,500 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో 351 మంది విద్యార్థులు ప్రథమ, ద్వితీయ, తతీయ బహుమతులకు ఎంపికయ్యారు. సికింద్రాబాద్ డివిజన్‌లోని 42 పాఠశాలల్లో నిర్వహించిన పోటీల్లో 5,326 మంది విద్యార్థులు పాల్గొనగా, 126 మంది విద్యార్థులు వివిధ విభాగాల్లో విజేతలుగా ఎంపికయ్యారు. 2047లో 100వ స్వాతంత్ర్య దినోత్సవం నాటికి భారతదేశాన్ని అభివద్ధి చెందిన దేశంగా మార్చాలనే దకృథాన్ని ప్రతిబింబించేందుకు కేంద్రం ఈ పోటీలను ప్రవేశపెట్టింది. ఫిబ్రవరి 26న విజేతలకు ఆయా ప్రాంతాల్లోని ముఖ్యుల చేతుల మీదుగా బహుమతులు అందజేయనున్నట్టు రైల్వే వర్గాలు తెలిపాయి. విజేతలను దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ ఈ సందర్భంగా అభినందించారు.

గ్రూప్ 1 నోటిఫికేషన్‌లో బీసీలకు అన్యాయం

- బీఆర్ఎస్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గ్రూప్ 1 నోటిఫికేషన్‌లో బీసీలకు అన్యాయం చేశారని బీఆర్ఎస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ నేతలు ఈడిగ. ఆంజనేయ గౌడ్, గెల్లు శ్రీనివాస్ యాదవ్ మీడియా సమావేశంలో మాట్లాడారు.

ఆ నోటిఫికేషన్‌లో ఓసీలకు పోస్టులు పెంచారని తెలిపారు.బీసీ మహిళలకు పోస్టులు లేకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. సవరించి మళ్లీ గ్రూప్ 1 నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

రూ.50 కోట్లిచ్చి టీపీసీసీ అధ్యక్ష పదవి తెచ్చుకున్నారని ఆరోపణలు చేసిన కోమటిరెడ్డినే ఇప్పుడు రేవంత్ రెడ్డి భజన చేస్తున్నారని విమర్శించారు.బీఆర్ఎస్ నేతలు ఆరో పణలు చేస్తే వారిపై కేసులు పెట్టిన మాణిక్యం ఠాగూర్, అలాంటి ఆరోపణలు చేసే కోమటి రెడ్డిని మాత్రం వదిలేశారని తెలిపారు. ఇప్పటికైనా బూతులు మాట్లాడటం వదిలేసి ప్రజలకు మంచి పాలన అందించాలని వారు డిమాండ్ చేశారు.

పవర్ లిఫ్టర్ సుకన్యకు అండగా ఉంటా

- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అమెరికాలో జరిగే వరల్డ్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్‌కు ఎంపికైన తేజావత్ సుకన్యకు అండగా ఉంటానని రోడ్లు భవనాల శాఖ మంత్రి కొమటి రెడ్డి వెంకట్ రెడ్డి హామీ ఇచ్చారు. మే 17 నుంచి జూన్ 3 వరకు అమెరికాలోని హస్టిన్, టెక్సాస్‌లో జరిగే అంతర్జాతీయ పోటీల్లో పాల్గొంటున్న నేపథ్యంలో గురువారం సచివాలయంలో ఆమె మంత్రిని కలిసారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి మాట్లాడుతూ ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా సహాయ సహకారాలు అందిస్తానని భరోసా ఇచ్చారు. తెలంగాణలో మట్టిలో మాణిక్యాలు ఎందరో ఉన్నారనీ, వారికి అండగా నిలిస్తే అద్భుతాలు సష్టిస్తారని తెలిపారు. 76 కేజీల విభాగంలో ఎంపికైన సుకన్య అమెరికా నుంచి బంగారు పతకంతో తిరిగిరావాలని ఆకాంక్షించారు.

సన్ ఫ్లవర్ రైతులను ఆదుకోవాలి

- మంత్రి తుమ్మలకు మాజీ మంత్రి హరీశ్ లేఖ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రవ్యాప్తంగా సన్‌ఫ్లవర్ పండించిన రైతులు మద్దతు ధర రాకపోవడం వల్ల తీవ్రంగా నష్టపోతున్నారని మాజీ మంత్రి హరీశ్ రావు తెలిపారు. ఈ సంవత్సరం మద్దతు ధర రూ. 6,760 ఉండగా మార్కెట్లో మాత్రం రూ. 4 వేల నుంచి రూ. 5 వేలకే రైతులు అమ్ముకుంటున్నారని చెప్పారు. దీంతో ప్రతి క్వింటాలుకు దాదాపు రూ. 2 వేలు నష్టపోతున్నారని పేర్కొన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం మార్కెట్ యార్డుల్లో మద్దతు ధరకు రైతుల నుంచి సన్‌ఫ్లవర్ కొని రైతులను ఆదుకుందని గుర్తుచేశారు. రాష్ట్రవ్యాప్తంగా సన్‌ఫ్లవర్ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి, మద్దతు ధరకు సన్‌ఫ్లవర్ కొని రైతుల ప్రయోజనాలు కాపాడేలా అధికారులను ఆదేశించాలని హరీశ్ రావు కోరారు.

మధుసూదన్‌రెడ్డిపై సస్పెన్షన్ ఎత్తివేత

- ప్రభుత్వ ఉత్తర్వులు విడుదల



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఇంటర్ విద్యా జేఏసీ చైర్మెన్, ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘం (జీజేఎల్ఏ) అధ్యక్షులు పి మధు సూదన్‌రెడ్డిపై రాష్ట్ర ప్రభుత్వం సస్పెన్షన్‌ను ఎత్తేసింది. ఈ మేరకు విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం గురువారం ఉత్తర్వులు విడుదల చేశారు. 2018 ఇంటర్ వార్షిక పరీక్షల్లో గ్లోబరీనా గందరగోళం సృష్టించిన విషయం తెలిసిందే. దాన్ని వెలికితీసిన నేపథ్యంలో మధుసూదన్‌రెడ్డిని 2019, అక్టోబర్‌లో ఏసీబీ కేసును నమోదు చేసింది. 63 రోజులపాటు జైల్లో ఉంచింది. అదే ఏడాది అక్టోబర్ ఐదో తేదీన ప్రభుత్వం ఆయన్ను సస్పెండ్ చేసింది.ఇప్పటి వరకు ఆయన సస్పెన్షన్‌లోనే ఉన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడం తో ఆయనపై నమోదు చేసిన కేసును ప్రభుత్వం పరిశీలించింది. ఆయనపై విధించిన సస్పెన్షన్ ఎత్తేస్తూ ఉత్తర్వులను జారీ చేసింది. ఈ ఆదేశాలు వెంటనే అమల్లోకి వస్తాయని తెలిపారు. ఈ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల ఇంటర్ విద్యాజేఏసీ సెక్రెటరీ జనరల్ కీష్టకుమార్, కోచైర్మెన్ కనకచంద్రం, జీజేఎల్ఏ ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ హర్షం వ్యక్తం చేశారు. ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి, బుర్రా వెంకటేశానికి కృతజ్ఞతలు తెలిపారు.



ఇదేందయ్యా సుందరేశా...!?

- 'ప్రోమో సాంగ్'తో నవ్వులపాలైన కేరళ బీజేపీ
- కేంద్ర ప్రభుత్వం అవినీతిమయమంటూ విమర్శలు

- ఓడించాలని ప్రజలకు పిలుపు
- 2014 పాటను వైరల్ చేసి నాలిక కరుచుకున్న కమలదళం

తిరువనంతపురం : ఏ రాజకీయ పార్టీ అయినా ఎన్నికల ప్రచారంలో తన గొప్పతనాన్ని, తాను సాధించిన విజయాలను గురించి గోరంతలు కొండంతలు చేసి చెప్పుకుంటుంది. అదే సమయంలో ప్రత్యర్థి పార్టీల వైఫల్యాలను ఎండగడుతుంది. కానీ కేరళలో బీజేపీ రాష్ట్ర కమిటీ మాత్రం ఇందుకు భిన్నంగా వ్యవహరించింది. ఆ పార్టీ విడుదల చేసిన ప్రోమో పాటలో కేంద్రంలోని ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయింది. దానిని ఓడించండి' అని పిలుపునిచ్చారు. కేంద్రంలో ఉన్నది తమ పార్టీ ప్రభుత్వమే అని మరచిపోయారో ఏమో తెలియదు కానీ ఈ పాటతో కమలదళం నవ్వులపాలైంది. అప్రదిష్ట మూటకట్టుకుంది.

సామాజిక మాధ్యమాలలో ఈ పాట వైరల్ కావడంతో బీజేపీ నాయకత్వం నాలిక కరుచుకుంది. అసలు ఈ వ్యవహారానికి బాధ్యులెవరంటూ ఆరా తీసింది. వారి నుండి వివరణ కోరింది. దీంతో జరిగిన పొరబాటు ఏమిటో బయటికి వచ్చింది... అదేమిటంటే ఆ పాట ఇప్పటిది కాదట. కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు రూపొందించిందట. అప్పుడు బీజేపీ ప్రతిపక్షంలో ఉంది. 2014 లోక్‌సభ ఎన్నికలకు ముందు ఆ పాటను రూపొందించారు. ఇప్పుడు పొరబాటున అదే పాటను మరోసారి విడుదల చేశారు. జరగాల్సిన నష్టం జరిగిపోయాక నాలిక కరుచుకొని ఏం లాభం ?

వెంటాడిన మరో వివాదం

అసలే అవమాన భారంతో కుంగిపోతుంటే బీజేపీని మరో వివాదం వెంటాడింది. దీనికి కారణం ఓ పోస్టర్. కేరళ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కె.సుందరేశన్ ఫిబ్రవరి 20న ఎస్సీ, ఎస్టీ నేతలతో కలిసి భోజనం చేస్తారన్నది ఆ పోస్టర్ సారాంశం. దీనిపై పెద్ద ఎత్తున విమర్శలు వ్యక్తమయ్యాయి. ఈ పోస్టర్‌తో బీజేపీ అగ్రకుల ధోరణి మరోసారి బయటపడిందంటూ విమర్శలు వెల్లువెత్తాయి. దీనిని అనవసరంగా వివాదం చేస్తున్నారని సుందరేశన్ మండిపడ్డారు. ఎస్సీ, ఎస్టీలు బీజేపీకి చేరువ కావడాన్ని కొందరు తట్టుకోలేకపోతున్నారని ఆక్రోశం వెళ్లగక్కారు.

కేరళలో ఎలాగైనా పట్టు సాధించాలని కలలు కంటున్న బీజేపీకి ప్రతి ఎన్నికల్లోనూ నిరాశే ఎదురవుతోంది. ప్రధాని నరేంద్ర మోడీ స్వయంగా రంగంలోకి దిగి ఇటీవల కేరళలోని దేవాలయాలను సందర్శించారు. రాష్ట్ర జనాభాలో సుమారు 20%గా ఉన్న క్రైస్తవుల ఓట్ల కోసం బీజేపీ కొన్ని కార్యక్రమాలు కూడా రూపొందించుకుంది. ఈ సారైనా కేరళలో పరువు నిలుపుకోవాలని విశ్వప్రయత్నం చేస్తోంది.

బీజేపీలో చేరితే కడిగిన ముత్యాలే...!

- అటకెక్కిన ఈడీ, సీబీఐ, ఐటీ కేసులు
- కొన్ని కేసుల్లో నత్తనడక నడుస్తున్న విచారణ

కక్ష సాధింపు భయంతోనే కమలం గూటికి ప్రతిపక్ష నేతలు



న్యూఢిల్లీ : వారం రోజుల క్రితం కాంగ్రెస్ మహారాష్ట్ర ఇన్‌ఛార్జ్ రమేష్ చెన్నితల ముంబయిలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. బీజేపీని ఓ 'వాషింగ్ మిషన్'గా ఆయన అభివర్ణించారు. ఈడీ, సీబీఐ విచారణను ఎదుర్కొంటున్న ఏ ప్రతిపక్ష నాయకుడైనా తన గూటికి చేరాలని అనుకుంటే బీజేపీ వెంటనే గ్రీన్‌సిగ్నల్ ఇస్తోందని ఆయన వ్యాఖ్యానించారు. కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కూడా కేంద్ర దర్యాప్తు సంస్థలను బీజేపీ 'అనుబంధ సంస్థలు'గా వర్ణించారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే ఓ అడుగు ముందుకు వేసి ఈ సంస్థలను బీజేపీ 'జవాన్లు'గా అభివర్ణించారు. తమపై కేంద్రం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందేమోనన్న భయంతో పలువురు ప్రతిపక్ష నాయకులు బీజేపీలోనో లేదా దాని మిత్రపక్షాలలోనో చేరిపోతున్నారు. గత కొన్ని నెలలుగా బీజేపీలో చేరుతున్న వారి జాబితా చాంతాడంత ఉంది. వీరంతా కేంద్ర దర్యాప్తు సంస్థల నిఘా నీడలో ఉన్న వారే. వారిపై క్రిమినల్ కేసులు పెండింగులో ఉన్నాయి. 'ది వైర్' న్యూస్ పోర్టల్ వారిలో కొందరు నేతల సమాచారం సేకరించింది. ఆ వివరాలు...

మహారాష్ట్రలో...

యావత్మాల్-వాషిమ్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న భావనా గవాలీపై 2020లో ఈడీ నిధుల దుర్వినియోగం ఆరోపణలు మోపింది. కొద్ది నెలల తర్వాత ఆమె సన్నిహితుడు సయీద్ ఖాన్‌ను అరెస్ట్ చేసింది. అనంతరం గవాలీని పలుమార్లు విచారణకు పిలిచారు. ఈ కేసులో ఈడీ ఐదుగురిపై ఛార్జిషీటు నమోదు చేసింది. గవాలీతో సంబంధమున్న ట్రస్ట్‌ను కూడా అందులో చేర్చింది. 2022 జూలైలో ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేనలో చేరాలని గవాలీ నిర్ణయించుకున్నారు. ఆమెను లోక్‌సభలో పార్టీ చీఫ్ విప్‌గా కూడా ప్రకటించారు. అప్పటి నుండి ఈడీ కేసులో ఎలాంటి పురోగతి లేదు. అనుబంధ ఛార్జిషీటును దాఖలు చేయడం కానీ, గవాలీని విచారణకు పిలవడం కానీ జరగలేదు.

ఉద్ధవ్ ఠాక్రేతో ఉన్న ఎమ్మెల్యే ప్రతాప్ సర్నాయక్ 2021లో ఆయనకు ఓ లేఖ రాశారు. బీజేపీతో జట్టు కట్టాలని అందులో సూచించారు. అలా చేస్తే కేంద్ర దర్యాప్తు సంస్థల వేధింపుల నుండి పార్టీకి రక్షణ లభిస్తుందని సలహా ఇచ్చారు. ఆ సమయంలో సర్నాయక్, ఆయన కుటుంబం ఈడీ విచారణను ఎదుర్కొంటోంది. ఈడీ ఆయన్ని ప్రశ్నించడంతో పాటు ఆయన సంస్థకు చెందిన 112 ఫ్లాట్లను స్వాధీనం చేసుకుంది. 2022లో ఠాక్రే శిబిరం నుండి విడిపోయి బీజేపీతో చేతులు కలపాలని ఏక్‌నాథ్ షిండే నిర్ణయించుకోగానే సర్నాయక్ వెంటనే పార్టీ మారారు. సర్నాయక్ ఎప్పుడైతే షిండే వెంట నడిచారో అప్పటి నుండి ఆయనపై దాఖలైన కేసు విచారణ నెమ్మదించింది.

మనీ లాండరింగ్ కేసులో 2023 మార్చిలో హసన్ ముష్రిఫ్ నివాసం, కార్యాలయాలపై ఈడీ దాడులు చేసింది. ముష్రిఫ్ నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారంటూ బీజేపీ నేత కిరిత్ సోమయ్య ఆరోపణలు చేశారు. ముష్రిఫ్ న్యాయస్థానాన్ని ఆశ్రయించి తాత్కాలిక బెయిల్ పొందారు. అయితే ఆయన అరెస్ట్ అనివార్యమని తేలిపోయింది.

2023 జూలైలో ఎన్సీపీని చీల్చి బీజేపీతో జత కట్టాలని అజిత్ పవార్ నిర్ణయించుకోవడంతో ముష్రిఫ్ కూడా ఆ గ్రూపులో చేరిపోయారు. అందుకు ప్రతిఫలంగా ఆ కేసులో తదుపరి విచారణ జరిగినట్లు లేదా ఆయన నివాసంలో సోదాలు జరిగినట్లు వార్తలేవీ రాలేదు. కేసు మాత్రం ఇప్పటికీ పెండింగులోనే ఉంది.

ఫెమా ఉల్లంఘన కేసులో ప్రముఖ శివసేన నాయకురాలు యామినీ జాదవ్ ఈడీ ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. 2022 ఏప్రిల్‌లో 41 ఆస్తులను ఆదాయపన్ను శాఖ జప్తు చేసింది. ఆమెను ఈడీ అధికారులు విచారించారు కూడా. ఆ తర్వాత యామిని తన భర్తతో సహా షిండే శిబిరంలో చేరిపోయారు. అప్పటి నుండి కేసు విచారణ నత్తనడక నడుస్తోంది.

మహారాష్ట్రలో సీనియర్ ఎన్సీపీ నేత, ఓబీసీ నాయకుడు ఛగన్ భుజబల్ కూడా అజిత్ పవార్ శిబిరం గూటికి చేరారు. రాష్ట్ర పీడబ్ల్యూడీ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు కాంట్రాక్టులు కట్టబెట్టిన ఉదంతంలో ఆయన అవకతవకలకు పాల్పడ్డారంటూ ఆరోపణలు ఉన్నాయి. వాటిపై విచారణ కూడా జరుగుతోంది. మనీ లాండరింగ్ కేసులో సైతం ఆయన నిందితుడు. ఈ కేసులో ఆయనను ఈడీ అరెస్ట్ చేసింది కూడా. అజిత్ పవార్ వెంట వెళ్లిన తర్వాత ఛగన్‌పై నమోదైన కేసుల్లో విచారణ నెమ్మదించింది. సీనియర్ కాంగ్రెస్ నేత, రెండుసార్లు మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేసిన అశోక్ చవాన్ ఈ నెల ప్రారంభంలో బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీని వీడడానికి కారణాలేవీ ఆయన చెప్పనప్పటికీ పదిహేను సంవత్సరాలుగా ఆయన సీబీఐ కేసును ఎదుర్కొంటున్నారు. ఈడీ కూడా ఈ కేసును విచారించింది. ఆయనను నిందితుడిగా చేర్చింది. కేసులో ఇప్పటి వరకూ ఈడీ ఎవరినీ అరెస్ట్ చేయలేదు. ఛార్జిషీటు కూడా దాఖలు చేయలేదు. కాగా కాంగ్రెస్ ఎమ్మెల్యే బాబా సిద్దికి పార్టీకి రాజీనామా చేసి అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీలో చేరారు. సిద్దికీ పైన కూడా ఈడీ కేసు ఉంది. ఇక ఎన్సీపీని చీల్చి వేరు కుంపటి పెట్టుకున్న అజిత్ పవార్‌పై కేంద్ర, రాష్ట్ర స్థాయిల్లో పలు దర్యాప్తు సంస్థలు కేసులు నమోదు చేశాయి. అయితే ఇవన్నీ దశాబ్ద కాలంగా కొనసాగుతూనే ఉన్నాయి. పార్టీ అధికారంలో ఉండడంతో విచారణలు ముందుకు సాగడం లేదు. ఆయన ఎన్సీపీని వీడి బీజేపీతో చేతులు కలిపిన విషయం తెలిసిందే. దీంతో సమీప భవిష్యత్తులో ఆ కేసులు తేలేలా కన్పించడం లేదు.

ఇతర రాష్ట్రాల్లో....

గోవాలో మాజీ ముఖ్యమంత్రి దిగంబర్ కామత్, మాజీ మంత్రి చర్చిల్ అలేమవోపై ముడుపుల కేసులు ఉన్నాయి. వీటిపై సీబీఐ, ఈడీ దర్యాప్తు జరుపుతున్నాయి. 2015 నుండి విచారణ కొనసాగుతోంది. 2021లో విచారణ వేగవంతం అవడంతో కామత్, మరో ఎనిమిది మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు గోడ దూకి బీజేపీలో చేరిపోయారు. పశ్చిమ బెంగాల్‌లో ఒకప్పటి తృణమూల్ కాంగ్రెస్ నాయకుడు సువేందు అధికారిని ఓ కేసులో ఈడీ అనేక సార్లు ప్రశ్నించింది. 2020లో ఆయన బీజేపీలో చేరారు. ఇప్పుడు బెంగాల్ శాసనసభలో ప్రతిపక్ష నాయకుడుగా వ్యవహరిస్తున్నారు. ఇక కేసుల సంగతి చెప్పేదేముంది ?

ఆంధ్రప్రదేశ్‌లో...

ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీకి చెందిన ఇద్దరు రాజ్యసభ సభ్యులు సీఎం రమేష్, సుజనా చౌదరి 2021 జూన్‌లో బీజేపీలో చేరారు. వీరిద్దరూ పారిశ్రామికవేత్తలే. ఐటీ, సీబీఐ, ఈడీ నిఘా నీడలో ఉన్న వారే. బీజేపీలో చేరడానికి కొద్ది నెలల ముందు ఆ పార్టీ ఎంపీ, ప్రతినిధి జీవీఎల్ నరసింహారావు వీరిద్దరినీ 'ఆంధ్ర మాల్యాలు'గా అభివర్ణించారు. వారిద్దరిపై తగిన చర్యలు తీసుకోవాలం టూ రాజ్యసభ ఎథిక్స్ కమిటీకి లేఖ కూడా రాశారు. ఇప్పుడు ఆ నేతలపై కేసుల విచారణ అటకెక్కినట్లే కన్పిస్తోంది. ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ముఖమంత్రి వైఎస్ జగన్మోహన రెడ్డి పైన, మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం నాయకుడు చంద్రబాబు నాయుడు పైన అనేక అవినీతి కేసులు ఉన్నాయి. జగన్‌పై సీబీఐ, ఈడీలు కేసులు నమోదు చేయగా చంద్రబాబుపై సీఐడీ కేసులు పెట్టింది. ఆయనను గత సంవత్సరం అరెస్ట్ చేసి జైలులో ఉంచింది.

ఈ నేపథ్యంలో అటు జగన్, ఇటు చంద్ర బాబు... ఇద్దరూ ఇప్పుడు బీజేపీ ప్రాపకం కోసం ప్రయ త్నిస్తున్నారు. ప్రధాని మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా మద్దతు లేకుండా చంద్రబాబుపై జగన్ కేసులు నమోదు చేయలేరని రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానించారు. దీంతో ఇప్పుడు చంద్రబాబు కూడా బీజేపీతో పొత్తు పెట్టుకొని ఎన్నికలకు వెళ్లేందుకు సిద్ధపడ్డారు.

కరెంట్ కట్ చేస్తే సస్పెండే...

- విద్యుత్ అధికారులు, సిబ్బందికి సీఎం హెచ్చరిక
- ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చే కుట్రలను సహించేది లేదని ఆగ్రహం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఎక్కడైనా అకారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగితే బాధ్యులైన అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామనీ, అవసరమైతే సస్పెండ్ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. ఇప్పుడున్న అవసరాలకు సరిపడేంత విద్యుత్‌ను ప్రభుత్వం సరఫరా చేస్తోందనీ, ఎక్కడా కోతలను విధించటం లేదని స్పష్టం చేశారు. గతంతో పోలిస్తే రాష్ట్రంలో విద్యుత్ సరఫరా పెరిగిందని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల పలు చోట్ల విద్యుత్ సరఫరా నిలిపేసిన ఘటనలపై ముఖ్యమంత్రి ఆ శాఖ అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కొందరు అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించటాన్ని తప్పుపట్టారు. ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేందుకు, విద్యుత్‌పై దుష్ప్రచారం చేసేందుకు కొందరు కుట్రలు చేస్తున్నట్టు తమ దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు. అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గతంతో పోల్చితే విద్యుత్ సరఫరా పెంచినప్పటికీ, కోతలు పెడుతున్నారంటూ జరుగుతున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాల్సిన బాధ్యత అధికారులదేనని తెలిపారు. సచివాలయంలో గృహజ్యోతి, రూ.500కే గ్యాస్‌సిలిండర్ పథకాలపై సమీక్షకు ముందు ముఖ్యమంత్రి విద్యుత్ కోతలపై సాగుతున్న ప్రచారంపై అధికారులను ప్రశ్నించారు. గతేడాదితో పోల్చితే రెండు నెలల్లో విద్యుత్ సరఫరా ఎక్కువగా చేసినట్టు ట్రాన్స్‌కో జెన్‌కో సీఎండీ రిజ్వీ సమాధానమిచ్చారు. ఇటీవల రాష్ట్రంలో మూడు సబ్ స్టేషన్ల పరిధిలో కొంత సేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగిందని వివరించారు. దానికి కారణాలు ఏంటని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. సబ్‌స్టేషన్లలో లోడ్ హెచ్చుతగ్గులను డీఈలు సరి చూసుకుంటూ ఉండాలనీ, అలా చూసుకోకపోవడంతో సమస్య తలెత్తిందని అధికారులు తెలిపారు. నిర్లక్ష్యంగా, అజాగ్రత్తగా వ్యవహరించే అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఏవైనా మరమ్మతులు, ఇతర అంశాలకు సరఫరా నిలిపేయాల్సి వస్తే ముందుగానే ఆయా సబ్ స్టేషన్ల పరిధిలోని వినియోగదారులకు సమాచారమివ్వాలని సూచించారు. గత ప్రభుత్వ హయాంలో నియమితులైన కొందరు క్షేత్రస్థాయి సిబ్బంది అత్యుత్సాహంతో ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేందుకు ఉద్దేశపూర్వకంగా కోతలు పెడుతున్నారనే సమాచారం తమకు ఉందని సీఎం వివరించారు. ఎక్కడైనా ఐదు నిమిషాలకు మించి విద్యుత్ సరఫరా నిలిచిపోతే అందుకు గల కారణాలపై వెంటనే సమీక్షించుకోవాలని సూచించారు. సాంకేతిక, ప్రకృతిపరమైన కారణాలు మినహా ఉద్దేశపూర్వకంగా ఎవరైనా కోతలకు కారణమైతే వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో డిమాండ్‌కు అనుగుణంగా సరిపడేంత విద్యుత్‌ను అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టిందని వివరించారు. విద్యుత్ అవసరం ఎక్కువగా ఉండే ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్, మేలో సరిపడేంత విద్యుత్‌ను అందించే కార్యాచరణను ఇప్పటికే సిద్ధం చేశామని తెలిపారు. ఈనెల ఒకటి నుంచి 13వ తేదీ వరకు రోజుకు 264.95 మిలియన్ యూనిట్ల విద్యుత్ సరఫరా అయ్యిందని పేర్కొన్నారు. గతేడాది అదే వ్యవధిలో 242.44 మిలియన్ యూనిట్లు మాత్రమే సరఫరా జరిగిందని వివరించారు. గతేడాది జనవరిలో 230.54 మిలియన్ యూనిట్లు సరఫరా కాగా, ఈ ఏడాది జనవరిలో అంతకంటే ఎక్కువగా 243.12 మిలియన్ యూనిట్లు సరఫరా అయ్యిందని తెలిపారు.



ప్రజలకు మేడారం జాతర శుభాకాంక్షలు : కేసీఆర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మేడారం జాతరను పురస్కరించుకుని రాష్ట్ర ప్రజలకు మాజీ సీఎం, బీఆర్ఎస్ అధ్యక్షులు కె.చంద్రశేఖర్ రావు శుభాకాంక్షలు తెలిపారు. రెండేండ్లకోసారి జరిగే మేడారం జాతర ఆసియా ఖండంలోనే అతిపెద్ద అడవి బిడ్డల జాతరగా తెలంగాణ కుంభమేళాగా ప్రసిద్ధిగాంచిందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కొనసాగిన ఆత్మగౌరవ పోరాటంలో, సమ్మక్క సారలమ్మ అందించిన స్ఫూర్తి ఇమిడివున్నదని తెలిపారు. సమైక్యపాలకుల ఏలుబడిలో కల్లోలిత ప్రాంతంగా అలజడులకు గురైన గోదావరీలోయ పరీవాహక ప్రాంతం నేడు సాగునీటి జీవజలంతో సస్యశ్యామలమై ప్రజల జీవితాల్లో సాంత్వన నింపిందని హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర నలుమూలల నుంచి, దేశవ్యాప్తంగా తల్లుల దర్శనార్థం కోట్లాదిగా తరలివచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వసతులు కల్పించాలని ప్రభుత్వానికి సూచించారు. తెలంగాణ ప్రజల జీవితాల్లో సుఖ సంతోషాలు నిండేలా చూడాలని వన దేవతలను కేసీఆర్ ప్రార్థించారు.

రైతులు ఆందోళన చెందొద్దు

- విద్యుత్ సరఫరా చేస్తాం : బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



నవ తెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట పట్టణంలో పేలిపోయిన 220 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ వల్ల రైతులు, గృహావసరాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యుత్ సరఫరా చేస్తామని, ఆందోళన చెందొద్దని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బుధవారం రాత్రి సిద్దిపేట పట్టణంలోని విద్యుత్ కేంద్రంలో 220 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ పేలిపోయిన ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, విద్యుత్ శాఖ, అగ్నిమాపక శాఖ అధికారులతో కలిసి పరిశీలించి, ప్రమా దానికి గల కారణాలను అడిగి తెలు సుకున్నారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గృహ, వాణిజ్య, వ్యవసాయ అవసరాలకు ఎలాంటి ఇబ్బంది కాకుండా విద్యుత్ సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రమాదం జరిగిన వెంటనే హైదరాబాద్ నుంచి ట్రాన్స్‌కో డైరెక్టర్ జగత్ రెడ్డి, జిల్లా కలెక్టర్, విద్యుత్ శాఖ ఎస్ఇ, అగ్ని మాపక శాఖ అధికారులు వచ్చి పక్క నున్న ట్రాన్స్‌ఫార్మర్‌కు మంటలు వ్యాపించకుండా చర్యలు తీసుకున్నార న్నారు. సమీపంలోని ట్రాన్స్‌ఫార్మర్ నుంచి గృహ అవసరాలకు విద్యుత్ పునరుద్ధరించి నట్టు తెలిపారు. గురు వారం ఉదయం 5 గంటలకు వ్యవ సాయానికి కూడా విద్యుత్ సరఫరా చేసినట్టు చెప్పారు.

పేలిపోయిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ చాలా పాతదని, అది ఇప్పటికే దాని కెపాసిటీకి మించి పనిచేసిందని తెలిపారు. విద్యుత్ ప్రమాదానికి గల కారణాలపై విచార ణకు అధికారులను ఆదేశించినట్టు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దారిపల్లి చంద్రం, అత్తు, సూర్య వర్మ, సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, విద్యుత్ శాఖ ఎస్ఈ మహేష్, పాల్గొన్నారు.

రూ.900 కోట్లతో కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం

మేడారం పర్యటనలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

రూ.900 కోట్లతో సమ్మక్క, సారలమ్మ కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేస్తున్నామని కేంద్ర పర్యాటక శాఖ, సాంస్కృతిక, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి సంక్షేమ శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి తెలిపారు. గురువారం ఉదయం ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని మేడారానికి విచ్చేసిన మంత్రి వీర వనితలకు పూజలు చేశారు. తులాభారంలో తూగి నిలువెత్తు బంగారాన్ని (బెల్లం) అమ్మవార్లకు సమర్పించారు. అనంతరం విలేకరులతో మంత్రి మాట్లాడుతూ.. ప్రకృతి వైపరీత్యాలు లేకుండా పాడి పంటలతో దేశమంతా సుభిక్షంగా ఉండాలని అమ్మవారికి మొక్కుకున్నట్టు చెప్పారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలన్నారు. మేడారంలో అంతర్జాతీయ స్థాయిలో అమ్మవార్ల పేరిట సెంట్రల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయనున్నామన్నారు. ఈ ఏడాది నుండే ప్రవేశాలు ప్రారంభిస్తామని, ఎన్నికల అనంతరం శాశ్వత భవన నిర్మాణానికి భూమి పూజ చేయనున్నట్టు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో యూనివర్సిటీ నిర్మాణ పనులు జరుగుతాయని తెలిపారు. ఇప్పటికే ఏజెన్సీల గుర్తింపు జరిగిందని, 337 ఎకరాల భూ సేకరణ పూర్తి చేశారన్నారు. అత్యధిక సీట్లు స్థానిక గిరిజన బిడ్డలకే ఇవ్వడం జరుగుతుందని, తాత్కాలిక సిబ్బందిని త్వరలోనే నియమించనున్నట్టు తెలిపారు. జాకారం యూత్ ట్రెనింగ్ ఇన్స్టిట్యూట్‌లో తాత్కాలికంగా ప్రారంభిస్తామన్నారు. ఇక్కడి సెంట్రల్ యూనివర్సిటీని నిర్వహించడానికి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ సలహాదారుగా వ్యవహరిస్తుందన్నారు. అంతకుముందు హెలికాప్టర్‌లో వచ్చిన మంత్రి కిషన్‌రెడ్డికి హెలిప్యాడ్‌లో మంత్రి సీతక్క, కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ డాక్టర్ శబరీష్ పూలగుచ్చాలు అందించి స్వాగతం పలికారు. మంత్రి కిషన్‌రెడ్డి వెంట హన్మకొండ జిల్లా బీజేపీ అధ్యక్షులు రావు పద్మ, మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్, డా॥ పి. విజయ్‌చందర్‌రెడ్డి తదితరులున్నారు.



సమ్మక్క, సారలమ్మల చిత్ర పటాన్ని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి అందిస్తున్న రాష్ట్ర మంత్రి సీతక్క



మేడారం జాతరలో.. వేలాదిగా వెలిసిన గుడారాలు

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతర కన్నుల పండుగగా వైభవంగా కొనసాగుతోంది. వనదేవతలను దర్శించు కోవడానికి తెలంగాణతో పాటు ఆంధ్ర, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, కర్నాటక.. తదితర రాష్ట్రాల నుండి ఆదివాసీలు, ఇతరులు ప్రజలు పెద్ద ఎత్తున మేడారానికి తరలివచ్చారు. కొంతమంది అటవీ ప్రాంతాల్లో నివాసాలు ఏర్పాటు చేసుకోగా మరికొంతమంది జాతర పరిసర ప్రాంతాల్లోని మైదానాల్లో గుడారాలు వేసుకొని ఉన్నారు. బుధవారం సారలమ్మ, గోవిందరాజులు పగిడిద్దరాజులు గద్దెకు చేరుకోగా గురువారం సమ్మక్క దేవర గద్దెకు చేరుకుంది. ప్రజలు పెద్ద ఎత్తున మేడారానికి చేరుకొని గుడారాల్లో నివాసం ఉంటున్నారు. కొంతమంది మూడు రోజులపాటు మేడారంలో ఉంటూ మొక్కులు చెల్లించుకుంటున్నారు. దాంతో పరిసర ప్రాంతాలన్నీ గుడారాలతో నిండిపోయాయి.

సంపాదకీయం

కార్యాచరణ లేని మ్యూనిచ్ సభ !

తోడేళ్లు - గొర్రెలను ఒక దగ్గర చేర్చి భద్రత గురించి చర్చ పెడితే ఏం జరుగుతుంది ? గొర్రెలను తినేందుకే తాము పుట్టామని తోడేళ్లు, వాటి నుంచి రక్షణ కోసమే తాము ఇక్కడకు వచ్చినట్లు గొర్రెలు చెబుతాయి. ఏకీభావం కుదిరేదేనా? ఫిబ్రవరి 16-18 తేదీల్లో అలాంటి ప్రహసనమే అరవయ్యవ మ్యూనిచ్ భద్రతా మహాసభలో జరిగింది. ప్రతి ఏటా జర్మనీలో ఒక స్వచ్ఛంద సంస్థ నిర్వహించే ఈ సమావేశాల్లో అనేక దేశాలకు చెందిన వివిధ రంగాల నిపుణులు, రాజకీయవేత్తలు, అధికారంలో ఉన్న వారు పాల్గొంటారు.ఈ సమావేశాల తీరుతెన్నులు చూసిన వారు మ్యూనిచ్ నిబంధన అని సరదాగా ఒక అంశాన్ని చెప్పారు. అదేమంటే భాగస్వామిగా మారు, అందరితో సంభాషించు అంతేగాని ఉద్బోధలు చేయకు, ఎవరినీ అలక్ష్యం చేయకు. తాజా సమావేశాల తీరు అలాగే ఉంది. ప్రపంచం నలుమూలలా భద్రతకు ముప్పు తెస్తున్న అమెరికా మొదలు తాజాగా దాని దుర్మార్గానికి, అసలు ఉనికికే ముప్పు పొంచి ఉన్న పాలస్తీనా ప్రతినిధుల వరకు ఈ సమావేశాల్లో భద్రత గురించి మాట్లాడారు. కొందరు ఉపన్యాసాలు చెబితే మరికొందరు ఆవేదన వెలిబుచ్చారు. అమెరికా తరఫున ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ మాట్లాడుతూ ఉక్రెయిన్‌ను గానీ ప్రపంచ వ్యవహారాల్లో నాయకత్వ పాత్రను గాని వదులుకోబోమని సెలవిచ్చింది. పశ్చిమ దేశాల చేతిలో కీలుబొమ్మగా మారి రష్యా ఉనికికే ముప్పు తెచ్చేందుకు పూనుకున్న జెలెన్‌స్కీ, అతగాడికి అన్ని విధాలుగా మద్దతిస్తున్న దేశాల ప్రతినిధులందరూ మ్యూనిచ్ సమావేశాల్లో కొలువుతీరి సానుభూతి ఒలకపోశారు. తమకు ప్రపంచమంతా ఆయుధాలు, అన్ని రకాల సాయం చేయాలని జెలెన్‌స్కీ ప్రసంగాలు చేశాడు. ఉక్రెయిన్ మిలిటరీ దగ్గర మందుగుండు సామగ్రి నిండుకుందని, రష్యా మరికొన్ని ప్రాంతాలను స్వాధీనం చేసుకోనుందని చెప్పటం తప్ప రెండు దేశాల మధ్య వివాదాన్ని పరిష్కరించాలని చెప్పిన వారు లేరు. తాము తటస్తులమని, స్వచ్ఛంద సంస్థ అని చెప్పుకుంటున్న ఈ సమావేశాల నిర్వాహకులు రష్యా, ఇరాన్‌లను అసలు ఆహ్వానించనేలేదు. ఏమిటంటే ఆ దేశాలకు ప్రపంచ భద్రత గురించి పట్టదు,శ్రద్ధ లేదు, అర్థవంతమైన చర్చల మీద ఆసక్తి లేదు అని సాకులు చెబుతున్నారు. భద్రతా మండలిలో ఇజ్రాయిల్ దుర్మార్గాలను సమర్ధిస్తూ వీటోలు చేస్తున్న అమెరికాకు పట్టిందా? అసలు ఆ దేశాల వారేం చెబుతున్నారో వినాల్సిన అవసరం లేదా ?ఈ వివక్షలోనే నిర్వాహకుల మొగ్గు ఎటువైపు ఉందో, వారిని తెరవెనుక నుంచి ఆడిస్తున్నది ఎవరో స్పష్టం అవుతోంది.



ప్రస్తుతం రష్యా జరుపుతున్న సైనిక చర్యతో ఉక్రెయిన్‌లో జనం ఇబ్బందులు పడుతున్నమాట వాస్తవం, వారికి శాంతి కావాలి.అక్కడి జనాల మీదే కాదు, దాని ప్రభావం ఏదో విధంగా ప్రపంచం మొత్తం మీద పడుతోంది. పశ్చిమ దేశాలిచ్చిన ఆయుధాలు, డబ్బుతో రష్యా సేనల మీద జెలెన్‌స్కీ సేనలు పోరాడుతున్నాయి. గాజాలో జరుగుతున్న మారణకాండ, పాలస్తీనియన్లను పూర్తిగా అంతం చేసే దిశగా సాగుతున్న ఇజ్రాయిల్ దుర్మార్గం, దానికి మద్దతిస్తున్న పశ్చిమ దేశాల గురించి ఎవరూ పట్టించుకోలేదు. భద్రత ఉక్రేనియన్లతో పాటు పాలస్తీనా వారికి కూడా కావాలి కదా? ఎందుకీ వివక్ష? తనకు తలపెట్టిన ముప్పును తప్పించే చర్యలు తీసుకున్న మరుక్షణమే దాడులను నిలిపి వేస్తామని రష్యా ఇప్పటికి ఎన్నోసార్లు ప్రకటించింది. అలాంటి మాట ఇజ్రాయిల్ వైపు నుంచి రాదేం. తమ దేశం మీద దాడులు చేసిన హమాస్ సాయుధులను అంతం చేసే పేరుతో అన్నెం పున్నెం ఎరుగని నిరాయుధులైన మహిళలు, పిల్లలను చంపి వేస్తున్నారు, మొత్తం నివాసాలను నేలమట్టం చేస్తున్నారు, జనాలను అటూ ఇటూ తరుముతూ ఆకలి, రోగాలతో మాడ్చి చంపుతున్నారు. తాను ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహును వ్యతిరేకిస్తాను అదే సమయంలో గాజాల్లో జరుపుతున్న దాడులను సమర్థిస్తాను అని ఇజ్రాయిల్ నుంచి వచ్చిన ప్రతినిధి చెబితే తప్పన్నవారు ఒక్కరూ లేరు. ఒక్క గాజానే కాదు, సూడాన్ తదితర ప్రాంతాల్లో తలెత్తిన ఏ సంక్షోభమూ ఈ సమావేశాల్లో చర్చకే రాలేదు. వచ్చామా, తిన్నామా, తాగామా ముందే నిర్ణయించుకున్న ప్రకారం కొందరి మీద రాళ్లేశామా అన్నట్లుగా వచ్చిన వారి తీరుంది. అమెరికా, ఇతర సామ్రాజ్యవాద దేశాల దుష్టక్రీడలతో ప్రపంచంలో రోజూ ఏదో ఒక మూల అశాంతి, అభద్రత తలెత్తుతూనే ఉంది. రోజురోజుకూ మరింత ప్రమాదకరంగా మారుతోంది.ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. నిజంగా ప్రపంచ భద్రతను కోరుకుంటున్న దేశాల ప్రతినిధులు కూడా ఈ సమావేశాల్లో పాల్గొన్నప్పటికీ మొత్తం మీద ధోరణిని వర్ణిస్తూ ఇది వరుస తప్పిన ప్రపంచ సమావేశం అన్న ఒకరి వ్యాఖ్య ఎంతో సముచితంగా ఉంది.

పశ్చిమ దేశాలిచ్చిన ఆయుధాలు, డబ్బుతో రష్యా సేనల మీద జెలెన్‌స్కీ సేనలు పోరాడుతున్నాయి. గాజాలో జరుగుతున్న మారణకాండ, పాలస్తీనియన్లను పూర్తిగా అంతం చేసే దిశగా సాగుతున్న ఇజ్రాయిల్ దుర్మార్గం, దానికి మద్దతిస్తున్న పశ్చిమ దేశాల గురించి ఎవరూ పట్టించుకోలేదు. భద్రత ఉక్రేనియన్లతో పాటు పాలస్తీనా వారికి కూడా కావాలి కదా? ఎందుకీ వివక్ష? తనకు తలపెట్టిన ముప్పును తప్పించే చర్యలు తీసుకున్న మరుక్షణమే దాడులను నిలిపివేస్తామని రష్యా ఇప్పటికి ఎన్నోసార్లు ప్రకటించింది. అలాంటి మాట ఇజ్రాయిల్ వైపు నుంచి రాదేం.

స్థాయి హోదాతో రాదు, తీసుకున్న నిర్ణయాలతో వస్తుంది



డాక్టర్ దేవరాజు మహారాజు

మూర్ఖుడి దృష్టి ధర్మం మీద ఉంటుంది
తెలివిగలవాడి దృష్టి జ్ఞానం మీద ఉంటుంది.

మృత్యు వ్యాపారి, డైనమైట్ కింగ్ మరణించాడు అనే వార్త-దాని కింద తన ఫొటో చూసి ఒక వ్యక్తి ఖంగు తిన్నాడు. ఆ ఫొటో తనదే. కింద పేరు కూడా తనదే-ఆల్‌ఫ్రెడ్ నొబెల్.

ఆ రోజు ఆ పత్రిక ఆఫీసులో ఏదో పొరపాటు జరిగి ఉంటుంది. 'శ్రద్ధాంజలి'-శీర్షిక కింద ఎవరి గురించో రాయబోయి తన గురించి రాశారు. విషయం పూర్తిగా తెలుసుకోకుండా, తొందరపడి వేశారు. సరే, మరునాడు సవరణ ప్రచురిస్తారు. అది మామూలే. అయితే విషయం అదికాదు. జనం దృష్టిలో తను హంతకుడిగా, మారణహోమాలు జరిపించే వాడిగా ఉన్నానన్న మాట! 'తనను 'మృత్యు వ్యాపారి' అని అన్నారంటే, అందుకు కారణం తను డైనమైట్‌ను కనుక్కోవడమే కదా? ఇక నుంచి తను ప్రపంచ శాంతి కోసం తప్పక కృషి చేయాల్సిందే- అని అనుకుని ఒక దృఢ నిశ్చయానికి వచ్చాడు. ఆయనే శాస్త్రవేత్త ఆల్‌ఫ్రెడ్ నొబెల్! తన ఆస్తినంతా ఒక ట్రస్ట్‌కు రాసిచ్చాడు. మానవత్వాన్ని నిలపడానికి, మహోన్నతమైన సేవలు అందించే ప్రపంచ పౌరులకు తన పేరుతో ప్రతియేటా 'నొబెల్ పురస్కారాలు' అందించాలని ఆ ట్రస్ట్‌ను ఆదేశించాడు. అప్పటి నుండి శాంతి స్థాపనకు సంబంధించి. వైద్య - విజ్ఞాన రంగాలలో నొబెల్ పురస్కారాలు ప్రకటించబడుతూ ఉన్నాయి. మానవాళి అభ్యున్నతి కోసం. సమాజ పురోగతి కోసం ఇలాంటి నిర్ణయాలు ఎంత మంది తీసుకోగలరూ? శాస్త్రవేత్తగా ఆయన అందుకున్న స్థాయి గొప్పది. కానీ, మానవీయ విలువల్ని నిలుపడానికి తీసుకున్న నిర్ణయంతో ఆయన స్థాయి అనూహ్యంగా ఎన్నోరెట్లు పెరిగిపోయింది కదా? అందుకే చెప్పేది-స్థాయి అనేది కేవలం హోదాతోనే రాదు. తీసుకున్న నిర్ణయాలతో కూడా వస్తుంది!

ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ తన సాపేక్ష సిద్ధాంతం గురించి అనేక విశ్వవిద్యాలయాల్లో ఉపన్యసించేవాడు. అతనితో పాటు అతని కారు డ్రైవరు కూడా ఆడిటోరియంలోకి వెళ్లి వెనక సీట్లో కూర్చునేవాడు. అయితే ఎప్పుడూ ఐన్‌స్టీన్ ఉపన్యాసం శ్రద్ధగా వినేవాడు. మంచి గ్రహణ శక్తి గల డ్రైవర్ హ్యారీ ఒక సారి ఐన్‌స్టీన్ తో సరదాగా ఇలా అన్నాడు.

"ప్రొఫెసర్ సర్! నాకు మీ ఉపన్యాసం అంతా కంఠతా వచ్చేసింది అవకాశం ఇస్తే పొల్లు పోకుండా మీకు అంతా అప్పజెపుతా!"

"అవునా? అయితే వచ్చేవారం నువ్వే మాట్లాడుదువు గానీ- మనం వచ్చేవారం డార్ట్ మౌత్ అనే చోటికి వెళ్లాల్సి ఉంది. అక్కడి వాళ్లు నన్ను చూడలేదు కాబట్టి గుర్తుపట్టరు. అక్కడ నువ్వే నా బదులు మాట్లాడు. నేను వెళ్లి వెనక సీట్లో కూర్చుని వింటాను" అని పెద్దగా నవ్వుతూ అన్నాడు ఐన్ స్టీన్. ఊరికే అనడం కాదు, దాన్నే నిజం చేశాడు. డ్రైవర్ హ్యారీ వెళ్లి ఐన్‌స్టీన్ ఉపన్యాసాన్ని తు.చ. తప్పకుండా సభికులకు అప్పజెప్పాడు. వెనక కూర్చుని విన్న ఐన్‌స్టీన్ డ్రైవర్ జ్ఞాపక శక్తికి అబ్బురపడ్డాడు. ఇంతలో ఒక ప్రమాదం జరిగింది. సభికుల్లోంచి ఒక ప్రొఫెసర్ గారు లేచి, ఒక కఠిన మైన ప్రశ్న అడిగాడు. డ్రైవర్ హ్యారీ దానికి సమాధానం చెప్పలేదు. అలాగని తను ఎవరన్నది చెప్పుకోనూ లేదు. అందుకే తన తెలివిని ప్రదర్శించాడు. ఐన్‌స్టీన్ స్థాయి ఎక్కడా తగ్గకుండా సమయస్ఫూర్తితో ఇలా అన్నాడు. "ఇంతచిన్న ప్రశ్నకు నేను సమాధానం చెప్పాలా? దీనికి నా డ్రైవర్ వచ్చి చెపుతాడు ఒక్క నిమిషం ఆగండి!" - అంటూ వెనక్కి చూడకుండా- వెనక వరుసలో కూర్చున్న ఐన్‌స్టీన్ దగ్గరికి వెళ్లాడు. ఐన్‌స్టీన్ గబుక్కున వెళ్లి ఆ ప్రశ్నకు సామాధానం చెప్పాడు.

ఈ సంఘటనలో అంత పెద్ద శాస్త్రవేత్త అయి ఉండి కూడా ఒక చిన్న ఉద్యోగి డ్రైవర్ ప్రతిభకు కూడా అవకాశం కల్పించాడు ఐన్‌స్టీన్. ఒక రకంగా ప్రోత్సహించాడు. వేరే వాళ్లయితే "నీకేం తెలుసురా? నోరు మూసుకుని కూర్చో"- అని అనేవారు. ఇక్కడ డ్రైవర్ సమయస్ఫూర్తి అభినందించదగింది. దాన్ని సరదాగా మన్నించిన ఐన్‌స్టీన్ హుందాతనం - ఎంత గొప్పదీ?

భారత తొలి ప్రధాని పండిత్ జవహర్ లాల్ నెహ్రూ జీవితంలో కూడా హుందాగా వ్యవహరించిన సంఘటనలు అనేకం ఉన్నాయి. తప్పుచేసిన వారిని మెత్తగా మందలించి, వారిని సరైన దారిలో పెట్టడం ఆయనకు చేతనయ్యేది. దేశ ప్రధానిగా ఒక స్థాయికి చేరడం ఒక ఎత్తయితే, మానవవాదిగా అందుకు ఎన్నోరెట్లు ఎదిగి ప్రవర్తించడం ఆయన జీవితంలో చూస్తాం. నైతికంగా దిగజారి ఉన్నత పదవులు అలంకరించిన వారి గురించి ఏం మాట్లాడతాం? సమకాలీనంలో అలాంటి వారిని ఈ దేశ ప్రజలు ప్రత్యక్షంగా చూస్తున్నారు. అందుకే గతానికీ, వర్తమానానికీ పోల్చి చూసుకుంటున్నారు.


"జవహర్‌లాల్ నెహ్రూ పట్ల పార్టీలో ఆరాధనాభావం పెరిగిపోతూ ఉంది. దీన్ని అరికట్టకపోతే ఆయన మరో సీజర్‌లా తయారయ్యే అవకాశం ఉంది. ఇది పార్టీ మనుగడకు ఎంత మాత్రం సరైనది కాదు" - చాణక్య

కలకత్తా నుండి వెలువడే ఒక పత్రికలో కలం పేరుతో నెహ్రూ తన మీద తనే విమర్శనాస్త్రాలు సంధించుకునేవాడు. నెహ్రూ అంటే గిట్టని వారెవరో రాస్తున్నారని అందరూ అనుకునేవారు 'చాణక్య'-అనేది ఆయన కలం పేరని ఎవరికీ తెలిసేది కాదు. ఈ రోజుల్లో ఇలాంటి వారున్నారా? చదవడం, రాయడం వచ్చిన వారు అధికారంలో ఉండడమనేది గతంలో- అక్టోబరు2,1957. ఢిల్లీలోని రాంలీలా మైదాన్‌లో ఒక కార్యక్రమం జరుగుతుండగా షార్ట్ సర్క్యూట్ వల్ల షామియానా అంటుకుని మండిపోతోంది. హరీష్‌చంద్ర అనే కుర్రాడు కార్యక్రమంలో ఉన్న పండిత్ నెహ్రూని చేయిపట్టుకుని బయటికి తీసుకెళ్ళాడు. తర్వాత 20 అడుగుల స్తంభం ఎక్కి జేబులోంచి కత్తి తీసి షామియాన గుడ్డను కత్తిరించాడు. ఆ విధంగా వందలాది జనాన్ని ప్రమాదంలోంచి కాపాడాడు. ఈ ప్రయత్నంలో బాలుడు హరీష్ చంద్ర చేతులు కాలిపొయ్యాయి. ఇదంతా చూసిన నెహ్రూ చలించిపోయారు. సాహస బాలల అవార్డు నెలకొల్పారు. తొలిసారి తొలి అవార్డు ఆయనే హరీష్‌చంద్రకు అందించారు. అప్పటి నుండి 16సం॥లోపు ఉన్న 25 మంది సాహస బాలలకు ప్రతి సంవత్సరం ఈ అవార్డు అందిస్తున్నారు. తొలి భారత ప్రధానిని రక్షించిన ఆ హరీష్‌చంద్ర 75 ఏండ్ల వయసులో అజ్ఞాత జీవితం గడిపాడని నవంబర్ 2023లో ఒక వార్త బయటికొచ్చింది. అది మళ్లీ వేరే విషయం.

"సమయానికి కొలమానం సంవత్సరాలు గడిచిపోవడం కాదు. ఆ కాలంలో మనం ఏం చేశాం? ఎలా ఉన్నాం? ఏం సాధించాం? అన్నది ముఖ్యం!" అని అన్నాడు జవహర్‌లాల్ నెహ్రూ.

ఒకసారి నెహ్రూజీ పాల్గొన్న డిన్నర్‌లో ఒక సంఘటన జరిగింది. విలాసవంతమైన ధనవంతులు పాల్గొన్న ఆ పార్టీలో అన్నీ వెండి పాత్రలు, వెండి స్పూన్‌లు వాడారు. వెండి స్పూన్‌లు చూసేసరికి నెహ్రూ బృందంలో ఒకడికి ఆశ పుట్టింది. ఒక స్పూన్ మెల్లెగా కోటు జేబులో వేసుకున్నాడు. అది నెహ్రూజీ కంటపడింది. అయితే అందరి ముందూ చెప్పలేదు. 'ఏదో రకంగా ఆ విషయం బయట పడితే పోయేది వాడి పరువు కాదు తన పరువు'-అనుకుని ఆ ప్రమాదాన్ని తప్పించడం ఎలాగా అని ఆలోచించాడు వెంటనే ఒక ప్రకటన చేశాడు.

"లేడీస్ అండ్ జంటిల్‌మెన్! నేనొక మేజిక్ చేస్తా చూడండి. నా కోటు జేబులో స్పూన్ వేసుకుని మా వాడి కోటు జేబులోంచి తీస్తాను"- అన్నాడు. అందరూ ఆశ్చర్యంగా ఆయన వైపు చూశారు. నెహ్రూ అంతటి వాడు మేజిక్ చేస్తానంటే ఎందుకు చూడరూ? ఒక స్పూన్ అందరికీ



చూపించి, తన కోటు జేబులో వేసుకున్నాడు. రెండుసార్లు చప్పట్లు చరిచి ఓ నాలుగుసార్లు చిటికెలు వేశాడు. ఏదో మేజిక్ అయిపోయినట్లు- "యువర్ అటెన్షన్ ప్లీజ్! చూడండి- స్పూన్ మా వాడు తన కోటు జేబులోంచి తీస్తాడు" - అని అన్నాడు. అవతల వాడికి మరో మార్గం లేదు, కోటు జేబులోంచి స్పూన్ తీసి, అందరికీ చూపుతూ టేబుల్ మీద పెట్టాడు. అంతే-అందరూ ఒహోహో-ఎలా సాధ్యం? అని ఆశ్చర్యపోతూ ఉంటే- "ఆగండాగండి! మేజిక్ ఇంకా అయిపోలేదు. అదే స్పూన్‌కు రెప్లికా సృష్టించాను అది ఇప్పుడు మీ ముందు పెడతాను-" అని తన కోటు జేబులోని స్పూన్ కూడా తీసి అందరికీ చూపుతూ టేబుల్ మీద పెట్టాడు. గొప్ప రాజకీయ దురంధరుడిగా ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన జవహర్‌లాల్ నెహ్రూ గొప్ప మెజీషియన్ కూడానా? అని అందరూ ఆశ్చర్యపోయారు. హాలు చప్పట్లతో మారు మోగిపోయింది. ఇందులో తప్పుచేసిన వాణ్ణి తెలివిగా బయట పడేయడం జరిగింది. హుందాగా మందలించడం కూడా జరిగింది. విజ్ఞత, వివేకం ఉన్న వారికే అది సాధ్యం!

మన బాల నరేంద్ర జీవితంలో కూడా అద్భుతమైన సంఘటనలు జరిగాయి. ఆరో తరగతిలో ఆయన పేరు స్కూలు నుండి తొలగించడానికి ముందు ఐదో తరగతి పరీక్షలో ఒక ప్రశ్న ఇలా వచ్చింది 'జగన్నాథ్ టెంపుల్ ఎక్కడ ఉంది?" బాల నరేంద్ర ముందు కూర్చున్న విద్యార్థి 'పూరి' అని రాశాడు. వెనక కూర్చుని కాపీకొట్టే మన నరేంద్ర కూడా 'పూరి' అనే రాద్దామను కున్నాడు. కానీ, మళ్లీ ఆలోచనలో పడ్డాడు. పూరి అని రాస్తే కాపి కొట్టానని తెలిసిపోతుంది కాబట్టి 'చపాతి' అని రాశాడు. ఇందులో హైలైట్ ఏమిటంటే-వాళ్ల టీచర్ ఇద్దరికీ రైట్ వేసి మార్కు ఇచ్చింది. హెడ్మాస్టర్ పరిశీలించి, ఇలా ఎందుకు ఇచ్చావ్ అని టీచరమ్మను అడిగితే, 'ఆ పోనీండ్ సార్! ఆరెండింటికీ వాడేది ఒకే పిండి కదా?-'అని అంది. హెడ్మాస్టర్ కండ్లు తిరిగి పడిపోయాడు. ఒకసారి గ్రౌండ్‌లో ఆడుకుంటున్న పుడు బాల నరేంద్ర ఫ్రెండ్ ఒక ప్రశ్న అడిగాడు.

"గాంధీజీ కొడుకు పేరేమిట్రా? నీకు తెలుసా?" అని అడిగాడు. తెలియదని చెప్పడం బాలనరేంద్ర ఇంటావంటా లేదుకదా? దీర్ఘంగా ఆలోచించి-

"దినేషన్" అని చెప్పాడు.

"కాదనుకుంటారా? ఆ పేరు ఎప్పుడూ విన్లేదు"- అన్నాడు ఫ్రెండు.

"నీ ముఖం! నీకేం తెలుసూ? ఫాదర్ ఆఫ్ దినేషన్- అని ఎప్పుడూ విన్లేదా? అని సీరియస్‌గా ముఖం పెట్టాడు బాల నరేంద్ర. ఆ ఫ్రెండుగాడు తల బాదుకుని 'ఒరేయ్! అది ఫాదర్ ఆఫ్ ద నేషన్ రా! దినేషన్ కాదు" అన్నాడు. ... పకపకా నవ్వుతూ- "అన్నింటికీ అలా తప్పులు వెతకకు మిత్రా! నేను పెరిగి పెద్దవాడినయ్యాక నీ అకౌంట్లో రూ. 15 లక్షలు వేస్తారా-" అని బతిమిలాడుకున్నాడు. బాల నరేంద్ర!

- కేంద్ర సాహిత్య అకాదమి అవార్డు విజేత,
విశ్రాంత బయాలజీ ప్రొఫెసర్ (మెల్బోర్న్ నుంచి)

అక్టోబరు2,1957. ఢిల్లీలోని రాంలీలా మైదాన్‌లో ఒక కార్యక్రమం జరుగుతుండగా షార్ట్ సర్క్యూట్ వల్ల షామియానా అంటుకుని మండిపోతోంది. హరీష్‌చంద్ర అనే కుర్రాడు కార్యక్రమంలో ఉన్న పండిత్ నెహ్రూని చేయి పట్టుకుని బయటికి తీసుకెళ్ళాడు. తర్వాత 20 అడుగుల స్తంభం ఎక్కి జేబులోంచి కత్తి తీసి షామియాన గుడ్డను కత్తిరించాడు. ఆ విధంగా వందలాది జనాన్ని ప్రమాదంలోంచి కాపాడాడు. ఈ ప్రయత్నంలో బాలుడు హరీష్ చంద్ర చేతులు కాలిపొయ్యాయి. ఇదంతా చూసిన నెహ్రూ చలించిపోయారు. సాహస బాలల అవార్డు నెలకొల్పారు. తొలిసారి తొలి అవార్డు ఆయనే హరీష్‌చంద్రకు అందించారు. అప్పటి నుండి 16సం॥లోపు ఉన్న 25 మంది సాహస బాలలకు ప్రతి సంవత్సరం ఈ అవార్డు అందిస్తున్నారు.

మన బాల నరేంద్ర జీవితంలో కూడా అద్భుతమైన సంఘటనలు జరిగాయి. ఆరో తరగతిలో ఆయన పేరు స్కూలు నుండి తొలగించడానికి ముందు ఐదో తరగతి పరీక్షలో ఒక ప్రశ్న ఇలా వచ్చింది 'జగన్నాథ్ టెంపుల్ ఎక్కడ ఉంది?" బాల నరేంద్ర ముందు కూర్చున్న విద్యార్థి 'పూరి' అని రాశాడు. వెనక కూర్చుని కాపీకొట్టే మన నరేంద్ర కూడా 'పూరి' అనే రాద్దామను కున్నాడు. కానీ, మళ్లీ ఆలోచనలో పడ్డాడు. పూరి అని రాస్తే కాపి కొట్టానని తెలిసిపోతుంది కాబట్టి 'చపాతి' అని రాశాడు. ఇందులో హైలైట్ ఏమిటంటే-వాళ్ల టీచర్ ఇద్దరికీ రైట్ వేసి మార్కు ఇచ్చింది. హెడ్మాస్టర్ పరిశీలించి, ఇలా ఎందుకు ఇచ్చావ్ అని టీచరమ్మను అడిగితే, 'ఆ పోనీండ్ సార్! ఆరెండింటికీ వాడేది ఒకే పిండి కదా?-'అని అంది. హెడ్మాస్టర్ కండ్లు తిరిగి పడిపోయాడు.

తెలంగాణాకు కృష్ణా జలాల్లో న్యాయమైన వాటను సాధించే అంశంపై రేవంత్‌రెడ్డి నూతన ప్రభుత్వం వెంటనే శ్రద్ధ చూపించాల్సిన అవసరం ఉన్నది. తెలంగాణాలో గత ప్రభుత్వంలో జరిగిన లోపాలపై చర్చించాలి. కాదనలేం కానీ అంతకన్నా ముందు తక్షణావసరాలపై చొరవచూపాలి. శ్వేత పత్రాలను విడుదల చేస్తూ ప్రాజెక్టుల చుట్టూ విమర్శలు, ప్రతి విమర్శలతో కాలక్షేపం చేయటం సరికాదు. కీలకమైన ట్రిబ్యునల్‌కు సంబంధించిన అంశాలపై దృష్టిని సారించాలి. వచ్చే నెల నుండే వాదనలు ప్రారంభం కావాల్సి ఉండగా అందుకు సంబంధించిన స్టేట్మెంట్ ఆఫ్ కేసు (ఎస్‌ఓసి)ని ఇంతవరకు మన ప్రభుత్వం తరపున దాఖలు చేయలేదు. నూతన ప్రభుత్వం నుంచి ఎలాంటి ఉత్తర ప్రత్యుత్తరాలు జరపకపోవడంతో ఇంటర్ స్టేట్ విభాగం అధికారులు ఏం చేయాలో తెలియని సందిగ్ధ స్థితిలో ఉన్నారు.


కరువు వర్షపాతం లాంటి పరిస్థితులతో పాటు సాగుకు యోగ్యమైన భూములు క్యాచ్‌మెంట్ ఏరియా విస్తీర్ణం తదితర అంశాల వారీగా ట్రిబ్యునల్స్ నదీ జలాల్లో వాటాలను కేటాయిస్తాయి. అందుకు విరుద్ధంగా కేవలం అప్పటికే వినియోగంలో ఉన్న కృష్ణా జలాలను మాత్రమే ఏపీ పునర్విభజన చట్టం 2014 లోని సెక్షన్ 89 ప్రకారం ప్రాజెక్టుల వారిగా ఏపీ, తెలంగాణకు జలాలను కేటా



కృష్ణాజలాలపై నిర్లక్ష్యమా! అవగాహనా లోపమా?

యించాలని కేంద్ర ప్రభుత్వం గతంలో బ్రిజేష్ కుమార్‌కు మార్గదర్శకాలను జారీ చేసింది. కానీ, ఆ మార్గదర్శకాలతో తెలంగాణకు ఒరిగిందేమీ లేదు. అంతర్రాష్ట్ర జలవివాదాలు చట్టం 1956లోని సెక్షన్ 3 ప్రకారం ట్రిబ్యునల్ విచారణ చేసే అధికారం కల్పించాలని సుదీర్ఘపోరాటం చేసింది. దీంతో దిగొచ్చిన కేంద్రం సెక్షన్3 ప్రకారం కృష్ణా జలాలను పంపిణీ చేయాలని, కృష్ణాజల వివాద ట్రిబ్యునల్ -2కు గతేడాది అక్టోబర్ నెలలో నూతన మార్గదర్శకాలను జారీ చేసింది. ఉమ్మడి ఏపీకి కేటాయించిన జలాలను ఇరు రాష్ట్రాల మధ్య పున:పంపిణీ చేయాలని, గోదావరి డైవర్షన్ ద్వారా వచ్చే 45 టీఎంసీల నీటి విషయాన్ని కూడా తేల్చాలని ట్రిబ్యునల్ సిఫారసు చేసింది. దీనితో నూతన మార్గదర్శకాల ప్రకారం విచారణ చేపట్టేందుకు బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్-2 సిద్ధమైంది.

కృష్ణా జలాల్లో తెలంగాణకు అత్యంత కీలకమైన న్యాయమైన వాటా సాధన కోసం ట్రిబ్యునల్ ఎదుట వాదనలను వినిపించాలంటే మన రాష్ట్ర ప్రభుత్వం అంతర్రాష్ట్ర అంశాల్లో అనుభవజ్ఞులైన సమర్థులైన అధికారులు, సహాయకులను ఇంటర్ స్టేట్ విభాగంలో నియమించాలి. వారికి ఈ.ఎన్.సి. జనరల్ ఎప్పటికప్పుడు దిశానిర్దేశం చేస్తూ ఉండాలి. కానీ, ప్రస్తుతం ఆ పరిస్థితి లేకుండా పోయింది. శ్వేత పత్రం తయారీ, మేడిగడ్డ పర్యటనపై దృష్టి సారించినంతగా ఇంటర్ స్టేట్ విభాగంపై, ట్రిబ్యునల్ అంశంపై ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి సారించలేదు. వెంటనే ఇంటర్ స్టేట్ అధికారులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి, వారికి దిశానిర్దేశం చేసినందుకు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టక పోవటం అవగాహనా లోపమా? నిర్లక్ష్యమా అర్థం కావటం లేదు. మరొక వైపు ఇంటర్ స్టేట్ విభాగం ఛీఫ్ ఇంజనీర్ మోహన్‌కుమార్ ఇటీవలే నెలరోజులు సెలవుపై వెళ్లడంతో ప్రభుత్వ బాధ్యతలను ఈఎంసి జనరల్ వద్ద విధులు నిర్వహిస్తున్న చీఫ్ ఇంజనీర్ శంకర్ నారాయణకు అప్పగించింది. తెలంగాణ తరపున ట్రిబ్యునల్ ఎదుట బలమైన వాదనలు వినిపించేందుకు గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం సీనియర్ న్యాయవాదులు వైద్యనాథన్, రవీంద్రరావు, నిఖిల్ స్వామి, తదితరులను నియమించింది. కానీ ప్రస్తుతం రేవంత్ రెడ్డి ప్రభుత్వం తమను కొనసాగిస్తుందా? లేదా? అనే సందిగ్ధంలో న్యాయవాదులు పడిపోయారు. ఆ న్యాయవాదులు విచారణకు సంబంధించిన అంశాలను పొందుపరచడానికి సందేహాన్ని వ్యక్తం చేస్తున్నట్టు తెలుస్తుంది. నూతన ప్రభుత్వాన్ని నుంచి స్పష్టమైన హామీనిస్తే తప్ప ట్రిబ్యునల్‌కు సంబంధించిన అంశాలను ముట్టుకోకూడదనే భావనలో వారు ఉన్నట్టు తెలుస్తోంది. అయినప్పటికీ అంతర్రాష్ట్ర జలవిభాగం అధికారులతోగానీ, న్యాయవాదులతోగానీ, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు సమావేశాన్ని నిర్వహించలేదు. దీంతో ఏం చేయాలో తెలీక అంతర్రాష్ట్ర జల విభాగం అధికారులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ఈ విషయంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎంత త్వరగా నిర్ణయాలను తీసుకుంటే తెలంగాణకు అంత మంచిది.



- డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్, 9849328496

హిందూత్వ ప్రాతిపదికన జనాభా విధానం!

వేగంగా జనాభా పెరగడం వల్ల ఎదురయ్యే సవాళ్ళను, జనాభా మార్పులను అధ్యయనం చేసేందుకు ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన బడ్జెట్ ప్రసంగంలో ప్రకటించారు. ఇటువంటి కమిటీ గురించి బడ్జెట్ ప్రసంగంలో ప్రకటించడం ఇక్కడ ఆసక్తి రేకెత్తించే అంశం. జనాభా పెరుగుదలపై అధ్యయనం చేసేందుకు కమిటీని ఏర్పాటు చేసి దాని ఆధారంగా కొత్త జనాభా విధానాన్ని రూపొందించాలని ప్రభుత్వం భావించినట్లైతే, దాని గురించి ప్రస్తావన పార్లమెంట్‌ను ఉద్దేశించి రాష్ట్రపతి చేసే ప్రసంగంలో వుండాలి.'వేగంగా జనాభా పెరుగుదల' అన్న అంశమే వివాదాస్పదంగా వున్నందున ఇక ఉన్నత స్థాయి కమిటీ ప్రయోజనం కూడా అస్పష్టంగా వుంది. పైగా, జనగణన నిర్వహించనిదే, కమిటీ పరిశీలించడానికి అవసరమైన డేటా ఎక్కడ నుండి వస్తుంది?

జనాభా నియంత్రణ, విధాన రూపకల్పనకు సంబంధించి ఇటువంటి చర్య తీసుకోవడానికిగల నేపథ్యాన్ని ఇక్కడ పరిశీలించాల్సి వుంది. 2022 అక్టోబరులో విజయదశమి నాడు ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ప్రసంగిస్తూ, జనాభా నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఇది అందరికీ సమానంగా వర్తింపచేయాలని కూడా కోరారు. 'మతం ప్రాతిపదికన జనాభా అసమానతల' ముప్పుల గురించి ఆయన హెచ్చరించారు. దీనివల్ల తూర్పు తైమూర్, దక్షిణ సూడాన్, కొసావోల్లో జరిగినట్లుగా కొత్త దేశాల ఏర్పాటుకు దారి తీసే అవకాశం వుందన్నారు. "జనాభా నియంత్రణతో పాటుగా మత ప్రాతిపదికన జనాభా సంతులత కూడా కీలకమైన అంశమే, దాన్ని ఎంత మాత్రమూ నిర్లక్ష్యం చేయరాదు." అంటూ తన ప్రసంగాన్ని ముగించారు. భగవత్ ప్రసంగాన్ని, ఆర్‌ఎస్‌ఎస్ తీసుకువచ్చిన ఇతర సాహిత్యాన్ని చూస్తే సరిహద్దుల అవల నుండి చొరబాట్ల వల్ల ఏర్పడుతున్న 'మతపరమైన అసమానత'పై, బలవంతపు మత మార్పిడులపై ప్రతీసారీ ఆర్‌ఎస్‌ఎస్ ఇదే వాదన చేస్తోంది. 1951 నుండి 2011 మధ్య కాలంలో 'భారతీయ మూలాలకు' చెందిన మతాలు 88 శాతం నుండి 83.8 శాతానికి పడిపోగా ముస్లిం జనాభా మాత్రం 9.8 శాతం నుండి 14.22 శాతానినికి పెరిగిందని భగవత్ తన ప్రసంగంలో చెప్పుకొచ్చారు.

మతపరమైన మార్పిడి, చొరబాట్ల కారణంగా మతాల మధ్య అసమానత పెరిగిందని, ముఖ్యంగా సరిహద్దు ప్రాంతాల్లో ఈ పరిస్థితి మరీ ఎక్కువగా వుందని, దేశ ఐక్యత, సమగ్రత, సాంస్కృతిక గుర్తింపునకు ముప్పుగా పరిణమిస్తోందని ఆర్‌ఎస్‌ఎస్ తీవ్రమైన వాదనలు చేస్తూనే వుంది. ఆర్‌ఎస్‌ఎస్ వ్యక్తపరుస్తున్న ఈ రకమైన ఆందోళనే...వేగంగా జనాభా పెరుగుదల, జనాభా మార్పులపై అధ్యయనం చేయడానికి ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేయాలన్న ప్రకటన వెలువడడానికి దారితీసింది. అందువల్ల ఇదేమీ స్వల్పకాలిక ప్రతిపాదనలా కనిపించడం లేదు. పైగా ఈ ఉన్నత స్థాయి కమిటీలో వుండే సభ్యులెవరో చెప్పలేదు. లోక్‌సభ ఎన్నికలలోగా ఆ కమిటీ నివేదిక అందచేస్తుందని కూడా భావించడం లేదు. కాబట్టి కొత్త జనాభా నియంత్రణ విధానమనేది మోడీ మూడవ దఫా పదవీ కాలంలో అమల్లోకి తీసుకురాబోయే ప్రాజెక్టుగా వుంటుందని భావించాల్సి వుంటుంది.

ఆర్‌ఎస్‌ఎస్ ప్రచారం చేస్తున్న మతపరమైన అసమానతలకు, ముస్లిం జనాభా వేగంగా వృద్ధి చెందుతుండడంతో నెలకొన్న భయాందోళనలకు ఎలాంటి శాస్త్రీయమైన డేటా ఆధారం లేదు. 2019-21లో జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం, హిందూ (ఒక్కో మహిళకు 1.94 మంది పిల్లలు), ముస్లిం మహిళ (ఒక్కో మహిళకు 2.36 మంది పిల్లలు)ల్లో సంతానోత్పత్తి రేటులో తేడా కేవలం ఒక్కో మహిళకు 0.42 శాతంగా మాత్రమే వుంది. ముస్లిం మహిళల్లో సంతానోత్పత్తి రేటు క్రమంగా తగ్గిపోతోంది. 1990-92లో మొదటిసారిగా జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే చేసినపుడు ఇది 3.39గా వుండేది. ఇప్పుడు 2.36కి పడిపోయింది. గత రెండు దశాబ్దాల్లో కనిపించిన ధోరణిని చూసినట్లైతే, హిందువుల్లో సంతానోత్పత్తి రేటు 30 శాతం మేరకు తగ్గగా, ముస్లింలలో 35 శాతం మేర తగ్గింది. వాస్తవానికి, గత 20 ఏండ్లలో చూసినట్లైతే హిందువుల్లో కన్నా ముస్లింలలో జనాభా వృద్ధి రేటు బాగా క్షీణించింది. బహుశా 2030కల్లా హిందూ-ముస్లిం మహిళల సంతానోత్పత్తి రేట్లు ఒకే రీతిలో వుండే అవకాశముంది.

జనాభా నియంత్రణపై బీజేపీ-ఆర్‌ఎస్‌ఎస్ ఆలోచన, కొత్త జనాభా విధానం ఈ రెండూ పరస్పర విరుద్ధమైన ప్రేరణలను కలిగిస్తున్నాయి. ఒకవైపు, హిందూత్వవాదులు జనాభా



పెరుగుదలను అరికట్టాలని కోరుకుంటున్నారు. అప్పుడే వర్థమాన దేశం వనరులు ప్రజల అవసరాలకు సరిపోతాయని భావిస్తున్నారు. నరేంద్ర మోడీ 2019లో రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగం చేస్తూ 'జనాభా విస్ఫోటనం' తీవ్రంగా ఆందోళన కలిగిస్తోందని వ్యాఖ్యానించారు. అదే సమయంలో, మతపరమైన అసమానతలను అరికట్టేందుకు ముస్లిం జనాభా వృద్ధి రేటును కట్టడి చేయాల్సిన అవసరం వుందంటూ ఆర్‌ఎస్‌ఎస్ ఆందోళన వ్యక్తం చేసింది. బంగ్లాదేశ్‌కు సరిహద్దుల్లో గల అస్సాం, పశ్చిమ బెంగాల్‌లో జనాభా మార్పుల గురించి ఆర్‌ఎస్‌ఎస్ ప్రత్యేకంగా ఆందోళన చెందుతోంది. ఉత్తరప్రదేశ్‌లో, కొత్త జనాభా విధానానికి ముందస్తు సూచికను 2021లో ఆదిత్యనాథ్ ప్రభుత్వం ప్రకటించింది. 'జనాభా విధానం 2021-2030' పేరుతో ఒక డాక్యుమెంట్‌ను విడుదల చేసింది. దాని ప్రకారం, వివిధ కమ్యూనిటీల మధ్య జనాభా సమతూకం వుండేలా చూసేందుకు హామీ కల్పించేలా ప్రయత్నాలు చేపడతారు. ఒక్కో కుటుంబానికి ఇద్దరు పిల్లలు వుండేలా ఈ డాక్యుమెంట్‌లో కొన్ని రాయితీలు, ప్రోత్సాహకాలతో ప్యాకేజీ ప్రతిపాదించారు. ప్రభుత్వ పథకాల్లో ముస్లిం లబ్ధిదారుల విషయానికి వస్తే వీటిని ఆదిత్యనాథ్ ప్రభుత్వం కచ్చితంగా అమలు చేస్తుందని భావించవచ్చు. ఇక్కడ హిందూత్వ శక్తుల అసలు బాధ వేగంగా జనాభా పెరగడం గురించి కాదు. చొరబాట్లు, మత మార్పిడులను పరిశీలనలోకి తీసుకుంటే ముస్లిం జనాభా వృద్ధి రేటు అధికంగా వుందని భావించడం. అందువల్లే, హిందూత్వ ప్రాతిపదిక జనాభా విధానాన్ని రూపొందించడానికి కసరత్తు జరుగుతోందని అర్థమవుతోంది.

ప్రతి పదేండ్లకోసారి జరగాల్సిన జనాభా లెక్కల నిర్వహణను మోడీ ప్రభుత్వం ఎందుకు చేపట్టలేదో దీనివల్ల అర్థమవుతోంది. 2021లోనే జనగణన జరగాల్సి వుంది. కనీసం 2022లో కోవిడ్ తర్వాతనైనా లేదా 2023లోనైనా చేపట్టాల్సి వుంది. పౌరసత్వ హక్కులు సంపాదించుకోకుండా, భూములు కొనుగోలు చేయకుండా చొరబాటుదారులను నిలువరించేందుకు జాతీయ పౌర రిజిస్టర్‌ను రూపొందించాలని ఆర్‌ఎస్‌ఎస్-బీజేపీ జోడీ భావిస్తోంది. జాతీయ జనాభా రిజిస్టర్‌ను ఏర్పాటు చేయడం జాతీయ పౌరుల పట్టికను ఏర్పాటు చేసే దిశగా ప్రాథమిక చర్యగా వుంది. పౌరసత్వ (సవరణ) చట్టాన్ని ఆమోదించే సమయంలో జాతీయ పౌరుల రిజిస్టర్‌ను ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని ప్రభుత్వం ప్రకటించింది. 2021 జనగణనలో జాతీయ జనాభా రిజిస్టర్‌ను ఆధునీకరిస్తామని కూడా ప్రకటించింది.

అందువల్ల, తాము చెబుతున్న మతపరమైన అసమానతలను అరికట్టేందుకు కొత్త జనాభా నియంత్రణ విధానం ముసుగులో ముస్లిం జనాభాను వారు లక్ష్యంగా చేసుకుంటారు. జాతీయ జనాభా రిజిస్టర్, జాతీయ పౌరుల నమోదు ఆధారంగా మతపరమైన గుర్తింపుపై ఆధారపడి పౌరసత్వంపై అణచివేతలు అమలు చేస్తారు. 'భారతీయేతర' జనాభాను దిగ్గోయాలనే ఆర్‌ఎస్‌ఎస్ పథకం పకడ్బందీగా అమలవుతుంది. బడ్జెట్ ప్రసంగంలో మంత్రి నిర్మలా సీతారామన్ ఉన్నత స్థాయి కమిటీ ప్రకటన ముసుగులో దాగిన అసలైన ఉద్దేశమిదే.

('పీపుల్స్ డెమోక్రసీ' సంపాదకీయం)

ప్రతి పదేండ్లకోసారి జరగాల్సిన జనాభా లెక్కల నిర్వహణను మోడీ ప్రభుత్వం ఎందుకు చేపట్టలేదో దీని వల్ల అర్థమవుతోంది. 2021లోనే జనగణన జరగాల్సి వుంది. కనీసం 2022లో కోవిడ్ తర్వాతనైనా లేదా 2023లోనైనా చేపట్టాల్సి వుంది. పౌరసత్వ హక్కులు సంపాదించుకోకుండా, భూములు కొనుగోలు చేయకుండా చొరబాటుదారులను నిలువరించేందుకు జాతీయ పౌర రిజిస్టర్‌ను రూపొందించాలని ఆర్‌ఎస్‌ఎస్-బీజేపీ జోడీ భావిస్తోంది. జాతీయ జనాభా రిజిస్టర్‌ను ఏర్పాటు చేయడం జాతీయ పౌరుల పట్టికను ఏర్పాటు చేసే దిశగా ప్రాథమిక చర్యగా వుంది. పౌరసత్వ (సవరణ) చట్టాన్ని ఆమోదించే సమయంలో జాతీయ పౌరుల రిజిస్టర్‌ను ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని ప్రభుత్వం ప్రకటించింది. 2021 జనగణనలో జాతీయ జనాభా రిజిస్టర్‌ను ఆధునీకరిస్తామని కూడా ప్రకటించింది.



మార్చి 14న ఢిల్లీలో భారీ కిసాన్ మజ్దూర్ మహా పంచాయత్

- ఫిబ్రవరి 23న బ్లాక్ డే/ఆక్రోష్ డే, దిష్టిబొమ్మల దహనం, టార్చ్ లైట్ ప్రదర్శన
- 26న ట్రాక్టర్ కవాతు, క్విట్ డబ్ల్యూటీవో డే
- అమరవీరుడు యువ రైతు శుభ్ కరణ్ సింగ్‌కు నివాళి
- మృతుల కుటుంబాలకి రూ.1 కోటి పరిహారం
- దెబ్బతిన్న 100 ట్రాక్టర్లకు మరమ్మతు ఖర్చులివ్వాలి
- సుప్రీంకోర్టు న్యాయమూర్తిచే న్యాయ విచారణ జరిపించాలి
- కేంద్ర హెూంమంత్రి అమిత్ షా, హర్యానా సీఎం ఎంఎల్ ఖట్టర్, హర్యానా హెూం మంత్రి అనిల్ విజ్ రాజీనామా చేయాలి: ఎస్కేఎం

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

రైతులపై కేంద్ర ప్రభుత్వ అణచివేతకు వ్యతిరేకంగా, రైతుల డిమాండ్లపై భారీ జాతీయ సమీకరణకు సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం) పిలుపునిచ్చింది. మార్చి 14న ఢిల్లీలో భారీ కిసాన్ మజ్దూర్ మహా పంచాయత్ నిర్వహించనున్నట్లు ఎస్కేఎం తెలిపింది.గురువారం చండీగఢ్‌లోని కిసాన్ భవన్‌లో ఎస్కేఎం జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పశ్చిమ బెంగాల్, బీహార్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, కేరళ, హర్యానా, జార్ఖండ్, ఉత్తరాఖండ్, ఢిల్లీ, పంజాబ్ నుండి 100 మందికిపైగా ప్రతినిధులు పాల్గొన్నారు. ఎంఎస్పీ, రుణమాఫీ తదితర డిమాండ్లకు మద్దతుగా, రైతుల పోరాట అణచివేతకు వ్యతిరేకంగా దేశమంతటా పాటించాల్సిన అనేక కార్యక్రమాలతో రైతులను భారీ చైతన్యవంతం చేయాలని నిర్ణయించారు. హర్యానా పోలీసులు అక్రమంగా సరిహద్దులు దాటి నిరసనకారులపై పోలీసులు జరిపిన కాల్పుల్లో మరణించిన అమరవీరుడు శుభ్ కరణ్ సింగ్‌కు సమావేశం నివాళ్లర్పించింది. నిరసనా స్థలంలో రైతుల ట్రాక్టర్లను పోలీసులు ధ్వంసం చేయడాన్ని విమర్శించింది.

కిసాన్ ఉద్యమాన్ని విడదీయడానికి, విభజించడానికి, పంజాబ్ ప్రజలలో పరాయీకరణను పెంచడానికి, ఈ విభజనతో ఎన్నికల ప్రయోజనం పొందేందుకు ప్రయత్నించడానికి నిరసనకారులపై తీవ్రమైన అణచివేతకు కుట్ర పన్నారని కేంద్ర హెూం మంత్రి అమిత్ షాను ఎస్కేఎం నిందించింది. అమిత్ షా, హర్యానా సీఎం, హర్యానా హెూం మంత్రి ఎంఎల్ ఖట్టర్, అనిల్ విజ్ రాజీనామా చేయాలని డిమాండ్ చేసింది. రైతులను హత్య చేసి గాయపరిచినందుకు, పలువురికి నష్టం కలిగించినందుకు వారిపై, పోలీసులపై సెక్షన్ 302 కింద ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని పంజాబ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. రైతులపై కాల్పులు, ట్రాక్టర్లకు జరిగిన నష్టంపై సుప్రీంకోర్టు న్యాయమూర్తిచే న్యాయ విచారణ జరిపించాలని కోరింది. అలాగే హర్యానా అధికారులపై పంజాబ్ ప్రభుత్వం ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని డిమాండ్ చేసింది.

మృతి చెందిన రైతు కుటుంబాలకు రూ.1 కోటి నష్టపరిహారం ఇవ్వాలని, దెబ్బతిన్న 100 ట్రాక్టర్లకు మరమ్మతు ఖర్చులు ఇవ్వాలని డిమాండ్ చేసింది. రైతుల డిమాండ్ల సాధనకు, సమస్యల ఆధారిత ఐక్యతను బలోపేతం చేయడానికి, ఎస్కేఎంలో భాగమైన అన్ని కిసాన్ సంఘాలను ఏకం చేయడానికి ఐక్య కార్యాచరణ ప్రణాళికను రూపొందించడానికి మాజీ ఎస్కేఎం సభ్యులందరితో సంప్రదింపులు జరపడానికి ఎస్కేఎం జనరల్ బాడీ ఆరుగురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఎస్కేఎం సభ్యులు హన్నన్ మొల్లా, జోగిందర్ సింగ్ ఉగ్రహన్, బల్బీర్ సింగ్ రాజేవాల్, యుధ వీర్ సింగ్, దర్శన్ పాల్, రమీందర్ పాటియాలా కమిటీ సభ్యులుగా ఉన్నారు.

ఫిబ్రవరి 23న బ్లాక్ డే/ ఆక్రోష్ దివస్

ఫిబ్రవరి 23న బ్లాక్ డే/ ఆక్రోష్ దివస్‌గా పాటించాలని ఎస్కేఎం పిలుపునిచ్చింది. దిష్టి బొమ్మలు, టార్చ్‌లైట్, నిరసన ప్రదర్శనలు దహనం చేయడంతో అణచివేతకు వ్యతిరేకంగా నేడు (శుక్రవారం) నిరసనలు నిర్వహించాలని నిర్ణయించింది. కేంద్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర/ సెక్టోరల్ ఫెడరేషన్ల సంయుక్త వేదిక ఇప్పటికే బ్లాక్ డేకి పిలుపునిచ్చిందని, జిల్లా, స్థానిక, గ్రామ స్థాయిలో నిరసనను విజయవంతం చేసేందుకు రైతులు, కార్మికులను సమన్వయం చేసుకుంటామని తెలిపింది. అదే రోజున అబుదాబీలో డబ్ల్యూటీవో కాన్ఫరెన్స్ ప్రారంభం కానుందని, ఫిబ్రవరి 26న క్విట్ డబ్ల్యూటీవో డేగా పాటించాలని తెలిపింది. రైతులకు ఎంఎస్పీ మంజూరు చేయకుండా కేంద్ర ప్రభుత్వాన్ని డబ్ల్యూటీవో బలవంతం చేస్తుందని, అలాగే ప్రయోజనాన్ని నేరుగా డబ్బుగా బదిలీ చేయాలని వాదించడంతో ప్రజా పంపిణీ వ్యవస్థని ఉపసంహరించుకుంటుందని విమర్శించింది. ఈ రెండు ప్రతిపాదనలు రైతులకు, పేద ప్రజలకు, ఆహార భద్రతకు, భారతదేశ సార్వభౌమత్వానికి హానికరమని పేర్కొంది. ప్రభుత్వ విధానాన్ని నిరసిస్తూ జాతీయ, రాష్ట్ర రహదారులపై తమ ట్రాక్టర్లతో కవాతు చేసి క్విట్ డబ్ల్యూటీవో కార్యక్రమాన్ని నిర్వహించాలని ఎస్కేఎం విజ్ఞప్తి చేసింది.

ఎస్కేఎం పోరాటాన్ని ఉధృతం చేయడంలో భాగంగా మార్చి 14న న్యూఢిల్లీలోని రాంలీలా మైదానంలో భారీ కిసాన్ మజ్దూర్ మహా పంచాయతీని నిర్వహించనుంది. ఎస్కేఎం, కేంద్ర కార్మిక సంఘాల సంయుక్త వేదిక, ఇతర కార్మిక సంఘాలు, విద్యార్థులు, యువత, మహిళలు, సాంస్కృతిక కార్యకర్తలు, చిరు వ్యాపారులు సహా అన్ని వర్గాల ప్రజలు సంఘీభావంగా, ఈ కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా ఎస్కేఎం విజ్ఞప్తి చేసింది. ఈ భారీ ర్యాలీకి ముందు రైతుల పోరాటంపై అణచివేతను ఆపాలని డిమాండ్ చేస్తూ, కేంద్ర కార్మిక సంఘాల సంయుక్త వేదికలతో సమన్వయం చేస్తూ డిమాండ్‌లకు మద్దతుగా రాష్ట్ర రాజధానిలోని రాజ్‌భవన్‌ల ముందు పాదయాత్ర, ర్యాలీలు నిర్వహించాలని ఎస్కేఎం రాష్ట్ర యూనిట్‌లకు పిలుపునిచ్చింది.



మా వారసులను కాదనకండి

ఎంపీ టికెట్లు ఇవ్వండి

- కాంగ్రెస్ అధిష్టానంపై సీనియర్ల ఒత్తిడి
- ఏఐసీసీకి కత్తిమీద సాములా ఎంపిక





నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

పార్లమెంటు ఎన్నికలకు కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపిక గుమ్మనంగా సాగుతున్నది.ఆయా పార్లమెంటు నియోజకవర్గాల నుంచి తమ వారసులకు టికెట్లు ఇవ్వాలంటూ పార్టీ సీనియర్లు అధిష్టానంపై ఒత్తిడి పెంచుతున్నారు. మరోవైపు టీపీసీసీ అధ్యక్షులు, సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకుపోతున్నారు.

దీంతో ఎంపీ అభ్యర్థుల ఎంపిక పార్టీకి కత్తిమీద సాములా తయారైంది. జనవరి చివరివారంలో ఎంపీ అభ్యర్థుల కోసం పార్టీ నేతల నుంచి కాంగ్రెస్ దరఖాస్తులను ఆహ్వానించింది. దాదాపు 800లకు పైగా దరఖాస్తులు వచ్చాయి. వాటిని పరిశీలించి కొన్ని పేర్లను అధిష్టానానికి పంపింది. కానీ ఎలాంటి హడావుడి లేకుండానే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మహబూబ్‌నగర్ పార్లమెంటు అభ్యర్థిగా చల్లా వంశీచంద్‌రెడ్డిని ప్రకటించడంతో అభ్యర్థుల ఎంపిక మరోసారి చర్చనీయాంశంగా మారింది. దీంతో పార్టీ సీనియర్లు తమ వారసులకు, కుటుంబ సభ్యులకు ఇప్పించుకునేందుకు ముమ్మర ప్రయత్నాలు మొదలు పెట్టారు. మరోవైపు ఆయా నియోజకవర్గాల్లో పోటీ కూడా ఎక్కువగానే ఉన్నది. ఇప్పటికే అనేకులు ఎంపీ టికెట్ ఆశించి బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. మరికొంత మంది వ్యాపారవేత్తలు కూడా హస్తం గూటికి చేరుకున్నారు. పార్టీ సీనియర్ నాయకులు ఉండనే ఉన్నారు. తమకు కాదంటే తమ వారసులకు టికెట్లు ఇవ్వాలని కోరుతున్నారు.

అందులో నల్లగొండ పార్లమెంటు నియోజకవర్గం నుంచి మాజీ మంత్రి కె. జానారెడ్డి తమ వారసుని కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలుస్తున్నది. ఆయన కుమారుడు రఘువీర్‌రెడ్డి మిర్యాలగూడ అసెంబ్లీ టికెట్ ఆశించినప్పటికీ స్థానిక పరిస్థితుల రీత్యా వీలు కాలేదని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గం నుంచి వారసుల పోటు ఎక్కువైంది. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క భార్య నందిని మల్లు, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తమ్ముడు ప్రసాదరెడ్డి ప్రయత్నిస్తున్నట్టు ఆ జిల్లాల్లో పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతున్నది. మెదక్ నియోజకవర్గం నుంచి తనకు ఎంపీ టికెట్ ఇవ్వాలంటూ మైనంపల్లి హన్మంతరావు అడుగుతున్నారు.

అదే టికెట్‌ను తన కూతురు త్రిషలకు ఇప్పించుకునేందుకు ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ప్రయత్నిస్తున్నట్టు తెలిసింది. తన భార్య నిర్మలాగౌడ్ కోసం మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి ప్రయత్నిస్తున్నారు. భార్యకు కాదంటే, తన కూతురుకు ఇవ్వాలని అధిష్టానానికి మొరపెట్టుకుంటున్నారు. పెద్దపల్లి పార్లమెంటు నుంచి తన కుమారుడు గడ్డం వంశీకి టికెట్టు ఇప్పించుకునేందుకు చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్‌వెంకటస్వామి ప్రయత్నిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆయన బీజేపీ నుంచి కాంగ్రెస్‌లో చేరి కాంగ్రెస్ బీఫామ్ పొందారు. పార్లమెంటు ఎన్నికల్లో ఆయన కుమారుడికి టికెట్ ఆశిస్తున్నారు.

భువనగిరి నుంచి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి భార్యకు ఎంపీ టికెట్ లేదా తనకు మంత్రి పదవి ఇవ్వాలని కోరుతున్నట్టు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతున్నది. చెవెళ్ల పార్లమెంటు నుంచి పట్నం మహేందర్‌రెడ్డి భార్య రంగారెడ్డి జెడ్పీ చైర్ పర్సన్ సునీతా మహేందర్‌రెడ్డికి టికెట్ ఇప్పించుకునేందుకు ఆమెను పార్టీలో చేర్పించినట్టు ఆ వర్గాలు అంటున్నాయి.

'వారసులు'పై పార్టీ భిన్నాభిప్రాయాలు

కాంగ్రెస్ పార్టీలో వారసులకు టికెట్లు అన్న చర్చపై భిన్నాభిప్రాయాలు వినిపిస్తున్నాయి. కార్యకర్తల అండతో రాజకీయంగా ఎదిగిన సీనియర్ నేతల తీరుపట్ల అసంతృప్తి వ్యక్తమవుతున్నది. పోస్టర్లు వేయడానికి, జనసమీకరణ చేయడానికి, ప్రతి విషయంలో అండగా ఉన్న తమను కాదని వారసుల కోసం పాకులాడటం సరైందికాదని చెబుతున్నారు. కార్యకర్తలను కాదని తమ కుటుంబ ప్యాకేజీ కోసం తాపత్రాయ పడుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పార్టీ నేతల ఎదుగుదల కోసం కృషిచేసిన వారి పదవులు కావాలని మాత్రం అడగకపోవడం పట్ల విమర్శలు వస్తున్నాయి. బీఆర్ఎస్ వారసులకు ఇచ్చిన ప్రాధాన్యతను తప్పుపట్టిన కాంగ్రెస్...అదే దారిలో నడుస్తుందన్న వాదనలు వినిపిస్తున్నాయి.

పెండింగ్ బిల్లులు ఇవ్వండి

గన్‌పార్కు వద్ద మాజీ సర్పంచుల నిరసన

- అసెంబ్లీ ముందున్న రహదారిపై బైటాయించే యత్నం
- అడ్డుకున్న పోలీసులు, మాజీ సర్పంచుల అరెస్టు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

గ్రామపంచాయతీలకు సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం హైదరాబాద్‌లోని గన్‌పార్కులోని అమరవీరుల స్థూపం వద్ద మాజీ సర్పంచులు నిరసనకు దిగారు. 'నూతన గ్రామపంచాయతీ భవనాలు నిర్మించిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి...అప్పులు చేసి అభివృద్ధి చేశాం..మేం రోడ్లమీద పడ్డాం..సీసీరోడ్లు, అండర్‌గ్రౌండ్, డ్రెయినేజీ బిల్లులను వెంటనే ఇవ్వాలి' అంటూ నినాదాలు చేశారు. కాసేపు అక్కడే కూర్చున్నారు. కొద్దిసేపటి తర్వాత గన్‌పార్కు నుంచి అసెంబ్లీ గేటువైపు ఉన్న ప్రధాన ద్వారంపైకి నినాదాలు చేసుకుంటూ వెళ్లారు. అక్కడే బైటాయించేందుకు యత్నించారు.

వెంటనే అలర్ట్ అయిన పోలీసులు మాజీ సర్పంచులను అరెస్టు చేశారు. అంతకు ముందు నిరసన సందర్భంగా సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి కొలను శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ..సర్పంచుల పదవీకాలం అయిపోయినగానీ చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు ఇవ్వకపోవడం సరిగాదని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీలతో సంబంధం లేకుండా వాటిని ఇప్పించాలని కోరారు. పాదయాత్ర లు, ఎన్నికల సమయంలో తమ ప్రభుత్వం రాగానే సర్పంచులకు న్యాయం చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క హామీనిచ్చిన విషయాన్ని ప్రస్తావించారు. పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి ఇప్పటికే పలుమార్లు విన్నవించామని తెలిపారు. అప్పులు చేసి చేపట్టిన అభివృద్ధి పనులకు రెండు,మూడేండ్ల నుంచి బిల్లులు రాకపోవడం వల్ల వడ్డీలు పెరిగిపోతున్నా యనీ, అప్పు ఇచ్చిన వాళ్లు ఇంటి చుట్టూ తిరుగుతు న్నారని వాపోయారు. ఒక్కో మాజీ సర్పంచికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.5 లక్షల నుంచి రూ.50 లక్షల దాకా బిల్లులు రావాల్సి ఉందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం మానవతా దృక్పథంతో వెంటనే పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని కోరారు.



అప్పు ఎట్ల తీర్చాల్నో
ముస్కు మల్లయ్య, కృష్ణరావు పల్లె, ఇల్లంతకుంట మండలం

సర్పంచిని ఇనామస్‌గా ఎన్నుకుంటే గ్రామ పంచాయతీ అభివృద్ధికి 25 లక్షలిస్తమని కేటీఆర్ సార్ పేపర్‌కు ఇచ్చిండు. ఇప్పటిదాకా ఇయ్యలేదు. గెలిచిన పొద్దుల నుంచి గ్రామపంచాయతీల పనులు జేసినం. 320 ఓట్లున్న మా చిన్న ఊరికి సర్పంచినైన నాకే 40 లక్షల రూపాయల పెండింగ్ బిల్లు రావాలే. కొత్తగా పంచాయతీ అయిందనే సంబురంలో ఊర్ల నన్ను ఇనామస్‌గా సర్పంచిని చేశారు. ఇంట్లకెళ్లి పైసలు పెట్టి 13 లక్షలతోని పట్టా జాగ కొనుక్కుని పంచాయతీ కార్యాలయం కట్టిన. రోడ్లేపిచ్చి..నల్లాలు పెట్టించి..పైపులైన్లు వేయించేసరికి దమ్ముకొచ్చింది. ఆ పైస లేదు..ఈ పైస లేదు..నా చిన్న గ్రామ పంచాయతీకి 40 లక్షలు రావాలే. ఓన్లీ గ్రామ పంచాయతీ కార్యాలయం కట్టించేందుకే 16 లక్షల 60 వేలు పెట్టిన. శ్మశాన వాటిక కట్టి రెండేండ్లు అయి పోవస్తున్నది. ఇంకా మొత్తం బిల్లు రాలేదు. రెండు లక్షల 60 వేల రూపాయలు రావాలి. సర్పంచిగ గెలిచిన తెల్లారే సంబురం మీద ఆరు లక్షల 20 వేల రూపాయలు పెట్టి ఊర్ల బతుకమ్మ తెప్ప కట్టిన. ఇప్పటిదాకా దానికి రూపాయి లేదు రూపకం లేదు.

అప్పులిచ్చినోళ్లు ఇంటికి నడుస్తుండ్రు
వేముల దామోదర్, కరీంనగర్ జిల్లా గంగాధర మండలం కాసారం


18 లక్షల పెండింగ్ బిల్లులు రావాలి. సీసీ రోడ్లు వేసి సంవత్సరం పొద్దు అవుతున్నది. పది లక్షలు బిల్లు రావాలే. 20 లక్షల అప్పుతెచ్చిన. వాళ్లను తప్పించుకుంట తిరుగుడైతాంది. దుకాణ్నాలల్ల బాకే. ఎలక్ట్రిక్ షాపుల బాకే. బ్లీచింగ్ పౌడరోనికి బాకే. ఎలక్ట్రిక్ షాపులనే నాలుగు లక్షల రూపాయలకు పైగ ఉంది. అప్పులిచ్చినోళ్లు ఇంటికి నడుస్తుండ్రు. గిట్లుంటే ఇంట్ల గొడవ కాకుండ ఉంటదా? భార్య తిట్టదా? సర్పంచితనం నిన్ను ఎవడుజేయమన్నడు? సర్పంచితనం జేస్తివి. ఉన్నదంత ఊడ్చితివి అని ఇంట్ల తిడుతుండ్రు. ఇంటోళ్లకు, బయటోళ్లకు సమాధానం చెప్పలేక చావుకొస్తాంది.

ఇగొస్తయోమో..అగొస్తయోమో అనుకుంటే రాకపాయే : లక్ష్మీ వీరన్న, తూర్పుతండ, మద్దిరాల మండలం సూర్యాపేట జిల్లా

27 లక్షల పెండింగ్ బిల్లులు రావాల. 20 లక్షల దాకా అప్పు చేసిన. పది లక్షల దాకా మిత్తీలయ్యాయి. కేసీఆర్ ప్రభుత్వంలో ఇగొస్తయేమో ఇగొస్తయేమో అని ఎదురుచూసినం. బిల్లులివ్వలేదు. కొత్తప్రభుత్వం వచ్చి రెండు నెలలు దాటినా మా గురించి పట్టించు కోవట్లేదు. అప్పులోళ్లు పైసలు అడుగుతున్నారు. ఏంజేయాల్నో అర్థమైతలేదు.

అవార్డుల కోసమని పనులు చేసుకుంటపోయినం..ఇబ్బందిపడుతున్నం
కిరణ్మయి విజయ్, మరిపెల్లి గూడెం, కమలాపూర్ మండలం, హన్మకొండ జిల్లా

మూడేండ్ల కింద ఇల్లు కుదవబెట్టి 30 లక్షలు అప్పుజేసిన. మా భార్య గోల్డ్ కుదవపెట్టి పదిలక్షలు తీసుకొచ్చిన. బయట మరో పది లక్షల అప్పుంది. కేసీఆర్ ప్రభుత్వంలో ఫండ్ ఇగొస్తది..అగొస్తది..అని ఎదురుచూసుకుంట ఉన్నం. బిల్లులు ఇవ్వవే. స్టేట్ గవర్నమెంట్ ఇవ్వడం లేదని సెంట్రల్ గవర్నమెంట్ ఆపింది. పనులు చేసుకుంట పోయినం. మా ఆవిడ పీజీ, నేను బీటెక్ చేసి ఇటువైపు ఎందుకొచ్చినమా? అనిపిస్తున్నది. అప్పులోళ్ల ఒత్తిళ్లు పెరిగిపోతున్నయి. ఊర్ల ఉండలేక హైదరాబాద్‌కొచ్చి బిల్డింగ్‌లకు లే అవుట్‌లు వేసుకుంట కాలం వెళ్లదీస్తున్న.



హైదరాబాద్‌లో.. బంగారం ధరలు
(10 గ్రాములకు రూ.లలో)

24 క్యారెట్లు	62,730	▼ 110
22 క్యారెట్లు	57,500	▼ 100
కిలో వెండి	76,500	▼ 700



చికెన్ ధరలు
హైదరాబాద్
బ్రాయిలర్ చికెన్

ఫారం రేటు	రూ. 140
రిటైల్ (లైవ్)	రూ. 162
స్కిన్‌తో	రూ. 235
స్కిన్‌లెస్	రూ. 267



ఐదు ఎంపీ సీట్లకు కాంగ్రెస్‌కు ప్రతిపాదన

- ఇండియా కూటమిని బలహీన పరిచేందుకు బీజేపీ కుట్ర
- హామీలు అమలు చేయాలంటున్న రైతులు ఉగ్రవాదులా?: నారాయణ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఐదు సీట్లకు కాంగ్రెస్‌కు ప్రతిపాదన పెట్టామని సీపీఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ కాంగ్రెస్ పార్టీకి విజ్ఞప్తి చేశారు. గురువారం హైదరాబాద్‌లోని మగ్దూం భవన్‌లో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, కార్యదర్శి వర్గ సభ్యులు అజీజ్‌పాష, పల్లా వెంకటరెడ్డి, పశ్యపద్మ, బాలనర్సింహా, బాల మల్లేశ్, హిమవంతరావుతో కలిసి విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఐదు స్థానాల్లో పోటీ చేసేందుకు ప్రతిపాదించామనీ, అందులో ఒక్కటైనా ఇవ్వాలని కోరారు. ఇండియా కూటమిని బీజేపీ నిర్వీర్యం చేయాలని కుట్ర చేస్తున్నదని విమర్శించారు. ఢిల్లీలో పోరాటం చేస్తున్న రైతులు ఉగ్రవాదులో, దేశ ద్రోహులో కాదని తెలిపారు. అన్నం పెట్టే రైతులపై దాడులు చేస్తారా? అని ప్రశ్నించారు. బ్యాంకులకు డబ్బులు ఎగ్గొట్టి విదేశాలకు పారిపోయిన 30మందిని మోడీ పట్టుకురావాలని డిమాండ్ చేశారు. మోడీకి చేతనైతే స్విస్ బ్యాంక్‌లో దాచిన డబ్బును తీసుకురాగలడా?అని ప్రశ్నించారు. రాముడి పేరు చెప్పి రాజకీయాలు చేస్తున్నారన్నారు. ఏపీలో రేపో మాపో కాంగ్రెస్ నాయకులను కలుస్తామన్నారు. ముఖ్యమంత్రిగా ఉంటేనే అసెంబ్లీకి పోతావా? ప్రతిపక్ష నాయకుడిగా పోవా? అలాంటప్పుడు ఎమ్మెల్యేగా ఎందుకు పోటీ చేశావని కేసీఆర్‌ను ప్రశ్నించారు. అసెంబ్లీకి పోకుండా ఫామ్‌హౌజ్‌లో పడుకుంటూ పిరికిపందలా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. అసెంబ్లీకి రానోడు ప్రభుత్వ సొమ్మును ఎందుకు తీసుకుంటున్నావని ప్రశ్నించారు. కూనంనేని మాట్లాడుతూ ధనిక రాష్ట్రమైన తెలంగాణ అప్పుల కుప్పగా మారిందని కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతున్నదన్నారు. కాళేశ్వరం వరప్రదాయని కాదనీ, అది రాష్ట్ర ప్రజలకు శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర సంపదనంతా కాళేశ్వరం ప్రాజెక్టుకు ఖర్చు చేసి వృథా చేశారన్నారు. దాని నిర్మాణంలో జరిగిన అవినీతిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ధరణిపై శ్వేత పత్రాన్ని విడుదల చేయాలని ప్రభుత్వానికి సూచించారు. రైతుల పోరాటానికి మద్దతుగా ఈ నెల 26న రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపట్టనున్నట్టు ప్రకటించారు.

నిమ్స్‌లో కేంద్ర ప్రభుత్వ బృందం పర్యటన

- ఆరోగ్య శ్రీ సేవలపై పరిశీలన



నవతెలంగాణ-సిటీబ్యూరో

కేంద్ర ప్రభుత్వ నేషనల్ హెల్త్ అథారిటీ బృందం గురువారం తెలంగాణ ఆరోగ్య శ్రీ సీఈఓ ఎన్ఆర్ విశాలాచ్చితో కలిసి హైదరాబాద్ నిమ్స్‌లో పర్యటించింది. ఈ సందర్భంగా నిమ్స్ డైరెక్టర్ ప్రొ. నగరి బీరప్ప వారిని ఆస్పత్రిలోని డయాలసిస్ సెంటర్‌కు తీసుకెళ్ళి అక్కడ రోగులకు ఆరోగ్య శ్రీ ద్వారా అందిస్తున్న సేవలకు వివరించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో వివిధ విభాగాల్లో ఆరోగ్య శ్రీ ద్వారా రోగులకు అందుతున్న సేవల గురించి బోర్డు రూమ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో నిమ్స్ డైరెక్టర్ క్లుప్తంగా వారికి వివరించారు. బృందంలో నేషనల్ హెల్త్ అథారిటీ సీఈఓ దీప్తి గౌర్ ముఖర్జీ, అడిషనల్ సీఈఓ బసంత్ గార్గ్ ఉన్నారు. పరిశీలించిన వారితో పాటు మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ నిమ్మ సత్యనారాయణ, డీన్ రాజశేఖర్, డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కృష్ణారెడ్డి, డాక్టర్ లక్ష్మీ భాస్కర్, డాక్టర్ గంగాధర్, డాక్టర్ స్వర్ణలత, వివిధ శాఖాధిపతులు, తదితరులు పాల్గొన్నారు.

పోరాటాలకు పునరంకితమవుదాం

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య
- రాజకీయ తీర్మానానికి విస్తృత సమావేశం ఏకగ్రీవ ఆమోదం


నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర, దేశ ప్రజల ప్రయోజనాల కోసం పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీని ఓడించడమే తక్షణ కర్తవ్యమని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య పిలుపునిచ్చారు. రాష్ట్రంలో బీజేపీని, ఆ పార్టీకి సహకరించే పార్టీలను గెలవకుండా చూడాలని పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. రెండురోజులపాటు జరగనున్న సీపీఐ(ఎం) రాష్ట్ర విస్తృత సమావేశం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో గురువారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజలు సానుకూలంగా స్పందిస్తున్నారని చెప్పారు. ఆరు గ్యారంటీలను వందరోజుల్లో అమలు చేస్తామంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పునరుద్ఘాటించారని అన్నారు. బీఆర్ఎస్ ఓటమిని జీర్ణించుకోలేకపోతున్నదనీ, ప్రభుత్వంపై దాడి చేస్తున్నదని చెప్పారు. బీజేపీ ప్రజాసమస్యలను విస్మరించిందని విమర్శించారు. రామాలయం పేరుతో రాజకీయ లబ్ది పొందాలని ప్రయత్నిస్తున్నదని అన్నారు. ఇండ్లు, ఇండ్ల స్థలాల కోసం పోరాడుతున్న పేదలపై పెట్టిన కేసులన్నీ ఎత్తేయాలనీ, గుడిసెలు వేసుకున్న అర్హులైన వారికి పట్టాలివ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికుల కనీస వేతనాలను సవరించాలని కోరారు. పోడు భూముల సమస్యను పరిష్కరించాలన్నారు. ప్రజా సమస్యల మీద ప్రభుత్వం దృష్టిసారించాలనీ, సత్వరమే వాటిని పరిష్కరించాలని కోరారు. వీరయ్య ప్రవేశ పెట్టిన రాజకీయ తీర్మానాన్ని ప్రతినిధులు ఏకగ్రీవంగా ఆమోదించారు.

కరీంనగర్‌లో కడుపు కోతలే...

ప్రయివేటులో 10శాతమే సాధారణ కాన్పులు, 90శాతం సిజేరియన్లు

- ఏడాది కిందట తూతూమంత్రంగా నోటీసులు, హెచ్చరికలు
- మళ్లీ యథాస్థితికి చేరిన ప్రయివేటు ఆస్పత్రుల దందా..
- అదే ప్రభుత్వాస్పత్రుల్లో పెరిగిన సాధారణ ప్రసవాలు
- సర్కారులో నార్మల్ డెలివరీలు 35శాతంగా ఉంటే.. 65శాతంలోపే శస్త్రచికిత్సలు..



నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రయివేటు వైద్యుల కాసుల కక్కుర్తి తల్లీబిడ్డల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తోంది. సాధారణ ప్రసవానికి అవకాశం ఉన్నా అధిక ఫీజుపై ఆశతో ఎడాపెడా 'కోత'లు పెడుతున్నారు. పీఆర్ఓలు, ఇతర సిబ్బందిని నియమించుకుని మరీ ప్యాకేజీలు మాట్లాడుకుంటున్నారు. సాధారణ ప్రసవం కష్టమనే సంకేతాలు ముందే ఇస్తుండటంతో ఎలాగూ సిజేరియన్ తప్పదన్న భావనకు భార్యాభర్తలు వస్తున్నారు. అందులోనూ మంచి ముహూర్తంలో బిడ్డకు జన్మనివ్వాలనే ఆలోచన.. తమ బిడ్డ పురిటి నొప్పులు భరించలేదనే భావనతోడై సిజేరియన్లు పెరుగుదలకు దోహదం చేస్తున్నాయి. రెండేండ్ల క్రితం వరకూ సిజేరియన్ల కేసుల్లో వరుసగా మూడేండ్లు టాప్‌గా నిలిచిన కరీంనగర్‌పై స్పెషల్‌ఫోకల్ పెట్టగా కొంత తగ్గుముఖం పట్టినట్టే కనిపించాయి. తీరా యథాస్థితికి చేరుకుని ముందు నుంచే సాధారణ ప్రసవం పట్ల జాగ్రత్తలు, సూచనలు చేయకుండా భయాన్ని చూపుతూ 'ప్యాకేజీ'లు మాట్లాడుకుంటున్న తీరు కరీంనగర్ జిల్లాలో షరామమూలుగా మారిపోయింది.

కరీంనగర్ జిల్లా ప్రయివేటు ఆస్పత్రుల్లో 90శాతం సిజేరియన్ కేసులే నమోదవుతున్నాయని రాష్ట్ర ప్లానింగ్ డిపార్ట్‌మెంట్‌కు కౌన్సిల్ ఫర్ సోషల్ డెవలప్‌మెంట్ 2020 ఏప్రిల్ 5న నివేదిక ఇచ్చింది. అంతకుముందు 2019-2021 మధ్యకాలంలో సాగిన ప్రసవాల్లో కూడా కరీంనగర్‌లోనే అత్యధికంగా 82.4శాతం శస్త్ర చికిత్స చేసినట్టుగా కౌన్సిల్‌ఫర్ సోషల్ డెవలప్‌మెంట్ తన నివేదికలో తెలిపింది. ఆ ఏడాది కాలంలో జిల్లా మొత్తంగా 4510 ప్రసవాల సంఖ్య నమోదైతే అందులో 3258 కేసులు శస్త్రచికిత్సలే ఉండటం గమనార్హం. ఇలా మూడేండ్లు వరుసగా రాష్ట్రంలోనే సిజేరియన్ కేసులు అత్యధికంగా నమోదవుతున్న జిల్లాగా పేరుకెక్కింది. దీనిపై సీరియస్‌గా దృష్టిసారించిన అప్పటి రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్ సహా సంబంధిత శాఖ అధికారులను హెచ్చరించింది. సిజేరియన్ల కేసులు తగ్గుముఖం పట్టేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. అప్పటి కలెక్టర్ ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి మరీ ప్రయివేటు ఆస్పత్రులపై నిఘా పెంచారు. సాధారణ ప్రసవాల పెంపునకు కొంత ప్రయత్నమూ చేశారు. దాని కొనసాగింపును తరువాత వచ్చిన కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్ సైతం పర్యవేక్షించారు. ఫలితంగా ప్రభుత్వాస్పత్రుల్లో సాధారణ ప్రసవాల సంఖ్య అమాంతం పెరిగిందిగానీ ప్రయివేటు నెమ్మదించింది. తీరా ఈ ఆర్నెళ్లకాలంలో మరింత ప్రయివేటులో కోతల సంఖ్య మరింతగా పెరిగింది.

మూన్నెళ్ల గణాంకాలే నిదర్శనం..

తల్లుల ఆరోగ్యంతో ఆటలాడుతున్న ప్రయివేటు ఆస్పత్రులపై చర్యలు తీసుకోవాలని అప్పటి వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి పలుమార్లు ఆదేశాలు జారీ చేశారు. సిజేరియన్లు ఎక్కువగా చేస్తున్న ఆస్పత్రులను సీజ్ చేయడంతో పాటు వైద్యుల ధ్రువీకరణ పత్రాలను కూడా రద్దు చేస్తామని హెచ్చరించారు. అయితే కేవలం ప్రభుత్వ ఆస్పత్రుల్లో సాధారణ ప్రసవాలు పెరిగాయే తప్ప క్షేత్రస్థాయిలో ప్రయివేటు ఆస్పత్రుల్లో సిజేరియన్ల సంఖ్య మరింత పెరిగింది. ఈ మూన్నెళ్ల కాలంలో జరిగిన ప్రసవాలను పరిశీలిస్తే గతేడాది నవంబర్ 1 నుంచి ఈ ఏడాది జనవరి వరకు ప్రభుత్వాస్పత్రుల్లో 672 సాధారణప్రసవాలు జరిగితే 1304 శస్త్ర చికిత్సలు జరిగాయి. అదే ప్రయివేటు విషయానికొస్తే సాధారణ ప్రసవాలు కేవలం 131 మాత్రమే జరగగా ప్రయివేటులో 1068 సీజేరియన్లు చేశారు. మొత్తంగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో 1976 ప్రసవాలు జరిగితే అందులో 35శాతం నార్మల్ డెలివరీలు ఉంటే.. ప్రయివేటులో జరిగిన 1199 ప్రసవాల్లో కేవలం 10శాతమే సాధారణప్రసవాలు జరిగాయి.

పీఆర్ఓల ద్వారా ప్యాకేజీ, కమీషన్ల కక్కుర్తితో సిజేరియన్లు

కడుపులో బిడ్డ అడ్డం తిరిగినప్పుడు, తల్లి ఆరోగ్యం దెబ్బతిన్నప్పుడు, ఉమ్మనీరు తాగి బిడ్డ ప్రాణాపాయ స్థితిలో ఉన్నటువంటి ప్రత్యేక పరిస్థితుల్లో మాత్రమే సిజేరియన్ చేయాలి. కానీ చాలామంది వైద్యులు ఇవేవీ పట్టించుకోవడం లేదు. కరీంనగర్ జిల్లాలో ప్రయివేటు దవాఖానాలు గ్రామాల్లోని ఆర్ఎంపీలు, పీఎంపీలను మధ్యవర్తులుగా పెట్టుకుని ఒకచైన్‌సిస్టమ్‌ను ఏర్పాటు చేసుకున్నాయి. అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తల సలహాలు, సూచనలతో 9 నెలల వరకు పౌష్టికాహారం అందుకుని ప్రభుత్వాస్పత్రికి వెళ్లేందుకు సిద్ధమవుతున్న వారిలో అకస్మాత్తుగా నొప్పులు రాగానే కొందరు హడావిడిగా ప్రయివేటుకు ఉరుకులు, పరుగులు పెడుతున్నారు. ప్రజల భయాలను, ఆందోళనలను గుర్తిస్తున్న ఆర్ఎంపీలు చేతినిండా డబ్బులు సంపాదిస్తున్నారు. అప్పటికే ఆయా దవాఖానాలతో ఒప్పందాలు చేసుకోవడంతో పీఆర్వోల ద్వారా ఆపరేషన్లకు రికమండ్ చేసి ప్యాకేజీ కింద కమీషన్ పొందుతున్నారు. ఒక్కో కాన్పుకు రూ.50వేలు నుంచి రూ.70వేలు వరకు ఖర్చు అవుతుండగా ఇందులో 30శాతం కమీషన్ల కిందనే పోతున్నట్టు తెలుస్తోంది.

దేశానికి కమ్యూనిస్టులే అవసరం



(మొదటిపేజీ తరువాయి)

రాజ్యాంగాన్ని, దాని విలువలను ధ్వంసం చేస్తున్నదని విమర్శించారు. 146 మంది ప్రతిపక్ష సభ్యులను సస్పెండ్ చేసి 19 బిల్లులను పార్లమెంటు ఆమోదించిందని వివరించారు. అందులో ప్రజల ప్రాథమిక హక్కులు హరించే అంశాలున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మీడియా స్వేచ్ఛ ప్రమాదంలో పడిందన్నారు. వాస్తవాలను, ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపే వారి నోరు నొక్కేస్తున్నారనీ, జైళ్లలో నిర్బంధిస్తున్నారని చెప్పారు. న్యూస్‌క్లిక్ చీఫ్ ఎడిటర్ ప్రబీర్ పుర్కాయస్థను అరెస్టు చేయడమే అందుకు నిదర్శనమని అన్నారు. మేధావులు జైళ్లలో మగ్గుతున్నారని చెప్పారు. ఎన్నికల కమిషన్ (ఈసీ) స్వయం ప్రతిపత్తిని నాశనం చేసిందని విమర్శించారు. ఒకే దేశం ఒకే ఎన్నికలు తేవాలని భావిస్తున్నదని అన్నారు. దాంతో భిన్న భాషలు, మతాలు, సంస్కృతులు, ఆహారపు అలవాట్లు ఇవేవీ ఉండబోవని చెప్పారు. వార్డు నుంచి పార్లమెంటు వరకు ఒకే సారి ఎన్నికలు జరిగితే స్థానిక రాజకీయ పరిస్థితులను పరిగణనలోకి తీసుకోబోరని అన్నారు. ఇది నిరంకుశ, నియంతృత్వ, అధ్యక్ష తరహా పాలనకు దారితీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో దేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ఉండబోదని చెప్పారు. సమాఖ్య వ్యవస్థ ఉంటేనే రాష్ట్రాలకు హక్కులుంటాయని వివరించారు. అప్పుడే దేశం సమైక్యంగా ఉంటుందన్నారు. ఒకే దేశం ఒకే ఎన్నికలు అమలైతే అధ్యక్ష తరహా పాలనకు ఆపైన ఏకవ్యక్తి పాలనకు దారితీస్తుందని అన్నారు.

ఎన్నికల బాండ్లు ప్రజాస్వామ్యానికి హానికరం

కార్పొరేట్ శక్తులు ప్రజాస్వామ్యాన్ని నిర్ణయించే పరిస్థితి వచ్చిందని రాఘవులు చెప్పారు. ఎన్నికల బాండ్లు ప్రజాస్వామ్యానికి హానికరమని విమర్శించారు. ఇదే విషయాన్ని సుప్రీంకోర్టు చెప్పిందన్నారు. ఆ బాండ్ల వల్ల బీజేపీ లాభపడిందని చెప్పారు. ఇది ఎన్నికలను డబ్బుమయం చేస్తుందన్నారు. నల్లడబ్బును, హవాలా డబ్బును తెల్లడబ్బుగా మారుస్తుందని అన్నారు. ఎన్నికలను విదేశీ సంస్థలు నిర్ణయించే పరిస్థితి వస్తుందన్నారు. ఇంకోవైపు డబ్బులిచ్చిన సంస్థలు, అధికార పార్టీకి మధ్య కిడ్ ప్రోకో (నీకది నాకిది) జరుగు తుందని చెప్పారు. ఎన్నికల బాండ్లు తీసుకోని ఏకైక జాతీయ పార్టీ సీపీఐ(ఎం) అని అన్నారు. పన్ను బకాయిలు చెల్లించకుండా రాష్ట్రాలను మున్సిపాల్టీల స్థాయికి కేంద్రం దిగజార్చిందని విమర్శించారు. జీఎస్టీ వసూళ్లలో రాష్ట్రాలకు వాటా ఉంటుందనీ, సర్‌చార్జీలు, సెస్సులు వసూలు చేస్తే మొత్తం కేంద్రానికే చెందుతాయని చెప్పారు. సర్‌చార్జీలు, సెస్సులను కేంద్రం 10 శాతం నుంచి 18 శాతానికి పెంచిందన్నారు. అందులో రాష్ట్రాలకు వాటా లేదని అన్నారు. ఇంకోవైపు బడ్జెట్‌లో మూడు శాతానికి మించి రాష్ట్రాలు అప్పులు తీసుకునే అవకాశం లేదన్నారు. కానీ కేంద్రం ఆరు శాతం అప్పులు చేస్తున్నదని వివరించారు. గవర్నర్లు పహిల్వాన్లుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కేరళ, తమిళనాడు, పశ్చిమబెంగాల్, ఢిల్లీలో ఇదే పరిస్థితి ఉందన్నారు.

ఆర్థిక స్వావలంబనను దెబ్బతీస్తున్న బీజేపీ

మతంతో రాజకీయాలకు సంబంధం ఉన్న దేశాలేవీ అభివృద్ధిలో ముందుకుపోలేదని చెప్పారు. రామమందిరం ప్రారంభోత్సవం ప్రభుత్వ కార్యక్రమంగా మోడీ చేశారని అన్నారు. సర్వమత సమభావం అంటున్న బీజేపీ ఇతర మతాల కార్యక్రమాలనూ ఇలాగే చేస్తుందా?అని ప్రశ్నించారు. దేశంలో సామాజిక న్యాయాన్ని కాపాడుకోవాలన్నారు. దళితులు, గిరిజనులపై దాడులు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కులవ్యవస్థను కాపాడేది సనాతన ధర్మమని అన్నారు. కుల వ్యవస్థ ఉంటే దేశం ముందుకుపోదని చెప్పారు. కులవ్యవస్థను, పితృస్వామిక వ్యవస్థను కాపాడేందుకే సనాతన ధర్మం ఉందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆర్థిక స్వావలంబనను దెబ్బతీ స్తున్నదని విమర్శించారు. అమెరికా నుంచి కోడికాళ్లను (లెగ్‌పీస్)ను, బాతుమాంసాన్ని దిగుమతి చేసుకుంటున్నదని వివరించారు. వాటిపై దిగుమతి పన్నును 30 శాతం నుంచి ఐదు శాతానికి తగ్గించిందని అన్నారు. దీంతో దేశంలోని కోళ్ల పరిశ్రమలు ఎలా బతకాలని ప్రశ్నించారు. ఇది మేకిన్ ఇండియా కాదనీ, మేడిన్ అమెరికా అని ఎద్దేవా చేశారు. మద్దతు ధరలకు చట్టం చేయాలని రైతులు ఆందోళన చేస్తున్నారని చెప్పారు. వడ్లు, గోధుమలకే ఇస్తామని కేంద్రం చెప్తున్నదని వివరించారు. 23 పంటలకు ఇవ్వాలని రైతులంటున్నారని అన్నారు. ఆందోళన చేసే రైతులపై నిర్బంధాన్ని ప్రయోగి స్తున్నదని చెప్పారు. పంటలకు ఎంఎస్‌పీ ప్రకటిస్తే విదేశాల నుంచి దిగుమతి చేసుకోవడం సాధ్యం కాదన్నారు. అందుకే ప్రజలు, రైతుల జీవన పరిస్థితులు మెరుగుపడాలన్నా బీజేపీ ఓడిపోవాలని అన్నారు. అందుకే విశాల శక్తులను కూడగట్టేందుకు ఇండియా కూటమి ఏర్పడిందని చెప్పారు. విపక్ష పార్టీల మధ్య వైరుధ్యాలున్నా బీజేపీ ఓటమికి సహకరించుకోవాలన్నారు. ఈ నిర్ణయం అధికార పార్టీకి వణుకు పుట్టిస్తున్నదని అన్నారు. అందుకే బీహార్‌లో నితీశ్‌కు ఎర వేసిందనీ, ఏపీలో టీడీపీ-జనసేన, తెలంగాణలో బీఆర్ఎస్‌లకు వల వేస్తోందని చెప్పారు. అయితే బీజేపీ హిందూత్వ సిద్ధాంతాన్ని సాఫ్ట్ హిందూత్వతో ఓడించగలమని కాంగ్రెస్ భావిస్తోందన్నారు. హిందూత్వ సిద్ధాంతాన్ని లౌకికసిద్ధాంతం ద్వారానే ఓడించడం సాధ్యమవుతుందని అన్నారు.

బీజేపీపై రేవంత్‌రెడ్డి పోరాడాలి

తెలంగాణలో 17 ఎంపీ సీట్లు గెలుస్తామని కిషన్‌రెడ్డి అంటున్నారని రాఘవులు చెప్పారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు ఓట్లేస్తే మూసీనదిలో వేసినట్టేనని ఆయన అంటున్నారనీ, కిషన్‌రెడ్డే మూసీలో పడిపోతావు జాగ్రత్త అని అన్నారు. రాష్ట్ర ఖజానాను బీఆర్ఎస్ ఖాళీ చేసిందంటూ కాంగ్రెస్ విమర్శిస్తున్నదని చెప్పారు. తెలంగాణకు కేంద్రం చేసిన అన్యాయంపై శ్వేతపత్రం ప్రకటించాలని డిమాండ్ చేశారు. కర్నాటక ప్రభుత్వ తరహాలో బీజేపీకి వ్యతిరేకంగా రేవంత్‌రెడ్డి పోరాడాలని కోరారు. బీజేపీని ఒంటరిని చేయడానికి బీఆర్ఎస్ ముందుకొస్తుందా? ఆ పార్టీకి దాసోహమవుతుందా? భవిష్యత్తులో తెలుస్తుం దన్నారు. లిక్కర్ కేసులో ఎమ్మెల్సీ కవితకు సీబీఐ సమన్లు వచ్చాయనీ, అవి సమన్లా లేక గాలమా కొద్దిరోజుల్లో స్పష్టమవుతుందని చెప్పారు. రాజకీయాలు ఎలా ఉన్న ప్రజాసమస్యలను వదిలిపెట్టొద్దని సూచించారు.

ఎన్నికలూ పోరాట సాధనాలే :తమ్మినేని

(మొదటిపేజీ తరువాయి)

అవినీతిని కక్కించాల్సిందేనని అన్నారు. ఖజానా ఖాళీ అయినా ఇచ్చిన వాగ్దానాలను అమలు చేస్తామంటూ సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నామని వివరించారు. రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ నడకను బట్టి ఈ రాష్ట్రంలో సీపీఐ(ఎం) పాత్ర ఉంటుందని చెప్పారు. రాష్ట్రంలో బీజేపీని ఓడించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు బి వెంకట్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య, చుక్క రాములు, జూలకంటి రంగారెడ్డి, డిజి నరసింహారావు, జాన్‌వెస్లీ, పాలడుగు భాస్కర్, టి సాగర్, మల్లు లక్ష్మి, పి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

గొర్రెల పంపిణీ స్కామ్‌లో...


- నలుగురు ప్రభుత్వాధికారులను అరెస్ట్ చేసిన ఏసీబీ
- రూ.2.10 కోట్లు స్వాహా చేసిన అధికారులు

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

రాష్ట్రంలో నకిలీ ఖాతాలతో కోట్ల రూపాయల గొర్రెల పంపిణీ స్కాంకు పాల్పడ్డ నలుగురు ప్రభుత్వాధికారులను అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) గురువారం అరెస్టు చేసింది. ఏసీబీ డైరెక్టర్ జనరల్ సి.వి ఆనంద్ తెలిపిన వివరాల ప్రకారం.. ప్రభుత్వం గొర్రెల పెంపకానికి సంబంధించి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్కీమ్‌ను పశు సంవర్ధక శాఖకు చెందిన కొందరు ప్రభుత్వాధికారులు దుర్వినియోగానికి పాల్పడి ప్రభుత్వ ఖజానాకు కోట్ల రూపాయల నష్టం తెచ్చినట్టు ఏసీబీ దృష్టికి వచ్చింది. ముఖ్యంగా, గొర్రెల పంపిణీదారులకు సంబంధించి బినామీ పేర్లతో నకిలీ ఖాతాలను తెరిచి పెద్ద మొత్తంలో నిధులను దారి మళ్లించినట్టు గుర్తించింది. ఈ విధంగా రూ.2.10 కోట్ల మేరకు నలుగురు అధికారులు కామారెడ్డి ఏరియా వెటర్నరీ ఆస్పత్రి అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్. ధర్మపురి రవి, మేడ్చల్ పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్. ముంత ఆదిత్య కేశవ సాయి, రంగారెడ్డి భూగర్భజల అధికారి రఘుపతి రెడ్డి, వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ సంగు గణేశ్‌లు స్కాంకు పాల్పడినట్టు ఏసీబీ దర్యాప్తులో తేలింది. ముఖ్యంగా, కొందరు ప్రయివేటు వ్యక్తులను కూడా కలుపుకొని ఈ స్కాంకు వారు పాల్పడినట్టు కూడా దర్యాప్తులో బయట పడింది. దీంతో పై నలుగురు అధికారులను అరెస్టు చేసిన ఏసీబీ అధికారులు, ఏసీబీ ప్రత్యేక కోర్టులో హాజరుపర్చి చంచల్‌గూడ జైలుకు తరలించారు.

అనుచరుల ఆధిపత్యం

- నామినేటెడ్ పదవుల కోసం పోటాపోటీ యత్నాలు
- ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మెన్, డైరెక్టర్ పదవులపై గురి
- రాజకీయ నేపథ్యంపై పలువురు మంత్రులకు దరఖాస్తులు



నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

నామినేటెడ్ పదవుల కోసం మంత్రులు, ఎమ్మెల్యేల అనుచరుల మధ్య ఆధిపత్య పోరు తీవ్రంగా నెలకొంది. ఎవరికి వారు పదవులు దక్కించుకోవాలని ముమ్మర యత్నాలు చేస్తున్నారు. మంత్రులు, మంత్రుల కుటుంబసభ్యులు, వారితో సాన్నిహిత్యం ఉన్నవాళ్ల చేత పైరవీలు చేయించుకుంటున్నారు. ప్రస్తుతం మార్కెట్ కమిటీ చైర్మెన్, డైరెక్టర్ పదవుల భర్తీ ఉండటంతో ఔత్సాహికులు మంత్రులు, ఎమ్మెల్యేల మెప్పు కోసం యత్నిస్తున్నారు. ఖమ్మం జిల్లా నుంచి ముగ్గురు మంత్రులు ఉండటంతో అనుచరుల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కూడా జిల్లాకే చెందిన వారు కావడంతో ఆయన ప్రసన్నం కోసం పలువురు యత్నిస్తున్నారు. మధిర ఎమ్మెల్యే, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, పాలేరు నుంచి ఎన్నికైన రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తమ నియోజకవర్గాల్లోని మధిర, మద్దులపల్లి, నేలకొండపల్లి మార్కెట్ కమిటీల్లో తమ అనుచరులకు అధిక ప్రాధాన్యత ఇచ్చే అవకాశాలున్నాయి. రాష్ట్రంలోనే రెండో అతిపెద్ద మార్కెట్ అయిన ఖమ్మం మార్కెట్ కమిటీలో ఈ నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న తుమ్మల అనుచరులకే కీలక పదవులు దక్కే చాన్స్ ఉంది. ఉమ్మడి జిల్లాలోని మిగిలిన ఏడు నియోజకవర్గాల్లో 10 మార్కెట్ కమిటీ చైర్మెన్ పదవులను ఎవరు 'హస్త'గతం చేసుకుంటారనేది ఆసక్తికరంగా మారింది.

రాజకీయ నేపథ్యంతో దరఖాస్తులు..

మంత్రులు, ఎమ్మెల్యేలు సమన్వయం చేసుకుని మార్కెట్ కమిటీ పదవులను ఇస్తారా? స్థానిక ఎమ్మెల్యేలకు పదవుల భర్తీలో ఏమేరకు ప్రాధాన్యం ఉంటుందనే అంశం కూడా ఆసక్తికరంగా మారింది. ఇప్పటికే పలువురు కీలక నేతలు మార్కెట్ కమిటీల చైర్మెన్ పదవులపై ఆసక్తితో ఉన్నారు. ద్వితీయశ్రేణి నేతలు డైరెక్టర్ పదవులను ఆశిస్తున్నారు. బీసీ జనరల్, ఏజెన్సీ ప్రాంతంలో ఎస్టీలకు రిజర్వ్ కావడంతో ఆ సామాజిక తరగతులకు చెందిన ఆశావహులు ప్రయత్నాల్లో వేగం పెంచారు. అర్హులైన నేతలు తమ రాజకీయ నేపథ్యం, కాంగ్రెస్ పార్టీ, సంబంధిత మంత్రి/ ఎమ్మెల్యే అనుచరుడిగా తమకున్న అనుభవాన్ని వివరిస్తూ దరఖాస్తులు చేస్తున్నారు.

మార్కెట్ కమిటీ కూర్పు.. అర్హతలు..

ఉమ్మడి జిల్లాలో 14 మార్కెట్లు ఉండగా దీనిలో ఖమ్మంలో 8, భద్రాద్రి కొత్తగూడెంలో ఆరు ఉన్నాయి. ఒక్కో మార్కెట్‌కు ఒక్కో చైర్మెన్, వైస్ చైర్మన్ పదవులు కీలకంగా ఉంటాయి. వీరు కాక మొత్తం 16 మంది సభ్యులుగా ఉంటారు. అంటే మొత్తం 18 మందితో కమిటీ ఉంటుంది. వీరిలో 12 మందిని రైతువారీగా ఎంపిక చేస్తారు. మిగిలిన ఆరుగురిలో జిల్లా మార్కెటింగ్ అధికారి, వ్యవసాయశాఖ నుంచి ఏడీ స్థాయి అధికారి ఒకరు, మండల డీసీసీబీ బ్యాంక్ అధ్యక్షులు, స్థానిక సర్పంచ్/ మున్సిపల్ చైర్మెన్/ మేయర్, స్థానిక ఎమ్మెల్యేలతో మార్కెట్ కమిటీ కూర్పు ఉంటుంది.

ముఖ్యంగా ఏ మార్కెట్ కమిటీకైతే పోటీ పడుతున్నామో సంబంధిత రైతులు ఆ మార్కెట్ కమిటీ ఏరియాలో ఎంతో కొంత వ్యవసాయ భూమి కలిగి ఉండాలి. ఒకవేళ భూమి లేనట్లయితే కనీసం పశువులనైనా పోషిస్తున్నట్టు సంబంధిత వెటర్నరీ ఆస్పత్రి నుంచి సర్టిఫికెట్ తీసుకుని ఉండాలి. ఉదాహరణకు ఖమ్మం వ్యవసాయ మార్కెట్ పదవుల కోసం ఖమ్మం అర్బన్, రఘునాథపాలెం, తిరుమలాయపాలెం మండలాలకు చెందిన వారు పోటీపడొచ్చు. అలాగే ఉమ్మడి జిల్లాలోని 14 మార్కెట్లు ఖమ్మం, పాలేరు నియోజకవర్గం మద్దులపల్లి, నేలకొండపల్లి, వైరా, మధిర బీసీ జనరల్‌కు రిజర్వయ్యాయి. సత్తుపల్లి ఎస్సీ జనరల్, ఇదే నియోజకవర్గం కల్లూరు ఓసీ మహిళకు కేటాయించారు. వైరా నియోజకవర్గం ఏన్కూరుతో పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం, ఇల్లెందు, బూర్గంపాడు, భద్రాచలం, చర్ల, దమ్మపేట మార్కెట్ల చైర్‌పర్సన్ పదవులు ఎస్టీ కోయకు రిజర్వ్ చేశారు. కాబట్టి సంబంధిత రిజర్వేషన్ కలిగివున్న మంత్రుల అనుచరుల మధ్య తీవ్ర పోటీ ఉంది. వీరిలో ఏ మార్కెట్‌లో ఏ మంత్రి మనిషికి చైర్‌పర్సన్ పీఠం దక్కుతుందనే ఆసక్తి నెలకొంది. రైతులు, వ్యాపారుల మధ్య అనుసంధానకర్తగా వ్యవహరిస్తూ.. పంటలకు గిట్టుబాటు ధర కల్పించేలా కృషి చేయాల్సిన మార్కెట్ కమిటీలు ఏ మేరకు ఆ పని చేస్తాయో కానీ, పదవుల పందేరంలో మాత్రం దూసుకుపోతుండటంపై చర్చ నడుస్తోంది. ముఖ్యంగా బీసీ, ఓసీకి రిజర్వ్ అయిన స్థానాల్లో ఏ సామాజికవర్గం పై'చేయి' సాధిస్తుందనే అంశంపైనా ఆసక్తి నెలకొంది.

రైతాంగ ఆందోళన ఖాతాలను సస్పెండ్ చేయాలి

- ఎక్స్‌ను ఆదేశించిన కేంద్రం
- ఇది భావ ప్రకటనా స్వేచ్ఛపై దాడి : ఎక్స్



న్యూఢిల్లీ : రైతుల సమ్మెకు సంబంధించిన పలు సోషల్ మీడియా ఖాతాలను సస్పెండ్ చేయాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎక్స్‌ను కోరింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు కొన్ని ఖాతాలను నిషేధించామని ఎక్స్ తెలియచేసింది. అయితే ప్రభుత్వ చర్యను తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలిపింది. ఇది భావ ప్రకటనా స్వేచ్ఛపై దాడేనని స్పష్టం చేసింది. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల గురించి తమ గ్లోబల్ గవర్నమెంట్ అఫైర్స్ అకౌంట్ ద్వారా ఎక్స్ తెలియచేసింది.

కొన్ని ఖాతాలు, పోస్టులపై చర్య తీసుకోవాలంటూ కేంద్ర ప్రభుత్వం ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌ను జారీ చేసింది. ఈ మేరకు తాము చర్యలు తీసుకోకపోతే జైలు శిక్ష విధించడంతో సహా జరిమానా కూడా వుంటుందని కేంద్రం తమని బెదిరించిందని ఎక్స్ తెలిపింది. ప్రభుత్వ చర్యకు వ్యతిరేకంగా తాము రిట్ పిటిషన్ వేశామని, కానీ ఇంకా ఏ నిర్ణయం తీసుకోలేదని వెల్లడించింది. చట్టపరమైన కారణాల కోసం బహిరంగంగా వెల్లడించడానికి ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ పరిమితం చేయబడిందని ఎక్స్ ఆ పిటిషన్‌లో తెలిపింది. కానీ ప్రజలు ఈ విషయాలన్నీ తెలుసుకోవాలనే తాము ఈ సమాచారాన్ని పంచుకుంటున్నామని స్పష్టం చేసింది. ఎవరైతే ప్రభుత్వ చర్యలను ఎదుర్కొంటున్నారో వారికి కూడా ఈ సమాచారాన్ని పంపినట్లు తెలిపింది. రైతుల చలో ఢిల్లీ మార్చ్ పట్ల కేంద్రం దారుణమైన వైఖరి ప్రదర్శిస్తోంది. రైతులపై పోలీసులు జరిపిన దాడుల్లో ఒక యువ రైతు చనిపోయాడు. ఎంతకైనా తెగించి ఆందోళనలు, నిరసనలను అణచివేయాలన్న కేంద్ర వైఖరికి ఎక్స్ ఖాతాల తొలగింపు నిర్ణయం ఒక ఉదాహరణ అని ఎక్స్ పేర్కొంది.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఎల్బీనగర్ -మహేశ్వరం
శుక్రవారం | ఫిబ్రవరి 23, 2024 | www.navatelangana.com

హయత్‌నగర్ ఇన్‌స్పెక్టర్‌కు శుభాకాంక్షలు



నవతెలంగాణ - హయత్‌నగర్

ఇటీవల హయత్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఇనిస్పెక్టర్‌గా రామకృష్ణ నూతనంగా భాద్యతలు స్వీకరించారు. ఈ మేరకు గురువారం ఇనిస్పెక్టర్‌ను ఆయన కార్యాలయంలో మన్సూరాబాద్ డివిజన్ బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు కొసనం వెంకట్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. తర్వాత పుష్పగుచ్చం అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట సంతోష్ రెడ్డి, సుధాకర్ గౌడ్, నితిన్‌రెడ్డి, హర్షిత్, నర్సింహ రెడ్డి, వెంకట్ రావు తదితరులు ఉన్నారు.

మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ వర్ధంతి



నవతెలంగాణ-సంతోష్‌నగర్

భారతదేశ ప్రథమ విద్యా శాఖ మాత్యులు మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ వర్ధంతిని ఓల్డ్ మలక్‌పేట్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కొమిరెల్లి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీసీసీ ప్రధాన కార్యదర్శి బొల్లు కిషన్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ నాయకులు అల్లం భాస్కర్, గంటల కృష్ణ భాస్కర్, గ్రేటర్ కాంగ్రెస్ ఓబీసీ వైస్ చైర్మన్ చౌకి రవికుమార్ పటేల్, అక్బర్ బాగ్ డివిజన్ అధ్యక్షులు మహేష్ కుమార్, రామారావు పాల్గొన్నారు.

కన్వెన్షన్ హాల్‌ను ప్రారంభించిన సబితమ్మ



నవతెలంగాణ - మీర్‌పేట్

మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మిథుల నగర్‌లో బద్దం మల్లారెడ్డి, కార్తీక్ రెడ్డిలు ఏర్పాటు చేసిన ఎస్ఆర్ శ్రీరస్తు కన్వెన్షన్ హాల్‌ను గురువారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నాలా పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

- జీహెచ్‌ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్
- పాతబస్తీలో ఎంపీ అసదుద్దీన్‌తో పర్యటన



నవతెలంగాణ - సిటీబ్యూరో

యాకుత్‌పురా మౌలిక చిల్లగంగా నగర్ నుండి భవాని నగర్ వరకు చేపట్టే నాలా పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. గురువారం హైదరాబాద్ పార్లమెంట్ సభ్యులు అసదుద్దీన్ ఓవైసీ, యాకుత్ పురా, చార్మినార్ ఎమ్మెల్యేలతో కలిసి జీహెచ్‌ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ గంగా నగర్ వర్షపు నీటి కాలువను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... వర్ష కాలంలో ప్రజలు ఇబ్బందులు లేకుండా యుద్ధప్రాతిపదికన నాలా పనులను పూర్తి చేసేందుకు ఏజెన్సీ మెన్ మెటీరియల్ పెంచి వర్షాకాలం నాటికి పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అంతకు ముందు కమిషనర్ మొఘల్ పుర స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను పరిశీలించారు.

స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జీహెచ్‌ఎంసీకి చెందిన పలు విభాగాల కార్యాలయాలు మార్చాలని, అందుకు అనువైన భవనాలను గుర్తించాలని జోనల్ కమిషనర్‌లను ఆదేశించారు. చార్మినార్ సర్దార్ మహల్ పునరుద్ధన పనులను చార్మినార్ వద్ద మల్టీ లెవల్ పార్కింగ్ పనులను పరిశీలించారు. సర్దార్ మహల్ పునరుద్ధరణ పనులను నిర్దేశించిన కాల వ్యవధి కంటే ముందు త్వరితంగా పూర్తి చేయాలని ఆదేశించారు. మొఘల్ పుర స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో స్విమ్మింగ్ పూల్ మరమ్మత్తులు చేపట్టాలని అడిషనల్ కమిషనర్ స్పోర్ట్స్‌ను ఆదేశించారు. కమిషనర్ వెంట చార్మినార్, యాకత్ పుర శాసనసభ్యులు మీర్ జుల్ఫేకర్ అలీ, జాఫర్ హుస్సేన్ మిరాజ్, ఎమ్మెల్సీ మిర్జా రహమత్ బేగ్, కార్పొరేటర్ సోహెల్ ఖాద్రీ, సీసీపీ రాజేంద్ర ప్రసాద్ నాయక్, శానిటేషన్, స్పోర్ట్స్ అడిషనల్ కమిషనర్లు ఉపేందర్ రెడ్డి, యాదగిరి రావు, జోనల్ కమిషనర్ వెంకన్న, ఎస్.ఈలు దత్తు పంతు, కులి కుతుబ్ షా ఈఈ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

సిరి సిల్క్స్ జ్యువెలరీలో రష్మీ గౌతమ్ సందడి



నవతెలంగాణ - చైతన్యపురి

కొత్తపేటలో సిరి షాపింగ్ మాల్ సిల్క్స్ జ్యువెలరీని సినీ నటి రష్మీ గౌతమ్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రష్మీ గౌతమ్ మాట్లాడుతూ సిరి షాపింగ్ మాల్‌లో పెండ్లికి, అన్ని ఫంక్షన్స్ కావాల్సినవి ఒకే దగ్గర షాపింగ్ చేయవచ్చు అని అన్నారు. తనకు ఇక్కడ టెంపుల్ జ్యువెలరీ బాగా నచ్చాయని పేర్కొన్నారు. కొత్తపేటలో స్టోర్‌ను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. నిర్వాహకులు శనపతి రమేష్ బాలు, చేతనలు మాట్లాడుతూ సిరి సిల్క్స్, జ్యువెలరీలో ఒకే చోట సిల్వర్ టెంపుల్ జ్యువెలరీ వీవేర్స్, శారీస్ కంచి పట్టు, అన్నీ ఫ్యాషన్ వస్త్రాలు క్వాలిటీ, మార్కెట్ కంటే తక్కువ ప్రతి ఒక్కరికీ అందుబాటు ధరలో ఉన్నాయని వివరించారు. అంతేకాదు నేటి ట్రెండ్ కు తగినట్టుగా, స్టైలిష్ గా, అత్యంత సౌకర్యవంతంగా ఉన్నాయని చెప్పారు. ఇంకా ప్యూర్ సాఫ్ట్ బ్రొకెట్, సోఫ్టి స్టోన్, ఇక్కత్ శారీ, డిజైనర్ ఉప్పాడ పట్టు, మలాయ్ సిల్క్, డిజైనర్ పట్టు, కుబేర పట్టు, కోల్కతా వర్క్ సారీస్, డిజైనర్ వర్క్ సారీస్, ఎంబ్రాడ్రీ సారీస్, ఫ్యాన్సీ సారీస్ వినియోగదారులకు అందుబాటులో ఉన్నాయని అన్నారు.

కార్పొరేటర్‌కు మాతృ వియోగం

పలువురి నాయకుల సంతాపం





నవతెలంగాణ- బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ పట్టణంలో పెద్దబావి సమరసింహారెడ్డి, కార్పొరేటర్ సుదర్శన్ రెడ్డి మాతృమూర్తి పార్వతమ్మ గురువారం మృతిచెందారు. ఆమె పార్థీవ దేహానికి మహేశ్వరం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి కిచ్చేన్నగారి లక్ష్మారెడ్డి, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పారిజాత నర్సింహారెడ్డిలు నివాళులర్పించారు. తర్వాత పార్వతమ్మ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో నాయకులు చంద్రపాల్ రెడ్డి, సామ వరుణ్ రెడ్డి, నాగనందీశ్వర్ రెడ్డి, పలువురు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మీర్‌పేట్ మేయర్‌పై అవిశ్వాసం..



- కలెక్టర్‌కు నోటీసు అందజేసిన కార్పొరేటర్లు

నవతెలంగాణ - మీర్‌పేట్

మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్‌పై కార్పొరేటర్లు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంకకు గురువారం అవిశ్వాస నోటీసు అందజేశారు. ఇటీవలే చుట్టుపక్కల మున్సిపాలిటీలలో అవిశ్వాస గంట్టికలు నెగ్గటంతో అదే దారిలో మీర్‌పేట్ కార్పొరేషన్ మేయర్‌ను దించేందుకు అన్ని పార్టీల (బీజేపీ, బీఆర్ఎస్(అసమ్మతి కార్పొరేటర్లు), కాంగ్రెస్) కార్పొరేటర్లు పావులు కదుపుతూ రంగం సిద్ధం చేశారు. దాంట్లో భాగంగానే ఈరోజు 31మంది కార్పొరేటర్లు కలెక్టర్‌కు నోటీసు అందజేశారు. నోటీస్ అందజేసిన వారిలో కార్పొరేటర్లు వేముల నర్సింహ, లీలా రవి నాయక్, అక్కి మాధవి, మోడల బాలక్రిష్ణ, నంద కుమార్, జిల్లెల అరుణ ప్రభాకర్ రెడ్డి, కరుణానిధి, మద్ది సబితా రాజశేఖర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

అవిశ్వాసం నెగ్గుతుందా..? ఓడుతుందా..?

మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో మొత్తం 46 మంది కార్పొరేటర్లు ఉన్నారు. అందులో బీఆర్ఎస్ -25, బీజేపీ -14, కాంగ్రెస్ -10 మంది ఉన్నారు. అయితే మేయర్‌పై అవిశ్వాస తీర్మానం నెగ్గాలంటే మూడోవంతు సభ్యులు చేతులు ఎత్తితే తీర్మానం నెగ్గుతుంది. ప్రస్తుతం కలెక్టర్‌కు అందజేసిన నోటీస్‌లో 31 మంది కార్పొరేటర్లు సంతకాలు చేసినట్లు సమాచారం. నోటీస్ అందిన నాటి నుండి 15రోజుల నుంచి 30రోజుల్లో కలెక్టర్ సమావేశం నిర్వహిస్తారు. ఆ సమావేశంలో అవిశ్వాస తీర్మానం నెగ్గుతుందా..? లేదా..? అని వేచి చూడాల్సిందే.. కలెక్టర్‌కు నోటీసులు అందజేసిన వెంటనే అక్కడ కార్పొరేటర్లు క్యాంపులకు వెళ్లినట్లు విశ్వసనీయ సమాచారం..

ఐఎన్‌టీయూసీ-ఎస్‌డబ్ల్యూయూ

సెక్రటరీ జనరల్‌గా హనుమంతు ముదిరాజ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఐఎన్‌టీయూసీ ఎస్‌డబ్ల్యూయూ సెక్రటరీ జనరల్‌గా టీజేఎంయూ వ్యవస్థాపక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్‌ని ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షులు జి. సంజీవరెడ్డి నియమించారు. ఈ మేరకు గురువారం ఆయనకు నియామక పత్రాన్ని వారి నివాసంలో అందజేశారు. ఐఎన్‌టీయూసీ -ఎస్‌డబ్ల్యూయూలో హనుమంతు ముదిరాజ్ చేరిన సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్‌డీ చంద్రశేఖర్, ఎస్‌డబ్ల్యూయూ రాష్ట్ర అడిషనల్ జనరల్ సెక్రటరీ అబ్రహం, గోపాల్, మనోహర్, జకరయ్య కుపెన్ తదితరులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సెక్రటరీ జనరల్ హనుమంతు ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ చిరకాల వాంఛ టీఎస్ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలనే కోరికను సఫలీకృతం చేయడానికి తమ యూనియన్‌ను ఐఎన్‌టీయూసీ-ఎస్‌డబ్ల్యూయూలో విలీనం చేయడానికి టీజేఎంయూ కుటుంబ సభ్యుల అందరితో మాట్లాడి నిర్ణయం తీసుకున్నామన్నారు. 2017, 2021 వేతన సవరణలు, పెండింగ్ బకాయిలు, యూనియన్ అనుమతి, పెంచిన పనిభారాన్ని తగ్గించుటకు ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కరించుటగాను యూనియన్‌ను విలీనం చేశామన్నారు. ఇందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. అదేవిధంగా ఆర్టీసీలో అన్ని యూనియన్ల సభ్యులు ఐఎన్‌టీయూసీ యూనియన్‌లో చేరాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డితో పాటు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ గౌడ్‌కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తెలిపారు. ఈ సమావేశంలోనే టీజేఎంయూ రాష్ట్ర చీఫ్ వైస్ ఉపాధ్యక్షులు డీవీకే రావ్, రాష్ట్ర జాయింట్ సెక్రటరీలు, బి.శ్రీనయ్య, గోలి రవీందర్, స్వాములయ్య, సిటీ రీజినల్ సెక్రటరీ బుల్లెట్ పాండు, కైలాస్, వెంకటేష్, శ్రీనివాస్ తదితరులు చేరారు. మేడారం జాతర అనంతరం త్వరలోనే హైదరాబాద్‌లో సమావేశం ఏర్పాటు చేసి.. అన్ని డిపోల నుంచి టీజేఎంయూ రాష్ట్ర జోన్ రీజినల్ డిపో కమిటీలతో పాటు సంఘం కుటుంబ సభ్యులను ఎస్‌డబ్ల్యూయూలో విలీన చేసే ప్రక్రియను పూర్తిచేస్తామని ఆయన తెలిపారు.

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి



కార్పొరేటర్ సుజాతా నాయక్

నవతెలంగాణ - హస్తినాపురం

దశల వారీగా మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తానని హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాతా నాయక్ అన్నారు. డివిజన్ పరిధిలోని అగ్రికల్చర్ కాలనీ కృష్ణానగర్, భూపేష్ గుప్తా నగర్ కాలనీలో గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రాత్రి వేలల్లో విద్యుత్ దీపాలు లేక కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారని, త్వరలోనే విద్యుత్ దీపాలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అవసరమైన చోట మంజూరైన ఐమాక్స్ లైట్స్‌ను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. భవిష్యత్‌లో హస్తినాపురం డివిజన్‌లోని కాలనీలలో సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు సహాయ, సహకారాలు అందిస్తానని అన్నారు. ఈ పర్యటనలో ఆయా కాలనీల ప్రతినిధులు, పలువురు నాయకులు ఉన్నారు.

రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మెన్‌ను కలిసిన ముజీబ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్ర వక్ఫ్ బోర్డ్‌కు నూతన చైర్మెన్‌గా నియమితులైన జనాబ్ సయ్యద్ అజమతుల్లాహ్ హుస్సేన్‌కు గురువారం వారి కార్యాలయంలో టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ సయ్యద్ మజీదుల్లాహ్ హుస్సేన్ (ముజీబ్) ఆధ్వర్యంలో జిల్లా కార్యవర్గ సభ్యులతో కలిసి వారికి శుభాకాంక్షలు తెలిపారు. వారిపట్ల పూర్తి నమ్మకం ఉందని రాబోయే రోజుల్లో రాష్ట్ర వాక్ఫ్ బోర్డ్ మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

వారిని చైర్మెన్‌గా నియమించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. డిపార్ట్మెంట్‌లో పలు దీర్ఘకాల సమస్యలు ఉన్నాయని వివరించగా తక్షణమే చైర్మెన్ స్పందించి అతి త్వరలో అన్ని సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు కే ఆర్ రాజ్ కుమార్, సంయుక్త కార్యదర్శి ఖలీద్ అహ్మద్, వైదిక్ శాస్త్ర, బోలిగిద్ద శంకర్, ముఖీమ్ ఖురేషి, వాక్ఫ్ బోర్డ్ యూనిట్ అధ్యక్షులు సయ్యద్ ఇబ్రహీం, సభ్యులు సయ్యద్ అసద్ హుస్సేన్, తిర్మీజీ జబ్బార్, అబ్దుల్ ఖాదర్, హయుంఖాన్ పాల్గొన్నారు.

ఆవేశ్ మోహియుద్దీన్‌కు సన్మానం



నవతెలంగాణ - హయత్ నగర్

ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్ నగర్ భౌతిక శాస్త్ర అధ్యాపకులు ఆవేశ్ మోహియుద్దీన్..భౌతిక శాస్త్రంలో 'ప్రిపరేషన్ అండ్ క్యారెక్టరైజేషన్ ఆఫ్ పి వి బి మ్యాట్రిక్స్ బేస్డ్ నానో కాంపోజిట్' అనే అంశంపై ప్రొఫెసర్ ఎన్. నరసింహులు పర్యవేక్షణలో పరిశోధన చేసినందుకు ఉస్మానియా యూనివర్సిటీ హైదరాబాద్ డాక్టరేట్ డిగ్రీని ఆవేశ్ మోహియుద్దీన్‌కు ప్రదానం చేసింది. ఈ మేరకు గురువారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. జ్యోత్స్న ప్రభ, ఉప ప్రధాన చార్యులు డాక్టర్ బి. శ్రీనివాస్ రెడ్డి, ఐక్యూ ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ ఇంతియాజుద్దీన్ ఫారుకి, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ ఎస్. సుబ్రహ్మణ్యం, అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం అవార్డు గ్రహీతను ఘనంగా సన్మానించారు.

భాషా సేవకు వంశీ రామరాజుకు అక్షరయాన్ సత్కారం



నవతెలంగాణ-కల్చరల్

తెలుగు ఉమెన్ రైటర్స్ ఫౌండేషన్ అక్షరయాన్ నిర్వహణలో వంశీ సంస్థల అధినేత వంశీ రామరాజుకు ఒక హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో సత్కారం జరిగింది. ముఖ్య అతిథిగా మహారాష్ట్ర పూర్వ గవర్నర్ సీ.హెచ్. విద్యా సాగర రావు పాల్గొని మాట్లాడుతూ వంశీ సంస్థ పలు తెలుగు గ్రంథాలు ప్రచురించిందని గుర్తు చేశారు. అక్షరయాన్ స్థాపకురాలు ఇనంపూడి శ్రీ లక్ష్మి మాట్లాడుతూ వంశీ రామరాజు తెలుగు భాషా రచయితల రచనలను వంశీ ప్రచురణలు ద్వారా ఎంకరేజ్ చేస్తున్నారని వివరించారు. ఆయన భాషకు చేస్తున్న సేవకు గుర్తింపుగా ఆదరణ సత్కారం అని తెలిపారు. వంశీ రామ రాజుతో పాటు కవి అందెశ్రీ, నేటి నిజం సంపాదకుడు బైస దేవదాసు, రచయిత్రి బండ సరోజిని, డాక్టర్ చెన్నమనేని పద్మజ ఉన్నారు.రీజినల్ పాస్ పోర్ట్ అధికారి జొన్నలగడ్డ స్నేహజ పాల్గొన్నారు.

మాతృ భాషలో మాట్లాడుకోవడమే భాషా సేవ



- ప్రముఖ సాహితీ వేత్త ఆచార్య కొలకలూరి ఇనాక్

నవతెలంగాణ-కల్చరల్

మాతృ భాషకు సేవ అని ప్రత్యేకంగా ఉద్యమించాల్సిన అవసరం లేదని.. ఎవరి భాష లో వారు సంభాషించడంమే భాష పరిరక్షణ అని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం విశ్రాంత ఉపాధ్యక్షుడు ఆచార్య కొలకలూరి ఇనాక్ అన్నారు. జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ ఇండియా అలుమినిక్ క్లబ్ జోన్ 12 నిర్వహణలో తెలుగు విశ్వవిద్యాలయం లోని ఎన్‌టీఆర్ కళా మందిరంలో అంతర్జాతీయ మాతృ భాషా దినత్సవం పురస్కరించుకొని జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆచార్య ఇనాక్ పాల్గొని మాట్లాడారు. భాష మరుగున పడదని.. వేల ఏండ్లుగా భాష మారుతూ వేరే భాషలను కలుపుకుంటే కొనసాగుతోందని వివరించారు. సాహితీ వేత్త డాక్టర్ వోలేటి పార్వతీశం కీలక ప్రసంగం చేశారు. బాల సాహిత్య రచయితలు చొక్కాపు వెంకట రమణ, దాసరి వెంకట రమణ పాల్గొని మాట్లాడారు. జోన్ చైర్మెన్ జీ.వీ.ఎన్.రాజు అధ్యక్షత వహించిన కార్యక్రమానికి తొలుత శివాని సరస్వతి శాస్త్రీయ సంగీతం, మద్దలి సౌందర్య శిష్య బృందం నృత్య ప్రదర్శన శ్రీనివాసులు ఇంద్రజాలం ఆకట్టుకున్నాయి ఈ సందర్భంగా తెలుగు వెలుగు పురస్కారాలు సాహితీవేత్త బాలాంత్రపు రమణకు శివాని, సౌందర్య వ్యంగ చిత్రకారుడు సరసికి బహుకరించారు.కార్యదర్శి గుప్తా వందన సమర్పణ చేశారు.

రంగస్థల ప్రముఖ నటుడు కృష్ణ శాస్త్రి మృతి



నవతెలంగాణ-కల్చరల్

రంగస్థల ప్రముఖ నటుడు కాశీభోట్ల కృష్ణ శాస్త్రి (77) గురువారం తెల్లవారు జామున ఆయన స్వగృహం జవహర్ నగర్‌లోని ఏస్.ఆర్. టీ.క్వార్టర్స్‌లో హృదయ సంబంధిత అనారోగ్యంతో మృతి చెందారు. ఆయనకు భార్య అన్నపూర్ణ, కుమారుడు విక్రమ్, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. శాస్త్రి పలు పౌరాణిక నాటకాలలో అర్జునుడిగా, కృష్ణుడిగా పాత్రలు ధరించి పేరు గడించారు. చింతామణి సత్య హరిశ్చంద్ర నాటకాలలోను ఆయన భిన్న పాత్రలు పోషించు 50 దశాబ్దాలు రంగస్థల కళాకారుడిగా తెలుగు నాటక అభివృద్ధిలో భాగస్వామి అయ్యారు. ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో ఉద్యోగిగా ఉన్న సమయంలో ట్రేడ్ యూనియన్ నాయకునిగా ఉద్యోగులు సమస్యలపై పోరాటం చేసిన ఉద్యమకారులు ఆయన. ఆయన మృతి పట్ల సివిల్ సర్వీస్ విశ్రాంత అధికారి డాక్టర్ కె.వీ.రమణ, గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి, పలు సాంస్కృతిక సంస్థల నిర్వాహకులు వంశీ రామరాజు, కిన్నెర రఘురాం, రసమయి రాము, యువ కళా వాహిని లంక లక్ష్మీనారాయణ, వై.ఎస్.ఆర్.మూర్తి, అభినందన భవాని రాగ సప్త స్వరం రాజ్యలక్ష్మి, రమణ కుమారి, నటులు ప్రదీప్ కుమార్, దింతి జంగయ్య, గుమ్మడి గోపాల కృష్ణ, అక్కిరాజు సుందర రామకృష్ణ తదితర ప్రముఖులు సంతాపం తెలిపారు.

డ్రయినేజీ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి



నవతెలంగాణ-కాప్రా

ఏఎస్‌రావు నగర్ డివిజన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ కాలనీలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ శిరీష సోమశేఖర్ రెడ్డితో కలిసి గురువారం డ్రయినేజీ పైప్‌లైన్ పనులను, సీనియర్ సిటీజేన్ రూంలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, జలమండలి అధికారులు, కాలనీ ప్రెసిడెంట్ రామ్ రెడ్డి, సెక్రెటరీ నాగు, రాంచందర్ గౌడ్, రహీమ్, షేర్ మణెమ్మ, బాలరాజు, శ్రీను తదితరులు ఉన్నారు.

అదనపు కలెక్టర్‌ను కలిసిన మున్సిపల్ కమిషనర్



నవతెలంగాణ-జవహర్‌నగర్

ఆదాయ వనరులు తక్కువగా ఉన్న జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌కు అధిక నిధులు కేటాయించాలని మున్సిపల్ కమిషనర్ తాజ్ మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ (అర్బన్,లోకల్‌బాడీస్) అభిషేక్ అగస్త్యాను జవహర్‌నగర్ మున్సిపల్ కమిషనర్ ఎల్.తాజ్ మోహన్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. వచ్చే ఆర్థిక సంవత్సరం 2024-25 బడ్జెట్, రెవెన్యూ, పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌రెడ్డి, అకౌంటెంట్ సంగీత పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్ రాష్ట్ర సదస్సు పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-కాప్రా

దేశ పాలకుల విధానాలు నేటి యువత కర్తవ్యం అనే అంశంపై ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర యువజన సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్ తెలిపారు. ఈ నెల 28న వరంగల్‌లో నిర్వహించే రాష్ట్ర సదస్సు గోడ పత్రికను ఈసీఐఎల్‌లోని నీలం రాజశేఖర్‌రెడ్డి భవన్ వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ.. ఈసదస్సుకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, శాసన సభ్యులు కూనంనేని సాంబశి వరావుతో పాటు రాష్ట్రంలో ఉన్న అన్ని యువజన, విద్యార్థి సంఘాల బాధ్యుల ను ఆహ్వానించనున్నట్లు తెలిపారు. ప్రపంచంలో 186 కోట్లమంది యువజను లు ఉంటే అందులో 28 శాతం భారతీయులేనన్నారు. ఏ దేశానికి లేనంత యువ సంపద ఉన్నప్పటికీ ఉత్తేజం, ఉత్సాహం కరువైందన్నారు. పాలకుల వినాశకర విద్యా విధానాల కారణంగా దేశంలోని 30శాతం మంది యువతకు ఉద్యోగ, ఉపాధి అకాశాలు లేవన్నారు. రాష్ట్రానికి విభజన హామీలకు దిక్కుల ేదని, బయ్యారం ఉక్కు పరిశ్రమ ఊసే లేదన్నారు. ఖాజీపేట్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, గిరిజన విశ్వవిద్యాలయం,సైనిక్ స్కూల్స్ వంటి హామీలను నెరవేర్చలేదన్నారు. కనీసం వీటినైనా నిర్మించి ఉంటే వేలాది మందికి ఉపాధి లభించి ఉండేద న్నారు. ప్రభుత్వాలు అవలంభిస్తున్న వినాశకర ఆర్థిక విధానాల ఫలితంగా చదువుకు తగ్గ ఉద్యోగాలు రావడం లేదని విమర్శించారు. డిగ్రీలు, పీజీలు, పీహెచ్‌ఎలు బీటెక్, ఎంటెక్, ఎంబీఏ, ఎంసీఏ, లా కోర్సులు చదివినవారు కూడా చివరకు రైల్వే గ్యాంగ్మన్ ఉద్యోగాలకు దరఖాస్తు చేస్తున్నారని పేర్కొన్నా రు. అవినీతి, దోపిడీలకు ఆస్కారం లేని సమాజం కోసం యువత 2024 పార్లమెంట్ ఎన్నికల్లో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నేతలు మహేష్,కిరణ్, రాజు,కల్పన, రాజశ్రీ, రమ్య, స్ఫూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఏసీపీ నరేష్‌రెడ్డికి కాంగ్రెస్ నేతల సన్మానం



నవతెలంగాణ-కాప్రా

కుషాయిగూడ ఏసీపీగా బదిలీపై వచ్చిన నరేష్‌రెడ్డిని కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షులు పత్తి కుమార్, కాప్రా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాగేషు, నాయకులు సింగం కిరణ్, పాతకోటి రామలింగం, సాయి తదితరులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూలబొకే అందజేసి శాలువాతో సన్మానించారు.

ఘనంగా సామల రమ్యకృష్ణ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-ఘట్కేసర్

మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండలం అంకుషాపూర్ గ్రామంలో సామల శ్రీనివాస్ తన భార్య రమ్యకృష్ణ జన్మదిన వేడుకలను ఫ్రెండ్స్ ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలోని పిల్లల మధ్య గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి సరదాగా గడిపారు. అనంతరం భోజనం ఏర్పాటు చేసి పిల్లలతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడు తూ.. సమాజంలో అనాధ ఆశ్రమాలు ఉండటం చాలా బాధ కలిగిస్తుందన్నా రు. అనాధ పిల్లలు ఆత్మన్యూనతకు గురికాకుండా ఇష్టపడి చదువుతూ ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. తన సతీమణి రమ్యకృష్ణ జన్మదిన వేడుకలను అనాధ చిన్నారుల మధ్య జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్తలు మెడబోయిన గణేష్, చిలుక గణేష్ కుటుంబ సభ్యులు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

నాగారంలో టయోటా కార్ షోరూం ప్రారంభం



నవతెలంగాణ-కీసర

నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డులో నూతనంగా ఏర్పాటు చేసిన టయోటా కార్ షోరూం ప్రారంభోత్సవానికి ముఖ్యతిథులుగా మహారాజ్ ముఖర్జీ, మేనేజింగ్ డైరెక్టర్ నిరావ్ మోడీ, స్థానిక కౌన్సిలర్ గూడూరు సబిత ఆంజనేయులుగౌడ్, కాంశెట్టి నరసింహారావు, శివకుమార్‌లు హాజరైయ్యారు. ఈసందర్భంగా రిబ్బన్ కటింగ్ చేసి జ్యోతి ప్రజ్వలన చేసి షోరూంను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. హైదరాబాద్ పరిధిలోని ఈసీఐఎల్, నాగారం, కీసర పలు ప్రాంతాలలో వినియోగదారులకు టయోటా కార్లను అందుబాటులో ఉంటాయన్నారు. అతి తక్కువ ధరలో నాణ్యతతో కూడిన సర్వీసులు అందజేస్తామని మేనేజింగ్ డైరెక్టర్ నీరవ్ మోడీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఎఫ్‌వో రవిప్రకాష్, సేల్స్ వైస్ ప్రెసిడెంట్ రమణ, సేల్స్ సర్వీస్ జి. యం.కోటి శ్రీనివాస్, కంపెనీ పీ.ఆర్.ఓ.నరేష్ వలిశెట్టి, కాలనీవాసులు గుండు మధుగౌడ్, జైపాల్ రెడ్డి, శ్రీనివాసరావు, కంపెనీ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికురాలికి ఎమ్మెల్యే సన్మానం



నవతెలంగాణ-కాప్రా

ఏఎస్‌రావు నగర్ డివిజన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ కాలనీకి చెందిన పారిశుధ్య కార్మికురాలు మంజులకు స్వచ్ఛ సర్వేక్షన్ 2023లో భాగంగ అవార్డు వచ్చింది. ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆమెను గురువా రం సన్మానిచారు. శ్రీనివాస నగర్ కాలనీవాసులు ఆమెకు రూ.5వేలు బహు మానంగా అందజేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రామారావు, జలమ ండలి అధికారులు, కాలనీ ప్రెసిడెంట్ రామ్‌రెడ్డి ,సెక్రెటరీ నాగు, రాంచందర్ గౌడ్, రహీమ్,షేర్ మణెమ్మ బాలరాజు, శ్రీను తదితరులు ఉన్నారు.

ఎస్‌ఎఫ్‌ఐ నాయకులపై దాడి హేయం

- ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ రాథోడ్



నవతెలంగాణ-కాప్రా

జేఎన్టీయూహెచ్ కూకట్‌పల్లి క్యాంపస్‌లో ఎస్‌ఎఫ్‌ఐ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు కార్తీక్‌పై ఏబీవీపీ గూండాలు దాడి చేయడం హేయమైన చర్య అని ఎస్‌ఎఫ్‌ఐ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్‌రాథోడ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ అన్వర్ అన్నారు. దాడిని ఖండిస్తూ ఈసీఐఎల్ అంబేద్కర్ చౌరస్తా దగ్గర ఏబీవీపీ గూండాల దిష్టిబొమ్మ దహనం చేశారు. అనతరం వారు మాట్లాడు తూ జేఎన్టీయూహెచ్ క్యాంపస్‌లో యూనివర్సిటీ విద్యా ర్థుల సమస్యలు తెలుకోవడానికి వెళ్లిన ఎస్‌ఎఫ్‌ఐ నాయ కులపై ఏబీవీపీ నాయకులు దిలీప్‌తో పాటు మరో 20 మంది దాడి చేయడం ఏంటని ప్రశ్నించారు. విద్యా ర్థుల సమస్యలు తెలుసుకోడానికి వచ్చామని చెప్పినా వినకుం డా ఏబీవీపీ నాయకులు గల్లిలో రౌడీల లా వ్యవహరించ డం సిగ్గుచేటన్నారు. ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎల్. మూర్తిని దుర్భాషలాడుతూ ఘర్షణ వాతావరణం సృష్టిం చారని ఆవేదన వ్యక్తం చేశారు. కావాలనే ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు కార్తీక్ పై దాడి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత కాలంగా జేఎన్టీయూహెచ్‌లో ఏబీవీపీ నాయకులు విద్యార్థులపై దాడి చేస్తూ అరాచకాలకు పాల్పడుతున్నా నోరుమెదపని వీసీని పదవి నుంచి తొలగించాలన్నారు.

దిలీప్‌కు అడ్మిషన్ అక్రమంగానే ఇచ్చారని పలు విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారని చెప్పారు. దిలీప్‌పై దాదాపు 14 కేసులు ఉన్నాయని తెలిసినా యూనివర్సిటీలో అడ్మిషన్ ఎలా ఇస్తారని ప్రశ్నించారు. విద్యార్థుల సమస్యలపై పోరాటం చేస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ ఎదుగుదలను ఓర్వలేక భౌతికంగా దాడులు చేస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి భౌతిక దాడులతో మతోన్మాద సంస్కృతిని పునరావృత్తం చేయడా నికి ప్రయత్నిస్తే ప్రతి దాడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ కాప్రా మండల అధ్యక్ష కార్యదర్శులు శ్యామ్ రావు, అరుణ్, ఎస్‌ఎఫ్‌ఐ కాప్రా మండల నాయకులు మనీష్, శివ సాయి, నిఖిల్, శంకర్, రవి, కిరణ్, తేజ, నరసింహ, సురేష్, గోపి,బాబు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేష్‌కు ఘనంగా సన్మానం



నవతెలంగాణ-ఓయూ

ఇటీవల రాష్ట్ర ఉన్నత సెక్రటరీగా నిమితులైన ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేష్‌ను గురువారం ఔటా - సీ అండ్ యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ కాంట్రాక్టు సభ్యులు ఘనంగా సన్మానించి అభినంద నలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ పరశురామ్, అంబటి శ్రీనివాస్, కాతారెడ్డి, వెంకటేశ్వరు, మోహన్, విజయకాంత్ పాల్గొన్నారు.

పూలే సేవలు చిరస్మరణీయం



- ఓయూ వీసీ ప్రొఫెసర్ డి. రవీందర్
- క్యాంపస్‌లో పూలే విగ్రహావిష్కరణ

నవతెలంగాణ-ఓయూ

విద్య, సామాజిక న్యాయం, సమానత్వం కోసం మహాత్మా జ్యోతిబాపూలే సేవలు చిరస్మరణీయమని ఓయూ వీసీ ప్రొఫెసర్ డి.రవీందర్ అన్నారు. ఓయూలోని మహాత్మ జ్యోతిబాపూలే రీసెర్చ్ సెంటర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పూలే విగ్రహన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పూలే కృషి ఈ తరానికి ఆదర్శమని చెప్పారు. సామాజిక సాధికారత కోసం ఆయన ఆశయాలను కొనసాగించాలన్నారు. విద్య, సామాజిక సంస్కరణలు, సాధికారత కోసం పాటుపడ్డ ఆయనను గౌరవించుకోవడం కోసం ఈ విగ్రహావిష్కరణ మైలురాయిగా నిలుస్తుందన్నారు.

బీసీ సెల్ డైరెక్టర్ డాక్టర్ సీహెచ్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. సమాజంలో సమగ్ర, సాధికారత లక్ష్యంగా కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇందుకోసం తమకు మద్దతుగా నిలుస్తున్న సీనియర్ ఐఏఎస్ అధికారి బుర్రా వెంకటేశంకు, ఫ్యాకల్టీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి. లక్ష్మీనారాయణ, డైరెక్టర్ ప్రొఫెసర్ చెలమల్ల వెంజటేశ్వర్లు, మైనారిటీ సెల్ డైరెక్టర్ సయ్యదా అజీమ్ ఉన్నిసా, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రీసెర్చ్ సెంటర్, ఎస్సీ, ఎస్టీ సెల్ డైరెక్టర్ డాక్టర్ బి.మంగు, వివిధ విభాగాల డైరెక్టర్లు, ప్రిన్సిపాళ్లు, రీసెర్చ్ స్కాలర్స్ పాల్గొన్నారు.

సబ్ హెల్త్ సెంటర్‌ను సందర్శించిన డీఎంఅండ్‌హెచ్‌వో



నవతెలంగాణ-కాప్రా

మేడ్చల్ - మల్కాజ్‌గిరి జిల్లా డీఎంహెచ్‌వో రఘునాథ్ స్వామి, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్‌తో కలిసి కుషాయిగూడ సబ్ హెల్త్ సెంటర్‌ను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా హెల్త్ సెంటర్‌కు సంబంధం లేని కుండలను, ఇతర సామాగ్రిని ఖాళీ చేయించారు. ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠినంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. హెల్త్ సబ్ సెంటర్ శిథిలావస్థకు చేరడంతో ప్రతి బుధవారం, శనివారం వ్యాక్సిన్ కోసం వచ్చే వారికి, నర్సులకు, ఏఎన్ఎం స్టాఫ్‌కు ఇబ్బందులు కలగకుండా నూతన పల్లె దవాఖాన మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమాదేవి, శ్యాంసుందర్, మహేశ్వరి, వరలక్ష్మీ, టౌన్ ప్లానింగ్ , పారిశుధ్య కార్మికులు, డివిజన్ ప్రెసిడెంట్ సింగిరెడ్డి వెంకట్ రెడ్డి, పండాల శివకుమార్ గౌడ్, బత్తుల శ్రీకాంత్ యాదవ్, బుడిగ ప్రభు గౌడ్, సీతారాం రెడ్డి, వెంకట్ రెడ్డి, బాల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం

- కాంగ్రెస్ ఉప్పల్ ఇన్‌చార్జి పరమేశ్వర్‌రెడ్డి



నవతెలంగాణ-కాప్రా

ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం అని కాంగ్రెస్ ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జి పరమేశ్వర్‌రెడ్డి అన్నారు. నాచారం డివిజన్, ఎరుకల బస్తీకి చెందిన మైస మ్మ కుమార్తె జ్యోతి అనారోగ్యానికి గురైంది. ఆమెకు నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స చేయించాలని నాచారం కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు బండారం శ్రీకాంత్ గౌడ్‌కు తెలపడం తో అత్యవసర చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి పథకం కింద మంజూరు చేయించిన రూ. 1,60,000 ఎల్‌వోసి పత్రాన్ని వారి కుటుంబ సభ్యులకు ఉప్పల్ నియోజకవర్గం ఇన్‌చార్జి పరమేశ్వర్‌రెడ్డి గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బండారం శ్రీకాంత్‌గౌడ్, వర్కింగ్ ప్రసిడెంట్ నూతనకంటి రాజు, జనరల్ సెక్రటరీ వర్కలా మహేష్ యాదవ్, అబ్రహం, గద్ద క్రాంతి, శ్రీనివాస్‌రెడ్డి, మునీర్, ప్రవీణ్‌చారి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురి అరెస్టు

- 32.6 తులాల బంగారు నగలు, 4కిలోల వెండి, ఒక లాప్‌ట్యాప్ స్వాధీనం
- పరారీలో మరో ఇద్దరు



నవతెలంగాణ-అల్వాల్

తాళాలు వేసిన ఇండ్లను టార్గెట్‌గా చేసుకొని దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు వ్యక్తులను అల్వాల్ పోలీసులు పట్టుకున్నారు. వారి వద్ద 32.6 తులాల బంగారు నగలు, 4కిలోల వెండి, ఒక లాప్‌ట్యాప్‌ను స్వాధీనం చేసుకుని అరెస్టు చేశారు. పేట్‌బషీరాబాద్ ఏసీపీ కే.రాములు తెలిపిన వివరాల ప్రకారం.. బండ విజయ్ కుమార్ (28), సురసుర కృష్ణ వంశీ (26), చిగుర్ల సతీష్ (30) నాలుగు నెలల క్రితం పరిచయం అయ్యారు. జల్సాలకు అలవాటుపడి ముగ్గురు కలిసి కార్లను అద్దెకు తీసుకొని దొంగతనాలు చేసేవారు. మధ్యాహ్నం సమయంలో వివిధ కాలనీలలో ఇండ్లకు తాళం ఉన్న వాటిని గుర్తించి రాత్రి సమయాల్లో దొంగతనం చేస్తారు. కృష్ణవంశీ వద్ద ఉన్న ఇంటి డోర్లు కట్ చేసే మిషన్‌తో డోర్ లాకులు కట్ చేసి దొంగతనాల కు పాల్పడ్డారు. నవంబర్‌లో చర్లపల్లిలోని బీయన్ రెడ్డినగర్ కాలనీలో ఒక ఇంట్లో నగదు, బంగారు వస్తువులు దోచుకెళ్లారు. వారిలో తేజ అనే వ్యక్తి పరారీలో ఉన్నాడు. జవహర్ నగర్, అల్వాల్ ఏరియాల్లో మొత్తం ఐదు ఇండ్లలో దొంగతనాలు చేశారు. ఈనెల 16న ప్రశాంత్ నగర్‌లో తాళం వేసి ఉన్న ఓ ఇంటిని డోర్ లాక్ కట్ చేసి దొంగతనానికి పాల్పడిన మరో వ్యక్తి శ్రావణ్, కూడా పరారీలో ఉన్నాడు. నిందితులు బుధవారం మచ్చ బొల్లారం ఏరియాలో స్విఫ్ట్ డిజైర్ కారులో అనుమానాస్ప దంగా తిరుగుతుండగా అల్వాల్ క్రైమ్ పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. ఈ సందర్భంగా అల్వాల్ సీఐ రాహుల్ దేవ్, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ ప్రమోద్ కుమార్, క్రైమ్ సిబ్బంది కే విద్యాకర్‌రావు, గౌస్ పాషా, జి రమాకాంత్, రాజశేఖర్, సుధాకర్‌లను మేడ్చల్ డీసీపీ ఏవీఆర్ నరసింహారావు అభినందించారు.

వీగిపోయిన అవిశ్వాస తీర్మానం



నవతెలంగాణ-శామీర్‌పేట

మేడ్చల్ జిల్లా, తూంకుంట మున్సిపాలిటీ చైర్మెన్ కారంగుల రాజేశ్వరరావు, వైస్ చైర్మెన్ పన్నాల వాణి వీరారెడ్డిపై గురువారం ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానానికి సభ్యులు ఎవరూ హాజరు కాకపోవడంతో అవిశ్వాస తీర్మానం వీగిపోయిందని ప్రిసైడింగ్ ఆఫీసర్, మల్కాజిగిరి ఆర్డీవో శ్యామ్ ప్రకాష్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫిబ్రవరి2న తూంకుంట మున్సిపల్ కౌన్సిలర్లు మెజార్టీ సభ్యులు చైర్మెన్, వైస్ చైర్మెన్‌పై అవిశ్వాసం పెట్టాల్సిందిగా మేడ్చల్ కలెక్టర్‌కు రిప్రజెంటేషన్ ఇచ్చారని 2013 తెలంగాణ మున్సిపల్ యాక్ట్ ప్రకారం ఫిబ్రవరి 22న గురువారం చైర్మన్, వైస్ చైర్మన్‌లపై అవిశ్వాస తీర్మానం పెట్టిన్నట్లు తెలిపారు. ఉదయం 11 గంటలకు, మధ్యాహ్నం 2గంటలకు రెండు వాయిదాలపై అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టామని సభ్యులు ఎవరూ హాజరు కాకపోడంతో అవిశ్వాస తీర్మానం వీగిపోయినట్టుగా ప్రకటించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్, శామీర్ పేట తహశీల్దార్ యాదిరెడ్డి, టిపిఓ కరుణాకర్ పాల్గొన్నారు.

నాగారంలో వీగిన అవిశ్వాసం

నవతెలంగాణ-కీసర

నాగారం మున్సిపల్ కార్యాలయంలో గురువారం ఉదయం 11 గంటలకు చైర్మెన్‌పై, 12:30 గంటలకు వైస్ చైర్మెన్‌పై అవిశ్వాసం తీర్మానానికి సభ్యులు ఎవరూ హాజరు కాలేదు. మధ్యాహ్నం 1.00 గంటకు చైర్మెన్‌పై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానానికి ఎవరూ హాజరు కాలేదు. వైస్ చైర్మెన్‌పై మధ్యాహ్నం 2గంటలకు అవిశ్వాస తీర్మానానికి సభ్యులు ఎవరూ కూడా హాజరు కాలేదు. దీంతో చైర్మెన్ కౌకుట్ల చంద్రారెడ్డి, వైస్ చైర్మెన్ బండారి మల్లేష్ యాదవ్‌పై అవిశ్వాసం విగిపోయిందని కీసర ఆర్డీవో వెంకట ఉపేందర్ రెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ.. అవిశ్వాసంపై జిల్లా కలెక్టర్‌కు నివేదిక ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి.రాజేందర్ కుమార్, కీసర సీఐ వెంకటయ్య, మున్సిపల్ మేనేజర్ చంద్రశేఖర్, ఎస్సై నాగరాజు, పోలీసులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

మనసుతో స్నేహం చేయండి.. మేధావులు కండి

- ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షురాలు డా.హిప్నో పద్మా కమలాకర్



నవతెలంగాణ-హైదరాబాద్

ప్రతి విద్యార్థి తన మనసుతోనే స్నేహం చేస్తే మేధావులు కావచ్చని ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియే షన్ - ఇండియా జాతీయ అధ్యక్షురాలు డా.హిప్నో పద్మా కమలాకర్ అన్నారు. ముషీరాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు పరీక్షల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కంప్యూటర్‌లో కీబోర్డ్, మౌస్ ఉపయోగించి నట్లే... పంచేంద్రియాలు, ఊహాశక్తితో మానవ మేధస్సు ను ప్రోగ్రామింగ్ చేసుకోవచ్చన్నారు. విద్యార్థులు జీవితల క్ష్యాన్ని నిర్దేశించుకుంటే దానికనుగుణంగా మేధస్సు సమీకృతం చేసుకోవచ్చన్నారు. న్యూరో లింగ్విస్టిక్ ప్రోగ్రామింగ్ (ఎన్.ఎల్.పి) ఆధారంగా అదేవిధంగా సాధ్యమో ఆచరణాత్మకంగా విద్యార్థులకు నేర్పించారు. భవిష్యత్ పట్ల ఆకాంక్ష చదువుపై ఆసక్తి, ఏకాగ్రతను ఏర్పరుస్తుందన్నారు. తద్వారా గ్రహణశక్తి పెరిగి జ్ఞాపకం ఉంచుకోవచ్చని తెలిపారు. అధిక సమయం విరామం లేకుండా చదివితే మెదడులో ఆక్సిజన్, గ్లూకోజ్ స్థాయిలు తగ్గి గ్రహణం సామర్థ్యం సన్నగిల్లుతుందన్నారు. అందుకే ప్రతి 45 నిముషాలకు పది నిమిషాలు విరామం ఇవ్వాల న్నారు. ఆ విరామంలో పుస్తకం మూసి అప్పటి వరకు చదివిన విషయాలను నెమరు వేసుకోవాలన్నారు. అలా ఆ విషయాలు వచ్చేదాకా చదవాలన్నారు. అనంతరం 7రోజులకు, 21రోజులకు, 42 రోజులకు పునశ్చరణ చేస్తే శాస్వతంగా జ్ఞాపకం ఉంటాయన్నారు.

పరీక్షలంటే భయానికి కారణం... తాము నేర్చని విషయాలు పరీక్షా పత్రంలో వస్తాయేమోనన్న అనుమాన మేనన్నారు. ఎంత మేధావులైనా తమకు తెలియని విషయాలు చెప్పడం, రాయలేరన్నారు. తాము నేర్చిన మేరకు పరీక్ష పత్రంలో ఏమిచ్చినా రాయగలనన్న విశ్వా సంతో విద్యార్థులు పరీక్ష భయాన్ని అధిగమించవచ్చన్నా రు. మనుషుల అంతర్గత శక్తి సామర్థ్యాలను ఆవిష్కరించే మనో విజ్ఞానమే "హిప్నాటిజం" అన్నారు. సూచనలతో మానసిక, శారీరక స్థితిగతులను, సామర్థ్యాలను ప్రేరేపించవచ్చని ఆచరణాత్మకంగా చేసి చూపించారు. తెలుగు, ఇంగ్లీష్, లెక్కలు సినిమా అనుకోని పరీక్షలకు వెళ్లాలన్నారు. ఇంకొకరితో పోల్చుకోవడం చేయకోడదన్నా రు. ఎవరి శక్తి సామర్థ్యాలు వారివేనన్నారు. ఎలా, ఎప్పుడూ చదవాలో టెక్నిక్స్ ద్వారా ప్రాక్టీస్ చేయించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్‌ఎం మైండ్.స్వరుపా, ఉపాధ్యాయులు, 80 మంది పదోతరగతి విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం వారికి పుస్తకాలుఅందజేశారు.

24న ఉప్పల్‌లో బీజేపీ విజయ సంకల్ప యాత్ర



నవతెలంగాణ-ఉప్పల్

దేశ వ్యాప్తంగా సాగుతున్న విజయ సంకల్ప యాత్ర 24న ఉప్పల్ నియోజకవర్గంలో ప్రవేశించనున్నదని ఉప్పల్ నియోజకవర్గం బీజేపీ కన్వీనర్ బాల చందర్ అన్నారు. గురువారం ఉప్పల్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ.. 24న ఉదయం పది గంటలకు ఎల్బీనగర్ నుంచి నాగోల్‌లో యాత్ర ప్రారంభమవుతుందన్నారు. రామంతాపూర్‌లోని ఛత్రపతి శివాజి విగ్రహానికి నివాళు లర్పించి రెండు వేల మందితో స్ట్రీట్ కార్నర్ సభ నిర్వహిస్తామని తెలిపారు. అక్కడి నుంచి యాత్ర హబ్సిగూడకు చేరుకుంటుందని పేర్కొన్నారు. కార్గిల్ యుద్ధంలో వీర మరణం పొందిన వీరారెడ్డికి నివాళులు అర్పించి అక్కడి నుంచి నాచారం, మల్లాపూర్ మీదుగా హౌజింగ్ బోర్డుకు చేరుకుంటుందని చెప్పారు. అక్కడ బహిరంగ సభ ఉంటుందన్నారు. రెండు సార్లు బీజేపీని అధికారంలోకి తీసుకొచ్చిన ప్రధాని నరేంద్ర మోడీ మూడోసారి ప్రధాని కావాలనే లక్ష్యంతో దేశ వ్యాప్తంగా విజయ్ సంకల్ప్ యాత్ర చేపట్టిందన్నారు. అందులో భాగంగా తెలంగాణలో 17 నియోజకవర్గాలను ఐదు క్లస్టర్లుగా విభజించి, విజయ్ సంకల్ప్ యాత్ర నిర్వహిస్తు న్నామని చెప్పారు.

హైదరాబాదు, సికింద్రాబాద్, మల్కాజిగిరి, భువనగిరి పార్లమెంటు నియోజక వర్గాల పరిధిలో సాగే యాత్రకు భాగ్యలక్ష్మి క్లస్టర్‌గా నామకరణం చేసినట్టు తెలిపారు. ఈ యాత్ర రాష్ట్ర అధ్యక్షుడు గంగాపురం కిషన్ రెడ్డి నేతృత్వంలో సాగే అవకాశం ఉందన్నారు. ఈ సమావేశంలో గొరిగే కృష్ణ, మహంకాళి లక్ష్మణ్, రావుల బాలకృష్ణ గౌడ్ ,పోతగాని గోపాల్ గౌడ్, గోనె శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్
శుక్రవారం | ఫిబ్రవరి 23, 2024 | www.navatelangana.com

ఏసీపీకి శుభాకాంక్షలు తెలిపిన నాగిరెడ్డి



నవతెలంగాణ - కూకట్ పల్లి
బాలానగర్ ఏసీపీగా బాధ్యతలు చేపట్టిన హన్మంతు రావును కాంగ్రెస్ కూకట్‌పల్లి నియోజకవర్గం నాయకులు పి. నాగిరెడ్డి, పుష్ప రెడ్డి, ఎడ్ల మోహన్ రెడ్డి, మధు గౌడ్, సత్యపల్ రెడ్డి , అరుణ్ కుమార్, శివ, గోపిలు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కును అందించిన జగదీశ్వర్ గౌడ్



నవతెలంగాణ-కూకట్ పల్లి
అల్విన్ కాలనీడివిజన్, పంచమి కాలనీ వాస్తవ్యులు ఏ.ఎస్.జాన్సన్ అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం కాంగ్రెస్ శేరిలింగంపల్లి ఇన్‌చార్జ్ జగదీశ్వర్ గౌడ్‌ను సంప్రదించగా ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేయించారు. ఈ మేరకు సీఎంఆర్ఎఫ్ - ఎల్‌ఓసీ ద్వారా మంజూరైన రూ. రెండు లక్ష యాభై వేల ఆర్థిక సహాయానికి సంబంధించిన సీఎంఆర్ఎఫ్ ఎల్‌ఓసీ మంజూరు పత్రాలను కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులతో కలిసి బాధిత కుటుంబ సభ్యులకు జగదీశ్వర్ గౌడ్ గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బసంత్ రాజ్, బాషిపాక యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో ఐఎన్‌టీయుసీ కార్మిక నేత చేరిక



నవతెలంగాణ - బాలానగర్
కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు ప్రాంతానికి చెందిన ఐఎన్‌టీయుసీ కారిక విభాగానికి చెందిన మామిళ్ళ ఆనంద్ నాయి గురువారం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ మేరకు బండి రమేష్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ కూకట్ పల్లి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, సీనియర్ నాయకులు, మాజీ వైస్ చైర్మెన్, కౌన్సిలర్ లక్ష్మయ్య మాజీ వైస్ చైర్ పర్సన్ తదితరు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కూకట్‌పల్లి నియోజకవర్గం ఏ బ్లాక్ ఎస్సీ సెల్ కోఆర్డినేటర్‌గా చింతల ప్రకాష్



నవతెలంగాణ - బాలానగర్
కాంగ్రెస్ కూకట్‌పల్లి నియోజకవర్గం ఏ బ్లాక్ ఎస్సీ సెల్ కోఆర్డినేటర్‌గా చింతల ప్రకాష్‌ను నియమిస్తూ మేడ్చల్, మల్కాజ్గిరి జిల్లా చైర్మెన్ పత్తి కుమార్ నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా గురువారం చింతల ప్రకాష్ స్పందిస్తూ తనపై నమ్మకముంచి అప్పగించిన బాధ్యతలకు బాధ్యుడనై తనకు అప్పగించిన బాధ్యత వహించి కృషి చేస్తానని, నియామక పత్రానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా నాయకులకు చింతల ప్రకాష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ చైర్మెన్ మధుమోహన్, జిల్లా ఎస్సీ సెల్ సెక్రెటరీ ఎరుపుల ముకేందర్ అలాగే నూతనంగా నియమించిన కూకట్పల్లి ఎస్సీ సెల్ ఏ బ్లాక్ వైస్ చైర్మెన్ జిల్లా శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

షిర్డీ సాయిబాబా ఆలయంలో ఎమ్మెల్యే మాధవరం ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-కూకట్ పల్లి
ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, లక్ష్మీబాయి దంపతుల 35 వివాహ వార్షికోత్సవం సందర్భంగా గురువారం షిరిడి సాయినాథున్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, తూంకుంట మున్సిపల్ చైర్మెన్ రాజేశ్వరరావు, నాయినేని తులసిరావు దంపతులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

వినాయక పాంచాన్హిక మహోత్సవానికి కూన శ్రీశైలం గౌడ్‌కు ఆహ్వానం



నవతెలంగాణ - కుత్బుల్లాపూర్
మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం గౌడ్‌ను గాజులరామారంలోని శ్రీ వరసిద్ధి వినాయక ఆలయ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆలయంలో జరుగుతున్న శ్రీ వరసిద్ధి వినాయక పాంచాన్హిక మహోత్సవానికి హాజరుకావాలని మాజీ ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక అందజేశారు.

మాధవరం కాంతారావుకు శుభాకాంక్షలు తెలిపిన వడ్డేపల్లి రాజేశ్వర్ రావు



నవతెలంగాణ - కూకట్‌పల్లి
బీజేపీ కూకట్ పల్లి నియోజకవర్గ, నారాయణపేట జిల్లా ఇన్‌చార్జ్ మాధవరం కాంతారావు జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయనను బీజేపీరాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించారు. మాధవరం కాంతారావు మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు.

ఎఫ్‌టీఎల్ భూముల్లో అక్రమ నిర్మాణాల తొలగింపు

- ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలు చేపడితే ఉపేక్షించేది లేదు
- మున్సిపల్ కమిషనర్ కె. సత్యనారాయణ, తహశీల్దార్ సయ్యద్ మతిన్

నవతెలంగాణ-దుండిగల్
దుండిగల్ మున్సిపాలిటీలోని ఎంఎల్ఆర్ఆర్ ఐటిఎం కళాశాల పరిధిలో ఎఫ్‌టీఎల్ భూములు కబ్జాలు కావడంతో మంగళవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ ఇరిగేషన్ రెవెన్యూ మున్సిపల్ అధికారులతో పరిశీలించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు దుండిగల్‌లోని కాలేజీ అంతా చెరువు స్థలంలోనే అనేక భూమి కబ్జాకు గురైనట్టు నిర్ధారించారు. ఎట్టకేలకు గురువారం చర్యలు తీసుకున్నారు. హైకోర్టు ఆదేశానుసారం దుండిగల్ మున్సిపల్ కమిషనర్, కె సత్యనారాయణ, రెవెన్యూ తహశీల్దార్ సయ్యద్ మతిన్, ఇరిగేషన్ అధికారుల సమన్వయం నేతత్వంలో అక్రమ నిర్మాణాల కూల్చివేతలు చేపట్టారు.



మాజీ మంత్రి మల్లారెడ్డి అల్లుడు మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చిన్నదామర చెరువును ఆక్రమించి ఏరోనాటికల్, ఎంఎల్ఆర్ఐటి ఎం కళాశాలలో షెడ్లు, శాశ్వత భవనాలు, పార్కింగ్, ప్లే గ్రౌండ్స్ ఏర్పాటు చేసినట్టు ఆరోపణలు ఉన్నాయి. దుండిగల్ మున్సిపాలిటీ, దుండిగల్ గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 405, 482, 486, 488, 492 గల చిన్నదామర చెరువు 123.5 ఎకరాల విస్తీర్ణం ఉంది. అందులో 8.36 ఎకరాలలో అక్రమంగా నిర్మించిన షెడ్లు, తదితర నిర్మాణాలను జేసీబీల సాయంతో కూల్చివేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ అక్రమ నిర్మాణాలు ఎవరు చేపట్టినా ఎంతటి వారైనా చర్యలు తప్పవని హెచ్చరించారు. కూల్చివేత కార్యక్రమంలో దుండిగల్ సీఐ, పోలీసు బందం, ఇరిగేషన్ అధికారులు శ్రీనివాస్, ఏఈఈ సారా, సర్వేయర్ సునీత, ఎమ్మార్వో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో
సెయింట్ మార్టిన్ ఇంజినీరింగ్ కాలేజ్



నవతెలంగాణ హైదరాబాద్
దూలపల్లిలోని సెయింట్ మార్టిన్ ఇంజినీరింగ్ కాలేజ్ అంతర్జాతీయ ప్రమాణాలతో ఒక ప్రధాన సంస్థగా అవతరించేందుకు నిరంతరం కృషి చేస్తుందని కళాశాల యాజమాన్యం తెలిపింది. సెయింట్ మార్టిన్ ఇంజనీరింగ్ కాలేజ్ ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న గుర్తింపు సంస్థగా మారింది. సాంకేతిక విద్య చరిత్రలో,సెయింట్ మార్టిన్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల, అధ్యాపకుల సహకారంతో మార్టినియన్ సాంకేతిక నిపుణులు, నిపుణులైన సిబ్బంది అత్యుత్తమ పనితీరు కోసం ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీతో ఎంఓయు ఒప్పంద సంతకం చేయడం ద్వారా కొత్త ఆశలు చిగురించాయి. విదేశీ విశ్వవిద్యాలయంతో మార్పిడి సహకార పరిశోధన సహకారం. డైనమిక్ ప్రొఫెసర్ గ్రూప్ డైరెక్టర్, డా.పి.సంతోష్ కుమార్ పాత్ర మార్గదర్శకత్వంలో జట్టు సెయింట్ మార్టిన్ ఇంజనీరింగ్ కళాశాలకు ఇది గొప్ప విజయం అని, ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీతో జాయింట్ వెంచర్‌ను ప్రారంభించడం మాత్రమే కాదు, ఈ చారిత్రాత్మక మైలురాయి ద్వారా నిధుల మద్దతుతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న నైపుణ్యాలను ప్రదర్శించడం. ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, గ్లోబల్ హెడ్ సుష్మా బృందంతో మార్టినియన్‌లు సహవసించగలరని సెయింట్ మార్టిన్ మళ్లీ నిరూపించింది. అంతర్జాతీయ స్థాయిలో కూడా ఆచరణాత్మక విధానాలను మెరుగుపరచడానికి అవకాశాన్ని సద్వినియోగపరచుకుంది. ఈ చారిత్రాత్మక విజయం సందర్భంగా చైర్మెన్ ఎం. లక్ష్మణ్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి .చంద్రశేఖర్ యాదవ్, డైరెక్టర్ జి. డైరెక్టర్ జి. జై కిసాన్ యాదవ్ , ప్రొఫెసర్ గ్రూప్ డైరెక్టర్ డా.పి.సంతోష్ కుమార్ ఎంతో సంతోషం వ్యక్తం చేస్తూ విద్యార్థులకు భరోసా ఇచ్చారు. సిబ్బంది ఈ అంతర్జాతీయ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలన్నారు.

అదనపు నిధులు మంజూరు చేయాలి



- ఎమ్మెల్యే తలసానికి వినతి పత్రం అందజేత

నవతెలంగాణ-సిటీబ్యూరో
బోలక్‌పూర్ మేకలమండి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన ఉన్నత పాఠశాల నూతన భవన నిర్మాణానికి రూ.65 లక్షల అదనపు నిధులు మంజూరు చేయాలని మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను గురువారం ఉన్నత పాఠశాల సాధన కమిటీ సభ్యులు, జర్నలిస్టులు ఈ.చంద్రశేఖర్, వీజే.శేషగిరి రావు, బి. నర్సింగ్ రావు, పాఠశాల హెచ్ఎం మల్లికార్జున రెడ్డి కలిసి వినతిపత్రం అందజేశారు. దానికి వెంటనే స్పందించిన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తక్షణమే జిల్లా ఇంఛార్జి మంత్రికి, జిల్లా కలెక్టర్‌లకు సిఫారసు లేఖను రాశారు. అందుకు ఉన్నత పాఠశాల సాధన కమిటీ సభ్యులు, పాఠశాల హెచ్ఎం, తల్లిదండ్రులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు.

కాంగ్రెస్ సూరారం డివిజన్ కార్యాలయం ప్రారంభించిన కొలన్

నవతెలంగాణ - కుత్బుల్లాపూర్
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 129 డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయాన్ని కాంగ్రెస్ కుత్బుల్లాపూర్ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా డివిజన్‌లోని దాదాపు 20 మంది వివిధ పార్టీల కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కొలన్ హన్మంత్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో పెట్టిన పథకాలన్నీ తూచా తప్పకుండా అమలు చేస్తుందని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతిఒక్కరూ చిత్తశుద్ధితో పనిచేశారని, అలాగే రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేసి మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించి , రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేసుకునే విధంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.



ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు నిధులు కేటాయించండి

- జోనల్ కమిషనర్‌కు వినతి పత్రాలు అందజేసిన కుత్బుల్లాపూర్ కార్పొరేటర్ల బృందం

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట
చింతల్,గాజుల రామారం,జగద్గిరిగుట్ట, రంగారెడ్డి నగర్ డివిజన్లలో పెండింగ్ లో ఉన్న అభివద్ధి పనులకు నిధులు కేటాయించాలని సంబంధిత కార్పొరేటర్లు కొలుకుల జగన్, బి.విజయశేఖర్ గౌడ్, మొహమ్మద్ రషీద రఫీ, రావుల శేషగిరిలు విజ్ఞప్తి చేశారు. గురువారం కూకట్ పల్లి జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్ ఆధ్వర్యంలో కార్పొరేటర్‌లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశానంతరం వారు వేరువేరుగా వినతి పత్రాలను జెడ్.సి.కి అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు మాట్లాడుతూ తమ డివిజన్‌లలో పెండింగ్ లో ఉన్న అభివద్ధి పనులకు నిధులు మంజూరు చేసి ప్రతిపాదనలు పంపాలని కోరారు. సానుకూలంగా



స్పందించిన జోనల్ కమిషనర్ మాట్లాడుతూ వీలైనంత త్వరలో విడుతాలవారీగా మంజూరు చేస్తారని కార్పొరేటర్లకు హామీ ఇచ్చారు.

ఇంటి కూల్చివేతలో వ్యక్తి మృతి

నవతెలంగాణ - కూకట్ పల్లి
ఇల్లు కూల్చివేత పనులు చేస్తుండగా ఇంట్లో నిద్రిస్తున్న ఓ వ్యక్తి మృతిచెందిన విషాద ఘటన కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధి మూసాపేటలో చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం శ్రీకాకుళం జిల్లా పాత పట్నంకు చెందిన స్వామి రెడ్డిరాజు (45) గత కొన్ని నెలలుగా ఒక్కడే మూసాపేటలో రూం అద్దెకు తీసుకుని ఉంటూ కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అయితే ఆ ఇంటి యజమాని అద్దెకు ఉంటున్న వారిని ఖాళీ చేయించి ఇంటిని కూల్చేందుకు ఓ కాంట్రాక్టర్‌కు పని అప్పగించాడు. ఈ మేరకు బుధవారం ఇల్లును పాక్షికంగా కూల్చివేసి రాత్రి ఇంటిని పూర్తిగా కూల్చివేశారు. అయితే ఆ ఇంట్లో అద్దెకుంటున్న స్వామి రెడ్డి రాజుకు విషయం తెలియక



కూల్చివేత మధ్యలో మద్యం మత్తులో ఇంటికి వెళ్లి పడుకున్నట్టు తెలుస్తోంది. అది తెలియక ఇంటిని పూర్తిగా కూల్చగా ఉదయం స్వామిరెడ్డి శిథిలాల కింద చిక్కుకుని కనిపించాడు. దాంతో అతన్ని గాంధీ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్టు తెలిసింది. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

డ్రయినేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం

- ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్

నవతెలంగాణ-బాలానగర్
రాష్ట్రంలో అధికార మార్పిడి జరిగిన తర్వాత కూడా మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నట్టు కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ తెలిపారు. గురువారం ఫతేనగర్ డివిజన్ పరిధిలోని పైప్ లైన్ రోడ్‌లో అస్థవ్యస్తంగా ఉన్న డ్రయినేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు స్థానిక నాయకులతో కలిసి పరిశీలించి చర్యలు చేపట్టారు. కొన్ని సంవత్సరాలుగా డ్రయినేజీ సమస్యతో ఫతేనగర్ డివిజన్ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, దీంతో ఈ సమస్య పరిష్కారానికై స్థానిక ఎమ్మెల్యే కృష్ణారావుతో చర్చించి పాలకవర్గం నుంచి నిధుల కేటాయించడం జరిగిందన్నారు. దశలో వారీగా డ్రయినేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం పనులు



చేపడతామన్నారు. దీని ద్వారా డివిజన్ లోని పైప్‌లైన్ రోడ్, హరిజన బస్తీ, నేతాజీ కాలనీ, సర్దార్ పటేల్ నగర్, జవహర్ నగర్‌కు డ్రయినేజీ సమస్య నుంచి ఊరట కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కరుణాకర్, కష్ణ చారి, వీరేశం గుప్తా, లల్లూ పాల్గొన్నారు.

శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి దేవి ఆలయ శంకుస్థాపన



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ
బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని బాలాజీనగర్‌లో గల శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి ఆలయ శంకుస్థాపన కార్యక్రమానికి కాంగ్రెస్ కూకట్ పల్లి నియోజకవర్గం ఇన్‌చార్జి బండి రమేష్ , కాంగ్రెస్ కూకట్ పల్లి నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గూడెపు నాగరాజు, గొట్టిముక్కల భాస్కర్ రావు, సాదు ప్రతాప్ రెడ్డి, ఆలయ ఫౌండర్, చైర్మెన్ మధుసూదన్ రెడ్డి, ప్రెసిడెంట్ సంతోష్ కుమార్, ట్రెజరర్ చిత్త భాస్కర్, సెక్రటరీ ప్రభాకర్, సతీష్, జగదీష్, సింగంశెట్టి రాజు, సునీల్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

గృహలక్ష్మి దరఖాస్తులు స్వీకరిస్తున్నాం



నవతెలంగాణ-అంబర్‌పేట

ప్రజలకు ఇబ్బందులు లేకుండా గృహలక్ష్మి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలినేని రామ్మోహన్ రావు అన్నారు. గురువారం గోల్నాక డివిజన్ పరిధి లోని గృహలక్ష్మి దరఖాస్తులను గోల్నాక ఏఈ కి అందజేశారు. ఈ సందర్భంగా రామ్మోహన్ రావు మాట్లాడుతూ అర్హులైన వారందరూ ప్రభుత్వ అందిస్తున్న గృహలక్ష్మి పథకం కింద 200 ఉచిత యూనిట్లను సద్వినియోగం చేసుకోవాలని అందుకు అధికారులకు ప్రతి ఒక్కరు సహకరించాలని సూచించారు.

నింబోలీ అడ్డాలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం


- ప్రారంభించిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్



నవతెలంగాణ- అంబర్‌పేట:

అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కాచిగూడ డివిజన్ నింబొలి అడ్డాలో కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్ యాదవ్‌తో కలిసి రూ. 27 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, డివిజన్ ప్రెసిడెంట్ భీష్మ దేవ్, శిరీష ఓం ప్రకాష్ యాదవ్, నాగేందర్ బాబ్జి, బీజేపీ నాయకులు సుభాష్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

సాప్ కిడ్నీ సెంటర్‌లో కిడ్నీ అవగాహన సదస్సు



నవతెలంగాణ-మెహదీపట్నం

టోలిచౌకి సాలార్జంగ్ కాలనీలోని సాప్ కిడ్నీ సెంటర్ ఆస్పత్రిలో కిడ్నీల ఆరోగ్యం, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జర్నలిస్టులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సాప్ ఆస్పత్రి నెఫ్రాలజీ డైరెక్టర్ మహమ్మద్ షోయబ్ ఖాన్ మాట్లాడుతూ శరీర ఆరోగ్యంలో కిడ్నీలు ఎంతో ముఖ్యమైన పాత్రను పోషిస్తాయన్నారు. అలాంటి కిడ్నీలను ఆరోగ్యంగా ఉంచడానికి నీరు ఎక్కువగా తాగడం, పోషకాహారాన్ని, యాంటీబయోటిక్స్‌ను మితంగా ఉపయోగించడం లాంటి జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. షుగరు, బీపీలు కిడ్నీల ఆరోగ్యాన్ని దెబ్బతిస్తాయని కాబట్టి ప్రజలు తరచుగా తమ బీపీ, షుగంను పరీక్షించుకోవాలని ఆయన చెప్పారు. శరీరంలోని వ్యర్థాలను వడపోసేటువంటి కిడ్నీలు 90% వరకు చెడిపోయిన తమ పనిని నిర్వర్తిస్తాయని దీనివలన కిడ్నీలు పూర్తిగా చెడిపోయే వరకు కూడా మనకు ఈ విషయం తెలియదన్నారు. కిడ్నీలు పూర్తిగా చెడిపోయిన తర్వాత రోగిని బ్రతికించడానికి ప్రస్తుతం డయాలసిస్ లేదా కిడ్నీ మార్పిడి మాత్రమే అందుబాటులో ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. కాబట్టి ప్రజలందరూ తమ కిడ్నీల ఆరోగ్యంపై జాగ్రత్తగా ఉండి ముందస్తు పరీక్షలు చేసుకోవాలని, డయాబెటిస్, బ్లడ్ ప్రెషర్ లాంటి జీవనశైలి వ్యాధుల పట్ల అప్రమత్తతో వ్యవహరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో టీయుడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మజీద్, మాస్ కమ్యూనికేషన్ జర్నలిజం ప్రొఫెసర్ మహమ్మద్ ఫరియద్, జర్నలిస్టులు పాల్గొన్నారు.

ఆరు నెలలుగా వేతనాలు లేవు..

- కుటుంబాలు గడువక ఇబ్బందులు..
- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఏజెన్సీ..
- ఆందోళనలో ఎస్ఎన్‌సీయులలో పనిచేస్తున్న సిబ్బంది..



నవతెలంగాణ-ధూల్‌పేట్

గత ఆరు మాసాలుగా వేతనాలు లేవు.. రోజు వారీగా పని చేయాల్సిందే. కుటుంబాలు గడవక నిత్యం ఇబ్బందులకు గురికావాల్సిన స్థితి. ఏజెన్సీ వాళ్లను అడిగిన నిర్లక్ష్యంగా సమాధానం. అధికారులకు, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినా నేటికీ ఫలితం శూన్యం. ఇది నగరంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రుల్లో పని చేస్తున్న ఎస్ఎన్‌సీయు కార్మికుల దుస్థితి.

నగరంలోని ప్రధాన ప్రభుత్వ ఆస్పత్రులైయిన ఎన్‌హెచ్ఎంలో గాంధీ ఆస్పత్రి , నిలోఫర్, పెట్లా బుర్జ్ ప్రభుత్వ ఆధునిక ప్రసూతి ఆస్పత్రి , కోటి ప్రసూతి ఆస్పత్రి లలో చిన్న పిల్లల వార్డులలో ఎస్ఎన్‌సీయు సపోర్టింగ్, సెక్యూరిటీ స్టాఫ్ కార్మిక సిబ్బంది సుమారు 30 మంది పైగా పని చేస్తున్నారు. ఇతర ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఆస్పత్రులలో సుమారు 1000మందికి పైగాలో ఎస్ఎన్‌సీయు సపోర్టింగ్, సెక్యూరిటీ స్టాఫ్ కార్మిక సిబ్బంది పని చేస్తున్నారు. రోజూ వారీగా విధులు నిర్వహించుకుంటున్న ఏజెన్సీ వేతనాలు చెల్లించడంలో బడ్జెట్ రాలేదంటూ చేతులేత్తెస్తూ కాలం వెళ్లదీస్తున్నారు.

గత 6 నెలలుగా..

ప్రభుత్వ ఆసుపత్రులలో చిన్న పిల్లల కేర్ యూనిట్‌లలో పనిచేస్తున్న ఎస్ఎన్‌సీయు కార్మిక సిబ్బంది గత నెలలుగా వేతనాలు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఉద్యోగంపై ఆధారపడి వివిధ ప్రాంతాల నుండి వచ్చి పని చేస్తున్న వారు రోజు వారి రాకపోకలకు డబ్బులు లేని పరిస్థితి ఏర్పడింది. ఇంటి వద్ద రోజు వారి ఖర్చులకు కూడా లేక అంతర్గతంగా ఆందోళన చెందుతున్నారు. మహిళా కార్మికులు కుటుంబం లో ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి చోటు చేసు కుంది. అటు మహిళా కార్మికులు, ఇటు కార్మికు లు ఇంటి అద్దెలు, దినసరి ఖర్చులతో నిత్యం శతమవుతున్నామని పలువురు కార్మికులు వాపోతున్నారు.

ఏజెన్సీ నిర్లక్ష్యం..

కార్మికులకు నెలసరి వేతనాలు చెల్లించకుండా కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని పలువురు కార్మికులు ఆవేదన చెందుతున్నారు. రోజూ వారీగా వేతనాలు లేక కుటుంబాలలో ఇబ్బందులకు గురవుతున్నామని అధికారులకు, ఉన్నతాధికారులకు, రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కమిషనర్‌కు విన్నపించమని చెబుతున్నారు. నేటికీ వేతనాలు చెల్లించడం లేదని వచ్చే నెలల్లోనైన వేతనాలు చెల్లించాలని కోరుతున్నారు.

ప్రేమను తిరస్కరించాడన్న కోపం..

- బాధితునితో పాటు ఆయన భార్యా, కూతురు(మైనర్) ఫోటోలు మార్ఫింగ్
- సోషల్ మీడియాలో వీడియోలు, ఫోటోలు పోస్టింగ్
- నిందితురాలి అరెస్టు



నవతెలంగాణ-సిటీబ్యూరో

గ్రూప్-1 సాధించాలనుకున్న ఓ యువతి తప్పుడు మార్గాన్ని ఎంచుకుని జైలుపాలైంది. గురువారం డీసీపీ కవితతోకలిసి జాయింట్ సీపీ ఏ.వీ.రంగనాథ్ తెలిపిన వివరాల మేరకు.. అనంతపూర్‌కు చెందిన (24)ఏండ్ల యువతి గ్రూప్-1కు ప్రిపేయిర్ కావాలని కోచింగ్‌కోసం హైదరాబాద్‌కు వచ్చింది. అశోక్‌నగర్‌లోని ఓ ఐఏఎస్ కోచింగ్ సెంటర్‌లో చేరింది. కోచింగ్ సెంటర్‌లోని ఓ ఫ్యాకల్టీతో పరిచయం పెంచుకుంది. ఆ తర్వాత ప్రేమిస్తున్నాని చెప్పింది. దాంతో ఆ ఫ్యాకా ల్టీ తనకు పెండ్లయిందని, తనకు 11ఏండ్ల కూతురుందని చెప్పాడు. అయినా సరే ఆ అమ్మాయి తన ప్రయత్నాన్ని ఆపలేదు. అతను పట్టిం చుకోకపోవడంతో కక్షపెంచుకుంది. నకిలీ ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్‌ను సృష్టిం చింది. ఫ్యాకల్టీకి చెందిన ఇన్‌స్టాగ్రామ్ నుంచి అతనితోపాటు అతని భార్య, కూతురు ఫోటోలు చేకరించింది. వాటిని న్యూడ్ పోటోలు, వీడియోలుగా మార్ఫింగ్ చేసింది. అనంతరం వాటిని యూట్యూబ్, సోషల్‌మీడియాలో పోస్టు చేసింది. విషయం తెలుసుకున్న బాధితుడు హైదరాబాద్ సీసీఎస్‌లో ఫిర్యాదు చేశారు. ఏసీపీ చాంద్‌పాషా ఆదేశాలతో ఇన్‌స్పెక్టర్ కే.సైదులు విచారణ చేపట్టారు. విచారణలో యువతని గుర్తించిన పోలీసులు వివిధ సెక్షన్లకింద కేసునమోదు చేసి అరెస్టు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శరత్‌చంద్రా తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాల్లో ఖాళీలను భర్తీ చేయాలి

- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి వినతిపత్రం అందజేసిన గ్రంథాలయ సంఘం నేతలు



నవతెలంగాణ-అంబర్‌పేట:

రాష్ట్రంలోని శాఖ గ్రంథాలయాల్లో ఖాళీగా ఉన్న గ్రంథపాలకుల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ సంఘం నేతలు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి వినతిపత్రం సమర్పిం చారు. తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ సంఘం అధ్యక్షుడు ప్రొఫెసర్ ఎన్.లక్ష్మణరావు ప్రధాన కార్యదర్శి చేగోని రవికుమార్‌ల ఆధ్వర్యంలో గ్రంథాలయ సంఘం సభ్యులు కుమార్ రెడ్డిని గురువారం ఆయన నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు. గ్రంథాలయ వ్యవస్థను బలోపేతం చేయాలని అవసరమైన ప్రాంతాల్లో నూతన శాఖ గ్రంథాలయాలను ఏర్పాటు చేయాలని శాఖ గ్రంథాలయాల్లో ఖాళీగా ఉన్న లైబ్రరీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని వారు మంత్రికి ఇచ్చిన వినతి పత్రంలో కోరారు. దాదాపు మూడు దశాబ్దా లుగా శాఖ గ్రంథాలయాల్లో నియామకాలు జరగడం లేదని వారు మంత్రికి ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి గ్రంథాలయ ఖాళీలను భర్తీ చేయాలని వారు కోరారు. మంత్రిని కలిసిన వారిలో గ్రంథాలయ సంఘం నేతలు లక్ పతి నాయక్, మల్లికార్జున్ భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు అభివృద్ధి గురించి మాట్లాడడం హాస్యాస్పదం

- టీపీసీసీ అధికార ప్రతినిధి గౌరీ సతీష్



నవతెలంగాణ-ముషీరాబాద్

బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు అభివృద్ధి గురించి మాట్లాడడం హాస్యాస్పదమని టీపీసీసీ అధికార ప్రతినిధి గౌరీ సతీష్ అన్నారు. గురువారం తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎవరైతే గత పది సంవత్సరాలు తెలంగాణ ప్రజల రక్తమాంసాలు తాగి పరిపాలన కొనసాగించారో తెలంగాణ పేరుతో యావత్ రాష్ట్రంలో ఉన్నటువంటి ఆర్థిక మూలాలను కొల్లగొట్టి కాళేశ్వరం నుంచి మొదలుకొని సీఎం రిలీఫ్ ఫండ్ వరకు అవకతవకలకు పాల్పడి అన్యాయంగా అక్రమంగా ప్రజాధనాన్ని కొల్లగొట్టిన బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధి గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. సెక్రటేరియట్, యాదగిరిగుట్ట టెంపుల్, కాళేశ్వరం ప్రాజెక్టు కడితే అప్పులు కావా అని ప్రశ్నించిన నాయకులకు బ్లూ ప్రింట్ ఎస్టిమేషన్ ప్రాజెక్టులకు అయ్యే ఖర్చును 100 రెట్లు పెంచి ప్రజాధనాన్ని కొల్లగొట్టిన ఘనత కేవలం బీఆర్ఎస్ పార్టీకే చెందుతుందన్నారు. తెలంగాణ ప్రజలు అన్ని గమనిస్తున్నారని తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. దేశంలో రైతులు ఇటు జవాన్లు అందరు కూడా ధర్నాలు చేస్తుంటే దాన్ని చూసి పైశాచిక ఆనందం పొందుతున్నటువంటి మీరు మాట్లాడం సిగ్గుచేటని ఎప్పటికైనా దేశంలో అసమానతలు దానికి అన్ని వర్గాలకు న్యాయం చేయడానికి కాంగ్రెస్ పార్టీ సంసిద్ధంగా ఉందని తెలిపారు.

రైతులపై కాల్పులు జరపడం సిగ్గుచేటు

- పీడీఎస్‌యు, ఐఎఫ్‌టీయు, పీఓడబ్ల్యు నాయకుల నిరసన ప్రదర్శన
- అడ్డుకున్న పోలీసులు, పలువురు నాయకులను పోలీస్‌స్టేషన్‌కు తరలింపు



నవతెలంగాణ-ముషీరాబాద్

రైతులపై బీజేపీ నేతృత్వంలోని హర్యానా ప్రభుత్వం కాల్పులు జరపడం సిగ్గుచేటని ప్రజా సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టీయు), ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యు), ప్రగతిశీల మహిళా సంఘం (పీఓడబ్ల్యు) ఆధ్వర్యంలో హర్యానా, పంజాబ్ బోర్డర్ లో రైతాంగం పై కాల్పులు జరిపి శుభకరన్ సింగ్ అనే యువ రైతులు చంపడాన్ని నిరసిస్తూ రామ్‌నగర్ గుండు చౌరస్తాలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ నిరసన ప్రదర్శనలో ఐఎఫ్‌టీయు రాష్ట్ర ఉపాధ్యక్షులు అరుణ,పీడీఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు పి.మహేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్‌వి శ్రీకాంత్, లు హాజరై మాట్లాడుతూ రైతు ఉద్యమం సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేర్చాలని శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న రైతులపై బీజేపీ నేతృత్వంలోని హర్యానా ప్రభుత్వం కాల్పులు జరపడం సిగ్గుచేటన్నారు. గతంలో ఇచ్చిన హామీలను నేరవేర్చాలని, పంటల మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని, స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలని ఉద్యమిస్తున్నారని తెలిపారు. రైతు ఉద్యమమే మోడీ ప్రభుత్వాన్ని గద్దే దించుతుందని తెలిసి హర్యానా ప్రభుత్వంతో కలిసి దేశానికి అన్నం పెట్టే రైతులపై కాల్పులకు తెగబడిందన్నారు. రైతుల సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న నాయకులను నల్లకుంట పోలీస్ స్టేషన్ పోలీసులు బలవంతంగా లాక్కెళ్లి అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వ్యక్తిగత పూచికత్తుపై విడుదల చేశారు. బలవంతంగా అరెస్ట్ చేయడానికి ప్రజాసంఘాల నాయకులు ఖండించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యు హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు శ్యామ్, ఐఎఫ్‌టీ యు నాయకులు రంజిత్, పీఓడబ్ల్యు జిల్లా నాయకులు పుష్ప, సుజాత, పీడీఎస్‌యు నాయకులు గణేష్, ఆసిఫ్, జీ.గణేష్, ఐఎఫ్‌టీయు నాయకులు సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

సమాజంలో పోలీసుల పాత్ర ఎంతో కీలకం




నవతెలంగాణ-అంబర్‌పేట:

పోలీస్ స్టేషన్‌కు వచ్చే సామాన్య బాధితులకు భరోసా కల్పించేలా పోలీస్ విధులు ఉండాలని రాష్ట్ర ఇంటలిజెన్స్ చీఫ్ ఐజీ శివధర్ రెడ్డి తెలిపారు. సమాజంలో రోజు రోజుకు విభిన్న నేరాలు చోటు చేసుకుని పోలీసులకు సవాలుగా మారుతున్నాయని, వాటని అధిగమించేలా శిక్షణ పొందాలని ఆయన సూచించారు. గురువారం అంబర్‌పేట పోలీస్ శిక్షణ కేంద్రంలో నూతనంగా ఎంపికైన కానిస్టేబుల్ అభ్యర్థులకు శిక్షణ శిబిరాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. పోలీస్ విభాగానికి రావడానికి ఎంతో మంది యువత ఉత్సాహం చూపడం అభినందనీయన్నారు. ఇతర ప్రభుత్వ ఉద్యోగాలకు పోలీస్ ఉద్యోగాలకు చాలా తేడా ఉంటుందని అది మీరు ఎంచుకున్నందుకు గర్వపడాలన్నారు. సమాజంలో పోలీస్ పాత్ర ఎంతో కీలకమని దానిని దృష్టిలో ఉంచుకొని శిక్షణ పొంది ఉత్తమ పోలీస్‌గా శిక్షణ పొంది రావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ ట్రైనింగ్ సెంటర్ ప్రిన్సిపాల్ పి.మధుకర్ స్వామి మాట్లాడుతూ..9 నెలల శిక్షణ కాలంలో అభ్యర్థులకు అన్ని అంశాల్లో ఉత్తమ శిక్షణ అందిస్తామన్నారు. రెండు సెమిస్టార్లుగా విభజించి నేరాల పట్ల సమగ్రా శిక్షణ అందిస్తామన్నారు. 30 సంవత్సరాల పాటు చేసే ఉద్యోగానికి సరిపడా శిక్షణ ఈ తొమ్మిది నెలల కాలంలో అందిస్తామన్నారు. చారిత్రక అంబర్‌పేట పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌లో శిక్షణ పొందడం చారిత్రాత్మకమన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ ట్రైనింగ్ సెంటర్ డీఎస్పీలు పిచ్చయ్య లక్ష్మి కాంత్‌రెడ్డి, మదన్మోహన్ ఇన్‌స్పెక్టర్లు వెంకటొరెడ్డి, శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

27న బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృత సమావేశం

- ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్



నవతెలంగాణ-అంబర్‌పేట:

27న ఉదయం 10 గంటలకు అంబర్‌పేట నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల విస్తృత సమావేశాన్ని ఛే నంబర్ లోని రాణాప్రతాఫ్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహిస్తున్నట్లు అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా మాజీ మంత్రులు కేటీఆర్, తలసాని శ్రీనివాస్ యాదవ్, తలసాని కిరణ్ యాదవ్ విచ్చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో సికింద్రాబాద్ సీటును బీఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకోవాలని కార్యకర్తలకు ఎమ్మెల్యే పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమానికి నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని విజయవంతం చేయాలని కోరారు.

రానున్న పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు పటిష్ట ఏర్పాట్లు చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన డీఆర్‌సీ కేంద్రంలో ఏర్పాట్ల పరిశీలన



నవతెలంగాణ-సీటీబ్యూరో

రానున్న పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు పటిష్ట ఏర్పాట్లు చేపట్టాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లోని కమల నెహ్రూ మహిళ పాలిటెక్నిక్, సరోజినీ నాయుడు వనిత మహా విద్యాలయంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో హైదరాబాద్ పార్లమెంటరీ లోకసభ నియోజకవర్గంలోని చార్మినార్, యాకుత్‌పూర నియోజకవర్గ ఓట్ల లెక్కింపు కోసం పటిష్ట ఏర్పాట్లు చేపట్టాలని అధికారులకు సూచించారు. కౌంటింగ్ రోజు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందుగానే ఏర్పాట్లను సమీక్షించుకోవాలని, ఏజెంట్లు, అధికారులు కౌంటింగ్ కేంద్రంలోనికి ప్రవేశించడానికి దారులు వేరువేరుగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ కోసం వేరే హాల్ లో ఏర్పాటు చేయాలని అన్నారు. కౌంటింగ్ సజావుగా జరిగేలా అధికారులు ఏర్పాట్లను చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఆయన వెంట అదరపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, ఆర్డిఓ మహిపాల్ రెడ్డి, నాంపల్లి తహసీల్దార్ ప్రేమ్ కుమార్, సరోజినీ నాయుడు మహా విద్యాలయం ప్రిన్సిపాల్ డాక్టర్ శోభన, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ వాణిజ్య విభాగం ఆర్గనైజ్ సెక్రెటరీగా కేడి దినేష్ నియామకం



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

టీడీపీ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజ్ సెక్రెటరీగా కేడి దినేష్‌ని నియమిస్తూ ఆపార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, తెలంగాణ ఇన్‌చార్జీ రామ్మోహన్ రావు, జనరల్ సెక్రెటరీ బక్కని నర్సింలు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ సెల్ అధ్యక్షుడు వి.దుర్గారావు, సికింద్రాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జీ సాయి బాబా, హైదరాబాద్ నాగేష్ రాం నారాయణ యాదవ్‌లకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో వాణిజ్య విభాగాన్ని న్యాయం చేస్తూ రాష్ట్రానికి అభివృద్ధి కొరకు కృషి చేస్తానన్నారు.



స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ మధు యాదవ్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ పై అవగాహన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్ గౌతమ్ రావు, నల్లకుంట కార్పొరేటర్ వై అమృత పాల్గొన్నారు.

నవతెలంగాణ-అంబర్‌పేట


'ఇన్‌స్పైర్'లో ప్రతిభ చాటి..రాష్ట్రస్థాయికి ఎంపిక..

13 ఉత్తమ ప్రాజెక్టులు ఎంపిక

నవతెలంగాణ-సిటీబ్యూరో

జిల్లా స్థాయి ఇన్‌స్పైర్ అవార్డ్స్ మానక్ ఎగ్జిబిషన్‌లో ప్రతిభ కనబర్చిన విద్యార్థుల ప్రాజెక్టలను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన పోటీల్లో జిల్లావ్యాప్తంగా పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు జిల్లా స్థాయిలో 127 ప్రాజెక్టులను ఆన్‌లైన్ ప్రదర్శించగా.. ఇందులో 13 ఉత్తమ ప్రాజెక్టులు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాయని డీఈవో ఆర్.రోహిణీ, డీఎస్‌వో సి.ధర్మేందర్ రావ్ తెలిపారు. న్యాయనిర్ణేతలు రఘునందన్, డాక్టర్ కల్పనా ఎంపిక చేశారు.

రాష్ట్ర స్థాయికి ఎంపికైనవారు ఇలా..



విద్యార్థి పేరు: బి. అంబికా
పాఠశాల : శాంతినికేతన్ హైస్కూల్ దూద్‌బౌలి
మండలం: బహదూర్‌పురా
ప్రాజెక్టు : పాగ్ హార్వెస్టింగ్ మెష్ నెట్

విద్యార్థి పేరు: జక్కుల ప్రణయ
పాఠశాల : మాతృశ్రీ ఈ అండ్ ఎల్ హైస్కూల్, నల్లకుంట
మండలం: ముషీరాబాద్
ప్రాజెక్టు : ఎకో ఫ్రెండ్లీ పద్ధతుల ద్వారా ఆహార ధాన్యాల షెల్ఫ్ జీవితాన్ని పెంచడం



విద్యార్థి పేరు: ఎండీ రఫీవుద్దీన్
పాఠశాల : ట్రీమిస్ గోల్కొండ బాయ్స్-1 స్కూల్, షేక్‌పేట్
మండలం: గోల్కొండ
ప్రాజెక్టు: సౌకర్యవంతమైన ఆక్సిజన్, వైరస్ రక్షించే సవరించిన హెల్మెట్



విద్యార్థి పేరు: ఎండీ ఫయాజ్‌వుద్దీన్
పాఠశాల : ట్రీమిస్ గోల్కొండ బాయ్స్-1 స్కూల్, షేక్‌పేట్
మండలం: గోల్కొండ
ప్రాజెక్టు: వృద్ధులు, అంధులు కోసం స్మార్ట్ బ్లైండ్ స్టిక్



విద్యార్థి పేరు: వి.సాయి రిషిత
పాఠశాల : జీహెచ్ఎస్, జామ ఉస్మానియా, ఓయూ క్యాంపస్
మండలం: ముషీరాబాద్
ప్రాజెక్టు: సైరో మీటర్



విద్యార్థి పేరు: లేహర్ శర్మ
పాఠశాల : శంకర్‌జీ మెమోరియల్ స్కూల్, ఎగ్జిబిషన్ గ్రౌండ్స్
మండలం: నాంపల్లి
ప్రాజెక్టు: లగేజ్ ఇండికేటర్



విద్యార్థి పేరు: బి. ఇంద్రజిత్
పాఠశాల : సెయింట్ పీటర్స్ హైస్కూల్, బోయినపల్లి
మండలం: తిరుమలగిరి
ప్రాజెక్టు: వీల్‌చైర్ ఆటోమెట్



విద్యార్థి పేరు: జశ్వంత్ శ్రీనివాసన్
పాఠశాల : సిస్టర్ నివేదిత స్కూల్, డీకే రోడ్ అమీర్‌పేట్
మండలం: అమీర్‌పేట్
ప్రాజెక్టు: ఏఐ డిజైన్-సోలార్ మెంబ్రేన్ డీశాలినేషన్ సిస్టమ్



విద్యార్థి పేరు: మహ్మద్ అజార్
పాఠశాల : మిల్లత్ మోడల్ హై స్కూల్, చిలకలగూడ
మండలం: ముషీరాబాద్
ప్రాజెక్టు: పోర్టబుల్ వాషింగ్ మెషిన్



విద్యార్థి పేరు: పి.హసీనా
పాఠశాల : జీజీహెచ్ఎస్ శాలిబండ, గౌలిపురా
మండలం: బహదూర్‌పురా
ప్రాజెక్టు: ఉమెన్ సేఫ్టీ డిజైజ్




విద్యార్థి పేరు: ఎస్‌కె ఆసీఫ్
పాఠశాల : న్యూ మోడల్ హైస్కూల్, దూద్‌బౌలి
మండలం: బహదూర్‌పురా
ప్రాజెక్టు: నా ప్రోటో టైప్..ఎత్తు సర్దుబాటు చేయదగిన వాష్ బేసిన్



విద్యార్థి పేరు: బి. సాయి ధన్వి
పాఠశాల : గీతాంజలి హైస్కూల్, వెస్ట్ మారేడుపల్లి
మండలం: మారేడుపల్లి
ప్రాజెక్టు: వెండి నానో కణాల జీవ సంశ్లేషణ

విద్యార్థి పేరు: ఎస్‌కె ఇషాన్ అలీ
పాఠశాల : న్యూ మోడల్ హైస్కూల్, దూద్‌బౌలి
మండలం: బహదూర్‌పురా
ప్రాజెక్టు: అంధుల కోసం స్మార్ట్ వాకర్



చిరు ఫార్మసీ సంస్థలపై సీఎం రేవంత్ రెడ్డి దాడులు ఆపాలి

- **జై భీమ్ యూత్ ఇండియా ప్రతినిధి ఎం.శ్రీహరి**

నవతెలంగాణ-బంజారాహిల్స్

రాష్ట్రంలోని చిరు ఫార్మసీ సంస్థలపై తనిఖీల పేరుతో అధికారులు జరుపుతున్న దాడులను ఆపివేయాలని జై భీమ్ యూత్ ఇండియా ప్రతినిధి ఎం.శ్రీహరి కోరారు. గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వేల్పుల సంజయ్‌తో కలిసి ఆయన మాట్లాడారు. దేశంలో తెలంగాణ ఫార్మా హబ్ గా మారిన తరుణంలో అనేక సంస్థలు ముందుకు వచ్చి తక్కువ ధరల్లోనే మందులు తయారు చేసి మార్కెట్లోకి పంపిస్తున్నాయన్నారు. ఇతర కార్పొరేట్ కంపెనీలతో పోల్చుకుంటే ఈ చిరు కంపెనీలకు సంబంధించిన మందులు సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే రేట్లలోనే విక్రయిస్తున్నారన్నారు.కొన్ని బడా కంపెనీల చర్యల వల్ల ఇలాంటి సంస్థలపై దాడుల చేయడం తగదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫార్మా క్లస్టర్లు ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించారని, ఈ నేపథ్యంలో చిన్న సంస్థలను కూడా రక్షించాల్సిన బాధ్యత ఆయనపై ఉందని, దాడులను సైతం ఆపాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు నరసింహారావు, శంకర్, రాజేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజారోగ్యంలో జిల్లాను రాష్ట్రంలో ఆదర్శంగా నిలపాలి

- **జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
- **వైద్య ఆరోగ్యశాఖపై కలెక్టర్ సమీక్ష**



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రజా ఆరోగ్యంలో హైదరాబాద్ జిల్లాను రాష్ట్రంలోని ఇతర జిల్లాలకు రోల్ మోడల్‌గా నిలబడేలా వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి వైద్యాధికారులకు సూచించారు. గురువారం కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో సీనియర్ వైద్యాధికారులు, ప్రోగ్రాం అధికారులు, వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న వైద్యధికారులతో జిల్లా వైద్య ఆరోగ్య శాఖపై పూర్తిస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యాధులు ప్రబలకుండా చూడవల్సిన బాధ్యత వైద్యాధికారులపై ఉందన్నారు. ప్రజారోగ్యం కాపాడడంలో ఆశాలు, ఏఎన్ఎంలు సైనికులుగా పని చేయాలని సూచించారు. మాతా శిశు సంరక్షణ కార్యక్రమాలపై సమీక్షిస్తూ ప్రయివేట్ ఆస్పత్రిలో ఐక్యూవి సిజేరియన్ ఆపరేషన్లు జరుగుతున్నాయని వాటిపై రివ్యూ చేయాలని, గర్భిణలలో, యుక్త వయసు అమ్మాయిలలో రక్తహీనతకు కారణాలు, తీసుకుంటున్న చర్యలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో అమలవుతున్న క్షయ నివారణ కార్యక్రమంలో ప్రయివేట్ ఆస్పత్రుల్లో నమోదవుతున్న క్షయ కేసులపై సమీక్ష చేయడానికి వెంటనే ప్రయివేట్ ఆస్పత్రులోల సమీక్ష నిర్వహించాలని, హెచ్ఐవీ వ్యాధిగ్రస్తులందరికీ ఆసరా పింఛన్లు అందేలా చూడాలని ఆదేశించారు. హైదరాబాద్ జిల్లాలో హెచ్ఐవీ హాట్ పాయింట్స్ గుర్తించి ఆయా కేంద్రాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. వ్యాధి నిరోధక టీకాల గురించి సమీక్ష చేస్తూ.. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో 100శాతం లక్ష్యాలను సాధించాలని వైద్యాధికారులను ఆదేశించారు. ఆర్‌బీఎస్‌కే కార్యక్రమంపై కలెక్టర్ సమీక్షిస్తూ.. బడి పిల్లలందరికీ వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. పిల్లలలో వచ్చే దృష్టిలోపాలు నియంత్రణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. 102,108 వాహనాల కార్యక్రమాలపై సమీక్ష చేశారు. అనంతరం వైద్య ఆరోగ్యశాఖ డైరీ క్యాలెండర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటి, అదనపు జిల్లా వైద్యాధికారి జయమాలిని, జిల్లా టీబీ అధికారి కె.కల్పన, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ శ్రీకళ, ఐడీఎస్‌పీ అధికారి డాక్టర్ శ్రీహర్ష, డాక్టర్లు సుధామాధవి, ఆశ్రిత, ఎస్‌వో ఆనంద్, డెమో రాములు, మలేరియా అధికారి నిరంజన్, సీనియర్ పబ్లిక్ హెల్త్ అధికారులు, వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

మూత్రపిండాల మార్పిడికి 'స్టార్' పి.కె.డి రిజిస్ట్రీ



నవతెలంగాణ-బంజారాహిల్స్

భారతదేశంలో మూత్రపిండాల మార్పిడి విషయంలో విప్లవాత్మకమైన ముందడుగుకు, గుణాత్మకమైన విధానాలకు శ్రీకారం చుడుతూ, హైదరాబాద్‌లోని స్టార్ హాస్పిటల్ 'పి.కె.డి' అనే రిజిస్ట్రీ పద్ధతిని ప్రవేశపెడుతున్నదని స్టార్ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ గోపీచంద్ మన్నెం తెలియజేశారు. ఓ కార్యక్రమానికి అతిథిగా హాజరైన రాష్ట్ర జీవన్ దన్ ఇన్‌చార్జ్ డాక్టర్ స్వర్ణలత మాట్లాడుతూ పి.కె.డి' అంటే - 'కిడ్నీ పెయిర్డ్ డొనేషన్' అని అర్థమన్నారు. మూత్రపిండాల (కిడ్నీ) వ్యాధితో బాధపడుతున్న లక్షలాది రోగులకు ఈ పి.కె.డి' రిజిస్ట్రీ పద్ధతి గొప్ప వరప్రసాదం కాగలదన్నారు.

స్టార్ హాస్పిటల్స్ సీనియర్ కన్సల్టెంట్- నెఫ్రాలజీ , ట్రాన్స్ ప్లాంట్ ఫిజిషియన్, డైరెక్టర్- నెఫ్రాలజీ ట్రాన్స్ ప్లాంట్ డా. గంధే శ్రీధర్ మాట్లాడుతూ మూత్రపిండాల వ్యాధిగ్రస్తులకు ఇంతటి విశేషసేవలు అందుబాటులోకి రావటం పట్ల హర్షాతిరేకాలను వ్యక్తం చేశారు. డాక్టర్ స్వర్ణలత మాట్లాడుతూ. ఈ విధానం వల్ల దాతల శాతం పెరుగుతుందన్నారు. 'మూత్రపిండాల మార్పిడికి వేచిచూస్తున్నవారికి అమర్చేందుకు తగిన మూత్రపిండాలకోసం జరుగుతున్న అన్వేషణలో అందరూ పాల్గొనే అవకాశం కల్పిస్తుంది ఈ 'పి.కె.డి' రిజిస్ట్రీ పద్ధతి. ఈ రిజిస్ట్రీ పద్ధతివల్ల మనదేశం మొత్తంమీద, మూత్రపిండాల మార్పిడి వేగవంతం, సులభతరం అవటమే కాకుండా, సఫలవంతమైన మూత్రపిండాల మార్పిడికి మరింత వీలు కలుగుతుందని డా.గంధే శ్రీధర్ తమ ఆశాభావాన్ని తెలియజేశారు.

పి.కె.డి. రిజిస్ట్రీ పనిచేసే విధానం

ఈ రిజిస్ట్రీ నిరంతరం కొనసాగేందుకు, విస్తృతమైన రీతిలో అందరూ పాల్గొనే అవకాశం కల్పిస్తూ, స్టార్ హాస్పిటల్స్ వారు ఒక ప్రత్యేక వెబ్‌సైట్ http://starhospitals.in/lp/swap-kidney-transplant-registry. ను ప్రారంభించారు.

పి.కె.డి. ఎలా పనిచేస్తుంది?

ఈ పద్ధతి ఎలా పనిచేస్తుందో, ఈ ఉదాహరణతో అర్థం చేసుకోవచ్చు. ఒక జత (పెయిర్)లో మూత్రపిండం కోరేవారు(1) ఏ బ్లడ్‌గ్రూప్‌లో ఉండి, దాత(2) బీ బ్లడ్ గ్రూప్‌లో ఉన్నారనుకోండి. అలాగే, మరో జత (పెయిర్)లో మూత్రపిండం కోరేవారు (3) బి బ్లడ్ గ్రూప్‌లో ఉండి, దాత(4) ఏ గ్రూప్ వారనుకోండిమూత్రపిండాలు కోరే (3)వారికి అలాగే, రెండో జతలోని ఏ బ్లడ్గ్రూప్ దాత(4) మొదటి జతలోని కోరే (1)వారికి మూత్రపిండాలను ఇవ్వవచ్చు. ఈ విధానంలో ఒకేసారి 2 మార్పిడి శస్త్రచికిత్సలు (ట్రాన్స్ ప్లాంట్స్) జర గాల్సి ఉంటుంది. ఇలా ఎన్ని జతల మార్పిడిలనైనా చేయ వచ్చు. దీన్ని 'డోమినో కిడ్నీ పెయిర్డ్ ఎక్స్ఛేంజ్' అంటారు.

ఇలాగే, యాంటీబాడీస్ భిన్నంగా ఉన్న సందర్భాలలోనూ పెయిర్డ్ కిడ్నీ ఎక్స్‌చేంజ్‌లు సాధ్యమవుతాయి. ఇవన్నీ కూడా, మూత్రపిండాలను ఇవ్వడానికి దాతలు సిద్ధంగా ఉన్నా, మూత్రపిండాలు పొందేవారిలోని యాంటీబాడీస్, కిడ్నీల సైజు, డోనర్ వయసులను కూడా దృష్టిలో ఉంచుకు నే చెయ్యవలసి ఉంటుంది. అలాగే, అవయవాల మార్పిడి విషయంలో మనదేశంలో అమలులో ఉన్న ఇండియన్ ట్రాన్స్ ప్లాంటేషన్ ఆఫ్ హ్యూమన్ ఆర్గన్స్ యాక్ట్, 2011 చట్టంలోని వివిధ నిబంధనలు, నియమాలకు లోబడి జరుగుతాయని, వీటితోబాటు, అనేక నైతిక సూత్రాలకు అనుబంధంగానే జరుగుతాయనీ గుర్తెరగాలి.

మార్పిడిలలో కొన్ని చిక్కులు...

'ఏబిఓ ఇన్కంపాటబిలిటీ' అంటే, మూత్రపిండాలు ఇచ్చేవారిలోనూ, మూత్రపిండాలను మార్పిడిద్వారా పొందగలిగే వారిలోనూ ఒకే రకమైన గ్రూప్ రక్తం ఉండకపోవటం వల్ల వచ్చే ఇబ్బంది అన్నమాట. అంటే, ఏ-టైప్ రక్తం ఉన్నవారికి మూత్రపిండం అవసరం ఉంటే, వారికి ఏ-టైప్ రక్తం ఉన్నవారినుంచే మూత్రపిండం పొందగల వీలుండటం, మరేఇతర టైప్ రక్తంగ్రూప్ ఉన్నా వారి మూత్రపిండాలు పనికిరాకపోవటం అన్నమాట. అయినా, ఈ రక్తగ్రూప్ వ్యత్యాసాలను పట్టించుకోకుండా, కొన్ని అధునాతన ప్లాస్మాఎక్స్ఛేంజ్ వంటి పద్ధతులతో, ట్రాన్స్ ప్లాంట్స్ అడపాదడపా జరుగుతున్నాయి. కానీ, ఈ పద్ధతులలో, కొన్నిచోట్ల మార్పిడి కూడా విఫలమవటం, శస్త్రచికిత్స తర్వాత మూత్రపిండాలు అందుకున్నవారిలో ఇన్ఫెక్షన్స్ రావటం గమనిస్తున్నాం' అని వివరిస్తున్నారు. ఈ 'కిడ్నీ పెయిర్డ్ ఎక్స్ఛేంజ్' లేదా 'కిడ్నీ స్వాప్' అనే పద్ధతిలో ఇద్దరు లేదా అంతకుమించిన సంఖ్యలో ఉండే 'ఏబిఓ ఇన్కాంపిటిబుల్ లివింగ్ డోనర్ రిసిపియెంట్'ల మధ్య మూత్రపిండాల మార్పిడికి వీలవుతుంది.

మహారాజశ్రీ ఆంధ్రప్రదేశ్ కృష్ణాజిల్లా మచిలీపట్నం 9వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

I.A. 184/2022,
I.A. 185/2022,
I.A. 186/2022
in
A.S. 47/2019

Between:
కృత్తివెంటి వెంకట నాగేశ్వర రావు
...పిటీషనర్ / అప్పెలెంటు
మరియు
మద్దాలి అచ్చుమాంబ (Died) వగైరా
రెస్పాండెంట్స్ / రెస్పాండెంట్స్

టు,
8వ రెస్పాండెంటు / రెస్పాండెంటు:
నందిరాజు సత్యవతి, భర్త: (లేటు) గోపి, డోర్ నెం. 200-177, కిస్మత్‌పురం, రాజేంద్రనగర్, మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ స్టేట్.

పై నెంబరు I.A. 184/22, I.A. 185/22, I.A. 186/22 in A.S. 47/2019 లో 8వ రెస్పాండెంట్ / రెస్పాండెంట్ అయిన మీ హాజరు నిమిత్తం ది. 15-03-2024నకు వాయిదా అయియున్నది. కావున సదరు వాయిదా రోజున ఉదయం గం॥ 10-30 ని॥లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయముగా గానీ లేదా న్యాయవాది ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనియెడల ఎటువంటి అభ్యంతరములు లేవనియెంచి మీ పరోక్షమునందు తదుపరి గ్రంథములు జరుపబడునని. యిందుమూలముగా తెలియచేయుటమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది: 15-03-2024
శిర్విశెట్టి నగధర్ నాథ్
పిటీషనర్ / అప్పెలెంటు తరపు న్యాయవాది
మచిలీపట్నం
తేదీ: 22-02-2024

IN THE COURT OF THE HON'BLE IV ADDL. METROPOLITAN MAGISGRATE-CUM- IV ADDL, JUNIOR CIVIL RANGA REDDY DISTRICT AT: L.B.NAGAR
I.A.No. 126 of 2023
In
O.S.No. 1549 of 2021

BETWEEN:
M.Vinayak Adithya and another
...Petitioner/ Defendant Nos.2 and 3
And
B.Manmadha Reddy S/o.B.Hari kishan Reddy R/o.H.No.B-6-F-9, Goulipura Colony, Hyderabad.
...Respondent/ Plaintiff

Please take notice that the above named Defendant Nos. 2 and 3 have filed petitions seeking in filling an application to set-aside the exparte decree **dated 29-03-2023** and the same is posted **to 15-03-2024 at 10.30 a.m.** for your appearance before the above said Hon'ble Court. You are required to appear in the above case on the above said date and time before the above said Hon'ble Court. If you failed to appear in the above case on the above said date and time, the matter will be decided on merits in your absence.

//BY ORDER OF THE COURT//
M/s.DEEKONDA RAVINDER ADVOCATES
Flat No.104, Ist Floor, Lorven Complex Chaitanyapuri, DSNR, Hyderabad - 60.

IN THE COURT OF THE HON'BLE 6th ADDITIONAL DISTRICT JUDGE RANGA REDDY DISTRICT. AT: KUKATPALLY
I.A.NO.980 OF 2023
IN
O.S.NO: 142 OF 2023

Between:
Smt.Muthyam Sulochana and others
...Petitioners
And
1.Bhulakshmi
2.Raju
3.Srinu
4.Ayyappa
5.Manga
...Respondents 3 to 7

To
Bhulakshmi. C/o.Sarah Constructions, H.No.14-1-79/1/25, Central Allapur, Friends Colony, HYDERABAD, TELANGANA-18
4.Raju.C/o.Sarah Constructions, H.No.14-1-79/1/25, Central Allapur, Friends Colony, HYDERABAD, TELANGANA-18
5.Srinu.C/o.Sarah Constructions, H.No.14-1-79/1/25, Central Allapur, Friends Colony, HYDERABAD, TELANGANA 500 018
6.Ayyappa, C/o.Sarah Constructions, H.No.14-1-79/1/25, Central Allapur, Friends Colony, HYDERABAD, TELANGANA -18
7.Manga.C/o.Sarah Constructions, H.No.14-1-79/1/25, Central Allapur, Friends Colony, HYDERABAD, TELANGANA 18
...Respondents 3 to 7

Please take notice that the Petitioners herein has filed the above I.A.NO. 980 OF 2023 IN O.S.142 of 2023 for Ad-Interim Injunction against you. The above said case is posted **to 26-02-2024 at 10.30 am** in the above court. The said case is posted for your appearance before the said court **at 10.30 am. appear on 26-02-2024** either in person or through your counsel Hon'ble Court, the matter shall be decided in your absence. If you failed to appear in the above

//BY ORDER OF THE COURT//
CHEEDELLA VENKAT RAMAN, ADVOCATE,
H.No. 2-2-647/182/A/32 1" foolr, Azam Complex, Shivam Road, Baghamberpet, Hyderabad-13, Mobile :98480 21938

IN THE COURT OF THE HON'BLE IV ADDL. METROPOLITAN MAGISGRATE-CUM-IV ADDL.JUNIOR CIVIL RANGA REDDY DISTRICT :: AT: L.B.NAGAR
I.A.No.127 of 2023
In
O.S.No. 1549 of 2021

BETWEEN:
M.Vinayak Adithya and another
...Petitioner/ Defendant Nos.2 and 3
And
B.Manmadha Reddy S/o.B.Hari kishan Reddy R/o.H.No.B-6-F-9, Goulipura Colony, Hyderabad.
...Respondent/ Plaintiff

Please take notice that the above named Defendant Nos.2 and 3 have filed petitions seeking to condone the delay of (88) days in filling an application to set-aside the exparte decree **dated 29-03- 2023** and the same is posted **to 15-03-2024 at 10.30 a.m.** for your appearance before the above said Hon'ble Court. You are required to appear in the above case on the above said date and time before the above said Hon'ble Court. If you failed to appear in the above case on the above said date and time, the matter will be decided on merits in your absence.

//BY ORDER OF THE COURT//
M/s.DEEKONDA RAVINDER ADVOCATES
Flat No.104, Ist Floor, Lorven Complex Chaitanyapuri, DSNR, Hyderabad - 60.

IN THE COURT OF THE IV ADDL. JUNIOR CIVIL JUDGE, MACHILIPATNAM
IA.NO. 2/23 IN OS NO. 10/2023

Between:
Gudiseva Subrahmanyam and Another
...Petitioners & Plaintiffs
And
Gudiseva Lakshmi Rani & 8 Others.
... Respondents /Defendants
R5) Ponnuri Naga Lakshmi, W/o. Venkata Subba Rao, R/o. H.No. 36-137/12, Befenee Colony, Sucunderabad, Rangareddy District.

పై నెంబరు IA. 2/23 in OS 10/2023 ది. 25-03-2024న మీ యొక్క నోటీసులు అమలు నిమిత్తము వాయిదా అయి ఉన్నది కావున సదరు వాయిదా రోజున ఉదయం 10-30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట నేరుగా కానీ, మీ యొక్క న్యాయవాది గారి ద్వారా గానీ హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనియెడల పై నెంబరు మీ పరోక్షమున తదుపరి గ్రంథములు జరిపించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఇట్లు
పేర్ని సురేష్ బాబు
న్యాయవాది, మచిలీపట్నం
సెల్ : 9346422969
మచిలీపట్నం
తేదీ: 22-02-2024

IN THE COURT OF THE IV ADDL. JUNIOR CIVIL JUDGE, MACHILIPATNAM
O.S. No. 10/2023

Between:
Gudiseva Subrahmanyam and Another
... Plaintiffs
And
Gudiseva Lakshmi Rani & 8 Others.
... Defendants
D5) Ponnuri Naga Lakshmi, W/o. Venkata Subba Rao, R/o. H.No. 36-137/12, Befenee Colony, Sucunderabad, Rangareddy District.

పై నెంబరు OS 10/2023 ది. 25-03-2024న మీ యొక్క నోటీసులు అమలు నిమిత్తము వాయిదా అయి ఉన్నది కావున సదరు వాయిదా రోజున ఉదయం 10-30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట నేరుగా కానీ, మీ యొక్క న్యాయవాది గారి ద్వారా గానీ హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనియెడల పై నెంబరున మీ పరోక్షమున తదుపరి గ్రంథములు జరిపించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఇట్లు
పేర్ని సురేష్ బాబు
న్యాయవాది, మచిలీపట్నం
సెల్ : 9346422969
మచిలీపట్నం
తేదీ: 22-02-2024

IN THE COURT OF THE HON'BLE 6TH ADDITIONAL DISTRICT JUDGE R. R. DISTRICT ,AT: KUKATPALLY
O.S.NO. 142 OF 2023

Between:
Smt.Muthyam Sulochana and others
...Plaintiffs
And
1.Bhulakshmi
2.Raju
3.Srinu
4 Ayyappa
5.Manga
...Defendants 3 to 7

To
3.Bhulakshmi, C/o.Sarah Constructions, H.No.14-1-79/1/25, Central Allapur, Friends Colony, HYD, TELANGANA-18
4.Raju, C/.o.Sarah Constructions, H.No.14-1-79/1/25, Central Allapur, Friends Colony,HYD,Telangana-18
5.Srinu, C/o.Sarah Constructions, H.No.14-1-79/1/25, Central Allapur, Friends Colony,HYD,Telangana-18
6.Ayyappa, C/o.Sarah Constructions, H.No.14-1-79/1/25, Central Allapur, Friends Colony, HYD, TELANGANA 18
7.Manga, C/o.SarahConstructions, H.No.14-1-79/1/25, Central Allapur, Friends Colony, HYDERABAD, TELANGANA-18
...Defendants 3 to 7

Please take notice that the Plaintiffs herein has filed the above O.S.142 of 2023 for Declaration and permanent injunction against you The above said case is posted **to 26-02-2024 at 10.30 am** in the above court. The said case is posted for your appearance before the said court **at 10.30 am.** If you failed to appear **on 26-02-2024** either in person or through your counsel before the said Hon'ble Court, the matter shall be decided in your absence

//BY ORDER OF THE COURT//
CHEEDELLA VENKAT RAMAN, ADVOCATE
H.No. 2-2-647/182/A/32 1 foolr, Azam Complex, Shivam Road, Baghamberpet, Hyderabad-13, Mobile: 98480 21938

IN THE COURT OF HON'BLE XVII SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT HYDERABAD
I.A.NO. 1493 OF 2023
IN
O.S.NO. 768 OF 2017

BETWEEN:
Smt.Roopa & another
...Petitioners/Plaintiffs
And
1.Smt.D.Manemma & others
...Respondents No.1 to 6 /Defendants No.1 to 6
2.Manoj & others
...Respondents No.7 to 14/ Defendants No.7 to 14

To
1.Manoj S/o.Late Smt.Andalu and Late Ramulu
2.Smt.Buji @ Haritha W/o.Srinivas
3.Smt.Vanaja W/o.Dhasharath
4.Raju S/o.Late Krishna
5.Jagadish S/o.Late Krishna
6.Santhosh S/o.Late Krishna
7.Bhupesh S/o.Late Krishna
8.Annapurna D/o.Late Krishna
All are R/o: H.No.14-10-221, Lower Dhoolpet, Hyderabad-12.

Take notice that the Petitioners/ Plaintiffs have filed a petition U/o 1 Rule 10 of CPC R/W 28 of CRP, vide IA No.1493/2023 to implead you as proposed Defendants No.7 to 14 in the above suit for partition and separate possession in respect of the suit schedule of properties and the said case is posted **on 28-02-2012** make m it convenient and attend the above case before the above Hon'ble Court **on 28-02-2014 at 10:30 AM**, or else the Hon'ble court will proceed with the matter on merits and pass orders as per records available.

//BY THE ORDERS OF THE HON'BLE COURT//
S.VIJAY PRASHANTH ADVOCATE
Off: 1-7-204, Road No.12, Chaitanyapuri, Dilsukhnagar, Hyderabad, Mobile: 9848040508.
COUNSEL FOR PLAINTIFFS

IN THE COURT OF HONOURABLE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE- - CUM -VIII ADDITIONAL METRPOLITAN MAGISTRATE MALKAJGIRI MEDCHAL ATHIVELI
IN
O.S. NO: 804 /2022

Between:-
1.GENEGA VASUDEVA RAO and four others
....Plaintiffs No.s.1,2,3,4, and 5.
VERSUS
1. Mandal Revenue Office, Through its M.R.O. Shameerpet Mandal.Medchal-Malkajgiri.
2. ALL CONCERNED
....DEFENDANTS No.s.1 and 2

PUBLIC NOTICE

GENEREAL PUBLIC HEREBY INFORMED THAT THE ABOVE PLAINTIFFS FILED AN APPLICATION SUIT FOR STATUS DECLARATION OF LEGAL HEIRS PLAINT FILED UNDER ORDER VII RULE I AND SECTION 26 of C.P.C.of G.NARSIMHA, S/o. G.MALLAIAH, who Died on 19-APRIL-2021, worked as a Retd. Service, against Defendants no.1 and Defendant no.2, as per docket note,summons served on D1, no representation, hence D1 is set ex-parte, issue fresh summons to Defendant no.2 by way of paper publication, call on 28-02-2024 at 10.30am.Therefore you are Ordered by the Hon'ble Court to attend the Court on 28-02-2024 at 10.30 am without fail.

//BY ORDER OF THE COURT //.
Counsel For Plaintiffs.
V.SHYAM KUMAR,B.A.L.L.B, Enrl.TS/2405/2006
B.GOPAL RAO
V.SUJATHA
V.SAVITHRI
Advocates.
Secunderabad.
Cell.8885312340
Shyam9449@gmail.com

IN THE COURT OF THE HON'BLE XII ADDL.CHIEF JUDGE, CCC, SECUNDERABAD.
I.A.No. 1804 OF 2022
O.S.NO. 123 OF 2016

BETWEEN:
J.YADAGIRI
..PTR/PLAINTIFF
AND
J.RAMACHARY & OTHERS
.....RSDTS/DEFENDANTS

To,
J.SRINIVAS CHARY S/O RAMA CHARY, (Respondent no.3) AGED ABOUT 30 YRS, OCC: PVT.SERVICE R/o.H.NO.12-5-82/1/B, GROUND&FIRST FLOORS, BATHUKAMMAKUNTA, SOUTHLALAGUDA, SEC'BAD.

Whereas the above named Plaintiffs have filed suit for recovery of possession. You are hereby noticed to appear in this court in person or by a pleader on 23-04-2024 at 10.30 `O' clock, failing which the matter will be heard and determined in your absence as ex- exparte.

(BY COURT ORDER)
M/s.Dr.P.NAGESH
SMT.P.PUSHPAMALA
B.SHANKER,
ADVOCATES
#1-34, Block 'A', S-213, Green Gold Apartments, Santosh Nagar Colony, Opp. Amba Bhavani Temple, Malkajgiri, Hyderabad.
Reliance: 9394755591

IN THE COURT OF HON'BLE III ADDL JUNIOR CIVIL JUDGE :: MEDCHAL MALKAJGIRI DIST AT: KUSHAIGUDA
O.S.No. 130 of 2024

BETWEEN:
Smt. Dorapudi Kalyani and another
.....Plaintiff
AND
The Tahsildhar-Kapra Mandal and another
.....Defendants

To
All Concerned

The General public hereby informed that Smt. Dorapudi Kalyani and other have filed suit for Declaration of Legal Heirs to declare the plaintiffs as legal heirs of Late Sri DORAPUDI SRINIVAS who died on 23-02-2020. The case is posted for any claims are objections on 06-03-2024 from any concern. Hence if any person is/are having any claims/objections they may appear before this Hon'ble III Addi Junior Civil Judge::Medchal-Malkajgiri Dist at KUSHAIGUDA on 06-03-2024 at 10:30am failing which the matter will be decided on the material available.

(By order of the Court)
Sd/-
MALYALA ANDALU-JAJALA KUMAR
Advocates
No.1-7-198, Kamalanagar, Post: ECIL, Hyderabad-500 062

మహారాజశ్రీ ఒంగోలు ఒకటవ అదనపు జిల్లాజడ్జి వారి కోర్టులో
MVOP 136/2022

బత్తుల సుబ్బమ్మ వగైరాలు
...పిటీషనర్లు
వర్సెస్
జోగి నరసింహ మరియు ఇతరులు
...రెస్పాండెంట్లు

To,
రెస్పాండెంట్ నెం 1) జోగి నరసింహ తండ్రి జోగి రాజప్ప H.NO 13-6-917/A, బండివాడి కార్‌వాన్ హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం.
రెస్పాండెంట్ నెం 2) గద్దం పద్మ భర్త రాజగోపాల్, బ్లాక్ నెం.38 F, ఫ్లాట్ నెం416, మలేషియన్ టౌన్ షిప్, నార్త్ ఫేస్, కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు, మేడిచర్ల, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం.

పై నెంబర్ కేసులో పిటీషనర్లు బత్తుల శ్రీను తండ్రి రాములు కారు ప్రమాదంలో మరణించగా నష్ట పరిహారం కొరకు వారి వారసులు దాఖలు చేసుకొన్న ఆ కేసు MVOP136/2022 నమోదు అయ్యి పై న కనబరచిన కోర్టులో నిల్వలో ఉండగా , రెస్పాండెంట్స్ 1,2, లకు పలుమార్లు నోటీసులు పంపగా తీసుకోక పోవడం వలన పై కోర్టు వారు మీ నోటీస్ నిమిత్తం వాయిదా వేసి ఉన్నారు వాయిదా తేది 11.03.2024 న ఆరోజు ఉదయం 10.30 గంటలకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెయును లేనియెడల మీ పరోక్షముగా కేసు తీర్మానించబడునని తెలియజేయడ మైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
ఇట్లు
మామిళ్ళపల్లి రాఘవేంద్ర రెడ్డి
అడ్వకేట్ ఒంగోలు
సెల్ 9849275163

IN THE COURT OF THE HON'BLE X ADDITIONAL CHIEF JUDGE,CITY CIVIL COURT, AT: HYDERABAD
IA No. of 2023
IN
IA No. 1098 of 2019
IN
O.S. No. 474 of 2018

Guvvala Lavanya
...Petitioner/Plaintiff
AND
Guvvala Shiv Raj
...Respondent/Defendant

To
Guvvala Shiv Raj S/o Late G. Shiva Lingam, aged about 52 years, Occ: Business, R/o H.No. 11-1-888/A, Afzal Sagar, Mallepally, Hyderabad, T.S..

The above named Petitioner/ Plaintiff has filed suit for Partition separate position U/S 26 &O-7, R-1 of C.P.C, the above case is posted on 28-02-2024 for your appearance. Hence are hereby required to you appear in person or through your Counsel on the above said date by 10:30 am before the above said Hon'ble Court filing which the above matter will be heard and decided accordingly.

(By orders of the Hon'ble Court)
MOHAMMED SHAKEEL ADVOCATE
PHONE No. 8106171696

IN THE COURT OF THE HON'BLE X ADDITIONAL CHIEF JUDGE,CITY CIVIL COURT, AT: HYDERABAD
IA No. of 2023
IN
IA No. 1100 of 2019
IN
O.S. No. 474 of 2018

Guvvala Lavanya
...Petitioner/Plaintiff
AND
Guvvala Shiv Raj
...Respondent/Defendant

To
Guvvala Shiv Raj S/o Late G. Shiva Lingam, aged about 52 years, Occ:Business, R/o H.No. 11-1-888/A, Afzal Sagar, Mallepally, Hyderabad, T.S..

The above named Petitioner/ Plaintiff has filed suit for Partition separate position U/S 26 & O-7, R-1 of C.P.C, the above case is posted on 28-02-2024 for your appearance. Hence are hereby required to you appear in person or through your Counsel on the above said date by 10:30 am before the above said Hon'ble Court filing which the above matter will be heard and decided accordingly.

(By orders of the Hon'ble Court)
MOHAMMED SHAKEEL ADVOCATE
PHONE No. 8106171696

CAUTION NOTICE

General public are hereby informed that my client Mr. SRINIVAS PADMA KUMAR, S/o. Late A. SURYA NARAYANA, R/o. 25-40/21/1, Plot No. 20, Anantha Saraswathi Nagar, East Anand Bagh, Hyderabad, presently residing Flat No. 502, 5th Floor, Sri Kamakshi Bhavan, 2-2-24,/A /BL 48, 49, Saibaba temple lane, D.D.Colonly, Bagh Amberpet, Hyderabad 13, has lost the original Sale Deed No. 491/1988, Dt: 29-01-1988, Regd. at SRO, Vallabhnagar, executed in favour of late Sri A. Surya Narayana, S/o. A. Venkata Subbaiah, In respect of property i.e. 45-117/20, on Plot No. 20, admeasuring 200 Sq. Yds., in Sy. No. 546 to 549 and 551 to 573, situated at East Anandbagh, Anantha Saraswathi Nagar, Malkajgiri, Vallabhnagar Taluk, R.R. District. while he was travelling from Indian Bank, New Nallakunta Branch to his home at D.D.Colony, in transmit.

If any person or persons having found it and is in possession / custody of the said Sale deed may please return it to the below mentioned address.

T. RAMESH KUMAR
(ADVOCATE)
H.No.2-2-647/27/B/1/102, Prem Nivas Apts., Near Mee Seva, C.E.Colony, Bagh Amberpet, Hyderabad-500 013.

CAUTION NOTICE

General public are hereby informed that my client State Bank Of India, Himayathnagar Branch, Rep. by its Chief Manager, M. Siddhartha Kumar, has lost the original Sale Deed No. 2376/1998, Dt: 13-07-1998, SRO, Kukatpally, executed in favour of Kumari K.Madhulika, D/o. Sri K. Siddaiah, (The sale deed has mortgaged in favour of State Bank Of India, as Collateral Security for the loan sanctioned to her) in respect of property i.e. Plot No. 291, admeasuring 300 Sq. Yds., or 250.80 Sq. Mtrs., forming part of Sy. No. 1007, Situated at Kukatpally Village, Balanagar Mandal, R.R. District, presently M.M. District, while shifting the secured documents from RAPC to SBI, Himayathnagar Branch, in transmit.

If any person or persons having found it and is in possession / custody of the said Sale deed may please return it to the below mentioned address.

T. RAMESH KUMAR
(ADVOCATE)
H.No.2-2-647/27/B/1/102, Prem Nivas Apts., Near Mee Seva, C.E.Colony, Bagh Amberpet, Hyderabad-500 013.

IN THE COURT OF THE HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DIST. AT:: L B NAGAR
O.S.NO.39 OF 2023

BETWEEN:
UNION BANK OF INDIA Survey of Inida Branch, Hyderabad, Rep.By its Branch Manager
...PLAINTIFF
AND
Mr.Shaik Khadar Babu
..DEFENDANT

To,
Mr.Shaik Khader Babu, S/o. Shaik Saida Hussain, Aged about: 27 years, Occ: Business, R/o. H.No. 3-9-1, Road NO.10, Central Bank Colony,L.B.Nagar, Saroor nagar, Hyderabad, Telangan-500074.
...DEFENDANT

Whereas the Plaintiff above named has filed the above O.S.No. 39 of 2023 for Recovery of Money and the matter stands posted on 20/03/2024 for your appearance.

You are Concerned are hereby required to appear in this court in person or by a pleader on 20/03/2024 at 10.30 a.m. failing which the matter would be decided in your absence in accordance with law.

(BY ORDER OF THE HON'BLE COURT)
M/s. M.V.S. PRASAD, K.SUBBA RAO
ADVOCATES FOR PLAINTIFF
Plot No.135/5, Street No.5, M.J.Colony, Gayatri Nagar, Moula Ali, Hyderabad-500 040

IN THE COURT OF HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DIST. , AT:: L B NAGAR
O.S.NO.2775 OF 2022

BETWEEN:
UNION BANK OF INDIA Survey of Inida Branch, Hyderabad, Rep.By its Branch Manager
...PLAINTIFF
AND
Smt.Bojjagani Jhansi Rani and Others
..DEFENDANTS

To,
Mr.Ramachandra Prabhu Maddullapalli,S/o.Mr.Narasimham , Aged: about 61 years,Occ: Employee, R/o. H.No.1-1/6, Beside Fruit Market, Prabhat Nagar, Kothapet,Hyderabad, Telangana-500 035.
...DEFENDANT NO.2

Whereas the Plaintiff above named has filed the above O.S.No. 2775 of 2022 for Recovery of Money and the matter stands posted on 20/03/2024 for your appearance.

You are Concerned are hereby required to appear in this court in person or by a pleader on 20/03/2024 at 10.30.a.m. failing which the matter will be decided in your absence in accordance with law.

(BY ORDER OF THE HON'BLE COURT)
M/s. M.V.S. PRASAD, K.SUBBA RAO
ADVOCATES FOR PLAINTIFF
Plot No.135/5, Street No.5, M.J.Colony, Gayatri Nagar, Moula Ali, Hyderabad-500 040

IN THE COURT OF THE HON'BLE 1 st Addl. JUNIOR CIVIL JUDGE-Cum-XII ADDL. METROPOLITAN MAGISTRAVE AT: RAJENDRANAGAR
O.S. NO. 695 OF 2023

BETWEEN:
1. PASUPULA SHEKAR,
2. PASUPULA RAMESH,
3. PASUPULA SURESH,
4. B. ESWARAMMA,
5. YELIGAPALLY SANTHOSHI
.... PLAINTIFF No.1 to 5
AND
1. TAHSILDAR
2. All Concerned
.... DEFENDENTS No. 1 & 2

To
All Concerned

Take notice that the Plaintiffs herein have filed the above Suit for Declaration of Legal Heir of the Deceased of LATE PASUPULA MALLESH AND LATE SMT PASUPULA LAXMAMMA for All Concerned calling for the objections from the persons whom so ever may it concerned. And the above said case is posted on 14-03-2024, on that day you should appear either through an advocate or in person before the Hon'ble Court at 10.30 A.M.Without fail if you fail to appear before the Hon'ble Court on the above said day the case will be decided on merits.

(By order of the Hon'ble Court)
Sd/-
P.V. SANJEEVA MURTHY,
P. RAMA DEVI,
Flat No. 105, First Floor, Ameer Estates, Beside ICICI Bank,Ameerpet Main Road, Hyderabad.
Counsel for the Plaintiff

IN THE COURT OF THE HON'BLE 27 th ADDL CHIEF JUDGE,CITY CIVIL COURT, AT : SECUNDERABAD
O.S.No. 6 OF 2024

Between:
1. Seetha Rammohan, S/o. S.V.Siviah, Age: 80 yrs, Occ: Rtd.Employee,
2. Maheshwar.V.Sita, S/o. S.V.Siviah, Age: 60 yrs, Occ: Pvt. Employee,Both are R/o. 6-1-133/16/2, Broke Bond Colony, Padmarao Nagar, Secunderabad.
..Plaintiffs
AND
1. Sub Registrar-Secunderabad
2. All Concerned
...Defendants

To
All Concerned

NOTICE

Whereas the above named plaintiffs filed the case for Declaration of deceased Late S.V.Sivaiah, S/o. Late S.Veeraiah, who died On: 11-2-1983, in respect of suit schedule property against the Defendants and the said case is posted to 05-03-2024 for your appearance at 10-30A.M. before the said court in person or through Advocate on the date and time mentioned above, otherwise the matter will be heard on your absence and decided exparty.

SCHEDULE

All that piece and parcel of southern half part of Plot bearing No. 16, above described situated in Padmaraonagar, Secunderabad, comprising of 202.00Sq.Yards i.e 168.87sq.mtrs, (Now H.No.6-1-133/16/2, Padmaraonagar, Secunderabad) and bounded by:
North : Remaining half of plot.No.16 retained by the Donar,
South : Plot.No.15,
East : Part of Plot.No.12 &13.
West : Road 50' wide

(By Order of the Court)
Sd/-
Smt. Y.MANJULATHA
ADVOCATE
HYDERABAD
Ph.No.9290140798

వెయిటింగ్ లిస్టులో ఉన్న అధికారులకు పోస్టింగ్



● ఆదేశాలు జారీచేసిన జీహెచ్ఎంసీ కమిషనర్

నవతెలంగాణ-సిటీబ్యూరో

జీహెచ్ఎంసీలో వెయిటింగ్ లిస్టులో ఉన్న అధికారులకు పోస్టింగ్‌లు లభించాయి. ఏడుగురు అధికారులకు పోస్టింగ్‌లు ఇస్తూ జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఎలక్షన్ జాయింట్ కమిషనర్‌గా రవీందర్ కుమార్, రాజేశ్వరీకి పోస్టింగిచ్చారు. హెల్త్ జాయింట్ కమిషనర్‌గా శైలజను, ఎస్‌బీఎం జాయింట్ కమిషనర్‌గా కృష్ణకుమారిని నియమిం చారు. స్పోర్ట్స్ డైరెక్టర్‌గా ఆదిలక్ష్మితోపాటు జీహెచ్ఎంసీ ఖైరతాబాద్ జోన్ డిప్యూటీ ఎస్టేట్ ఆఫీసర్‌గా సురేష్ కుమార్‌ను నియమించారు.

రోడ్లు, డ్రయినేజీ పనులను త్వరగా పూర్తి చేయాలి



నవతెలంగాణ - బంజారాహిల్స్

సోమాజిగూడ డివిజన్ పరిధిలో ప్రజలు ఇబ్బందులు పడకుండా నిర్మిస్తున్న రోడ్లు డ్రయినేజీ పనులను త్వరగా పూర్తి చేయాలని స్థానిక కార్పొరేటర్ వనం సంగీత యాదవ్ అధికారులను ఆదేశించారు. ఆమె కార్యాలయంలో ఈ ఈ,చైతన్య, ఏఈ భరత్,వర్క్ ఇన్‌స్పెక్టర్‌తో గురువారం అత్యవసర సమావేశాన్ని నిర్వహించి పనులను నిర్ణీత కాలంలో పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సోమాజిగూడ నాయకులు వనం శ్రీనివాస్ యాదవ్, డివిజన్ నాయకులు పాల్గొన్నారు.



విద్యార్థులను క్రమశిక్షణ ఉన్నత శిఖరాలకు చేరుస్తుంది

● చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

నవతెలంగాణ-బేగంపేట్

విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని, విద్యార్థులను క్రమ శిక్షణ ఉన్నత శిఖరాలకు చేరుస్తుందని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకట స్వామి అన్నారు. గురువారం సికింద్రాబాద్‌లోని హరి హర కళాభవన్‌లో శ్రీ సాయి విజ్ఞాన్ భారతి జూనియర్, డిగ్రీ మహిళ కాలేజీ 32వ వార్షికోత్సవం పండుగలా సాగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. క్రమశిక్షణకు హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ మారుపేరని.. ఇక్కడ చదివిన విద్యార్థులు ప్రపంచంలోనే అత్యున్నత స్థానంలో ఉన్నారన్నారు. ప్రపంచంలోనే టాప్ టెన్ సీఈఓల్లో ఐదుగురు బేగంపేట స్కూల్ నుంచే ప్రాతినిధ్యం వహించడం గర్వకారణమన్నారు. విద్యార్థులకు ఒక ప్రత్యేక లక్ష్యం ఉండాలని, లక్ష్యసాధనకు కష్టపడి క్రమశిక్షణ పట్టుదలతో కృషి చేయాలన్నారు. తాను ఉస్మానియా మెడికల్ కాలేజ్ ఎంబీబీఎస్ పూర్తి పూర్తి చేసినప్పటికీ ఏ రోజు డాక్టర్‌గా ప్రాక్టీస్ చేయలేదని, వ్యాపారాలను ఎత్తుకొని ముందుకు పోయానని తెలిపారు. ఆ తర్వాత రాజకీయాల్లోకి వచ్చానన్నారు. అందుకు ఈ రంగాల పైన ఉన్న ఇష్టం, పాఠశాల స్థాయిలో నేర్చుకున్న క్రమశిక్షణ దోహదపడ్డాయని చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆయన చేతుల మీదగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ సాయిబాబా, చైర్మన్ విజయ లక్ష్మి, ప్రిన్సిపల్ రమాదేవి, నిర్మల విద్యార్థులకు బహుమతులను అందజేశారు



ఓయూలో ఏబీవీపీ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-ఓయూ

ఎస్ఎఫ్ఐ నాయకులపై ఏబీవీపీ నాయకులు దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఎస్ఎఫ్ఐ ఓయూ కార్యదర్శి రవి నాయక్, ఏఐఎస్ఎఫ్ ఓయూ కార్యదర్శి నెల్లి సత్య, పీడీఎస్‌యూ ఓయూ అధ్యక్షులు సుమంత్, ఎన్ఎస్‌యూఐ ఓయు అధ్యక్షులు శ్రీనివాస్ అన్నారు. గురువారం ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట ఏబీవీపీ గుండాల దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జెఎన్టీయుహెచ్ క్యాంపస్‌లో ఎస్ఎఫ్ఐ మహాసభను నిర్వహిస్తున్న క్రమంలో విద్యార్థుల సమస్యలు తెలుకోవడానికి ఎస్ఎఫ్ఐ బందం వెళ్ళిందన్నారు. అయితే విద్యార్థులతో మాట్లాడి వస్తున్న సందర్భంలో ఎస్ఎఫ్ఐ నాయకులతో ఏబీవీపీ నాయకులు దిలీప్, మరి కొంతమంది ఘర్షణకు దిగ్గారని అన్నారు. ఈ సందర్భంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కార్తీక్‌పై బూతులు తిడుతూ 12 మంది ఏబీవీపీ నాయకులు భౌతిక దాడిచేసి చొక్కా చించి గాయపరిచారని తెలిపారు. ఈ చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. గత కొంతకాలంగా జెఎన్టీయుహెచ్‌లో ఏబీవీపీ ఆరాచకాలకు పాల్పడుతున్నదని, విద్యార్థుల సమస్యలు పరిష్కారం కోసం పోరాడుతున్న ఎస్ఎఫ్ఐ పై ఓర్వలేక దాడులు చేస్తోందన్నారు. గతంలో సంగారెడ్డి, కరీంనగర్, మహబూబ్ నగర్ జిల్లాలో దాడులు పాల్పడ్డారని చెప్పారు. ఏబీవీపీ సంఘానికి చిత్తశుద్ధి ఉంటే విద్యార్థులు సమస్యలపై పోరాడాలని భౌతికంగా దాడులు చేస్తే సహించమని తెలిపారు. ఇలాంటి భౌతిక దాడులు పిచ్చి మతోన్మాద సాంస్కతిని పునరావృత్తం చేస్తే దాడికి ప్రతి దాడి చేస్తామని తగిన మూల్యం చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సాయికిరణ్, కష్ణ, శ్రీకాంత్, సందీప్,హుస్సేన్, లెనిన్, మన్సూర్, ఏఐఎస్ఎఫ్ ఉదయ్ కుమార్,అశ్విన్, రాజ్ కుమార్, వినోద్ విద్యార్థులు పాల్గొన్నారు.



ఇండియా కూటమి అధికారంలోకి వస్తుంది

● కాంగ్రెస్ నాయకుడు వేణుగోపాల స్వామి

నవతెలంగాణ-ఓయూ

సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలో పరేడ్ మైదానం నుంచి మెట్టుగుడా వరకు కాంగ్రెస్ నేత వేణుగోపాల్ స్వామి అధ్వర్యంలో గురువారం భారత్ జోడో న్యాయ్ యాత్ర చేపట్టారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేణుగోపాల స్వామి మాట్లాడుతూ. పదేండ్లలో ఏమి అభివృద్ధి చేయకుండా కేవలం హిందుత్వం, రాముడి పేరును అడ్డం పెట్టుకొని బీజేపీ లబ్ది పొందాలని చూస్తున్నదన్నారు. రాముడిని అందరం పూజిస్తామని.. రాజకీయాల్లోకి లాగడం ఆక్షేపనీయమని అన్నారు. అందరికీ సమాన హక్కులు, అవకాశాలు ఉండాలనేది కాంగ్రెస్ విధానం, ఆశయమాని పేర్కొన్నారు. ఒక మతానికో, ప్రాంతానికో ఆధిపత్యం ఇవ్వడం అసంభవం అని, ఇది ప్రజాస్వామ్య దేశమని వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం, బీజేపీ తీరును రాబోయే పార్లమెంట్ ఎన్నికల వేదికగా ప్రజల్లో ఎండగడుతారని స్పష్టం చేశారు. ఇండియా కూటమి 304 సీట్లతో అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయమని తెలిపారు. అధిష్టానం అవకాశమిస్తే సికింద్రాబాద్ నుంచి బరిలో ఉంటానని చెప్పారు.

బేషరతుగా మంత్రి క్షమాపణలు చెప్పాలి

● బీఆర్ఎస్ నాయకులు తుంగ బాలు



నవతెలంగాణ-ఓయూ

సీఎం రేవంత్ రెడ్డి ఎడమకాలి గోటికి కేసీఆర్ సరిపోడని మంత్రి కోమట"రెడ్డి వెంకటరెడ్డి చేసిన వ్యాఖ్యలు వెంటనే ఉపసంహరించుకొని ,తెలంగాణ యావత్తు ప్రజానీకానికి బహిరంగంగా బేషరతుగా క్షమాపణలు చెప్పాలని బీఆర్ఎస్ నాయకులు తుంగ బాలు డిమాండ్ చేశాడు. ఢిల్లీ మెడలు వంచి తెలంగాణ తెచ్చిన కేసీఆర్ కు ఢిల్లీ గల్లీల్లో పెద్దల కోసం పల్టీలు కొట్టే మీరా కేసీఆర్ గూర్చి మాట్లాడేదన్నారు. సహనం అంటే కేసీఆర్ అసహనం అంటే కోమటిరెడ్డి వెంకటరెడ్డి అని ప్రజలు గుర్తిస్తున్నారన్నారు. సీఎం పదవి కోసం వెంపర్లాడి అది దక్కక, రేవంత్ రెడ్డి చేతిలో కీలు బొమ్మగా మారిన కోమటిరెడ్డి వెంకటరెడ్డిని చూస్తే ప్రజలకు జాలి వేస్తుందన్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి కోసమే సీఎం రేవంత్‌రెడ్డి ఎడమ కాలిని ప్రసన్నం చేసుకుంటున్నారని చెప్పారు. కేసీఆర్‌పై అవాకులు చెవాకులు పేలితే రానున్న ఎన్నికల్లో ప్రజలు గట్టిగా బుద్ధి చెబుతారని హెచ్చరించారు. 2018లో నల్గొండలో నీకు, కొడంగల్‌లో రేవంత్ రెడ్డి కి జరిగిన పరాభవం పునరావృతం కాక తప్పదన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘోర పరాభవం ఎదురుకానుందని హెచ్చరించారు.

ఆరోగ్యకరమైన ఆహార ప్రోత్సహానికి

ఎన్ఐఎన్ న్యూట్రిఎయిడ్ యాప్

ఎలాంటి ఆహారాన్ని తీసుకోవాలి.. ఎంత మేరకు తీసుకోవాలి.. తీసుకునే ఆహారంలో ప్రకృతికి కలిగించే హాని పదార్థాలు, వాటి పరిణామాలు తెలుసుకునేందుకు నూతన యాప్ హైదరాబాద్‌లో 733 మందిపై పరిశోధనలు మైండ్, మూవ్, మ్యాప్ అంశాలతో ముందుకు..





నవతెలంగాణ-ఓయూ

మారుతున్న వాతావరణ పరిస్థితులు, దానికి అనుగుణంగా మారుతున్న ప్రజల జీవన విధానం, ఆహారపు అలవాట్లు వీటినన్నింటినీ దృష్టిలో పెట్టుకొని నూతనంగా వసున్న టెక్నాలజీని జోడించి ఎలాంటి ఆహారాన్ని తీసుకో వాలని, ఎంత మేరకు తీసుకోవాలని, ఇక ప్రధానంగా మనం తీసుకునే ఆహారం లో ప్రకృతికి కలిగించే హాని పదార్థాలు, వాటి పరిణామాలు ఎంత వరకు ఉంటాయో తెలుసుకునేందుకు మూడు సంవత్సరాలు శ్రమించి, నూతన యాప్ "న్యూట్రిఎయిడ్" ను రూపొందించారు.

ఎన్ఐఎన్, జర్మనీ, క్యాల్ వరి సంయుక్త ఆధ్వర్యంలో ఈ యాప్‌ను హైదరాబాద్ తార్నాక లో గల జాతీయ పోషక ఆహార సంస్థ (ఎన్ఐఐ), పోషక ఆహారం, ప్రజల ఆహారపు అలవాట్లు, తినే ఆహారం, పోషక విలువల ఇలా సుమారు 5,500 ఆహార పదార్థాల సమగ్రమైన సమాచారాన్ని అందజేశారు. ఇక చండీఘర్ కు చెందిన క్యాల్ వరి అనే స్టాఫ్ ఆఫ్ కంపెనీ వారు ఈ యాప్‌కు సాంకేతిక పరిజ్ఞానాన్ని సహాయాన్ని అందించారు. ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ న్యూట్రీషియన్ అనే జర్మనీకి చెందిన ఆగ్స్ బర్గ్ వర్సిటీ మానసిక శాస్త్రవేత్త.. తినే ఆహారం,ఎంచుకునే సమయం, సదరు వ్యక్తుల మానసిక పరిస్థితి, వారు ఏ వ్యక్తి తో కలసి ఎలాంటి ఆహారాన్ని ఎంపిక చేసుకుకుంటారో ఈ యాప్ నమోదు చేసుకుంటుంది.

3 ప్రధాన ఉద్దేశాలతో యాప్..

మైండ్, మూవ్ , మ్యాప్ అనే 3 ప్రధాన ఉద్దేశాలతో ఈ యాప్ రూపొందించారు.

మైండ్ :- తీసుకునే ఆహారంలో ఉన్న పోషకాలు, పర్యావరణం పై దాని ప్రభావం, ఎలాంటి వాతావరణం, ఎలాంటి సమయంలో ఎలాంటి ఆహారాన్ని ఎంచుకుంటారో సూచిస్తుంది.

మూవ్ :- ఎంత శ్రమ చేశారు, ఎన్ని అడుగులు వేస్తున్నారు.ఎంత మేరకు వాటర్ తీసుకుంటున్నారు, ఎంత మేరకు నిద్రపోతున్నారో లాంటి మీ మూమెంట్స్ గమనిస్తుంది.

మ్యాప్ :- మీ చుట్టుపక్కల ఎక్కడ ఎంత దూరంలో ఎలాంటి ఆహార పదార్థాలు అందుబాటులో ఉన్నాయి అవి హెూటల్స్, రెస్టారెంట్స్, షాప్స్, ఫుడ్ బజార్లు, ఆహార పదార్థాల రేట్లు,దాని క్వాలిటీ కి సంబంధించిన రేటింగ్స్, యాప్ సూచిస్తుంది.

హైదరాబాద్ లో 733 మందిపై పరిశోధనలు

హైదరాబాద్ నగరం లో ఈ ప్రాజెక్టు క్రింద పలువురు సైంటిస్టులతో పాటుగా పరిశోధన విద్యార్థులు 733 మందిపై ఈ యాప్‌ను ప్రయోగించి వారి ఆహారపు అలవాట్లు, యాప్ వాడకంతో ఏఏ పదార్థాల్లో ఎంత వరకు పోషక విలువలు కలిగి ఉన్నాయి, అవి ఎంత మేరకు శరీరానికి శక్తిని అందిస్తున్నాయో పరిశీలించారు.

5500 ఆహార పదార్థాల పూర్తి స్థాయిలో డేటా

ఇక ఈ న్యూట్రి ఎయిడ్ యాప్ లో 5500 ఆహార పదార్థాలపై పదార్థాల ఖచ్చితత్వం నిర్ధారించి పోషక ఆహార, పోషక విలులల సమాచారాన్ని పొందుపరిచారు. 5500 ఆహార పదార్థాల్లో 650 పచ్చి ఆహారపు పోషకాల గుర్తించి ఇండియన్ ఫుడ్ కాంపోజిటివ్ టేబుల్స్ (ఐఎఫ్‌సీటీ), తీసుకున్నారు. సుమారు 400 వండిన ఆహార పదార్థాలు, 12 శాతం ఫ్యాక్డ్ ఆహార పదార్థాలను చెందిన సమాచారాన్ని యాప్ లో పొందుపరిచారు. ఇక ఎం తింటున్నారు, ఎలా తింటున్నారు, తినే సమయంలో ఆహార ప్రియుల మానసిక పరిస్థితి పై ఎంత శరీర శ్రమ,ఎంత విశ్రాంతి తీసుకుంటారు, చుట్టుపక్కల ఉన్న ఆహార పదార్థాలు వాటి నాణ్యత సమస్త సమాచారాన్ని అందివ్వగలిగే యాప్ ఇది.తినే ఆహార పదార్థాలు స్కాన్ చేస్తే దాని పోషకాల విలువలు ఇట్టే చెప్పుతుంది.

ఏఐ ఆధారిత టూల్ తో ..

ఇక ఏఐ ఆధారిత ఫోటో రికగ్నిషన్ టూల్ తో తినే ఆహారం తింటే ఎన్ని కేలరీలు వస్తాయి చెప్పడం తో పాటుగా మనం భుజిస్తున్న ఆహారం ఫోటోను క్లిక్ చేస్తే తినాలా ? వద్దా? అని సూచిస్తుంది. యాప్ క్యాలరీల లెక్కింపు మాత్రమే కాక మైక్రో విటమిన్స్, మినరల్స్ ఎంత తీసుకుంటున్నారో, మనం తీసుకునే ఆహారంతో ప్రకృతి పై ఎంత మేరకు ప్రభావితం చేస్తుందో సూచిస్తుంది. 3 ఏండ్లుగా యాప్ ను అభివృద్ధి చేసి, పరీక్షించి పైలట్ ప్రాజెక్టు యాప్ విజయవంతం కావడంతో ఆశించిన స్థాయిలో స్పందన ఉండటంతో ఆవిష్కరించారు.

15న విడుదల చేసిన డైరెక్టర్

ఈ నెల 15న ఎన్ఐఎన్ కాన్ఫరెన్స్ హాల్లో ఎన్ఐఎన్ డైరెక్టర్ డా.ఆర్.హేమలతతో పాటుగా యాప్ కోసం పరిశోధనలు చేసిన ఎన్ఐఎన్ సైంటిస్టు - ఎఫ్, డా.గవరవరపు. సుబ్బారావు, జర్మనీ ఆగ్స్ బర్గ వర్సిటీ ప్రో. మార్కస్ కేక్, డా.డి.శ్రీస్వాన్ , లేనా హెన్నెస్, క్వాలరి వెల్‌నెస్, వినిత్ సింగ్ చేతుల మీదుగా విడుదల చేశారు. ఆరోగ్య కరమైన ప్రకృతి పరిరక్షణకు అందరు ఈ యాప్ ను వాని వాని సెల్ ఫోన్‌లలో డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. రానున్న రోజుల్లో యాప్‌ను మరింతగా అప్‌డేట్ చేస్తామన్నారు.



అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యంగా ప్రభుత్వం

● ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్



నవతెలంగాణ-బేగంపేట్

అభివద్ధి పనుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ విమర్శించారు. గురువారం ఆయన సనత్‌నగర్ బస్టాండ్ సమీపంలోని గ్రౌండ్ పరిసరాలలో పర్యటించి స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రౌండ్‌లో ఎలాంటి అభివద్ధి పనులు చేపట్టకుండా వదిలివేయడంతో రాత్రి వేళల్లో మద్యం ప్రియులకు అడ్డాగా మారిందని స్థానికులు ఎమ్మెల్యేకు తెలిపారు. అంతేకాకుండా వారాంతపు సంతలో భాగంగా గ్రౌండ్ లోపల కూడా దుకాణాలు ఏర్పాటు చేస్తున్నారని, దీంతో తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వివరించారు. స్పందించిన ఆయన గ్రౌండ్ ను అభివృద్ధి చేయడానికి, సమస్యల పరిష్కారం కోసం చేపట్టాల్సిన చర్యలపై ప్రతిపాదనలు సిద్ధం చేసి అందజేయాలని అధికారులను ఆదేశించారు. పూర్తిస్థాయిలో అభివద్ధి చేసి స్థానికులకు అందుబాటులోకి తీసుకొస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన 64 సంవత్సరాలలో జరగని అభివృద్ధిని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 10 సంవత్సరాలలో సనత్‌నగర్ నియోజకవర్గంలో చేసి చూపించామని గుర్తు చేశారు. ప్రజల సమస్యల పరిష్కారం, నియోజకవర్గ అభివద్ధి ధ్యేయంగా తాను నిరంతరం కృషి చేశానని తెలిపారు. ఎన్నికల ముందు తెలంగాణ ప్రభుత్వం అనేక అభివద్ధి పను లను మంజూరు చేసిందన్నారు. అయితే వాటిలో అనేక పనులు టెండర్ ప్రక్రియ పూర్తయినప్పటికీ పనులు చేపట్ట డంలో ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తుందని ధ్వజమెత్తారు. నెల రోజులపాటు వేచి చూస్తామని ఆ తర్వాత కార్యా చరణతో ప్రజక్షేత్రంలోకి వెళ్ళి ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొస్తామని చెప్పారు. ఎమ్మెల్యే వెంట సనత్ నగర్ కార్పొరేటర్ కొలను లక్ష్మి, ఈఈ ఇందిర, డీఈ మోహన్, వాటర్ వర్క్స్ జీఎం హరిశంకర్, ఎలెక్ట్రికల్ డీఈ అమర్నాద్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు కొలను బాల్ రెడ్డి, నాయకులు రాజేష్ నోమాన్, జమీర్ తదితరులు ఉన్నారు.

ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయొద్దు

● కార్పొరేటర్ సామల హేమ



నవతెలంగాణ-ఓయూ

ఎక్కడ పడితే అక్కడ, ఓపెన్ ప్రాంతంలో చెత్త వ్యర్థ పదార్థాలు వేయవద్దని సీతాఫల్ మండి కార్పొరేటర్ సామల హేమ అన్నారు. మేడిబావి దేడ్ లాక్ బిల్డింగ్ వద్ద చెత్త వేస్తున్నారని పదే పదే కార్పొరేటర్‌కు ఫిర్యాదులు రాగా స్పందించిన ఆమె హెల్త్ ఆఫీసర్ తో కలిసి పర్యటించారు. పారిశుధ్య కార్మికులతో వారు మాట్లాడుతూ ప్రతీ ఇంటికి వెళ్ళి చెత్త సేకరించాలన్నారు. ఎవరైనా ఇవ్వని వారు దురుసుగా ప్రవర్తించే వారు ఉంటే నోట్ చేసుకుని అధికారుల దృష్టికి లేదా కార్పొరేటర్ దష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రజలకు కూడా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. అవసరమైతే చెత్త వేసే ప్రాంతాల్లో కార్పొరేటర్ స్వంత నిధులతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ఓపెన్ ప్రాంతంలో చెత్త వేస్తున్న వారిని గుర్తించి ఫైన్ వేసి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ వెంకట రమణ, బీఆర్ఎస్ నాయకులు రాజ సుందర్ పాల్గొన్నారు.

'డబుల్' ఇండ్లు ఇప్పిస్తానంటూ మోసం.. బీఆర్ఎస్ నేతపై కేసు



బాధిత మహిళలు



నిందితుడు

నవతెలంగాణ- జూబ్లీహిల్స్

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇప్పిస్తానని మహిళలను మోసం చేసి డబ్బు వసూలు చేశాడని బీఆర్ఎస్ బోరబండ డివిజన్ నాయకుడు విజయ్ సింహపై ముగ్గురు మహిళలు బోరబండ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు అతనిపై కేసు నమోదైంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. రహమత్ నగర్ డివిజన్ కమలానగర్ బస్తీలో 210 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను రెండు బ్లాక్‌లుగా గత బీర్ఎస్ ప్రభుత్వం నిర్మాణం చేపట్టి పూర్తి చేసింది. అయితే 120 మందికి మాత్రమే ఇండ్లు కేటాయించి వారికి అందజేసింది. అయితే మిగిలి ఉన్న 90 ఇండ్లను అర్హులకు ఇప్పిస్తామని చెప్పి గతంలో మహిళల వద్ద డబ్బులు తీసుకున్న సంఘటనలు జరిగాయి. కొంతమంది మహిళలు బహిరంగంగా చెప్పు కోలేక, డబ్బులు తిరిగి వసూలు చేసుకోలేక మౌనంగా ఉండి పోయారు. అయితే బోరబండ డివిజన్‌లో ముగ్గురు మహిళలు బీఆర్ఎస్ నాయకుడు విజయ్ సింహ పై ఫిర్యాదు చేశారు. అతనికి సుమారు నాలుగున్నర లక్షల వరకు ఇచ్చామని, బంగారం అమ్మి ఇచ్చినట్టు ఆధారాలు చూపెడుతూ మీడియా ఎదుట బాధితులు విలపించారు. డబ్బులు తిరిగి అడిగినందుకు మహిళలను బెదిరిస్తున్నట్టు కూడా ఫిర్యాదులో పేర్కొన్నారు. కేసు నమోదు చేసుకున్న బోరబండ పోలీసులు దర్యాప్తు చేసి ఆధారాల సేకరించి, నిందితుడిపై కఠిన చర్యలు తీసుకుంటామని బాధిత మహిళలకు హామీనిచ్చారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వ నాయకులు కమలానగర్‌లో మిగిలి ఉన్న ఇండ్లను అర్హులకు కేటాయిస్తే మంచిదని, లేదంటే అనేకమంది మహిళలను మోసం చేసి డబ్బులు తీసుకొనుటకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఇతర మహిళలు మోసపోక ముందే మిగిలి ఉన్న ఇండ్లను వెంటనే అర్హులకు కేటాయించాలని స్థానికులు కోరుతున్నారు.

పరీక్షల సమయంలో కంటి సంరక్షణ తప్పనిసరి

● ఎల్వీ ప్రసాద్ డాక్టర్ దివ్య నటరాజన్



నవతెలంగాణ-బంజారాహిల్స్

వివిధ రకాల పరీక్షలతో పాటు ముఖ్యంగా 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ విద్యార్థులు పరీక్షల సమయంలో కంటి సంరక్షణపై దష్టి సారించడం తప్పనిసరని ఎల్‌వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ (హైదరాబాద్) కన్సల్టెంట్ ఆప్తాల్మాలజిస్ట్, చైల్డ్ సైట్ ఇనిస్టిట్యూట్ డాక్టర్ దివ్య నటరాజన్ తెలిపారు. గురువారం వారు మాట్లాడుతూ అకడమిక్ ఇయర్ ముగుస్తున్న తరుణంలో లక్షలాది మంది విద్యార్థులు తుది పరీక్షలకు సిద్ధమవుతున్నారని పేర్కొన్నారు. అధిక అంచనాలు, ఆందోళనల నడుమ ఎక్కువ గంటలు చదువుకునే కాలం ఇదన్నారు. పరీక్షల సమయంలో కండ్ల ఆరోగ్యం అత్యంత కీలకమన్నారు. దీనిపై అందరూ నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. డిజిటల్ లెర్నింగ్, స్క్రీన్ సమయం పెరుగుతుండటంతో విద్యార్థులు ఒత్తిడితో పాటు అలసట, అసౌకర్యానికి గురవుతున్నారన్నారు. కండ్లు పొడిబారడం, తలనొప్పి, దృష్టి మసకబారడం, పార్శ్వపు నొప్పి తదితర లక్షణాలు విద్యార్థులలోనూ, తల్లిదండ్రులలోనూ ఆందోళనకు కారణమవుతుందన్నారు. ఈ సమస్యలు ఒత్తిడిని మరింతగా పెంచుతుందన్నారు. కం టి ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వడానికి విద్యార్థులు, తల్లిదం డ్రులు, ఉపాధ్యాయులు, వైద్యులు కలిసి పనిచేయడం చాలా ముఖ్యమన్నారు.

కంటిపై పడే ఒత్తిడిని ఎదుర్కోవడానికి, స్టడీ అవర్స్ లో సామర్థ్యాన్ని పెంచడానికి, విద్యార్థులు ఆరోగ్యక రమైన అధ్యయనానికి కొన్ని పద్ధతులు అనుసరించాలన్నారు.

'1. అధ్యయన విరామానికి ముందు.. విద్యార్థులు నేత్ర వైద్యునిచే కంటి పరీక్ష చేయించుకోవడం మంచిది. ఇది గ్లాసెస్ ప్రిస్క్రి ప్షన్‌లో మార్పులకు సహాయపడుతుంది. సుదీర్ఘ అధ్యయన సెషన్‌లలో తలెత్తే కంటి సమస్యలను గుర్తిస్తుంది.

2. అధ్య యన సెషన్‌లలో క్రమం తప్పకుండా విరామం తీసు కోవడం చాలా అవసరం. 20-20-20 నియమానికి కట్టు బడి ఉండటం తప్పనిసరి. ప్రతీ 20 నిమిషాలకు 20 సెకన్ల పాటు 20 అడుగుల దూరంలో ఉన్నదాన్ని చూడటం, కంటి కండరాలను సడలించడం, దృష్టిని సమీపం నుంచి చాలా దూరం వరకు మార్చడంలో సహాయ పడుతుంది.

3. దురద, కంటి అలసటను నివారించడానికి విద్యార్థులను తరచుగా రెప్పవేయమని ప్రోత్సహించండి.

4. సరైన భంగిమ, పఠన దూరాన్ని నిర్వహించడం మెడ, వెన్ను సమస్యలను నివారించడంలో సహాయపడుతుంది. విద్యార్థులు మెడ, వీపుపై అధిక ఒత్తిడిని నివారించడానికి వెన్నుముక నిటారుగా ఉంచి కూర్చోవాలి.

5. కొన్ని సమయాల్లో ఇది అనివార్యమైనప్పటికీ, విద్యార్థులు వారి డిజిటల్ గాడ్జెట్‌ల వినియోగాన్ని పరిమితం చేయాలి. స్క్రీన్ ఉపయోగిస్తున్నప్పుడు.. పెద్ద స్క్రీన్‌లను ఎంచుకోండి. కాంతిని తగ్గించడానికి, సౌకర్యవంతమైన వీక్షణ కోసం వెలుతురును సర్దుబాటు చేయడానికి స్క్రీన్ ప్రొటెక్టర్‌లను ఉపయోగించండి.

6. ఎయిర్ కండిషనర్లు, కూలర్లు లేదా ఫ్యాన్‌ల ముందు కూర్చోవడం వల్ల కండ్లు పొడిబారతాయి. కంటిపై ఒత్తిడి, అసౌకర్యాన్ని తగ్గించడానికి విద్యార్థులు బాగా వెలుతురు ఉన్న, వెంటిలేషన్ గదులలో కూర్చోవాలి.

7. శారీరక శ్రమ, నిద్రకు ప్రాధాన్యత ఇవ్వండి: విద్యార్థులను ప్రతిరోజూ కనీసం ఒక గంట శారీరక శ్రమలో పాల్గొనేలా ప్రోత్సహించండి. విశ్రాంతి కోసం ఆరోగ్యకరమైన నిద్ర షెడ్యూల్ అవసరం.

8. మండే వేసవిలో విశ్రాంతి లేకపోవడం మైగ్రేన్‌ను తీవ్రతరం చేస్తుంది. విద్యార్థులు హైడ్రేటెడ్‌గా ఉండేలా చూసుకోండి. ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవాలి.

ఒత్తిడితో కూడిన పరీక్షా సమయాల్లో విద్యార్థులకు సహాయక వాతావరణాన్ని అందిద్దాం,నేత్ర సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వడంతో ఆరోగ్యకరమైన అలవాట్లను అవలంభించడం ద్వారా పరీక్షలను సులభంగా, సమర్థవంతంగా నావిగేట్ చేయడంలో సహాయపడుతుంది' అని సూచించారు.

ప్రభుత్వ కార్యాలయాలు కలెక్టరేట్‌లోకి తరలించాలి

● ఆయా శాఖాధిపతులు కార్యాలయాలను అందంగా తీర్చి దిద్దుకోవాలి
● పనికిరాని స్క్రాప్‌ను డిస్పోస్ చేయాలి
● ప్రతి కార్యాలయంలో పరిశుభ్రత పాటించాలి
● జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రభుత్వ శాఖల కార్యాలయాలను లక్డీకాపూల్‌లోని స్నేహ సిల్వర్ జూబ్లీ భవన్‌లోని కలెక్టరేట్‌లోకి తరలించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టరేట్ నిర్వహణపై వివిధ శాఖల జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టరేట్ నిర్వహణపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టరేట్‌లోని అన్ని విభాగాలు వారి వారి కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. జిల్లా అధికారులు ప్రతీరోజు వారి కార్యాలయ గదులు, ప్రాంగణాలను పరిశుభ్రమైన స్థితిలో ఉంచాలని, స్టిక్కర్లు, పోస్టర్లు తొలగించాలని, కార్యాలయ ఆవరణలో పరిశుభ్రంగా ఉండేలా అందంగా తీర్చిదిద్దాలన్నారు. పనికిరాని స్క్రాప్‌ను తొలగించాలని, వాహనాలు క్రమపద్ధతిలో ఉంచాలని , వాహనాల వద్ద ఉన్న చెత్తను తొలగించాలని కలెక్టరేట్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్‌లోని అన్ని కార్యాలయాలను సందర్శించి జిల్లా అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా అధికారులు సీపీఓ ఎస్.సురేందర్, వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ నాగలక్ష్మి, డీబీసీడీఓ జి. ఆశన్నా,డి ఎస్ ఓ ఆర్. కేశవులు, ఈడి ఎస్సీ కార్పొరేషన్ కె. రమేష్, డీడబ్ల్యూఓ నాగేశ్వర్ రావు టీఎస్‌సీ డబ్ల్యూ ఐడీసీ డిప్యూటీ ఈఈ నర్సింహా రావు, డీడీ ఎస్సి కార్పొరేషన్ పి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



వాయు కాలుష్యంపై అవగాహన కల్పిస్తున్న మహిళా అంబాసిడర్లు

దేశంలోని 254 నగరాల్లో అత్యంత కాలుష్య నగరంగా ఢిల్లీ మొదటి స్థానంలో ఉందని జనవరిలో సెంటర్ ఫర్ రీసెర్చ్ ఆన్ ఎనర్జీ అండ్ క్లీన్ ఎయిర్ విశ్లేషణ వెల్లడించింది. దేశ రాజధానిలో పెరుగుతున్న కాలుష్యం, దాని ఆరోగ్య ప్రమాదాలు ఎన్నో ఏండ్లుగా చర్చనీయాంశంగా మారాయి. ఇటువంటి పరిస్థితుల్లో కాలుష్యాన్ని అరికట్టడానికి చర్యలు తీసుకోవడమే కాకుండా నగరంలోని కొన్ని ప్రాంతాల్లోని ప్రజలకు అవగాహన పెంచడం కూడా చాలా ముఖ్యం. అటువంటి కృషే చేస్తున్నారు కొందరు మహిళలు. సంస్థలుగా ఏర్పడి వాతావరణ కాలుష్యంపై అవగాహన కల్పిస్తున్నారు. ఆ మహిళలు ఎవరో, ఎలాంటి కార్యక్రమాలు చేస్తున్నారో తెలుసుకుందాం...



మహిళా హౌసింగ్ ట్రస్ట్, గ్రాస్రూట్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ అనేవి ఢిల్లీ వాయు కాలుష్య సంక్షోభాన్ని ఎదుర్కోవడానికి పౌరులను సమీకరించే ఓ కమ్యూనిటీ ఉద్యమం. హెల్ప్ ఢిల్లీ బ్రీత్ ఆధ్వర్యంలో ఢిల్లీ మహిళలకు వారి కమ్యూనిటీలలో వాయు కాలుష్యంపై అవగాహన కల్పించడానికి అవసరమైన శిక్షణనిస్తున్నాయి. పోర్టబుల్ AQI (ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్) మానిటర్ సహాయంతో ఈ AQI అంబాసిడర్‌లు, ఢిల్లీలోని (సమస్యలు ఎక్కువ ఉండి శ్రద్ధ వహించాల్సిన ప్రాంతాలు) గోకుల్‌పురి, భలాస్వా, నందనాగ్రి, బక్కర్‌వాల్‌లో తమ అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. హెల్ప్ ఢిల్లీ బ్రీత్, మహిళా హౌసింగ్ ట్రస్ట్ ఇనిషియేటివ్ పబ్లిక్ ఆర్ట్ ఈవెంట్‌ల ద్వారా కత్‌పుల్లీ కాలనీ, గీతా నగర్, నెహ్రూ నగర్‌లోని స్థానిక వ్యక్తులతో కలిసి పని చేస్తున్నారు. ఢిల్లీ రాహ్‌గిరి డేస్ ఈవెంట్లు జరిగే సమయంలో ఈ హెల్ప్ ఢిల్లీ బ్రీత్ వాయు కాలుష్యం సమస్యపై ప్రజలకు అవగాహన కల్పిస్తుంది. కొన్ని రకాల ఆటలు, కథనాల ద్వారా కాలుష్యం వల్ల జరిగే ప్రయాదాలను తెలియజేస్తుంది. హెల్ప్ ఢిల్లీ బ్రీత్ కమ్యూనిటీ ఆధారిత సంస్థలు, సెంటర్ ఫర్ సోషల్ ఈక్విటీ అండ్ ఇన్‌క్లూజన్‌తో కలిసి 1.5 లక్షల మందికి చేరువయ్యే లక్ష్యంతో అవగాహన డ్రైవ్‌లు, డోర్-టు డోర్ ఇన్ఫర్మేషన్ క్యాంపెయిన్‌లను చేస్తోంది.

అవగాహన పెంచుకోవడం

సరోజ్ బెన్ బక్కర్‌వాలాకు చెందిన 39 ఏండ్ల గృహిణి AQI మానిటర్‌తో కలిసి పని చేస్తోంది. గాలి ఎంత కలుషితమైంది, కాలుష్యానికి కారణాలు, దానిని ఎలా నివారించవచ్చు అనే దాని గురించి ప్రజలతో మాట్లాడుతుంది. 'ఎక్కువ చెట్లను నాటమని, బొగ్గు, కలపను కాల్చవద్దనీ, దానికి బదులుగా హీటర్‌ని ఉపయోగించమని నేను ప్రజలకు చెప్తున్నాను. చెట్లను నాటటం వల్ల అవి మనకు ఆక్సిజన్ ఇస్తాయని చెప్తున్నాను. ఈ విధంగా వాయు కాలుష్యాన్ని తగ్గించుకుంటే మన పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని వాళ్ళకు అర్థమయ్యేలా చెబుతున్నాము' అని ఆమె చెబుతుంది.

కమ్యూనిటీ యాక్షన్ గ్రూప్

ఢిల్లో పరిధిలో పని చేస్తున్న 8-9 మంది మహిళా AQI అంబాసిడర్‌లలో సరోజ్ కూడా ఒకరు. ఈ మహిళలు పదిహేను రోజులకు ఒకసారి హెల్ప్ ఢిల్లీ బ్రీత్, మహిళా హౌసింగ్ ట్రస్ట్ ద్వారా నిర్వహించే సమావేశాలకు హాజరవుతారు. అక్కడ తమ ఆలోచనలను, చేయాల్సిన పనులను పంచుకుంటారు. 'సమావేశాలను నిర్వహిస్తూ నిరంతరం సమాచారాన్ని పంచుకునే కమ్యూనిటీ యాక్షన్ గ్రూప్ మాకు ఉంది. ఈ సమావేశాల కోసం నేను నా ప్రాంతంలోని ప్రజలను సమీకరిస్తాను. తద్వారా వారు నిపుణులు చెప్పే కాలుష్య ప్రభావాలను ప్రత్యక్షంగా అర్థం చేసుకుంటారు' అని సరోజ్ చెప్పారు. సరోజ్ బెన్‌తో పాటు సవ్దాకు చెందిన జరీనా బెన్ కూడా AQI అంబాసిడర్‌గా గత 12 ఏండ్లుగా మహిళా హౌసింగ్ ట్రస్ట్‌తో కలిసి పని చేస్తున్నారు. ఆమె అదే సంస్థ కింద పని చేస్తున్న దిశా మహిళా మండల్ గ్రూప్ హెడ్. 46 ఏండ్ల ఆమె కదమ్ అనే ఓ ఎన్‌జీఓతో కూడా కలిసి పని చేస్తుంది. సంస్థ కోసం సర్వేలు, ఫీల్డ్‌వర్క్ చేస్తుంటుంది. 'AQI వారు పొల్యూషన్ ప్రాజెక్ట్ మహిళా హౌసింగ్ ట్రస్ట్‌కు వచ్చి వాయు కాలుష్యంపై అవగాహన కల్పించేందుకు శిక్షణ తీసుకోవడానికి ఆసక్తి ఉన్నవారు దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. వెంటనే శిక్షణ పూర్తి చేసుకుని నా పని ప్రారంభించాను' అని జరీనా చెబుతున్నారు.



ప్రత్యామ్నాయ మార్గాలు

జరీనా ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం కాలుష్య స్థాయిలను తనిఖీ చేయడానికి AQI మానిటర్‌ను ఉపయోగిస్తుంది. 'నా ప్రాంతంలోని ప్రజలతో మాట్లాడతాను, అవగాహన కల్పించడానికి బ్లాక్ టు బ్లాక్‌కి వెళ్తాను. సమావేశాలు నిర్వహిస్తాను. కాబట్టి గాలి నాణ్యత ఎంత అధ్వాన్నంగా ఉందో వాళ్ళు తెలుసుకుంటున్నారు. చలికాలంలో సాధారణంగా చలి మంటలు వేసుకుంటారు. దాని వల్ల కూడా కాలుష్యం పెరుగుతుంది. వాటి బదులు రూం హీటర్లు వాడాల్సిందిగా చెప్పాను. ఇప్పుడు ఎక్కువ మంది అవే వాడుతున్నారు. అలాగే ఇంటి నుండి బయటకు వెళ్లేటప్పుడు మాస్కులు కచ్చితంగా పెట్టుకుంటున్నారు. అలాగే వేసవిలో కూడా కాలుష్యం ఉంటుంది. గాలిని ఫిల్టర్ చేయడానికి ఫ్యాన్‌పై ఫిల్టర్‌లను ఉపయోగించమని నేను ప్రజలను ప్రోత్సహిస్తున్నాను' అని ఆమె చెబుతున్నారు. కాలుష్యాన్ని తగ్గించడంలో సహాయపడే చిన్న మొక్కలు నాటడం, ఇంటి లోపల గాలిని శుద్ధి చేయడానికి ఉపయోగించే చిన్న బొగ్గు సంచుల గురించి కూడా ఆమె ప్రజలకు చెబుతుంది.



ప్రజలను హెచ్చరిస్తూ...

ఢిల్లీలోని జెజె కాలనీలోని సావ్దాలో నివసిస్తున్న ముంతాజ్ బెన్ రెండేండ్లుగా AQI అంబాసిడర్‌గా ఉన్నారు. ఆమె 12 ఏండ్లుగా మహిళా హౌసింగ్ ట్రస్ట్‌తో కలిసి ఉంది. ఆ సంస్థ కింద ఉన్నతి గ్రూప్‌కు అధిపతి. వాయు కాలుష్యంపై అవగాహన పెంపొందించడం, డేటా సేకరణ ప్రాముఖ్యత గురించి ఆమె వివరిస్తూ 'నా డ్యూటీ మానిటర్‌ను ఒక గంట, రోజుకు రెండుసార్లు ఒకే చోట ఉపయోగించడం. మేము రిజిస్టర్‌లో డేటాను గుర్తిస్తాం. శిక్షణ తర్వాత ప్రతి 10-15 నిమిషాలకు మొదటి వారంలో నాలుగు పాయింట్ల వద్ద AQI మానిటర్‌లను ఉంచాలని, ప్రతి పాయింట్‌లో ఎంత కాలుష్యం నమోదవుతుందో తనిఖీ చేసి దాని గురించి ప్రజలకు తెలియజేయాలని మాకు చెప్పారు' అని ఆమె తన టాస్క్‌కు సంబంధించిన సూక్ష్మ వివరాలను పంచుకుంటున్నారు. ముంతాజ్ తన ప్రాంతంలోని మహిళలకు ప్లాస్టిక్ లేదా రబ్బరును కాల్చవద్దని ప్రచారం చేస్తోంది. వీటిని కాల్చడం వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి హెచ్చరిస్తుంది.

పథకాల గురించి చెబుతూ...

హెల్ప్ ఢిల్లీ బ్రీత్, మహిళా హౌసింగ్ ట్రస్ట్ నిర్వహించిన శిక్షణా సెషన్‌లు వాయు కాలుష్యం, ఆరోగ్యంపై దాని ప్రభావాన్ని అర్థం చేసుకోవడానికి AQI అంబాసిడర్‌లకు సహాయం చేశాయి. 'ఇండోర్ ఎయిర్ క్వాలిటీ, వెంటిలేషన్, చుల్హా నుండి గ్యాస్‌కి మారడం వంటి విషయాల్లో అవగాహన కల్పించి వాయు కాలుష్యాన్ని తగ్గించడానికి మేము వారిని సన్నద్ధం చేస్తాము' అని హెల్ప్ ఢిల్లీ బ్రీత్‌తో క్యాంపెయిన్ మేనేజర్ గురుప్రియా సింగ్ చెప్పారు. మహిళా AQI అంబాసిడర్‌లకు లేబర్ కార్డ్, ఈశ్రమ్ కార్డ్, ఆయుష్మాన్ భారత్ కార్డ్, పిఎం సురక్షిత్ మాతృత్వ అభియాన్, సుమన్ యోజన వంటి ప్రభుత్వ సామాజిక, సంక్షేమ పథకాలు, భవనాలు, ఇతర నిర్మాణ కార్మికుల కింద ఉన్న పథకాలపై కూడా అవగాహన కల్పిస్తున్నారు. వీటన్నింటిపై అవగాహన పెంచుకున్న మహిళలు వాయు కాలుష్య నివారణకై తమవంతు కృషి చేస్తున్నారు.



మరో రెండు గ్యారంటీలకు ముహూర్తం ఖరారు!

(మొదటిపేజీ తరువాయి)

వారెవరైనా ఉంటే, సవరించుకునే అవకాశమివ్వాలని సీఎం సూచించారు. విద్యుత్ బిల్లు కలెక్షన్ సెంటర్లు, సర్వీస్ సెంటర్లన్నింటా ఈ సవరణ ప్రక్రియను చేపట్టాలని చెప్పారు. అందుకు సంబంధించి ప్రతి గ్రామంలోనూ ప్రజలందరికీ తెలిసేలా విద్యుత్ శాఖ ఫ్లెక్సీల ద్వారా తగిన ప్రచారం చేపట్టాలన్నారు. తప్పులను సవరించుకున్న అర్హులందరికీ తదుపరి నెల నుంచి ఈ పథకం వర్తింపజేయాలని చెప్పారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకోని వారుంటే ఎంపీడీవో, తహసీల్దార్ ఆఫీసుల్లో దరఖాస్తు చేసుకునే అవకాశం నిరంతరంగా కొనసాగించాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఆర్థిక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, సివిల్ సప్లయిస్ కమిషనర్ డీఎస్ చౌహన్, ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీ రిజ్వీ, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శేషాద్రి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఢిల్లీ సీట్ల పంపకం కొలిక్కి..!

(మొదటిపేజీ తరువాయి)

ఉన్న విషయం విదితమే. "పంజాబ్‌లో కాంగ్రెస్, ఆప్ ఎన్నికలలో విడివిడిగా పోటీ చేసేందుకు పరస్పరం అంగీకరించాయి. దీనిపై ఎలాంటి శతృత్వమూ లేదు" అని కేజ్రీవాల్ ఇటీవల అన్నారు.2014, 2019 లోక్‌సభ ఎన్నికలలో బీజేపీ ఢిల్లీలోని మొత్తం ఏడు లోక్‌సభ స్థానాలను గెలుచుకున్న విషయం తెలిసిందే. 2019 లోక్‌సభ ఎన్నికలలో ఆప్ ఓట్ల వాటా 18.1 శాతంగా ఉన్నది. ఆప్ మూడో స్థానాన్ని కైవసం చేసుకోగా, కాంగ్రెస్ 22.5 శాతం ఓట్లను సాధించి, ఏడు లోక్‌సభ స్థానాల్లో ఐదింటిలో రెండవ స్థానంలో నిలిచింది. బీజేపీకి 56.5 శాతం ఓట్లు వచ్చాయి. ఈ ఏడాది ఏప్రిల్-మేలో లోక్‌సభ ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నది.

'కేజ్రీ'వాల్‌ను వదలని ఈడీ..

లిక్కర్ స్కాం కేసుకు సంబంధించి ఢిల్లీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్‌ను ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) వదలడం లేదు. లిక్కర్ కుంభకోణం కేసులో కేజ్రీవాల్‌కు తాజాగా ఈడీ ఏడోసారి నోటీసులు జారీ చేసింది. ఈ నెల 26న విచారణకు రావాలని తాజా సమన్లలో పేర్కొంది. వివరాల ప్రకారం.. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసుకు సంబంధించి ఈడీ.. మరోసారి కేజ్రీవాల్‌కు నోటీసులు జారీ చేసింది. ఇందులో భాగంగా ఈ నెల 26వ తేదీన విచారణకు హాజరు కావాలని సూచించింది. కాగా, ఈ కేసులో ఈడీ నుంచి కేజ్రీవాల్‌కు సమన్లు జారీకావటం ఇది ఏడోసారి. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో కేజ్రీవాల్‌కు ఈడీ అధికారులు ఇప్పటికే ఆరు సార్లు సమన్లు జారీ చేసిన విషయం తెలిసిందే.

జాహ్నవి కుటుంబానికి న్యాయం చేయాలి :కేటీఆర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అమెరికాలో తెలుగు విద్యార్థిని జాహ్నవి కందులను తన వాహనంతో ఢీకొట్టి చంపిన అమెరికన్ పోలీస్‌పైన సరైన ఆధారాలు లేవంటూ అమెరికా కోర్టు విడుదల చేయడం పట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశంలో అమెరికా రాయబార కార్యాలయం వెంటనే జోక్యం చేసుకొని అక్కడి ప్రభుత్వ వర్గాలతో మాట్లాడి జాహ్నవి కుటుంబానికి న్యాయం జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. భారత విదేశాంగ శాఖ మంత్రి డాక్టర్ జయశంకర్ వెంటనే జోక్యం చేసుకొని, అమెరికా ప్రభుత్వంతో మాట్లాడి పక్షపాతం లేకుండా స్వతంత్రంగా విచారణ జరిగేలా ఒత్తిడి తీసుకురావాలని కోరారు. అనేక ఉన్నత లక్ష్యాలతో అమెరికా వెళ్లి ఈ ప్రమాదంలో చనిపోవడం అత్యంత విషాదకరమనీ, ఆమెకి జరగాల్సిన న్యాయం జరగకుండా కేసు తేలిపోవడం అంతకన్నా బాధాకరమని పేర్కొన్నారు. గతేడాది జనవరిలో సియాటెల్ నగరంలో కెవిన్ దేవ్ అనే పోలీసు అధికారి తన కారులో115 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తున్న సమయంలో కారు ఢీకొనడంతో జాహ్నవి మరణించింది. అయితే ఆ సంఘటన జరిగిన వెంటనే పోలీస్ అధికారి జరిగిన ప్రమాదం గురించి బాధపడకుండా, వర్ణ వివక్షతో మాట్లాడుతున్న వీడియో బయటకి వచ్చింది. దీంతో ఆ పోలీస్ అధికారి కావాలనే ఢీకొట్టి చంపారని పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టిన విషయం తెలిసిందే.

తాగునీటికే తొలి ప్రాధాన్యం



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

వేసవికాలంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. వర్షాభావంతో జలాశయాలు డెడ్‌స్టోరేజీకి చేరుకున్న నేపథ్యంలో తాగునీటి సరఫరాలో ఎదురయ్యే సమస్యలను ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన చర్యలపై డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సచివాలయంలో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి సాగు నీరు, పట్టణాభివృద్ధి, పురపాలక, పంచాయతీరాజ్, తాగునీటి సరఫరా శాఖల అధికారులతో సీఎం గురువారం సమీక్ష నిర్వహించారు. తొలుత రాష్ట్రంలో జలాశయాల్లో నీటి నిల్వలు, తాగునీటికి అవసరమైన నీటి పరిమాణంపై అధికారులు సీఎంకు గణాంకాలు వివరించారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పందిస్తూ నగరాలు, పట్టణాలు, పల్లెలు, తండాలు, గూడేలు, ఎస్సీ కాలనీలు అనే తేడా లేకుండా ప్రతినివాస ప్రాంతానికి తాగునీరు అందేలా సాగునీరు, పట్టణాభివృద్ధి, పురపాలక, పంచాయతీరాజ్, తాగునీటి సరఫరా శాఖల సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. తాగునీటి కోసమంటూ నాగార్జునసాగర్ నుంచి ఆంధ్రప్రదేశ్ తొమ్మిది టీఎంసీలకుపైగా నీరు తీసుకుపోతున్నదని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అంతపెద్ద మొత్తంలో తాగునీరు ఎక్కడ వినియోగిస్తున్నారనీ, సరైన గణాంకాలు తీసుకొని ఇతర అవసరాలకు నీరు తీసుకుపోకుండా చూడాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల నుంచి తాగునీటికి నీరు తీసుకోవాలంటే కృష్ణానది యాజమాన్య బోర్డుకు (కేఆర్ఎంబీ) లేఖ రాయాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. ఎంత నీరు అవసరమో సమగ్రంగా సమీక్షించి వెంటనే కేఆర్ఎంబీకి లేఖ రాయాలని ముఖ్యమంత్రి సూచించారు. గతంలో ఏప్రిల్ నెలాఖరు, మే నెల్లో వచ్చిన వర్షాలతో జూరాలకు నీరు రావడంతో ఇబ్బంది రాలేదనీ, లేకుంటే నారాయణపూర్ జలాశయం నీరు విడుదల కోరుతూ కర్నాటకను అభ్యర్థించాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. గతంలో ఎప్పుడైనా అలా తీసుకున్నారా అని ముఖ్యమంత్రి ప్రశ్నించగా మూడేండ్ల క్రితం తీసుకున్నామని తెలిపారు. అయితే దానిని చివరి అవకాశంగా తీసుకోవాలని సూచించారు. ముందుగా కేఆర్ఎంబీకి లేఖ రాయాలని ఆదేశించారు. నూతన పథకాలు వచ్చిన తర్వాత గతంలో ఉన్న అనేక నీటి వనరులను వదిలేశారనీ, ప్రస్తుతం వాటిని వినియోగంలోకి తెచ్చే అవకాశాన్ని పరిశీలించాలని సీఎం సూచించారు. ఈ సందర్భంగా కాగ్నా నదిని సీఎం ప్రస్తావించారు. కాగ్నా నుంచి తాండూర్, కొడంగల్ నియోజకవర్గాలకు నీరు వినియోగించుకునే అవకాశం ఉందనీ, మిషన్ భగీరథ వచ్చిన తర్వాత దానిని వదిలేశారన్నారు. ఈ తరహా నీటివనరులు రాష్ట్రంలోని మిగతా ప్రాంతాల్లోనూ ఉంటాయని వాటిని వినియోగించుకోవాలన్నారు. అలాగే అవసరమైన చోట తాగునీటి బోర్లు, బావులు, మోటార్లకు మరమ్మతులు చేయించాలన్నారు. వీటికోసం ఎమ్మెల్యేలకు కేటాయించిన ఏసీడీపీ నిధుల నుంచి రూ.కోటి, అవసరమైతే అంతకన్నా ఎక్కువగా వినియోగించుకోవాలని సూచించారు. తాను ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించినప్పుడు అనేక గ్రామాల్లో తాగునీటి సరఫరా లేదనీ, మిషన్ భగీరథ ద్వారా 99 శాతం ఇండ్లకు నీళ్లు ఇచ్చామని గత ప్రభుత్వం కేంద్రానికి తప్పుడు నివేదికలు ఇచ్చినందునే జల్ జీవన్‌మిషన్ కింద రాష్ట్రానికి నిధులు రావడం లేదని ముఖ్యమంత్రి అన్నారు. గొప్పలకు పోయి తప్పుడు నివేదికలు ఇవ్వొద్దనీ, క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవ నివేదికలు కేంద్రానికి పంపించాలని ఆయన అధికారులను ఆదేశించారు. జులై నెలాఖరు వరకూ ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా చూసేందుకు ఆయా జిల్లాల్లో ఉన్న నీటివనరులు, అవసరమైన తాగునీటి పరిమాణం, సమస్యలు అధిగమించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్లతో రెండు రోజుల్లో సమీక్ష నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ముఖ్యమంత్రి ఆదేశించారు.

ఈ సందర్భంగా ఆర్‌డబ్ల్యూఎస్ పరిధిలో సిబ్బందికి వేతనాలు ఇవ్వడం లేదనే వార్తలు వస్తున్నాయని అన్నారు. గత రెండేండ్లుగా జీతాలు ఇవ్వడం లేదని అధికారులు తెలిపారు. వేతన బకాయిలపై ఆరా తీసిన ముఖ్యమంత్రి క్షేత్రస్థాయి సిబ్బందికి జీతాలు అందేలా ఆర్థిక శాఖ నుంచి నిధులు విడుదల చేయాలని ఆదేశించారు. తాము నిధులు విడుదల చేస్తామని వాటిని బడాబాబులకు ఇవ్వకుండా క్షేత్ర స్థాయి సిబ్బందికి అందేలా చూడాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు సూచించారు.

జీహెచ్ఎంసీ పరిధిలోనూ....

గ్రేటర్ హైదరాబాద్ నగర పాలకసంస్థ పరిధిలోనూ తాగునీటికి ఎటువంటి సమస్యా లేకుండా చూడాలని అధికారులను సీఎం ఆదేశించారు. పెద్దగా ఇబ్బందులు లేవనీ, ఏదైనా కొరత ఏర్పడితే ఎల్లంపల్లి, నాగార్జునసాగర్ నుంచి కొంతమేర తెప్పించుకునే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. నగరంలోని నీటి అవసరాలపై సూక్ష్మస్థాయి (మైక్రోలెవల్)లో సమీక్షించి తగిన ప్రణాళిక రూపొందించుకోవాలని సీఎం సూచించారు. నగరంలో కొన్ని ప్రాంతాల్లో ట్యాంకర్ల రాకపోకలకు పోలీసుల నుంచి కొంత ఇబ్బంది ఉందని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వేసవి పూర్తయ్యే వరకు తాగు నీటి ట్యాంకర్ల రాకపోకల విషయంలో పోలీసుల నుంచి ఇబ్బంది లేకుండా చూడాలని పోలీసు ఉన్నతాధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.

ఆస్పత్రుల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

- మెరుగ్గా వైద్య సేవలందించేందుకు టెక్నికల్ కమిటీ :మంత్రి దామోదర రాజనర్సింహ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో కొత్త ఆస్పత్రుల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశించారు. గురువారం హైదరాబాద్‌లో డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ సచివాలయంలో కొత్తగా నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల నిర్మాణ పనుల పురోగతిపై ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. వాటి నిర్మాణం తొందరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని సూచించారు. వివిధ జిల్లాల నుంచి వైద్యం కోసం హైదరాబాద్‌కు వచ్చే రోగులకు మెరుగ్గా సేవలందించేందుకు వీలుగా టెక్నికల్ కమిటీని ఏర్పాటు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఆ కమిటీ సూచనల మేరకు ఆస్పత్రుల్లో స్పెషాలిటీ సేవలు, వివిధ రకాల చికిత్సలు అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వరంగల్‌లో 2,100 బెడ్ల సామర్థ్యంతో నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రితో పాటు హైదరాబాద్‌లోని అల్వాల్ నిర్మిస్తున్న 1,200 పడకల టిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి, ఎల్బీనగర్, సనత్‌నగర్‌లలో వెయ్యి పడకల చొప్పున నిర్మిస్తున్న టిమ్స్ ఆస్పత్రులు, ఎర్రమంజిల్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో 2 వేల పడకల సామర్థ్యంతో విస్తరణ పనులను ఆయన ఈ సందర్భంగా సమీక్షించారు. ఈ సమావేశంలో వైద్యారోగ్యశాఖ కార్యదర్శి క్రిస్టినా చొంగ్తూ, రాష్ట్ర వైద్యవిద్య సంచాలకురాలు డాక్టర్ వాణి, రోడ్లు, భవనాలశాఖ ఈఎన్సీ గణపతి రెడ్డి, కన్సల్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

వనం వీడి జనంలోకి

(మొదటిపేజీ తరువాయి)

బందోబస్తు నడుమ బయలుదేరారు. చిలుకలగుట్ట కింద ఆదివాసీ యువతీయువకులు గిరిజన వాయిద్యాలైన డోలు వాయిస్తూ, కొమ్ము వూదుతూ వాటికనుగుణంగా నృత్య ప్రదర్శన చేశారు. సమ్మక్క గుట్టపై నుంచి కిందకు తీసుకొచ్చే దృశ్యాన్ని తిలకించడానికి పెద్ద ఎత్తున తరలివచ్చారు. కాగా, రాత్రి సమ్మక్కను ప్రధాన వడ్డె కొక్కెర క్రిష్ణయ్య, సిద్దబోయిన మునేందర్, చందా బాబురావు, సిద్దబోయిన మహేష్, సిద్దబోయిన లక్ష్మణ్ తదితర వడ్డెలు గద్దెలపై ప్రతిష్ఠించారు. అనంతరం మంత్రి సీతక్క, కలెక్టర్ ఇలా త్రిపాఠి, అడిషనల్ కలెక్టర్లు శ్రీజ తదితరులు పూజలు నిర్వహించారు.

రేపు వన ప్రవేశం

మేడారం మహాజాతరలో చివరి ఘట్టం వనప్రవేశం శనివారం జరుగనుంది. శనివారం సాయంత్రం 5.00 గంటల ప్రాంతంలో వడ్డెలు సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజును తీసుకుని వెళ్లడమే మహాజాతరలో చివరి అంకం. వనప్రవేశంతో జాతర ముగిసిపోతుంది.

అరెస్టులు, అక్రమ కేసులు ఉద్యమాలను ఆపలేవు

(మొదటిపేజీ తరువాయి)

చేసిన నాయకులు, పేదలపై అక్రమంగా కేసులు పెట్టి 38రోజులుగా జైల్లో నిర్బంధించారన్నారు. రాష్ట్ర ప్రభుత్వ బెదిరింపులకు భయపడకుండా జైలు జీవితం గడిపి విడుదలైన లెల్లల బాలకృష్ణ, తిరుపతి నాయక్, రజియా సుల్తానాను వారు అభినందించారు. ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులను వదిలేసి, పేదలకు ఇంటి జాగాలు ఇవ్వాలని పోరాటం చేస్తున్న వారిని ప్రభుత్వం నిర్బంధించడం హేయమైన చర్య అని అన్నారు. కొంతమంది స్థానిక ప్రజా ప్రతినిధులు కక్షపూరితంగా ప్రజా ఉద్యమాలను అణిచివేయాలని, ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలనే కుట్రతో పేదలపై అక్రమ కేసులు పెడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పేదలపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని, అర్హులైన పేదలందరికీ భూములు పంచి ఇండ్ల స్థలాలు, ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు పుప్పాల శ్రీకాంత్, గోరెంకల నర్సింహ, కరీంనగర్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వర్ణ వెంకటరెడ్డి, గిట్ల ముకుందరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు డి.నరేష్ పటేల్, నాయకులు లెల్లల భవాని, కొప్పు పద్మ జి.రమేష్, చంద్రయ్య, వెంకటచారి, రఫిక్, వినోద్, గజ్జల శ్రీకాంత్, నవీన్, గణేష్‌తో పాటు ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

భూమిలేని పేదలుండరాదు :కేరళ ప్రభుత్వం

- అదే మా లక్ష్యమన్న మంత్రి రాజీవ్
- కోచి జిల్లాలో 830 పట్టాల పంపిణీ

కోచి : భూమిలేని పేదలంటూ కేరళలో ఎవరూ వుండకూడదన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని కేరళ పరిశ్రమలు, న్యాయ శాఖ మంత్రి పి.రాజీవ్ చెప్పారు. ఎలార్ మున్సిపల్ టౌన్ హాల్‌లో జరిగిన జిల్లా పట్టాల పంపిణీ మేళా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రెండున్నరేళ్ళ కాలంలో లక్షన్నర పట్టాలను పంపిణీ చేయగలిగామని, ఇది గర్వించదగ్గ విషయమని అన్నారు. కేరళ ఈ విషయంలో కొత్త చరిత్ర సృష్టించిందన్నారు. ఈ బృహత్తర లక్ష్య సాధన వెనుక గల అధికారులందరికీ అభినందనలు తెలియచేశారు. తమకంటూ ఎంతో కొంత భూమి వుండాలనేది ప్రతి ఒక్కరి కలగా వుంటుందని, ఈనాడు 830 కుటుంబాలకు ఆ కల సాకారమైందన్నారు. జిల్లాలో 830 పట్టాలను పంపిణీ చేశారు. వీటిల్లో 600 ఎల్‌టి పట్టాలు, 75 దేవస్థానం భూముల పట్టాలు వున్నాయి. 1964 భూపతివ్ యాక్ట్ కింద పంచాయితీ ఏరియాలో 63 కుటుంబాలకు పట్టాలు ఇచ్చారు. 1995 చట్టం కింద మున్సిపల్ కార్పొరేషన్ పరిధుల్లో 21 కుటుంబాలకు పట్టాలు ఇచ్చారు. అటవీ హక్కుల చట్టం కింద 67 కుటుంబాలకు పట్టాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ, ఎంఎల్ఎలు సహా పలువురు అధికారులు పాల్గొన్నారు.

క్రికెట్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2024 షెడ్యూల్ వచ్చేసింది. ఈ ఏడాది సార్వత్రిక ఎన్నికల కారణంగా తొలి 21 మ్యాచుల షెడ్యూల్‌ను ప్రాథమికంగా ప్రకటించారు. ఎన్నికల షెడ్యూల్ అనంతరం పూర్తి మ్యాచుల షెడ్యూల్ విడుదల చేయనున్నారు. మార్చి 22న సీజన్ ఆరంభ మ్యాచ్‌లో డిఫెండింగ్ చాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్‌తో రాయల్ చాలెంజర్స్ బెంగళూర్ తలపడనుంది.

షెడ్యూల్ వచ్చేసింది

- మార్చి 22 నుంచి ఐపీఎల్ 17
- ఆరంభ మ్యాచ్‌లో చెన్నై, బెంగళూర్ ఢీ
- తొలి 21 మ్యాచుల షెడ్యూల్ విడుదల



నవతెలంగాణ-ముంబయి : ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 17 షెడ్యూల్ విడుదలైంది. 2024 సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఊహించినట్టుగానే ఐపీఎల్ షెడ్యూల్ పాక్షికంగానే ప్రకటించారు. మార్చి 22న ఐపీఎల్ షురూ కానుండగా.. తొలి 17 రోజులకు మాత్రమే షెడ్యూల్ విడుదల చేశారు. తొలి దశలో 17 రోజుల్లో 21 మ్యాచులు జరుగనున్నాయి. మార్చి ఆరంభంలో సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. ఎన్నికల షెడ్యూల్ అనంతరం ఐపీఎల్ మిగతా మ్యాచులకు షెడ్యూల్‌ను సిద్ధం చేయనున్నారు. మార్చి 22న జరిగే ఆరంభ మ్యాచ్‌లో డిఫెండింగ్ చాంపియన్ చెన్నై సూపర్‌కింగ్స్‌తో రాయల్ చాలెంజర్స్ బెంగళూర్ తలపడనుంది. ఇక తొలి దశ షెడ్యూల్‌లో హైదరాబాద్ రెండు మ్యాచులకు ఆతిథ్యం ఇవ్వనుండగా.. విశాఖపట్నం సైతం రెండు మ్యాచులకు వేదిక కానుంది. దీంతో ఐపీఎల్ 2024 ఆరంభంలో తెలుగు అభిమానులకు రెట్టింపు వినోదం ఖాయం.

ధోని వస్తున్నాడు : ఏడాది విరామం అనంతరం ఎం.ఎస్ ధోని మళ్లీ మైదానంలో అడుగు పెట్టనున్నాడు. గత సీజన్ టైటిల్ నెగ్గిన అనంతరం మోకాలి శస్త్రచికిత్సకు వెళ్లిన మహి.. మరో పది రోజుల్లో చెన్నై సూపర్‌కింగ్స్ శిబిరంలో చేరనున్నాడు. గత రెండు రెండు సీజన్లు గుజరాత్ టైటాన్స్‌కు కెప్టెన్సీ వహించిన హార్దిక్ పాండ్య.. తాజా సీజన్‌లో ముంబయి ఇండియన్స్ సారథిగా తొలి మ్యాచ్‌లో టైటాన్స్‌తో తలపడనున్నాడు. 2022 డిసెంబర్‌లో రోడ్డు ప్రమాదంలో గాయపడి కోలుకుంటున్న రిషబ్ పంత్ సైతం ఈ సీజన్లో పునరాగమనం చేయనున్నాడు. ఇక తొలి దశ షెడ్యూల్‌లో ఢిల్లీ క్యాపిటల్స్, గుజరాత్ టైటాన్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూర్ ఏకంగా ఐదేసి మ్యాచులు ఆడనుండగా.. కోల్‌కత నైట్‌రైడర్స్ మూడు మ్యాచులే ఆడనుంది. సన్‌రైజర్స్ హైదరాబాద్, చెన్నై సూపర్‌కింగ్స్, పంజాబ్ కింగ్స్, లక్నో సూపర్ జెయింట్స్, ముంబయి ఇండియన్స్, రాజస్థాన్ రాయల్స్‌లు నాలుగేసి మ్యాచులు ఆడనున్నాయి .

సమయంలో మార్పు లేదు :

ఐపీఎల్ మ్యాచ్ సమయంపై ఎన్నో ఫిర్యాదులు, విమర్శలు ఉన్నాయి. అర్థరాత్రి వరకు మ్యాచులు సాగటం ప్రసారదారు వీక్షణలపై ప్రభావం చూపుతుంది. గతంలో రాత్రి 8 గంటలకు మ్యాచ్ ఆరంభం కాగా.. ఆ సమయాన్ని 30 నిమిషాల సడలించారు. ప్రస్తుతం సాయంత్రం మ్యాచులు 7.30 ఆరంభం కానుండగా.. మధ్యాహ్నం మ్యాచులు 3.30 గంటలకు మొదలు కానున్నాయి. భారత్‌లో అంతర్జాతీయ టీ20 మ్యాచులు సాయంత్రం 6.30 గంటలకు ఆరంభం అవుతున్నాయి. అదే సమయానికి ఐపీఎల్ మ్యాచులను సైతం నిర్వహించాలనే వినతులు బోర్డు దృష్టికి వచ్చినా.. సమయంలో ఎటువంటి మార్పులు చేయలేదు. సీజన్ ఆరంభ మ్యాచ్ మాత్రం రాత్రి 8 గంటలకు మొదలవనుంది. ఆరంభ వేడుకలు, నృత్య ప్రదర్శనలు వంటివి దృష్టిలో ఉంచుకుని ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ ఈ నిర్ణయం తీసుకుంది. తొలి 21 మ్యాచుల్లో నాలుగు మధ్యాహ్నం జరుగుతాయి. వారాంతాల్లో డబుల్ హెడర్ షెడ్యూల్ చేశారు.

ఉప్పల్‌లో మెగా మ్యాచులు : హైదరాబాద్ ఉప్పల్ స్టేడియం ఈ సీజన్ ఆరంభంలోనే రెండు మెగా మ్యాచులకు ఆతిథ్యం ఇవ్వనుంది. సన్‌రైజర్స్ హైదరాబాద్ తొలి 17 రోజుల షెడ్యూల్‌లో నాలుగు మ్యాచులు ఆడనుండగా.. అందులో రెండు మ్యాచులు సొంతగడ్డపై ఉన్నాయి. మార్చి 27న ముంబయి ఇండియన్స్‌తో, ఏప్రిల్ 5న చెన్నై సూపర్‌కింగ్స్‌తో సన్‌రైజర్స్ హైదరాబాద్ తలపడనుంది. ఇక సీజన్‌లో తమ తొలి మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్.. కోల్‌కత నైట్‌రైడర్స్‌తో ఆడనుంది. మార్చి 23న ఈ మ్యాచ్‌కు కోల్‌కత ఈడెన్‌గార్డెన్ వేదిక కానుంది. మార్చి 31న మరో మ్యాచ్‌లో అహ్మదాబాద్ వేదికగా గుజరాత్ టైటాన్స్‌తో సన్‌రైజర్స్ ఢీకొట్టనుంది. లీగ్ దశలో 14 మ్యాచుల్లో సన్‌రైజర్స్ తొలి విడత షెడ్యూల్‌లో నాలుగు మ్యాచులు ఆడనుంది.



విశాఖకు ఐపీఎల్ బొనంజా: ఈ ఏడాది ఐపీఎల్ షెడ్యూల్‌లో అనూహ్యంగా విశాఖపట్నం చోటు దక్కించుకుంది. ఢిల్లీ క్యాపిటల్స్ విశాఖలో సొంత గడ్డ మ్యాచులు ఆడనుంది.

ఢిల్లీ అరుణ్ జైట్లీ స్టేడియం మహిళల ప్రీమియర్ లీగ్‌కు ఆతిథ్యం ఇస్తోంది. దీంతో ఐపీఎల్ మ్యాచులకు పిచ్‌లు సిద్ధం చేయటం కష్టతరమని ఢిల్లీ అండ్ డిస్ట్రిక్ట్స్ క్రికెట్ సంఘం (డిడిసిఎ) బీసీసీఐకి తెలిపింది. దీంతో జీఎంఆర్ యాజమాన్యంలోని ఢిల్లీ క్యాపిటల్స్ వైజాగ్‌ను సొంత మైదానంగా ఎంచుకుంది. మార్చి 31న ఢిల్లీ క్యాపిటల్స్, చెన్నై సూపర్‌కింగ్స్.. ఏప్రిల్ 3న ఢిల్లీ క్యాపిటల్స్, కోల్‌కత నైట్‌రైడర్స్ మ్యాచులు వైజాగ్‌లో జరుగనున్నాయి.

సిరీస్ పట్టేస్తారా?

తొలి టెస్టు నుంచి విరాట్ కోహ్లి లేదు. బ్యాటింగ్ లైనప్ బలహీనంగా కనిపించినా.. భారత్ నెట్టుకొచ్చింది. ఇప్పుడు రాంచి టెస్టుకు జశ్‌ప్రీత్ బుమ్రా దూరం. బ్యాట్‌తో, బంతితో అత్యుత్తమ ఆటగాళ్ల సేవలు లేకుండా సిరీస్‌ను ఇక్కడే సొంతం చేసుకోవాలని టీమ్ ఇండియా సిద్ధమవుతోంది. బజ్‌బాల్ మేనియాలో ఇప్పటివరకు సిరీస్ ఓటమి ఎరుగని ఇంగ్లాండ్.. రాంచిలో లెక్క సరి చేయాలనే ఆలోచనలో ఉంది. స్పిన్ స్వర్గధామ పిచ్‌పై భారత్, ఇంగ్లాండ్ నాల్గో టెస్టు సమరం నేటి నుంచి ఆరంభం.

ఉదయం 9.30 నుంచి స్పోర్ట్స్18లో...

- 3-1 ఆధిక్యంపై భారత్ గురి
- సిరీస్ సమంపై ఇంగ్లాండ్ ఆశలు
- నేటి నుంచి నాలుగో టెస్టు పోరు



నవతెలంగాణ-రాంచి : భారత్, ఇంగ్లాండ్ టెస్టు సిరీస్ ఆసక్తికర దశకు చేరుకుంది. తొలి టెస్టు ఓటమి నుంచి పుంజుకున్న భారత్ వరుసగా రెండు టెస్టుల్లో ఘన విజయాలు సాధించింది. ఇప్పుడు రాంచిలో హ్యాట్రిక్ విజయంపై కన్నేసింది. బజ్‌బాల్ మంత్ర నమ్ముకున్న ఇంగ్లాండ్ ఏ దశలోనూ ఓటమిని అంగీకరించదు. 3-1తో సిరీస్‌పై భారత్ కన్నేయగా.. 2-2తో లెక్క సమం చేయాలని ఇంగ్లాండ్ సిద్ధమవుతోంది. విరాట్ కోహ్లి, జశ్‌ప్రీత్ బుమ్రా లోటును ఇంగ్లాండ్ సద్వినియోగం చేసుకోవాలని భావిస్తుంది. ఓటమి నైరాశ్యం దరిచేరని ఇంగ్లాండ్ రాంచిలో గట్టి పోటీ ఇవ్వాలని చూస్తుంది. రాంచిలోనే భారత్‌కు సిరీస్ దక్కుతుందా? ధర్మశాల వరకు ఇంగ్లాండ్ సిరీస్‌ను తీసుకెళ్లగలదా? ఆసక్తికరం.

అతడికి ఎదురేది?! : భారత యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ సిరీస్‌లో పరుగుల వరద పారిస్తున్నాడు. మూడు టెస్టుల్లో 109 సగటుతో 545 పరుగులు చేశాడు. మరో బ్యాటర్ యశస్వి గణాంకాలకు చేరువలో లేడు. రెండు ద్వి శతకాలు బాదినా.. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కలేదనే విమర్శ వినిస్తుంది. 81 స్ట్రయిక్‌రేట్‌తో దండయాత్ర చేస్తున్న యశస్వి.. ఇప్పటికే 22 సిక్సర్లతో టెస్టు క్రికెట్ చరిత్రలో సరికొత్త రికార్డు నెలకొల్పాడు. గత టెస్టుల మాదిరిగానే రాంచిలోనూ భారత బ్యాటింగ్ బలంగా ఏమీ కనిపించటం లేదు. కానీ యశస్వి జైస్వాల్‌కు శుభ్‌మన్ గిల్, రోహిత్ శర్మ సహా సర్ఫరాజ్ జత కలవటంతో బ్యాటింగ్ లైనప్ కుదుటపడింది. అరంగ్రేట ఆటగాళ్లు ధ్రువ్ జురెల్, సర్ఫరాజ్ ఖాన్ మెప్పించారు. రాంచిలో భారత్‌ను ఎదురించేందుకు ఇంగ్లాండ్ ముందుగా యశస్వి జైస్వాల్‌ను ఎలా ఆపాలో తెలుసుకోవాలి. జశ్‌ప్రీత్ బుమ్రా లేని వేళ ముకేశ్ కుమార్ తోడుగా మహ్మద్ సిరాజ్ పేస్ బాధ్యతలు పంచుకోనున్నాడు. రవీంద్ర జడేజా, రవిచంద్రన్ అశ్విన్, కుల్దీప్ యాదవ్‌లు స్పిన్ మాయ చేసేందుకు సిద్ధంగా ఉన్నారు.



ఆ ఇద్దరు మెరిస్తే..! : ఇంగ్లాండ్ బజ్‌బాల్ మంత్ర భారత్‌లో కాసింత పని చేసింది. కానీ ఆ జట్టు ఎక్స్ ఫ్యాక్టర్ బ్యాటర్ జానీ బెయిర్ స్టో, ప్రధాన బ్యాటర్ జో రూట్ అంచనాలను అందుకోలేదు. బెన్ డకెట్, ఒలీ పోప్, బెన్ స్టోక్స్ నిలకడగా రాణించినా.. మిడిల్ ఆర్డర్ పూర్తిగా విఫలమైంది. జో రూట్ మూడు టెస్టుల్లో 77 పరుగులే చేయగా.. జానీ బెయిర్‌స్టో 102 పరుగులు సాధించాడు. వికెట్ కీపింగ్ బాధ్యతలు బెన్ ఫోక్స్ చూసుకుంటున్నా.. జానీ బెయిర్‌స్టో పరుగుల వేటలో దారుణంగా విఫలమయ్యాడు. జో రూట్, జానీ బెయిర్‌స్టోపై జట్టు మేనేజ్‌మెంట్ అపార నమ్మకం ఉంది. ఇప్పుడు కెప్టెన్, కోచ్ నమ్మకాన్ని నిలబెట్టే అవకాశం జో రూట్, జానీ బెయిర్‌స్టోల ముందుంది. రాంచిలో ఈ ఇద్దరు రాణిస్తే ఇంగ్లాండ్ మంచి పోటీ ఇవ్వడానికి ఆస్కారం ఉంటుంది. జాక్ క్రాలీ, బెన్ డకెట్ దూకుడుకు భారత బౌలర్లు అడ్డుకట్ట వేయాల్సి ఉంది. లేదంటే, ఈ ఓపెనర్లు వేగంగా మ్యాచ్‌ను లాగేసుకుంటారు. పేసర్ మార్క్‌వుడ్ స్థానంలో ఒలీ రాబిన్సన్, స్పిన్నర్ రెహాన్ అహ్మద్ స్థానంలో షోయబ్ బషీర్ ఇంగ్లాండ్ తుది జట్టులోకి వచ్చారు.

పిచ్, వాతావరణం : తొలి మూడు టెస్టుల కంటే మెరుగైన స్పిన్ వికెట్ రాంచిలో సిద్ధమైంది. రెండో రోజు నుంచే ఇక్కడ స్పిన్ ప్రభావం ఆశించవచ్చు. పిచ్‌కు ఓ వైపు ఎక్కువ పగుళ్లు కనిపిస్తున్నాయి. బ్యాటర్లకు ఇక్కడ టర్న్‌ను ఎదుర్కోవటం సవాల్‌గా నిలువనుంది. టాస్ నెగ్గిన జట్టు తొలుత బ్యాటింగ్ ఎంచుకునే అవకాశం ఉంది. టెస్టు మ్యాచ్‌లో మూడు, ఐదో రోజు వర్షం సూచనలు ఉన్నాయి.

తుది జట్లు (అంచనా) :

భారత్ : రోహిత్ శర్మ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్, రజత్ పటీదార్, సర్ఫరాజ్ ఖాన్, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), రవీంద్ర జడేజా, రవిచంద్రన్ అశ్విన్, కుల్దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్, ముకేశ్ కుమార్.

ఇంగ్లాండ్ : జాక్ క్రాలీ, బెన్ డకెట్, ఒలీ పోప్, జో రూట్, జానీ బెయిర్‌స్టో, బెన్ స్టోక్స్ (కెప్టెన్), బెన్ ఫోక్స్ (వికెట్ కీపర్), టామ్ హర్ట్‌లీ, ఒలీ రాబిన్సన్, జేమ్స్ అండర్సన్, షోయబ్ బషీర్.

మోడ్రన్ కబడ్డీ ఆవిష్కరణ

సరికొత్త రూపంలో కబడ్డీ కబడ్డీ

హైదరాబాద్ : పాపులర్, గ్రామీణ క్రీడ కబడ్డీకి సరికొత్త వెర్షన్ ఆవిష్కృతమైంది. డిఫెండర్లు, రెయిడర్లు సమాన స్థాయిలో వీలైనన్ని అత్యధిక పాయింట్లు సాధించేందుకు అనువుగా దోమలగూడ ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ కుంభం రాంరెడ్డి మోడ్రన్ కబడ్డీ ఫార్మాట్‌ను రూపొందించారు. మోడ్రన్ కబడ్డీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో గురువారం దోమలగూడలో ఈ సరికొత్త ఫార్మాట్‌ను ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ప్రారంభించారు. రాజారావు, జగన్‌మోహన్ గౌడ్, మారపల్లి కుమార్, రవికుమార్, మధవీలత, శ్రీనివాస్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



నవచిత్రం

వినూత్నంగా శ్మశానంలో టీజర్ రిలీజ్

అంజలి టైటిల్ పాత్రలో నటిస్తోన్న హర్రర్ ఎంటర్‌టైనర్ 'గీతాంజలి మళ్లీ వచ్చింది'. 2014లో తక్కువ బడ్జెట్‌తో రూపొంది బ్లాక్ బస్టర్ విజయాన్ని సాధించిన 'గీతాంజలి' సినిమాకు ఇది సీక్వెల్. త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రావటానికి సన్నద్ధమవుతోంది. కోన ఫిల్మ్ కార్పొరేషన్, ఎం.వి.వి.సినిమాస్ బ్యానర్స్‌పై కోన వెంకట్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. మేకర్స్ ఈ సినిమాకు సంబంధించి టీజర్‌ను విడుదల చేయటానికి సిద్ధమయ్యారు. ఇప్పటి వరకు ఎవరూ ఊహించని విధంగా ఈ కార్యక్రమాన్ని ప్లాన్ చేయటం అందరినీ ఆశ్చర్యపరుస్తుంది. ఈనెల 24 రాత్రి 7 గంటలకు బేగంపేట శ్మశానంలో టీజర్‌ను విడుదల చేయబోతున్నారు. ఈ చిత్రాన్ని పాన్ ఇండియా రేంజ్‌లో తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఈ ఏడాది ప్రథమార్థంలో విడుదల చేయబోతున్నారు. 'గీతాంజలి' కంటే రెట్టింపు వినోదంతోనే కాకుండా అందర్నీ భయపెట్టేలా ఈ సినిమా ఉంటుందన్నారు మేకర్స్.


అంజలి



మెప్పించే అద్భుతమైన షో టైమ్ : శ్రియా

కొన్ని సినిమా చిత్రీకరణ సమయంలో అండర్ కరెంట్‌గా కొన్ని సంఘటనలు జరుగుతుంటాయి. అలా తనకు జరిగిందని శ్రియా శరణ్ అన్నారు. తాజాగా ఆమె 'షో టైం' అనే వెబ్ సిరీస్ చేశారు. దీని గురించి ఆమె అనుభవాలు చెబుతూ, 'మేము ఈ సిరీస్ చిత్రీకరణ చేస్తున్నప్పుడు, నా కుమార్తె తన చేతిని ప్రమాదవశాత్తూ కాల్చుకుంది. నేను నిర్లక్ష్యంగా ఉన్నందున ఇది జరిగింది. అయితే ఇది వ్యక్తిగతంగా నాకు చాలా కఠినమైన సమయం. కానీ ఏదో ఒకవిధంగా దాని నుంచి బయటపడాలంటే నటించాలి. అందుకే సెట్‌కి తిరిగి రావడం నన్ను శాంతింపజేసింది. ఎందుకంటే ఆ టైంలో నేను మానసికంగా చాలా ఒత్తిడికి గురయ్యాను. చిత్రీకరణలో పాల్గొన్నాక మనసు కుదుటపడింది' అని అన్నారు.
డబ్బు, వ్యాపారం, గ్లామర్, సంబంధాలు, జీవనశైలి, బాలీవుడ్‌లో అత్యంత రహస్యంగా ఉంచబడిన అన్ని రహస్యాలను ఈ షోటైమ్‌లో చూడొచ్చు. మార్చి 8న డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో ఇది విడుదలవుతోంది. షోటైమ్‌కి ఇమ్రాన్ హష్మీ, మహిమా మక్వానా హెల్మ్ చేసారు. ఇందులో మౌని రాయ్, రాజీవ్ ఖండేల్‌వాల్, శ్రియా శరణ్, విశాల్ వశిష్ఠ, నీరజ్ మాధవ్, విజయ్ రాజ్, నసీరుద్దీన్ షా కీలక పాత్రల్లో నటించారు. సుమిత్ రాయ్ రూపొందించారు. మిహిర్ దేశాయ్, అర్చిత్ కుమార్ దర్శకత్వం వహించారు, సుమిత్ రాయ్, మిథున్ గంగోపాధ్యాయ, లారా చాందిని స్క్రీన్ ప్లే అందించగా, జెహాన్ హండా, కరణ్ శ్రీకాంత్ శర్మ సంభాషణలు రాశారు.

ఓం భీమ్ బుష్



'హుషారు' ఫేమ్ శ్రీ హర్ష కొనుగంటి దర్శకత్వంలో బ్యాంగ్ బ్రదర్స్‌గా శ్రీవిష్ణు, ప్రియదర్శి, రాహుల్ రామకృష్ణ ఒక క్రేజీ ఫన్ రైడ్ అందించడానికి సిద్ధంగా ఉన్నారు. ఈ చిత్రానికి 'ఓం భీమ్ బుష్' అనే ఆసక్తికరమైన టైటిల్‌ని ఖరారు చేశారు.
వి సెల్యులాయిడ్, సునీల్ బలుసు కలిసి ఈ ప్రాజెక్ట్‌ను నిర్మిస్తుండగా, యువి క్రియేషన్స్ సమర్పిస్తుంది.
ప్రీ-లుక్ గ్లింప్స్‌తో దృష్టిని ఆకర్షించిన మేకర్స్, ఫస్ట్‌లుక్ పోస్టర్‌తో ముందుకు వచ్చారు. ముగ్గురు వ్యోమగాములు తమ చేతుల్లో పేలుడు పరికరాలతో అంతరిక్ష నౌకలో భూమిలోకి ప్రవేశిస్తున్నట్లు గ్లింప్స్ చూపించింది. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో శ్రీవిష్ణు, ప్రియదర్శి, రాహుల్ రామకృష్ణ ముగ్గురూ రూరల్ ఏరియాలో చేతిలో కొన్ని పామ్ ప్లేట్స్‌తో స్టైలిష్‌గా నడుచుకుంటూ వస్తున్నారు. వీరంతా వ్యోమగామి దుస్తులను ధరించారు. ఫస్ట్ లుక్ క్రేజీగా అందరినీ అలరించింది. 'ఓం భీమ్ బుష్' అనేది తాంత్రిక విద్యలో జపించే మంత్రం, పిల్లలు ఆడుకునేటప్పుడు కూడా సరదా చెబుతుంటారు. నో లాజిక్ ఓన్లీ మ్యాజిక్ అనే క్యాప్షన్ ఈ సినిమా క్యాప్షన్. హిలేరియస్ కాంబో ఉన్న ఈ చిత్రం క్రేజీ ఎంటర్‌టైమెంట్ అందిస్తుందని భరోసా ఇస్తోంది.
తొలి చిత్రం 'హుషారు'లో తన సత్తాను నిరూపించుకున్న శ్రీ హర్ష కొనుగంటి మొదటి నుండి చివరి వరకు వినోదభరితంగా సాగే చాలా క్రేజీ, హిలేరియస్ మూవీని సిద్ధం చేస్తున్నారు. ప్రతి పాత్ర చాలా కీలకమైనది, వినోదాత్మకంగా వుంటుంది.
ప్రీతి ముకుందన్, అయేషా ఖాన్ కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రంలో శ్రీకాంత్ అయ్యంగార్, ఆదిత్య మీనన్, రచ్చ రవి కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ సినిమా చిత్రీకరణ ఇప్పటికే పూర్తయ్యింది. మార్చి 22న సినిమాను విడుదల చేస్తున్నట్లు పోస్టర్ ద్వారా మేకర్స్ అనౌన్స్ చేశారు. వేసవిలో నవ్వుల వర్షం కోసం సిద్ధంగా ఉండండి.

కానరాని స్వచ్ఛ భారతం

మోడీ ఇలాకాలో పారిశుద్ధ్యం అధ్వాన్నం

- పొంగుతున్న డ్రెయిన్లు... ఇళ్లలోకి మురుగు నీరు
- నిరుపయోగంగా పబ్లిక్ టాయిలెట్లు
- బహిరంగ ప్రదేశాల్లోనే మహిళల కాలకృత్యాలు
- మాన్యువల్ స్కావెంజర్లతో వెట్టిచాకిరీ


ఫోటోలకు ఫోజులిస్తూ..
వాస్తవచిత్రం...

అహ్మదాబాద్ : అది ప్రధాని నరేంద్ర మోడీ ఇలాకా. దేశంలో పేదరికాన్ని సమూలంగా నిర్మూలిస్తున్నామని ఎప్పుడూ గొప్పలు చెప్పుకునే ప్రధాని నరేంద్ర మోడీ పుట్టి, పెరిగిన రాష్ట్రం. కానీ అక్కడ మురికివాడలు, వాటిలో నివసించే పేదల సంఖ్య తక్కువేమీ కాదు. గుజరాత్‌లోని అహ్మదాబాద్ నగరాన్ని చూసిన వారికి మోడీ మాటల్లో నిజం నేతి బీరకాయ చందమేనన్న విషయం అర్థమవుతుంది. నగరంలోని శంకరభువన్ మురికివాడను చూస్తే అక్కడి పేదల బతుకులు ఎంత దుర్భరంగా ఉన్నాయో తెలుస్తుంది. ప్రముఖులు నగరాన్ని సందర్శించడానికి వచ్చినప్పుడు ఆ ప్రాంతాన్ని పరదాలతో కప్పేసి పేదరికాన్ని దాచేస్తారు.జనవరి 10-12 తేదీల మధ్య నగరంలో పదవ వైబ్రంట్ గుజరాత్ గ్లోబల్ సమ్మిట్ జరిగింది. పెట్టుబడులు పెట్టేందుకు వచ్చే వారికి పేదలు కనిపించకూడదని అనుకున్నారో ఏమో కానీ ఎప్పటి మాదిరిగానే శంకర్‌భువన్ మురికివాడను పరదాలతో కప్పేశారు. అహ్మదాబాద్ పాత నగరంలో పరిస్థితి కూడా ఇందుకు భిన్నమేమీ కాదు. శంకర్‌భువన్ మురికివాడలో 400 ఇళ్లు ఉన్నాయి. దాని పక్కనే ఎప్పుడు చూసినా మురుగునీరు ప్రవహిస్తూ ఉంటుంది. డ్రైనేజీ నీరు ఇళ్లలోకి వస్తుంది. ఇది అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న శతకోటి సమస్యల్లో ఒకటి మాత్రమే.

వెయ్యి మందికి 30 మరుగుదొడ్లు

అహ్మదాబాద్‌ను బహిరంగ మల విసర్జన రహిత నగరంగా 2019లో కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. అయితే నగరంలో మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ఏర్పాటు చేసిన మొబైల్ టాయిలెట్లు చాలా వరకూ నిరుపయోగంగా ఉన్నాయి. శంకర్‌భువన్‌లోనూ ఇదే పరిస్థితి. అక్కడ వెయ్యి మంది నివసిస్తుంటే కేవలం 30 మరుగుదొడ్లను మాత్రమే ఏర్పాటు చేశారు. వాటి నిర్వహణ దారుణంగా ఉండడంతో పేదలు బహిరంగ ప్రదేశాల్లోనే కాలకృత్యాలు తీర్చుకోవాల్సి వస్తోంది. మరుగుదొడ్లను శుభ్రం చేసే రమేష్ అనే సెక్యూరిటీ గార్డు 'ఈ మురికివాడలో అనేక టాయిలెట్లు ఉన్నాయి. కొన్నింటికి డ్రైనేజీ సౌకర్యం లేదు. కొన్నింటికి నీటి వసతి లేదు. అవన్నీ ఉపయోగంలో లేనివే' అని చెప్పారు. పోనీ ఇళ్లలో మరుగుదొడ్లు నిర్మించుకుందామా అంటే అక్కడ డ్రైనేజీ పొంగి పొర్లుతూ ఉంటుంది. అది ఇళ్లలోకి కూడా ప్రవేశిస్తుంది. దీంతో ఆవాసాలలో నిర్మించుకున్న టాయిలెట్లు కూడా సరిగా పనిచేయడం లేదు.

ఎక్కడ చూసినా అదే సమస్య

మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ఎన్ని గొప్పలు చెప్పుకుంటున్నప్పటికీ మురికివాడలోని వెయ్యి మందికి పైగా ప్రజలు బహిరంగంగానే మల విసర్జన చేస్తున్నారని మానవాభివృద్ధి-పరిశోధన కేంద్రం సభ్యురాలు షెహనాజ్ అన్సారీ తెలిపారు. కొన్ని మురికివాడల్లో కమ్యూనిటీ మరుగుదొడ్లు ఉన్నాయని, అయితే అక్కడ కూడా అనేక సమస్యలు కన్పిస్తున్నాయని ఆమె చెప్పారు. చంద్‌ఖేడా ప్రాంతంలోని లక్ష్మీనగర్ నా చప్ర, ఘోడా క్యాంప్, అసర్వా, కేశవానినగర్‌లోని మురికివాడల్లోనూ మరుగుదొడ్ల సమస్య ఉన్నదని ఆమె వివరించారు.

సిగ్గు పడుతూ... భయం భయంగా

శంకర్‌భువన్ మురికివాడలో నివసిస్తున్న మహిళలు ఉదయం ఐదు గంటలకే లేచి కాలకృత్యాలు తీర్చుకునేందుకు బయటికి వెళతారు. ముఖాలు కన్పించకుండా బట్ట చుట్టుకుంటారు. పరిస్థితి ఎంత దుర్భరంగా ఉన్నదంటే మూత్ర విసర్జన సమయంలో కూడా కొందరు మహిళలు అడ్డుగా నిలబడాల్సి వస్తోంది. ఇక నెలసరి ఇబ్బందులు వస్తే పరిస్థితి మరింత దారుణంగా ఉంటుంది. బహిరంగంగా మల మూత్ర విసర్జన చేయడానికి సిగ్గు పడాల్సి వస్తోందని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్నిసార్లు భయం కూడా వేస్తుందని వారు చెప్పారు. మరుగుదొడ్లను ఏర్పాటు చేసి చేతులు దులుపుకుంటే సరిపోదని, వాటి నిర్వహణ బాధ్యతను కూడా కార్పొరేషన్ చేపట్టాలని వారు కోరుతున్నారు. సమీపంలోనే ఉన్న ఫ్లై ఓవర్ కిందనే పలువురు మహిళలు కాలకృత్యాలు తీర్చుకుంటున్నారు. పోకిరీల బెడద కూడా తప్పడం లేదని వారు భయం భయంగా చెప్పారు. 'అభివృద్ధి చెందామని, స్వచ్ఛతకు మారుపేరుగా నిలిచామని సంబరాలు చేసుకుంటారు. కానీ మా గోడు ఎవరూ వినరు. మాకు మద్దతు ఇవ్వరు. ప్రభుత్వం మమ్మల్ని చంపేసేలా ఉంది' అని వారు వాపోయారు. పులి మీద పుట్రలా మురికివాడ ప్రజలు మరో ఉపద్రవాన్ని ఎదుర్కొంటున్నారు. దీనిని ప్రైవేటు బిల్డర్లకు అమ్మేశామని కార్పొరేషన్ అధికారులు చెబుతున్నారు.

విముక్తి ఎక్కడ ?

జనవరి 2వ తేదీన తూర్పు అహ్మదాబాద్‌లోని బాపూ నగర్ వార్డులో ఓ పారిశుధ్య కార్మికుడు డ్రైనేజీని శుభ్రం చేస్తూ అందులో పడి మరణించాడు. పని వారితో డ్రైనేజీలను శుభ్రం చేయించకూడదని చట్టం అమలులో ఉన్నప్పటికీ దానిని పట్టించుకునే నాథుడే లేడు. 2019 అక్టోబర్ 2న జాతిపిత జయంతి రోజు అహ్మదాబాద్‌లోని సబర్మతి ఆశ్రమంలో జరిగిన కార్యక్రమానికి ప్రధాని మోడీ హాజరయ్యారు. తమ ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ భారత్ అభియాన్‌లో భాగంగా బహిరంగ మల విసర్జన నుండి దేశం విముక్తి పొందిందని ఆయన గొప్పగా ప్రకటించారు. కానీ నగరంలో నివసిస్తున్న 1200 వాల్మీకి కుటుంబాలకు నేటికీ బహిరంగ మల విసర్జనే దిక్కవుతోంది. నగరంలో కనీసం 200 ప్రదేశాల్లో నివసిస్తున్న వారికి బహిరంగ మల విసర్జన నుండి ఇప్పటి వరకూ విముక్తి లభించలేదు. శంకరభువన్, షాపూర్, మిర్జాపూర్, నారోల్, వాత్వా, జునా వాడజ్, షావాడి, నాగోరివాద్ ప్రాంతాల ప్రజలు ఇప్పటికీ కాలకృత్యాల కోసం బహిరంగ ప్రదేశాలకు వెళుతునే ఉన్నారు. ఆ ప్రదేశాలను శుభ్రం చేసేందుకు పారిశుధ్య కార్మికులు తమ చేతులకు పని చెబుతూనే ఉన్నారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

బిజినెస్

బైజూస్ రవీంద్రన్‌కు భారీ షాక్

- దేశాన్ని వీడకుండా లుక్‌ఔట్ నోటీసులు
- ఫెమా ఉల్లంఘనలపై ఇడి తీవ్ర చర్యలు



న్యూఢిల్లీ : ఎడ్‌టెక్ స్టార్టప్ బైజూస్‌ను ఏర్పాటు చేసి కరోనా కాలంలో అత్యంత గుర్తింపు పొందిన ఆ సంస్థ వ్యవస్థాపకుడు బైజూ రవీంద్రన్ పరిస్థితి తారుమారైంది. విదేశీ మారకం ద్రవ్యం చట్టం (ఫెమా) నిబంధనలు ఉల్లఘించిన ఆరోపణల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తీవ్ర చర్యలకు దిగింది. విదేశీ ప్రయాణాలపై నిషేధం విధిస్తూ రవీంద్రన్‌కు లుక్‌ఔట్ నోటీసులు జారీ చేసింది. గత ఏడాది బెంగళూరులో రెండు కార్యాలయాలతో పాటు ఆయన నివాసంలో ఇడి సోదాలు జరిపింది. దాదాపు రూ.9,362 కోట్ల లావాదేవీల విషయంలో ఫెమా నిబంధనలు ఉల్లంఘించినట్లు ఆరోపణలున్నాయి. ఇప్పటికే రవీంద్రన్‌పై ఆన్ ఇంటిమేషన్ లుకౌట్ సర్క్యులర్ అమల్లో ఉంది. విదేశాలకు వెళ్లినప్పుడు ఇమ్మిగ్రేషన్ అధికారులు ఇడికి ముందుగానే సమాచారం అందజేయాల్సి ఉంటుంది. తాజాగా పూర్తిస్థాయి లుకౌట్ సర్క్యులర్ జారీ అవడంతో ఇకపై దేశం విడిచి వెళ్లడానికి ఆస్కారం ఉండదు.

ఇప్పటికే తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న బైజూస్‌కు తాజా ఇడి చర్యలు మరింత ప్రతికూలతను పెంచనున్నాయి. నగదు లభ్యత సమస్యలతో ఉద్యోగులకు జీతాలు చెల్లించలేని పరిస్థితికి దిగజారింది. ఏడాది క్రితం బైజూస్ విలువ రూ.1.80 లక్షల కోట్లుగా ఉండగా.. ప్రస్తుతం ఇది రూ.16,500 కోట్లకు పడిపోయింది. మరోవైపు రవీంద్రన్‌ను తొలగించడానికి కొందరు ఇన్వెస్టర్లు అసాధారణ స్థాయి బోర్డు సమావేశం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. కొత్త బోర్డు ఏర్పాటు కోసం ఈ నెల 23న ఈ బోర్డు సమావేశం కావాల్సి ఉంది. దీన్ని సవాల్ చేస్తూ కర్నాటక హైకోర్టులో బైజూస్ పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై బుధవారం విచారణ జరిపిన న్యాయస్థానం బోర్డు సమావేశానికి అనుమతించింది. అయితే.. తదుపరి విచారణ వరకు బోర్డు నిర్ణయాలను అమలు చేయొద్దని ఆదేశాలు జారీ చేసింది. ఇడి తాజా లుక్‌ఔట్ నోటీసుల పరిణామంతో బోర్డులో రవీంద్రన్‌కు మరింత ప్రతికూలత ఎదురుకానుంది.

భారత్ 10 ట్రిలియన్ డాలర్లకు చేరొచ్చు : డబ్ల్యుఇఎఫ్

న్యూఢిల్లీ : వచ్చే కొన్నేళ్లలో భారత ఆర్థిక వ్యవస్థ ఏకంగా 10 ట్రిలియన్ డాలర్లకు చేరవచ్చని ప్రపంచ ఆర్థిక ఫోరం (డబ్ల్యుఇఎఫ్) అధ్యక్షుడు బోర్గె బ్రెండే అంచనా వేశారు. త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారొచ్చని పేర్కొన్నారు. భారత్‌కు విస్తృత అవకాశాలు, ఆశావాహ పరిస్థితులు ఉన్నాయన్నారు. వచ్చే కొన్నేళ్ల పాటు 7 శాతం వృద్ధిని నమోదు చేయనుందని అంచనా వేశారు. దావోస్‌లో జరిగే డబ్ల్యుఇఎఫ్ సమావేశాలకు ప్రధాని మోడీకి ఎప్పటికీ అహ్వానం ఉంటుందన్నారు. డిజిటల్ రంగంలో భారత్ రాణిస్తోందన్నారు. చాలా భౌగోళిక రాజకీయ ఉద్రిక్తల ప్రభావం నుంచి భారత్ దూరంగా ఉండగలిగిందన్నారు. ఇండియా ప్రస్తుతం మూడు ట్రిలియన్ డాలర్లతో ఐదో స్థానంలో ఉంది.

నథింగ్ బ్రాండ్ అంబాసిడర్‌గా రన్వీర్ సింగ్



న్యూఢిల్లీ : లండన్ అధారిత టెక్ బ్రాండ్ నథింగ్ భారత్‌లో తమ బ్రాండ్ అంబాసీడర్‌గా బాలీవుడ్ నటుడు రన్వీర్ సింగ్‌ను నియమించుకున్నట్లు తెలిపింది. రన్వీర్ నథింగ్ స్మార్ట్ ఫోన్స్‌లో కీలకమైన పాత్ర పోషిస్తారని పేర్కొంది. నథింగ్ ఫోన్స్ కోసం డిజిటల్, ప్రింట్, టివిసి క్యాంపెయిన ్లో కనిపించనున్నారని తెలిపింది. భారత్‌లో తాము రోజురోజుకు విస్తరిస్తున్నామని నథింగ్ కో-ఫౌండర్ ఆకిస్ ఎవాంజిలిడిస్ తెలిపారు.

బిర్లా ఓపస్ రూ.10వేల కోట్ల ఆదాయ లక్ష్యం



హైదరాబాద్ : ఆదిత్య బిర్లా గ్రూప్ తమ కొత్త డెకరేటివ్ పెయింట్స్ బ్రాండ్ "బిర్లా ఓపస్" సేవలను ప్రారంభించినట్లు ఆ సంస్థ చైర్మన్ కుమార్ మంగళం బిర్లా తెలిపారు. దీంతో వచ్చే మూడేళ్లలో రూ.10,000 కోట్ల ఆదాయాన్ని సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. బిర్లా ఓపస్ వ్యాపారాన్ని గ్రూప్ ఫ్లాగ్‌షిప్ కంపెనీ గ్రాసిమ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ చూస్తుందని తెలిపారు. వచ్చే మార్చి మధ్య నుండి పంజాబ్, హర్యానా, తమిళనాడులో బిర్లా ఓపస్ ఉత్పత్తులు అందుబాటులోకి వస్తాయని.. జులై నాటికి భారతదేశంలోని ప్రతి లక్ష జనాభా కలిగిన పట్టణాలకు విస్తరించనున్నామన్నారు.

పెరిగిన హార్డ్‌విన్ లాభాలు

హైదరాబాద్ : ఆర్కిటెక్చరల్ హార్డ్‌వేర్, గ్లాస్ ఫిట్టింగ్ సంస్థ హార్డ్‌విన్ ఇండియా 2023 డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో 32 శాతం వృద్ధితో రూ.4.31 కోట్ల నికర లాభాలు సాధించినట్లు పేర్కొంది. ఇదే సమయంలో కంపెనీ రెవెన్యూ 24.94 శాతం పెరిగి రూ.39.9 కోట్లుగా చోటు చేసుకుందని ఆ సంస్థ తెలిపింది. వ్యయాలు 8.92 శాతం పెరిగి రూ.0.98 కోట్లుగా నమోదయ్యింది. గురువారం ఎన్ఎస్ఇలో హార్డ్‌విన్ ఇండియా షేర్ 1.25 శాతం పెరిగి రూ.45.10 వద్ద ముగిసింది.

మంగోలియాలో పశువులకు ఎంఇఐఎల్ సాయం

- ప్రతికూల పరిస్థితుల్లో పశుగ్రాసం లేక ఇబ్బందులు

హైదరాబాద్ : ప్రతికూల పరిస్థితుల్లో ఇబ్బందులు పడుతున్న మంగోలియాలోని పశువులను కాపాడేందుకు మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (ఎంఇఐఎల్) చర్యలు చేపట్టింది. "ప్రస్తుతం మంగోలియాలో విపరీతమైన మంచు కురుస్తోంది. పశువులు ముఖ్యంగా గొర్రెలు, ఆవులు మొదలైన వాటికి తీవ్రమైన మంచు వల్ల పశుగ్రాసం దొరకటం లేదు. దీంతో అవి మృత్యువాత పడుతున్నాయి. కాపరులు కూడా చలిని తట్టుకోలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో మంగోల్ ఆయిల్ రిఫైనరీ బృందం తమ దేశంలోని పశువులను, వాటి కాపరులను కాపాడేందుకు తగిన సాయం చేయాల్సిందిగా అక్కడ గ్రీన్ ఫీల్డ్ ఆయిల్ రిఫైనరీ నిర్మిస్తున్న ఎంఇఐఎల్‌ను కోరింది. తక్షణమే స్పందించిన ఎంఇఐఎల్ అక్కడి పశువులు, వాటి కాపరులకు తగిన సాయం చేసేందుకు సంసిద్ధతను వ్యక్తం చేసింది. ట్రక్కుల్లో పశుగ్రాసాన్ని, పశువుల కాపరులు చలికి తట్టుకునేలా బ్లాంకెట్స్, ఉలెన్ జాకెట్స్, ఆహారం అందచేసింది." అని ఎంఇఐఎల్ తెలిపింది. అనానుకూల పరిస్థితుల్లో మెగా ఇంజనీరింగ్ చేసిన సాయాన్ని ఎప్పుడూ మర్చిపోలేమని మంగోల్ ఆయిల్ రిఫైనరీ టీం సిఇఒ అల్టాన్ సెట్ సెగ్ దశ్దవ్వ పేర్కొన్నారు.

నేడే రెమెడియం లైఫ్‌కేర్ స్టాక్ విభజన

న్యూఢిల్లీ : రెమెడియం లైఫ్‌కేర్ లిమిటెడ్ బోర్డు ఇటీవలే 1:5 నిష్పత్తిలో షేర్ల విభజనకు ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. స్టాక్ స్ప్లిట్‌కు ఫిబ్రవరి 23 రికార్డ్ తేదిగా నిర్ణయించింది. రూ.10 ముఖ విలువ ఉన్న ఒక్క షేరు రూ.2 ముఖ విలువ ఉన్న ఐదు షేర్లుగా మారతాయి. దీంతో 100 షేర్లు ఉన్నవారికి 500 షేర్లు లభించనున్నాయి. పెట్టుబడి దానికి తగ్గట్లుగా అడ్జస్ట్ అవుతుంది. ఈ లెక్కన ఏడాది కిందట ఈ రెమెడియం స్టాక్‌లో రూ. లక్ష పెట్టుబడికి ఇప్పుడు దాదాపుగా రూ. 18 లక్షలు మేర వచ్చే అవకాశం ఉంది.

జలాశయాలపై ఫ్లోటింగ్ సోలార్ విద్యుత్ ఉత్పత్తి

- డీపీఆర్‌లు సిద్ధం చేయాలని డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క ఆదేశం
- ఫ్లోటింగ్ సోలార్‌ను ప్రోత్సహిస్తాం.. సహకరిస్తాం : పంప్డ్ స్టోరేజీ పవర్ ప్లాంట్లు సింగరేణికి ఇవ్వడమే ఉత్తమం మంత్రి ఉత్తమ్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ అవసరాలను తీర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయంగా పుణరుత్పాదక విద్యుత్తు ప్రోత్సహకంలో భాగంగా జలాశయాలపై ఫ్లోటింగ్ సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేయబోతున్నామని డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. గురువారం రాత్రి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో జలాశయాలపై ఫ్లోటింగ్ సోలార్ విద్యుత్ ఉత్పత్తిపై సాగునీటి పారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి సింగరేణి సంస్థ ఉన్నత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ రాష్ట్రంలోని పలు జలాశయాల్లో 1000 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా ప్లాంట్ల ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వీటి ఏర్పాటుకు సాధ్యాసాధ్యాలపై అధ్యయనం చేసి మత్స్య సంపదకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా డీపీఆర్‌లు సిద్ధం చేయాలని ఆదేశించారు. కాలుష్య రహిత విద్యుత్ ఉత్పత్తికి ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో ఫ్లోటింగ్ సోలార్ విద్యుత్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తున్నట్టు వివరించారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఫ్లోటింగ్ సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ఇరిగేషన్ శాఖ నుంచి కావాల్సిన సహకారం అందించటంతో పాటు ప్రోత్సహిస్తామని తెలిపారు.

ప్రభుత్వ నిధులతో చేపట్టే జలాశయాలపై ప్రయివేటు ఏజెన్సీలు కాకుండా ప్రభుత్వ సంస్థలైన ఆర్థిక పరిపుష్టి కలిగిన సింగరేణి సంస్థ ఫ్లోటింగ్ సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ముందుకు రావటం పట్ల ప్రజలకు, ప్రభుత్వానికి ప్రయోజనం కలుగుతుందన్నారు. ఇందుకు సింగరేణి సంస్థను ఆహ్వానిస్తున్నామని చెప్పారు.

సాంప్రదాయేతర ఇంధన వనరులను ప్రోత్సహించాలన్న రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యంలో భాగంగా సింగరేణి ఆధ్వర్యంలో 300 మెగా వాట్ల సోలార్ విద్యుత్‌ను ఉత్పత్తి చేయడానికి పనులు మొదలు పెట్టామని ఇప్పటి వరకు 224 మెగా వాట్ల సౌర విద్యుత్ ఉత్పత్తి అవుతుందని, మిగతా 76 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయటానికి జరుగుతున్న పనులు నిర్మాణ దశలో ఉన్నాయని సింగరేణి సంస్థ సీఎండీ ఎన్. బలరాం మంత్రులకు వివరించారు. మల్లన్నసాగర్, లోయర్ మానేర్ డ్యాం జలాశయాలపై ఫ్లోటింగ్ సోలార్ విద్యుత్ ఉత్పత్తికి తయారు చేసిన ప్రణాళికల గురించి పవర్ పాయింట్ ప్రజేంటేషన్ ద్వారా వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ అనుమతితో వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా రాజస్థాన్, గుజరాత్, కర్నాటక తదితర రాష్ట్రాల్లోనూ సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు ఉన్న అవకాశాలను అధ్యయనం చేస్తున్నామని చెప్పారు. ఫ్లోటింగ్ సోలార్ విద్యుత్ ఉత్పత్తికి జలాశయాల ఉపరితలం మీద ఆరు శాతం ఉపరితలం మాత్రమే వినియోగించడం వలన మత్స్య సంపదకు ఎలాంటి నష్టం ఉండబోదని తమ అధ్యయనంలో వెల్లడైన అంశాలను మంత్రులకు వివరించారు. సమావేశంలో ఇరిగేషన్ ప్రిన్సిపల్ సెక్రటరి రాహుల్ బొజ్జా, సింగరేణి సంస్థ డైరెక్టర్ ఎస్. వి. కె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నేత మహేశ్వర్ రెడ్డివి దిగజారుడు వ్యాఖ్యలు

- నాపై ఆరోపణలు నిరూపిస్తే దేనికైనా సిద్ధం
- -చేవెళ్ళ ఎంపీ డాక్టర్ జి. రంజిత్ రెడ్డి ప్రతి సవాల్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తనకు రాజకీయంగా జన్మనిచ్చిన చేవెళ్ల ప్రాంత పేద ప్రజలకు సేవ చేయడానికే తాను రాజకీయాల్లోకి వచ్చానని, పైసలు సంపాదించాలన్న యావతో మాత్రం కాదని చేవెళ్ల ఎంపీ డాక్టర్ జి. రంజిత్ రెడ్డి పేర్కొన్నారు. బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు నిజంగా అర్థరహితమని... ఆయన దిగజారుడుతనానికి నిదర్శనమని గురువారం మీడియాతో వ్యాఖ్యానించారు. మహేశ్వర్ రెడ్డి చేసిన ఆరోపణలు నిరూపిస్తే తాను దేనికైనా సిద్ధమని రంజిత్ రెడ్డి సవాల్ విసిరారు. చేవెళ్ళకి వచ్చిన మహేశ్వర్ రెడ్డి ఎవరో రాసిచ్చిన స్క్రిప్ట్ చెబుతూ ప్రెస్‌మీట్‌లో మాట్లాడటం దారుణమని అన్నారు. ఏదైనా అంశంపై మాట్లాడే ముందు వాస్తవాలు తెలుసుకోవాలని సూచించారు. సీతారాంపూర్ భూముల వ్యవహారంలో తన పాత్ర అసలు ఏమీ లేదనీ చెప్పుకొచ్చారు. అసలు ఆ వ్యవహారం తాను ఎంపీ కాకముందే జరిగిందన్న విషయం మహేశ్వర్ రెడ్డి తెలుసుకోవాలని కోరారు. తాను అసైన్డ్ భూములు తీసుకున్నట్టు ఒక్క ఉదంతమైనా రుజువు చేయగలరా? అని ప్రశ్నించారు. ఇక తనని కేటీఆర్ బినామీ అంటూ ఆరోపణలు చేయడం సహేతుకం కాదన్నారు. అ విధంగా తనకు ఒక్క ఇంచ్ భూమి ఉందని నిరూపించినా తాను దేనికైనా సిద్ధమని రంజిత్ రెడ్డి సవాల్ విసిరారు.

బేషజాలకు పోవద్దు

మాజీ మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రాజెక్టుల నిర్మాణంలో బేషజాలకు పోవద్దని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మాజీ మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్ కోరారు. గురువారం తెల ంగాణ భవన్‌లో బీఆర్ఎస్ నేతలు దేవీప్రసాద్ ,ఆంజనేయ గౌడ్ , తుంగ బాలుతో కలిసి ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పరిశీలించాలనీ, తాము కూడా వచ్చేందుకు సిద్ధమని చెప్పారు. కొడంగల్ ఎత్తి పోతలపై పునరాలోచించాలనీ, జూరాల నుంచి నీటి తరలింపు సాధ్యాసాధ్యాలపై ఆలోచించాలని సూచించారు. కర్ణాటక కొత్త ఎత్తి పోతల పథకాలను ప్రారంభిస్తే జూరాలకు నీరు అందే పరిస్థితి లేదని ఆందోళన వ్యక్తం చేశారు. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టులో 15 శాతం పనులు మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయనీ, ఆ ప్రాజెక్టును నాలుగైదు నెలల్లో పూర్తి చేయవచ్చని సూచించారు.

కాంగ్రెస్‌ను భూస్థాపితం చేస్తామనడం కిషన్ రెడ్డి అవివేకం

- టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను భూస్థాపితం చేస్తామని మాట్లాడటం కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అవివేకానికి నిదర్శనమని టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ ఎద్దేవా చేశారు. 2014 ఎన్నికల్లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ, 2018 ఎన్నికల్లో కేంద్రంలో అధికారంలో ఉండి కూడా రాష్ట్రంలో ఒకే ఒక్క సీటు గెలిచిన విషయాన్ని మరిచారా? అని ఎద్దేవా చేశారు. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో అధికారంలోకి వస్తామని ప్రగల్భాలు పలికిన బీజేపీ నాయకులు బొక్కా బోర్లా పడ్డారని విమర్శించారు. మళ్లీ రానున్న ఎంపీ ఎన్నికల్లో 17 స్థానాల్లో గెలుస్తామని మాట్లాడటం కిషన్ రెడ్డి రాజకీయ అజ్ఞానానికి నిదర్శనం కాదా? అని సుధాకర్ గౌడ్ ప్రశ్నించారు.

సునేహ్రీ బాగ్ మసీదు కూల్చివేత పిల్

తిరస్కరించిన ఢిల్లీ హైకోర్టు

న్యూఢిల్లీ : న్యూఢిల్లీలోని సునేహ్రీ బాగ్ మసీదు కూల్చివేతను సవాల్ చేస్తూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్)ను ఢిల్లీ హైకోర్టు తోసిపుచ్చింది. తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి మన్మోహన్, జస్టిస్ మన్మీత్ పిఎస్ అరోరాలతో కూడిన డివిజన్ బెంచ్, ఇదే విధమైన పిటిషన్ కోర్టు సింగిల్ బెంచ్ ముందు పెండింగ్‌లో ఉన్నదని తెలిపింది.

"వక్ఫ్ ఆస్తులను పరిరక్షించటానికి ఢిల్లీ వక్ఫ్ బోర్డు తన చట్టపరమైన, కార్యనిర్వాహక విధులను నిర్వర్తించటంలో ఇప్పటికే తగిన చర్యలు తీసుకున్నందున, ప్రస్తుత రిట్ పిటిషన్‌లో ఎటువంటి ఆర్డర్ అవసరం లేదని ఈ కోర్టు అభిప్రాయపడింది" అని ధర్మాసనం వివరించింది. డిసెంబర్ 24న, న్యూఢిల్లీ మునిసిపల్ కౌన్సిల్ జనవరి 1, 2024లోగా మసీదు తొలగింపుకు సంబంధించి అభ్యంతరాలు, సూచనలను సమర్పించాలని సాధారణ ప్రజలను కోరుతూ నోటీసు జారీ చేసింది. మసీదును తొలగించాలన్న మునిసిపల్ కౌన్సిల్ యోచనకు వ్యతిరేకంగా ఢిల్లీ వక్ఫ్ బోర్డు దాఖలు చేసిన ప్రత్యేక పిటిషన్‌ను డిసెంబర్ 18న హైకోర్టు ముగించటంతో నోటీసు వచ్చింది. అన్ని పార్టీలు చట్ట ప్రకారం నడుచుకోవాలని కోర్టు ఆ సమయంలో దేశించింది.

భవిష్యత్తులో డిజిటల్ వ్యవసాయమే కీలకం

- 'సుస్థిత వ్యవసాయం కోసం సాంకేతిక' జాతీయ సదస్సులో డాక్టర్ హిమాన్షు పాఠక్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

భవిష్యత్తులో డిజిటల్ వ్యవసాయం చేయాలని ఐసీఏఆర్ సెక్రటరీ డాక్టర్ హిమాన్షు పాఠక్ సూచించారు. హరిత విప్లవానికి పూర్వం, ఆ తర్వాత పరిశోధనలు అందుబాటులోకి వచ్చాయన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయడంలో శాస్త్రవేత్తలు, ఆహార ఉత్పత్తికి సంబంధించిన ప్రతి అంశంలో విస్తరించి ఉన్నారని తెలిపారు. దీనిని స్మార్ట్ వ్యవసాయం లేదా కచ్చితమైన వ్యవసాయం అని పిలుస్తారని గుర్తు చేశారు. గురువారం హైదరాబాద్‌లోని క్రిడా ప్రాంగణంలో 'సుస్థిర వ్యవసాయం, పర్యావరణం కోసం సాంకేతిక' అనే జాతీయ సదస్సులో ఆయన మాట్లాడారు. వ్యవసాయ ఉత్పాదకతను నిలకడగా ఉచేందుకు జీఐఎస్, రిమోట్ సెన్సింగ్, జీపీఎస్, ఉపగ్రహాల వంటి స్పేస్ అప్లికేషన్ టెక్నాలజీలను సాగుతో అనుసంధానం చేయాలని సూచించారు. వ్యవసాయంలో డ్రోన్ల వంటి స్మార్ట్ టెక్నాలజీ అప్లికేషన్‌ల కోసం ఐసీఏఆర్, కేంద్ర ప్రభుత్వం వంటి సంస్థలు నిధులు అందిస్తున్నాయని తెలిపారు. ఐఎస్ఏపీ ఫెలో అవార్డులు, డాక్టర్ శిబెందు శంకర్‌రే అందుకున్నారు.

ఓర్వలేకనే దాడులు

- భౌతికదాడులతో ఉద్యమాలను ఆపలేరు
- ఎస్ఎఫ్ఐ నాయకులపై ఏబీవీపీ గుండాల దాడిని ఖండిస్తున్నాం :ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష ,కార్యదర్శులు ఆర్ఎల్ .మూర్తి, నాగరాజు



నవతెలంగాణ- సిటీబ్యూరో/ రంగారెడ్డి ప్రతినిధి/కంఠేశ్వర్

జేఎన్‌టీయూలో ఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కార్తీక్‌పై ఏబీవీపీ గుండాలు భౌతిక దాడికి పాల్పడటం హేయమైన చర్య, దాడులతో ఉద్యమాలను ఆపలేరని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు ఆర్ఎల్ మూర్తి, నాగరాజు తెలిపారు. ఈ దాడులను నిరసిస్తూ భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం దగ్గర ఏబీవీపీ దిష్టిబొమ్మ దహనం చేశారు. అనంతరం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ.. కూకట్‌పల్లి జేఎన్‌టీయూలో విద్యార్థుల సమస్యలు తెలుసుకోవడానికి ఎస్ఎఫ్ఐ బృందం వెళ్ళి విద్యార్థులతో మాట్లాడి తిరిగి వస్తున్న క్రమంలో వారిపై ఏబీవీపీ నాయకులు దిలీప్, కొంతమంది ఘర్షణకు దిగారని తెలిపారు. అంతేగాక ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కార్తీక్‌ను బూతులు తిడుతూ ఆయనపై 12 మంది ఏబీవీపీ నాయకులు ఒకేసారి దాడిచేసి గాయపరిచారన్నారు. ఈ చర్యలను ఎస్ఎఫ్ఐ తీవ్రంగా ఖండిస్తున్నదన్నారు. కొంతకాలంగా జేఎన్‌టీయూలో ఏబీవీపీ అరాచకాలకు పాల్పడుతోందని తెలిపారు. విద్యార్థుల సమస్యలు పరిష్కారం కోసం పోరాడుతున్న ఎస్ఎఫ్ఐపై ఓర్వలేక దాడులు చేస్తోందన్నారు. గతంలో సంగారెడ్డి, కరీంనగర్, మహబూబ్‌నగర్ జిల్లాలో దాడులకు పాల్పడ్డారని గుర్తుచేశారు. నిజంగా విద్యార్థులు సమస్యలపై ఏబీవీపీకి చిత్తశుద్ధి ఉంటే పోరాడాలని, భౌతికంగా దాడులు చేస్తే సహించమని హెచ్చరించారు. ఇకనైనా దాడుల సంస్కృతి ఏబీవీపీ మానుకోవాలని, లేకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కిరణ్, రజనీకాంత్, మమత, హైదరాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అశోక్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు రమ్య, స్టాలిన్, ప్రశాంత్, సుష్మ చరణ్ శ్రీ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ నాయకులపై ఏబీవీపీ దాడికి నిరసనగా రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఏబీవీపీ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు మస్కు చరణ్ మాట్లాడుతూ.. కార్తిక్‌పై చేసిన దాడిని ఖండిస్తున్నామన్నారు. ఎస్ఎఫ్ఐని సైద్ధాంతికంగా ఎదుర్కోలేక దాడులకు పాల్పడుతుందని తెలిపారు. దాడులకు పాల్పడ్డ వారిపై పోలీసులు ఇప్పటికైనా కేసు నమోదు చేసి, చట్టపరంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మండల అధ్యక్ష కార్యదర్శులు వంశీ, మద్దెల శ్రీకాంత్, జిల్లా కమిటీ సభ్యులు సుమంత్, తరంగ్, వేణు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారులకే లాభిస్తున్న వ్యవసాయ సబ్సిడీలు



న్యూఢిల్లీ : వ్యవసాయ ఉత్పత్తుల కనీస మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పించాలంటూ చేపట్టిన ఆందోళనకు అన్నదాతలు తాత్కాలికంగా విరామం ప్రకటించారు. పోలీసు కాల్పుల్లో ఓ యువ రైతు మరణించడం, మరికొందరు గాయపడడంతో రైతులు తమ ఆందోళనను రెండు రోజుల పాటు నిలిపివేశారు. సమస్య పరిష్కారానికి ప్రభుత్వంతో పలు దఫాలుగా జరుపుతున్న చర్చలు ఫలప్రదం కావడం లేదు. రాష్ట్రపతి ఎన్నికలకు ముందు, గతంలో 2020, 2021లో కూడా రైతులు డిమాండ్ల సాధన కోసం ఆందోళన సాగించారు. రైతుల పోరాటంతో వ్యవసాయ చట్టాలను ప్రభుత్వం ఉపసంహరించుకున్నప్పటికీ కొన్ని డిమాండ్లు మాత్రం ఇప్పటికీ అపరిష్కృతంగానే ఉన్నాయి.ప్రభుత్వ విధానాలు రైతుల డిమాండ్లను నెరవేర్చేవిగా ఉండడం లేదు. దేశీయ వ్యవసాయ రంగం అనేక సమస్యలు ఎదుర్కొంటోంది. ముఖ్యంగా పండించిన పంటకు తగిన గిట్టుబాటు ధర లభించక రైతాంగం ఎన్నో ఇబ్బందులు పడుతోంది. ఈ నేపథ్యంలోనే రైతులు తమ ఉత్పత్తులకు కనీస మద్దతు ధరలు అందించాలని, వాటికి చట్టబద్ధత కల్పించాలని కోరుతున్నారు. ప్రభుత్వ ఆర్థిక మద్దతు, రాయితీలను మినహాయించిన తర్వాత కూడా 2022లో అన్నదాతలు 163.6 బిలియన్ డాలర్ల నష్టాన్ని చవిచూశారు. హోల్‌సేల్ మార్కెట్లలో ధరలు తక్కువగా ఉండడం, ప్రజా పంపిణీ వ్యవస్థ వంటి కార్యక్రమాల ద్వారా వినియోగదారులు లబ్ది పొందడం వంటివి ఈ నష్టానికి కారణాలు. అర్జెంటీనాలో కూడా ఇలాంటి పంపిణీ వ్యవస్థ ఉంది. అక్కడి రైతుల ఆదాయం 9.5 బిలియన్ డాలర్లు తగ్గింది. అదే సమయంలో వినియోగదారులకు 9.1 బిలియన్ డాలర్ల ప్రయోజనం చేకూరింది.



స్త్రీ శక్తి ద్వారానే సామాజిక న్యాయం

- మాజీ రాయబారి వినోద్ కుమార్
- దళిత స్త్రీ శక్తి సంస్థ ఆధ్వర్యంలో.. 'దళిత ఆదివాసీ స్త్రీలు- సామాజిక న్యాయం' సదస్సు

నవతెలంగాణ-మెహదీపట్నం

సామాజిక న్యాయం స్త్రీ శక్తి ద్వారానే సాధ్యమని భారత మాజీ రాయబారి వినోద్ కుమార్ అన్నారు. దళిత స్త్రీ శక్తి సంస్థ ఏర్పడి 18 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా హైదరాబాద్ లక్డీకపూల్‌లోని అంబేద్కర్ రిసోర్స్ సెంటర్‌లో 'దళిత ఆదివాసీ స్త్రీలు- సామాజిక న్యాయం' అంశంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. తాను వివిధ దేశాల్లో భారత రాయబారిగా ఉంటూ భారతదేశం గురించి గొప్పగా చెప్పేవాడినన్నారు. కానీ ఇక్కడ కులం మతం పేరుతో మనువాదం రాజ్యమేలుతోందని వాపోయారు. స్త్రీలు అత్యంత శక్తివంతులని, వారు వారి శక్తిని తెలుసుకొని ఆచరణలో పెడితే సామాజిక న్యాయం సులభంగా సిద్ధిస్తుందని అభిప్రాయపడ్డారు. దళిత స్త్రీ శక్తి జాతీయ కన్వీనర్ ఝాన్సీ మాట్లాడుతూ.. దళిత స్త్రీ శక్తి సంస్థ ఏర్పడిన 18 ఏండ్లలో ఆదివాసీ, దళిత స్త్రీలను ఏకం చేసి సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాటం చేస్తూ ఎన్నో విజయాలు సాధించామని తెలిపారు. దళిత, ఆదివాసీ స్త్రీలలో స్త్రీ పురుష సమానత్వం పట్ల చైతన్యం కల్పించడానికి ఎన్నో కార్యక్రమాలు చేపట్టినట్టు వివరించారు. అనంతరం దళిత స్త్రీ శక్తి 18వ వార్షిక నివేదికను వినోద్ కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. దళిత చట్టం, కుటుంబ హింస, మహిళల రక్షణ చట్టం గురించి వివరిస్తూ రచించిన పుస్తకాన్ని విడుదల చేశారు. కార్యక్రమంలో కార్డియాలజిస్ట్ గోపీనాథ్, డాక్టర్ పద్మాకర్, డైరెక్టర్ సుధారాణి, చల్ల రామకృష్ణ, సైంటిస్ట్ చారులత, బీఎస్ఎన్ఎల్ జనరల్ మేనేజర్ రామకృష్ణ, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

రైతులపై మోడీ దమన కాండ

- కాల్పులు దుర్మార్గం :పీఓడబ్ల్యూ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కేంద్ర ప్రభుత్వం రైతులకిచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తే మోడీ సర్కార్ రైతులపై దమనకాండకు దిగి కాల్పులు జరిపిందని ప్రగతిశీల మహిళా సంఘం(పీఓడబ్ల్యూ) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జీ ఝాన్సీ, అందె మంగ గురువారం ఒక ప్రకటనలో విమర్శించారు. . ఇది అత్యంత దుర్మార్గ చర్యని పేర్కొన్నారు. గతేడాది చారిత్రాత్మకమైన రైతాంగ ఉద్యమం అనంతరం కార్పొరేట్ చట్టాలను వెనక్కి తీసుకునే హామీతో పాటు కనీస మద్దతు ధర కోసం కేంద్ర ప్రభుత్వం రాతపూర్వక హామీనిచ్చిందని గుర్తు చేశారు. ఈ హామీని నెరవేర్చాలని శాంతియుతంగా ఆందోళన చేస్తున్న రైతాంగంపై రబ్బర్ బుల్లెట్లతో కాల్పులు జరపటంతో 23 ఏండ్ల శుభకరన్ సింగ్ చనిపోయాడని ఆవేదన వ్యక్తం చేశారు. పలువురికి గాయాలయ్యాయని తెలిపారు. మరో ఆరుగురి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని పేర్కొన్నారు. దేశానికి అన్నం పెడుతున్న రైతులపై దేశ ద్రోహులపై దాడి చేసినట్టుగా కాల్పులు జరపడం దుర్మార్గమైన చర్యని విమర్శించారు.

నేటినుంచి గ్రూప్-1 దరఖాస్తుల స్వీకరణ

- వాటి సమర్పణకు తుదిగడువు మార్చి 14

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో గ్రూప్-1 పోస్టులకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు స్వీకరణ ప్రక్రియ శుక్రవారం నుంచి ప్రారంభం కానుంది. వాటి సమర్పణకు వచ్చేనెల 14వ తేదీ వరకు తుది గడువు ఉన్నది. 563 గ్రూప్-1 పోస్టుల భర్తీకి ఈనెల 19న తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) నోటిఫికేషన్‌ను జారీ చేసిన విషయం తెలిసిందే. 503 గ్రూప్-1 పోస్టుల భర్తీకి 2022, ఏప్రిల్ 26న ఇచ్చిన నోటిఫికేషన్‌ను రద్దు చేసిన సంగతి తెలిసిందే. మే/జూన్‌లో గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలు, సెప్టెంబర్/అక్టోబర్‌లో మెయిన్స్ రాతపరీక్షలను నిర్వహించనున్నట్టు టీఎస్‌పీఎస్సీ ప్రకటించింది. పాత నోటిఫికేషన్‌లో దరఖాస్తు చేసిన అభ్యర్థులు మళ్లీ దరఖాస్తు చేయాల్సిందేననీ, అయితే ఫీజు మాత్రం మినహాయింపునిస్తున్నట్టు స్పష్టం చేసింది. యూనిఫామ్ సర్వీసులైన డీఎస్పీ, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ (ఏఈఎస్), ఆర్డీవో పోస్టులకు కనిష్ట, గరిష్ట వయోపరిమితి 21 నుంచి 35 ఏండ్లు ఉంటాయనీ, మిగిలిన పోస్టులకు 18 నుంచి 46 ఏండ్ల వరకు ఉంటాయని వివరించింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులతోపాటు ప్రభుత్వ ఉద్యోగులకు ఐదేండ్లు, వికలాంగులకు పదేండ్లు, మాజీ సైనికులు, ఎన్‌సీసీ ఇన్‌స్ట్రక్టర్లకు మూడేండ్లపాటు సడలింపు ఉంటుందని స్పష్టం చేసింది.

మోడల్ స్కూళ్లలో ప్రవేశాల గడువు మార్చి 2 వరకు పొడిగింపు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని మోడల్ స్కూళ్లలో 2024-25 విద్యాసంవత్సరంలో ఆరో తరగతితోపాటు ఏడు నుంచి పదో తరగతి వరకు ప్రవేశాలకు సంబంధించి ఖాళీ సీట్ల భర్తీ కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ గడువును ప్రభుత్వం వచ్చేనెల రెండో తేదీ వరకు పొడిగించింది. ఈ మేరకు మోడల్ స్కూళ్ల అదనపు సంచాలకులు సిహెచ్ రమణకుమార్ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలోని 194 మోడల్ స్కూళ్లలో ఆంగ్ల మాధ్యమంలో బోధన ఉంటుందని తెలిపారు.

ఆరో తరగతిలో ఒక్కో పాఠశాలలో వంద సీట్లు అందుబాటులో ఉంటాయని వివరించారు. ఏడు నుంచి పదో తరగతి వరకు ఖాళీ సీట్లు భర్తీ చేస్తామని పేర్కొన్నారు. ఓసీలు రూ.200, ఎస్సీ,ఎస్టీ,బీసీ, వికలాంగులు, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులు రూ.125 దరఖాస్తు ఫీజు చెల్లించాలని కోరారు. ఇప్పటి వరకు 47,768 దరఖాస్తులొచ్చాయని వివరించారు. ఇతర వివరాల కోసం http://telanganams. cgg. gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

ఆఫ్ఘనిస్తాన్‌లో ఇద్దరికి బహిరంగంగా మరణశిక్ష

ఘజ్నీ, ఆఫ్ఘనిస్తాన్ : ఇద్దరు హంతకులకు తాలిబన్ గురువారం బహిరంగంగా మరణశిక్షను అమలు చేసింది. ఆగ్నేయ ఆఫ్ఘనిస్తాన్‌లోని ఒక స్టేడియంలో వేలాదిమంది చూస్తుండగా, బాధితుల బంధువులు వారిద్దరు చనిపోయేవరకు కాల్పులు జరిపారు. వేర్వేరు దాడుల్లో ఇద్దరు బాధితులను పొడిచి చంపేయడానికి వీరిద్దరు బాధ్యులంటూ తాలిబన్ సుప్రీం కోర్టు రూలింగ్ ఇచ్చింది. ఉద్దేశ్యపూర్వకంగా చేసే నేరాలకు ప్రతీకారంగా మరణ శిక్ష అమలు చేయాలని తాలిబన్ సుప్రీం నేత హిబతుల్లా అఖుండ్జా ఆదేశించారు.2021లో తాలిబన్లు అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేసిన మరణశిక్షల్లో ఇది మూడవది, నాలుగవది.

ఐక్యరాజ్య సమితిలో సంస్కరణలు తేవాలి

- జి-20 సమావేశంలో బ్రెజిల్ పిలుపు

రియో డీ జెనీరో : ఐక్యరాజ్య సమితిలో, ఇతర బహుళ జాతుల సంస్థల్లో సంస్కరణలు తీసుకురావాలని బ్రెజిల్ పిలుపునిచ్చింది. ప్రపంచవ్యాప్తంగా తలెత్తుతున్న ఘర్షణలను నివారించడంలో ఈ సంస్థల అశక్తతను విమర్శించింది. రియో డీ జెనీరోలో జరిగిన జి-20 సమావేశంలో ప్రారంభోపన్యాసం చేస్తూ బ్రెజిల్ విదేశాంగ మంత్రి మారో వియరా, ఉక్రెయిన్, గాజా వంటి చోట్ల తలెత్తిన ఘర్షణలను ఐక్య రాజ్య సమితి నివారించలేకపోయిందని అన్నారు. ప్రస్తుత సవాళ్ళను సమర్ధవంతంగా ఎదుర్కోడానికి తగిన రీతిలో బహుళ జాతుల సంస్థలు సన్నద్ధం కావడం లేదన్నారు. దారిద్ర్యం, వాతావరణ మార్పులు, పెరుగుతున్న అంతర్జాతీయ ఉద్రిక్తతలపై చర్చించేందుకు, నవంబరు 18, 19 తేదీల్లో రియోలో జరగనున్న సదస్సుకు ముందుగానే ప్రణాళికను రూపొందించడానికి 20దేశాల విదేశాంగ మంత్రులు ఈ వారంలో ఇక్కడ సమావేశమయ్యారు. ఐక్యరాజ్య సమితి, ప్రపంచ వాణిజ్య సంస్థ, బహుళ జాతుల బ్యాంకులు వంటి ప్రపంచ పాలనా సంస్థలను సంస్కరించాలని బ్రెజిల్ అధ్యక్షుడు లూలా డసిల్వా కోరారు. ఈ లక్ష్య సాధనలో వర్ధమాన దేశాలకు బలమైన ప్రాతినిధ్యం వుండాలని ఆయన కోరుతున్నారు. భద్రతా మండలిని విస్తరించాలని ఆయన ఆకాంక్షిస్తున్నారు. ఆఫ్రికా, లాటిన్ అమెరికా నుండి మరిన్ని దేశాలకు అవకాశం కల్పించాలని, అలాగే భారత్, జర్మనీ లేదా జపాన్‌లను కూడా సభ్యులుగా తీసుకోవాలని కోరుతున్నారు.

జమ్ముకాశ్మీర్ మాజీ గవర్నర్ నివాసంపై సీబీఐ దాడులు



న్యూఢిల్లీ : జమ్ము కాశ్మీర్ మాజీ గవర్నర్ సత్యపాలిక్ మాలిక్‌పై సెంట్రల్ బ్యూరో ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) దాడికి దిగింది. ఆయనకు సంబంధించిన 30 ప్రాంతాలలో సోదాలు నిర్వహిస్తోంది. కేంద్రపాలిత ప్రాంతంలోని రూ.2,200 కోట్ల విలువైన హైడల్ ప్రాజెక్ట్ కాంట్రాక్ట్‌లను ఇవ్వడంలో అవినీతికి పాల్పడినట్లు ఆరోపించింది. రెండు హైడల్ ప్రాజెక్టుల కోసం రూ. 300 కోట్లు లంచం తీసుకున్నట్లు సీబీఐ పేర్కొంది. సత్యపాల్ మాలిక్ సహా ఐదుగురిపై 2022 ఏప్రిల్‌లో కేసు నమోదైన సంగతి తెలిసిందే.

తాను అనారోగ్యంతో ఉన్నప్పటికీ.. తన నివాసాలపై నిరంకుశ శక్తులు దాడి చేస్తున్నాయని, ఈ సోదాల ద్వారా తన డ్రైవర్, సహాయకులపై అనవసరంగా వేధిస్తున్నారని సత్యపాల్ మాలిక్ అన్నారు. ఈ దాడులకు తాను భయపడనని, రైతుల పక్షాన నిలబడతానని అన్నారు. ఈ చర్యలు తనను అడ్డుకోలేవని అన్నారు. ప్రస్తుతం ఆయన ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటున్నట్లు సమాచారం.

గాజాలో కాల్పుల విరమణ తీర్మానానికి వీటో

- అమెరికా చర్యపై అంతర్జాతీయ ఆగ్రహం

వాషింగ్టన్ : గాజాలో తక్షణమే మానవతా దృక్పథంతో కాల్పుల విరమణ జరపాలని డిమాండ్ చేస్తున్న ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి తీర్మానాన్ని మంగళవారం రాత్రి వీటో చేయడంతో అమెరికా అంతర్జాతీయంగా పలువురి ఆగ్రహాన్ని, ఖండనలను ఎదుర్కొంది. ఈ తీర్మానంపై ఓటింగ్‌కు అమెరికా అధ్యక్షుడు బైడెన్ గైర్హాజరయ్యారు. మిగిలిన 13మంది మండలి సభ్యులు తీర్మానానికి మద్దతునిచ్చారు. దీంతో గాజాలో యుద్ధాన్ని తక్షణమే ఆపాలని ప్రపంచవ్యాప్తంగా దేశాలన్నీ కోరుకుంటున్నాయని స్పష్టమైంది. ఇప్పటివరకు 29వేల మందికి పైగా పాలస్తీనియన్లు మరణించారు. దాదాపు 70వేల మంది గాయపడ్డారు. అమెరికా చర్య పట్ల చైనా తీవ్రంగా నిరసన వ్యక్తం చేసింది. ఇది తమకు తీవ్ర నిరాశను, అసంతృప్తిని కలగచేసిందని ఐక్యరాజ్య సమితిలో చైనా దూత ఝూంగ్ జున్ వ్యాఖ్యానించారు. అమెరికా వీటో చర్య తప్పుడు సందేశాలను పంపిస్తోందని పేర్కొన్నారు. క్యూబా అధ్యక్షుడు మిగ్వెల్ డియాజ్ కానెల్ మాట్లాడుతూ, ఈ చర్య తీసుకోవడం ద్వారా ఇజ్రాయిల్ సాగిస్తున్న ఊచకోతలో అమెరికా కూడా భాగస్వామురాలైందన్నారు. ఫ్రాన్స్, నార్వే, రష్యా, కతార్, సౌదీ అరేబియా, పాలస్తీనా అథారిటీ పలు ఇతర దేశాలు కూడా తీవ్రంగా విమర్శించాయి. గాజాలో కాల్పుల విరమణను డిమాండ్ చేస్తున్న తీర్మానాన్ని అమెరికా ఇప్పటివరకు మూడుసార్లు వీటో చేసింది. బందీల విడుదల ఒప్పందంపై, ఆరు వారాల పాటు కాల్పుల విరమణ జరిపేందుకు చర్చలు జరుగుతున్న దశలో ఈ తీర్మానం ప్రతికూల ప్రభావాన్ని చూపిస్తుందని అమెరికా రాయబారి లిండా వ్యాఖ్యానించారు.

బస్తర్ రేంజ్‌లో పోలీసుల పాగా

బీజాపూర్, సుక్మా, దంతవాడ జిల్లాలను హస్తగతం చేసుకున్న పోలీసులు

మడవి హిడ్మా ఇంట్లో పోలీసులు సంచారం

- పువర్తి దండకారణ్యంలో యుద్ధమేఘాలు
- నివురుకప్పిన నిప్పులా గ్రామం
- పువర్తిలో భారీ స్మారక స్తూపం కూల్చివేత



పువర్తిలో భారీ మావోయిస్టు స్మారక స్తూపం కూల్చివేత

మావోయిస్టు పార్టీలో విధులు నిర్వహిస్తూ మృతి చెందిన అమరులను స్మరించుకుంటూ పువర్తిలో నిర్మించిన భారీ స్మారక స్థూపాన్ని పోలీసులు కుప్పకూల్చారు. ఈ స్మారక స్థూపం కోటి రూపాయల రివార్డు కలిగి మోస్ట్ వాంటెడ్ హిడ్మా తమ్ముడు మాడవి నందలాల్ జ్ఞాపకార్థంగా నిర్మించిన స్థూపం కావడం ఇక్కడ విశేషం. పువర్తిలో పీఎల్జీఏ మొదటి బెటాలియన్ కమాండర్ హిడ్మా కార్యకలాపాలు నిర్వహించే గెస్ట్‌హౌస్ పక్కనే మడవి నందాల్క, మడవిహుంగాల జ్ఞాపకార్థం నిర్మించి ఉన్న ఈ భారీ స్థూపాన్ని పోలీసులు నేలమట్టం చేశారు.

నవతెలంగాణ-చర్ల

ఒకప్పుడు మావోయిస్టుల హెడ్ క్వార్టర్‌గా పేరొందిన పువర్తిలో పోలీస్ శిబిరం ఏర్పాటు చేసి మావోయిస్టులకు పోలీసులు సవాల్ విసిరారు. నాడు విప్లవ గేయాలు, లాల్ సలామ్ పాటలు విన్న ఆదివాసీ జనం నేడు సారే జహా సే అచ్ఛా హిందూస్తాన్ హమారా.. అని పాడుతున్నారని పోలీసు అధికారులు చెబుతున్నారు. నాడు మావోయిస్టు బందూకులు చూసిన జనం నేడు సైనికులకు కరచాలనం చేస్తున్నారు. పూర్తి మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో ఇప్పటికే 14 పోలీసు శిబిరాలను ఏర్పాటు చేసి అడుగడుగునా దండకారణ్యాన్ని జల్లెడ పడుతున్నారు. దీనికి తోడు ఇటీవల ఛత్తీస్‌గఢ్‌లో అధికారంలోకి వచ్చిన బీజేపీ.. సైతం మావోయిస్టుల నిర్మూలన విషయంలో ఏ మాత్రం వెనక్కి తగ్గకుండా కిలో మీటరు కు ఒక పోలీసు క్యాంప్ ఏర్పాటు చేసి కొండా కోనల్లోకి జొరపడటంతో మావోయిస్టులు దిక్కు తోచ ని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు.

దక్షిణ బస్తర్ బీజాపూర్, సుక్మా దంతేవాడ జిల్లాలో కొత్త క్యాంపుల ఏర్పాటును వ్యతిరేకిస్తూ మావోయి స్టులు పోలీస్ క్యాంపులపై వరుస దాడులకు పాల్పడినా వెనకడుగు వేయకుండా పోలీసులు ముందుకు దూసుకొని పోవడంతో మావోయిస్టు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. సరిహద్దు ఛత్తీస్‌గఢ్ బీజాపూర్ జిల్లా దర్మారం క్యాంప్‌పై మావోయిస్టులు బుధవారం సాయంత్రం ఆరు గంటల నుంచి గురువారం తెల్లవారు జామున 5 గంటల వరకు కాల్పులు జరిపారు. దాదాపు వెయ్యి యూబీజీఎల్‌లతో కాల్పులు జరపగా అందులో సగం పేలలేదు. లాంచర్లను పామేడు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. యూబీజీఎల్‌లతో మావోయిస్టులు జరిపిన కాల్పులను భద్రతా బలగాలు తిప్పి కొట్టారు. పోలీసులు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందినట్టు ఆ పార్టీ విడుదల చేసిన లేఖలో పేర్కొన్నారు.

టేకులగూడెం వద్ద క్యాంప్ ఏర్పాటు చేసిన తర్వాత మావోయిస్టులు దాడి చేశారు. ఈ ఎదురు కాల్పుల్లో ముగ్గురు జవాన్లు మృతి చెందగా మరి కొంతమంది గాయపడ్డారు. బీజాపూర్ జిల్లా గుండంలో ఏర్పాటు చేసిన క్యాంప్‌పై మావోయిస్టులు యూబీజీఎల్‌లతో కాల్పులు జరిపారు. దాన్ని తిప్పికొట్టడంతోపాటు సైనికులకు హాని కలిగించేలా మావోయిస్టులు ఏర్పాటు చేసిన 11 ఐఈడీ బాంబులను బీడీఎస్ బృందాలు గుర్తించి నిర్వీర్యం చేశాయి. పోలీసు బలగాల గాలింపు చర్యలు ముమ్మరం చేయడంతో మావోయిస్టులు తమ స్థావరాలను ఎప్పటి కప్పుడు మార్చుకునే పరిస్థితి నెలకొంది.

మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు మడివి హిడ్మా స్వగ్రామం పువర్తిలో పోలీస్ శిబిరం ఏర్పాటు చేసిన 48 గంటల్లో 7 సార్లు మావోయిస్టు లు కాల్పులు జరపగా పోలీసులు తిప్పి కొట్టి తమ సత్తా ఏంటో చూపించారు. హిడ్మా గడ్డ నేడు పోలీసు అడ్డాగా మారింది. రానున్న రోజుల్లో ఛత్తీస్‌గఢ్‌లో మావో యిస్టులపై పోలీసులు మరింత ఉక్కుపాదం మోపి నిర్మూలన విజయవంతం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

మహిళల హక్కులపై దాడి చేస్తున్న మోడీ సర్కారును సాగనంపండి

- మద్దతిస్తున్న వారికి బుద్ధి చెప్పండి : ఐద్వా బహిరంగ సభలో వక్తల పిలుపు
- అధికధరలతో అతలాకుతలమౌతున్నా పట్టించుకోరా అని ప్రశ్న
- ఐద్వా జాతీయ కార్యవర్గసమావేశాల సందర్భంగా విశాఖలో మహిళల భారీ ప్రదర్శన



విశాఖ : మహిళల హక్కులపై దాడిచేస్తున్న మోడీ సర్కారును సాగనంపాలని ఐద్వా ఆధ్వర్యంలో జరిగిన బహిరంగసభలో ప్రసంగించిన వక్తలు పిలుపునిచ్చారు. ఐద్వా జాతీయ కార్యవర్గ సమావేశం గురువారం ప్రారంభమైంది. ఆదివారం వరకు జరగనున్న ఈ సమావేశాన్ని పురస్కరించుకుని విశాఖపట్నంలో గురువారం భారీ ప్రదర్శన, బహిరంగసభను నిర్వహించారు. నగరంలోని సరస్వతీ పార్కు నుంచి జరిగిన ప్రదర్శనలో వేలాది మంది మహిళలు పాల్గొన్నారు. డాబాగార్డెన్స్ మీదుగా సెంట్రల్ పార్క్ వరకూ ఈ ప్రదర్శన సాగింది. అగ్రభాగాన మరియం ధావలేతో పాటు సంఘం జాతీయ కోశాధికారి ఎస్ పుణ్యవతి, రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు బి.ప్రభావతి, డి.రమాదేవి, తదితరులు ఉన్నారు. అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన వర్కర్లు, మున్సిపల్ కార్మికులు, పలు రంగాల్లో పనిచేస్తున్న మహిళలు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం సెంట్రల్ పార్కు వద్ద జరిగిన బహిరంగ సభలో మరియం ధావలే మాట్లాడుతూ మహిళల హక్కులను హరిస్తోన్న పాలకులకు బుద్ధి చెప్పాలని ఐద్వా జాతీయ కార్యదర్శి మరియం ధావలే కోరారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి దేశ వ్యాప్తంగా మహిళలపైనా, వారి హక్కులపైనా జరిగిన దాడులను ఆమె ప్రస్తావించారు. బిల్కిస్ బానో కేసులో కేంద్రం, రాష్ట్రాల్లోని బీజేపీ ప్రభుత్వాలు వ్యవహరించిన తీరును ఆమె వివరించారు. అంతర్జాతీయ స్థాయిలో దేశ ప్రతిష్టను చాటిచెప్పిన కుస్తీ క్రీడాకారిణీలకు జరిగిన అవమానాన్ని వివరించారు. మరోవైపు నిత్యావసర వస్తువుల ధరలు చుక్కలను దాటాయని, దీంతో కుటుంబాలు అతలాకుతలమౌతున్నాయని చెప్పారు. అనేక కుటుంబాల్లో మహిళలు కన్నబిడ్డలకు కడుపునిండా తిండి కూడా పెట్టుకోలేని స్థితిలో తీవ్ర ఆవేదనకు గురవుతున్నారని అన్నారు .. పేదల కడుపులు కొట్టి అదానీ, అంబానీ వంటి కార్పొరేట్లకు లక్షల కోట్ల రూపాయలు కట్టబెడుతున్నారని అన్నారు. ప్రజలకు కేవలం ఐదు కేజీల బియ్యాన్ని పంపిణీ చేస్తూ పెద్ద ఎత్తున పౌష్టికాహారం అందిస్తున్నట్లు మోడీ ప్రభుత్వం ప్రచారార్భాటానికి దిగడం సిగ్గుచేటన్నారు. దేశమంతటా మహిళలపై దాడులు, హింస జరుగుతున్నాయని, కుల మతాల మధ్య చిచ్చు పెడుతున్నారని చెప్పారు. అంగన్‌వాడీలు, ఆశాలతో సహా ఏఒక్కరి సమస్యలను మోడీ ప్రభుత్వం పరిష్కరించడం లేదని, మద్దతు ధర కావాలని రైతులు ఆందోళన చేస్తుంటే ఉక్కుపాదంతో అణచివేస్తున్నారన్నారు. ఆంధ్రాతో సహా దేశంలోని అనేక రాష్ట్రాల్లో ఆడపిల్లలు అదృశ్యమవుతున్నారంటే బాలికల సంక్షేమానికి ప్రభుత్వాలు ఎంత ప్రాధాన్యమిస్తున్నాయో తెలుస్తోందన్నారుఇంత జరుగుతున్నా రాష్ట్రంలోని వైఎస్ జగన్ ప్రభుత్వం గానీ, ప్రధాన ప్రతిపక్షమైన తెలుగుదేశం పార్టీగాని పెదవి విప్పడం లేదని చెప్పారు. కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వాన్ని సాగనంపడంతో పాటు, ఆయనకు మద్దతిస్తున్న వారికీ గట్టిగా బుద్ధి చెప్పాల్సిన బాధ్యత మహిళలపై ఉందని చెప్పారు.

స్టీల్‌ప్లాంట్ మోడీ ఆస్తి కాదు

'మూడేళ్లుగా మీరు చేస్తున్న ఉక్కు రక్షణ పోరాటం ఆదర్శం. మహిళలు పెద్ద ఎత్తున ఆ పోరాటంలో పాల్గొనడం అభినందనీయం. అద్భుతం' అని మరియం ధావలే కొనియాడారు. స్టీల్‌ప్లాంట్‌ను ప్రయివేటీకరించడానికి అది మోడీ ఆస్తి కాదని ఎద్దేవా చేశారు..

ప్రయివేటీకరణ విధానాన్ని తిప్పికొట్టిన చరిత్ర ఉంది: పుణ్యవతి

విశాఖలో ప్రభుత్వ రంగ సంస్థలైన షిప్‌యార్డు, స్టీల్‌ప్లాంట్, బిహెచ్‌పివిలకు గతంలో నష్టం చేయాలని చూసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై పోరాడిన చరిత్ర ఐద్వాకు, మహిళలకు ఉందని సంఘం జాతీయ కోశాధికారి ఎస్.పుణ్యవతి అన్నారు. స్టీల్‌ప్లాంట్‌ను రక్షించుకుని తీరుతామని స్పష్టం చేశారు. అమ్మడానికి, కొనడానికి విశాఖలో ఎవరైనా అడుగుపెడితే తడాఖా చూపుతామని హెచ్చరించారు. మోడీ అమ్ముతామంటే వైసీపీ, టీడీపీ, జనసేన చోద్యం చూస్తున్నాయంటూ మండిపడ్డారు. విశాఖపట్నం, గ్రామీణ ప్రాంతాల్లో ఐద్వా ఉద్యమ ప్రస్థానాన్ని, సాధించిన విజయాలను వివరించారు.

ఏపీలో మెగా డిఎస్‌సి కోసం చలో సెక్రటేరియట్

అమరావతి : నిరుద్యోగ యువతకు హామీ ఇచ్చిన విధంగా మెగా డిఎస్‌సి ప్రకటించాలని, ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని కోరుతూ పిసిసి చేపట్టిన చలో సెక్రటేరియట్ కార్యక్రమం తీవ్ర ఉద్రికత్తకు దారితీసింది. తొలుత ఆంధ్రరత్న భవన్లో దీక్ష చేపట్టిన షర్మిల అక్కడ నుండి ప్రదర్శనగా బయలుదేరారు. స్వర్ణప్యాలెస్ వద్ద రోడ్డుపై బైటాయించారు. అక్కడ వాహనాలు ఆపే క్రమంలో పోలీసులతో వాగ్వివాదం జరిగింది. దీంతో షర్మిల నేరుగా అన్ని వైపులా తిరుగుతూ వాహనాలను అడ్డుకున్నారు. అప్పటికే పోలీసులు వాటిని దారి మళ్లించి పంపించేశారు. అక్కడ కొద్దిసేపు బైటాయించిన అనంతరం ప్రదర్శనగా కంట్రోల్ రూము వద్దకు చేరుకున్నారు. అక్కడ కూడా బైటాయించడంతోపాటు వాహనాను అడ్డుకున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ నాయకులు పెద్దఎత్తున నినాదాలు చేశారు. అక్కడ నుండి వాహనాల ద్వారా సెక్రటేరియట్‌కు బయలుదేరారు. మధ్యలోనే కొన్ని వాహనాలను ఆపేసిన పోలీసులు ప్రకాశం బ్యారేజీ సమీపంలో కొండవీటివాగు లిఫ్టు వద్ద షర్మిల కాన్వాయ్‌ను అడ్డుకున్నారు. అప్పటికే రుద్రరాజు, పద్మశ్రీ, తులసీరెడ్డి, మస్తాన్‌వలీ తదితరులను అరెస్టుల చేశారు.

2023లో ఇచ్చిన ఉత్తర్వులను సవరించిన మణిపూర్ హైకోర్టు



న్యూఢిల్లీ : మొయితీలను షెడ్యూల్డ్ ట్రైబ్స్ (ఎస్‌టి) జాబితాలో చేర్చాలంటూ 2023లో ఇచ్చిన ఉత్తర్వులను మణిపూర్ హైకోర్టు సవరించింది. గురువారం కోర్టు ఇచ్చిన వివరణాత్మక ఉత్తర్వుల్లో.. మొయితీలను ఎస్‌టి జాబితాలో చేర్చడాన్ని పరిగణనలోకి తీసుకోవాలంటూ రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చిన ఆదేశాలను తొలగించింది. గిరిజనులను జాబితాలో చేర్చడం, మినహాయించడం అనే ప్రక్రియను సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం చేపడుతుందని కోర్టు తెలిపింది.

అయితే ఈ ఉత్తర్వులపై గతేడాది కుకీ కమ్యూనిటీ సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. హైకోర్టు ఉత్తర్వులను సుప్రీంకోర్టు ప్రశ్నించిన సంగతి తెలిసిందే. ఎస్‌టి జాబితాను కోర్టులు సవరించడం, మార్పులు చేయడం సాధ్యం కాదని సుప్రీంకోర్టు గతంలోనే పేర్కొంది. ఈ బాధ్యత కేంద్ర ప్రభుత్వానికి చెందినదని తెలిపింది.

చిలీ నోబెల్ గ్రహీత పాబ్లో నెరుడా మృతిపై మళ్లీ దర్యాప్తు

అప్పీల్స్ కోర్టు రూలింగ్

శాంటియాగో : చిలీలో 1973లో సైనిక కుట్ర చోటు చేసుకున్న కొద్ది రోజుల తర్వాత సంభవించిన నోబెల్ బహుమతి గ్రహీత పాబ్లో నెరుడా మృతిపై మళ్లీ దర్యాప్తు జరపాలని అప్పీల్స్ కోర్టు రూలింగ్ ఇచ్చింది. ఈ తాజా ఆదేశాలతో కమ్యూనిస్టు కవి మృతికి దారి తీసిన పరిస్థితులు స్పష్టం కావడానికి సాయపడుతుందని న్యాయస్థానం పేర్కొంది. నెరుడా మరణ ధృవీకరణ పత్రంలో నమోదు చేసిన కేన్సర్ కాకుండా ఇతర కారణాలను కూడా పరిశీలించేందుకు కేసును తిరిగి తెరవాల్సిందిగా నెరుడా మేనల్లుడు రొడాల్ఫ్ రీయాస్ గత డిసెంబరులో విజ్ఞప్తి చేశారు. అయితే న్యాయమూర్తి దాన్ని తిరస్కరించారు. ఆయనపై విష ప్రయోగం జరిగిందనడానికి సాక్ష్యాధారాలున్నాయని కెనడా, డెన్మార్క్, చిలీలకు చెందిన నిపుణులు కనుగొన్నారని రీయాస్ తెలిపారు. నెరుడా శరీరంలో పెద్ద మొత్తంలో విష పదార్థం వుందని డానిష్, కెనడా ప్రయోగశాలల్లో జరిగిన పరీక్షల్లో తెలిసింది. ఈ విషం వల్ల ఆయన నాడీ వ్యవస్థ మొత్తం కుప్పకూలిందని రీయాస్ పేర్కొన్నారు. ఆయనపై విష ప్రయోగం జరిగిందంటూ ఆయన డ్రైవర్ దశాబ్దాల తరబడి ఘోషిస్తూనే వున్నారు. గత డిసెంబరులో దీనిపై జడ్జి రూలింగ్ ఇస్తూ, ఫోరెన్సిక్ పరీక్షలు ఇప్పటికే నిర్వహించారని, లేదా ఫలితాలు ఆలస్యంగా వచ్చాయని, పైగా ఇవి వేటికీ దారి తీయలేదన్నారు. కానీ మంగళవారం అప్పీల్స్ కోర్టు ఏకగ్రీవగా ఆ న్యాయమూర్తి రూలింగ్‌ను కొట్టివేసి, తిరిగి దర్యాప్తు చేయాల్సిందిగా ఆదేశించింది.

తమిళనాడులో ఘోర ప్రమాదం.. నలుగురు విద్యార్థులు మృతి

చెన్నై : తిరువణ్ణామలై సమీపంలోని కిలిపెన్నత్తూరు ప్రాంతంలో ఎదురుగా వస్తున్న ట్రాక్టర్‌ను కారు ఢీకొనడంతో నలుగురు వైద్య విద్యార్థులు మృతి చెందారు. తిరువణ్ణామలై నుంచి తిండివనం వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. తెల్లవారుజామున 3 గంటలకు జరిగిన ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న నలుగురు విద్యార్థులు అక్కడికక్కడే మృతి చెందారు. సంఘటనా స్థలానికి చేరుకున్న కిలిపెన్నత్తూరు పోలీసులు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తిరువణ్ణామలై ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

వెనిజులాలో కూలిన బంగారు గని.. 14 మంది మృతి




కారకాస్ : సెంట్రల్ వెనిజులాలో చట్టవిరుద్ధంగా నిర్వహిస్తున్న ఓపెన్ పిట్ బంగారు గని కుప్ప కూలింది. మంగళవారం అంగొస్తురా మునిసిపాలిటీలో బుల్లలోకా అని పిలిచే గని గోడ కూలిపోవడంతో ఈ ప్రమాదం జరిగినట్లు అధికారులు తెలిపారు. ఈ గనికి చేరుకోవాలంటే కొన్ని గంటల పాటు పడవ ప్రయాణం చేయాల్సి వుంది. ఈ ఘటనలో సుమారు 14 మంది మతి చెందగా, 11 మంది గాయపడినట్లు అధికారులు తెలిపారు.

గనిలో ఎంత మంది చిక్కుకున్నారనే అంశంపై స్పష్టత లేదని, మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అంగొస్తురా మేయర్ తెలిపారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయని అన్నారు. గాయపడిన వారిని రక్షించడానికి, మృతదేహాలను వెలికి తీసేందుకు విమానాలను పంపాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరినట్లు బొలివర్ రాష్ట్ర గవర్నర్ ఏంజెల్ మార్కానో స్థానిక మీడియాకు తెలిపారు. ఈ ఘటనపై వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురో కూడా స్పందించారు. సహాయక చర్యలు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. సివిల్ డిఫెన్స్ బందాలను పంపినట్లు తెలిపారు.

దీటుగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్

రూ.2500 కోట్లతో 100 పాఠశాలల భవనాల నిర్మాణం

- పైలెట్ ప్రాజెక్టుగా మధిర నియోజకవర్గం
- నియోజకవర్గ కేంద్రాల వారీగా నాలెడ్జ్ సెంటర్లు
- విద్యాశాఖ ఉన్నతాధికారుల సమీక్షలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఇంటర్ నేషనల్ పాఠశాలలకు దీటుగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణాలు చేపట్టాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క విద్యా శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలోని డిప్యూటీ సీఎం కార్యాలయంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల భవన నిర్మాణాలపై విద్యా శాఖ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఇందిరమ్మ రాజ్యంలో పాఠశాలల మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తున్నామన్నారు. ఈ వార్షిక సంవత్సరంలో రూ. 2,500 కోట్లతో రాష్ట్ర వ్యాప్తంగా 100 ఎస్సీ, బీసీ, మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల భవనాల నిర్మాణాన్ని చేపడుతున్నట్టు వివరించారు. ఒక్కో రెసిడెన్షియల్ భవనానికి ప్రభుత్వం రూ.25 కోట్ల చొప్పున మంజూరు చేసిందన్నారు. వాటి నిర్మాణాలకు బడ్జెట్‌లో నిధుల కేటాయింపు జరిగినందున నిర్మాణాల పనులు త్వరితగతిన ప్రారంభించటానికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఇప్పటి వరకు రెసిడెన్షియల్ పాఠశాలలు వేర్వేరుగా ఉన్నట్టుగా కాకుండా ఇక ముందు నిర్మించే భవనాలు ఒక చోట ఉండే విధంగా యాక్షన్ ప్లాన్ రూపొందించాలన్నారు. ఎస్సీ, బీసీ, మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలల భవనాలు ఇంటిగ్రేటేడ్‌గా ఒకే చోట నిర్మాణం చేయటం వల్ల స్థల సమస్యను అధిగమించొచ్చని సూచించారు. అదే విధంగా కామన్‌గా అందేటి సౌకర్యాల వల్ల కొంత అదనపు ప్రయోజనం కలుగుతుందన్నారు. అన్ని సామాజిక తరగతుల విద్యార్థులు ఒకే చోట ఉండటం వల్ల వారిలో సోదర భావాన్ని పెంపొందుతుందని చెప్పారు. దీంతో కుల రహిత సమాజానికి బాటలు వేసిన వారమవుతామన్నారు. మినీ ఎడ్యుకేషన్ హబ్‌గా అభివృద్ధి చేయటానికి బాగుంటుందని వివరించారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల భవనాల నిర్మాణం కోసం మధిర నియోజకవర్గాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశామన్నారు. ఎస్సీ, బీసీ, మైనార్టీ బాలుర రెసిడెన్షియల్ పాఠశాలను చింతకాని మండల కేంద్రంలోని ఇండోర్ స్టేడియం సమీపంలో ఉన్న పదెకరాల స్థలంలో నిర్మాణం చేయనున్నట్టు చెప్పారు. ఎస్సీ, బీసీ, మైనార్టీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను ఎర్రుపాలెం మండల పరిధిలో నిర్మాణం చేయడానికి స్థల ఎంపిక చేస్తున్నట్టు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇదే విధంగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల భవనాల నిర్మాణం జరుగటానికి కావాల్సిన స్థల ఎంపికను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. రెసిడెన్షియల్ పాఠశాలల భవనాల నిర్మాణం త్వరగా జరుగటానికి వివిధ శాఖల అధికారులతో సమన్వయం చేసుకోవాలని ప్లానింగ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అబ్దుల్ నదీంను ఆదేశించారు. అనంతరం బెంగళూర్‌కు చెందిన ఆర్కిటెక్ ప్రతినిధులు దేశంలో వివిధ ప్రాంతాల్లో వారు చేపట్టిన ఇంటర్ నేషనల్ మోడల్ పాఠశాలలకు సంబంధించిన పవర్ పాయింట్ ప్రజేటేంషన్‌ను పరిశీలించారు. అన్ని హంగులతో అత్యుత్తమ ప్రమాణాలతో 100 రెసిడెన్షియల్ పాఠశాలల భవనాల నిర్మాణాలు ఒకే మోడల్‌గా చేపట్టాటానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

నియోజకవర్గాల వారీగా నాలెడ్జ్ కేంద్రాలు

ప్రభుత్వ ఉద్యోగాల పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే నిరుద్యోగులకు కోచింగ్ సౌకర్యం కోసం నాలేడ్జ్ కేంద్రాలను నియోజకవర్గ కేంద్రాల వారీగా ఏర్పాటు చేయనున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో టీఎస్‌పీఎస్సీ ద్వారా ఉద్యోగాల నోటిఫికేషన్లకు జాబ్ క్యాలెండర్ ప్రకటించునున్న నేపథ్యంలో పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన నిరుద్యోగులకు ఆర్థిక వెసలుబాటు కల్పించటానికి ఈకేంద్రాలను ప్రారంభిస్తున్నట్టు చెప్పారు. జ్యోతిభాపూలే ప్రజాభవన్ క్షేత్రంగా నియోజకవర్గాల్లోని నాలెడ్జ్ సెంటర్లకు వచ్చే నిరుద్యోగులకు నేరుగా ఆన్‌లైన్ ద్వారా కోచింగ్ ఇప్పించే ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు. ఈ లక్ష్యం సఫలీకృతం కావాటానికి కావాల్సిన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు.